www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

ఆదివారం | 11-3-2018 | పేజీలు: 18 + 20 + 32 పేజీల ఆదివారం అనుబంధం | సంపుటి: 58 సంచిక: 325 | వెల: రూ. 6.00 | శ్రీహేవళంబినామ సంవత్సరం, ఉత్తరాయణం, శిశిరరుతువు, ఫాల్గుణమాసం, బహుళపక్షం; తిథి: నవమి ఉ. 8.36 తదుపరి దశమి; నక్షత్రం: పూర్వాషాఢ పూర్తి; వర్జ్యం: సా. 5.18-7.06; దుర్ముహూర్తం: సా. 4.46-5.34; అమృతఘడియలు: తె. 4.09-5.58; రాహుకాలం: సా. 4.30-6.00; సూర్యోదయం: 6.31; సూర్యాస్తమయం: 6.32 | విజయవాడ సిటీ*

Vijayawada | Hyderabad | Mahaboobnagar | Tirupathi | Visakhapatnam | Anantapur | Karimnagar | Tadepalligudem | Warangal | Guntur | Kurnool | Nellore | Srikakulam | Kakinada | Khammam | Kadapa | Ongole | Nallagonda | Nizamabad | Bangalore and Chennai

సోషల్ మాఫియా

సండే స్పెషల్

కావాలని పెట్టిన తప్పుదోవ పట్టించే శీర్షిక ఒకటి కంటిని పట్టేస్తుంది. కుతూహలం కొద్దీ వీక్షకులు ఆ వీడియోను క్లిక్ చేస్తారు. వీడియోకు వ్యూయర్‌షిప్ పెరుగుతున్న కొద్దీ నిర్వాహకుడికి ఆదాయం పెరుగుతుంది. అదే సమయంలో.. ఆ వీడియో ఫేస్‌బుక్, ట్విటర్, వాట్సాప్‌లలో షేర్ అయ్యి.. అసలు విషయం మరుగున పడి.. అవాస్తవాలు, అభూతకల్పనలే నిజాలుగా చలామణీ అయిపోతాయి.



పడగలు సాచిన దుష్ప్రచారం.. బజారున పడుతున్న బతుకులు

సోషల్ మీడియా వికృత క్రీడ.. క్లిక్కుల కోసం తప్పుడు ట్రిక్కులు

ప్రత్యర్థుల కుట్రకు వేదిక.. చెలరేగుతున్న కిరాయి మూకలు

ప్రముఖులపై బురద జల్లి కడుక్కోమంటున్న దుర్మార్గం



ప్రత్యామ్నాయ సమాచార సాధనంగా చొచ్చుకొని వచ్చిన సోషల్ మీడియా - కలుగులో దాగిన సత్యాల్ని వెలుగులోకి తేగలదన్న నమ్మకాన్ని వమ్ము చేస్తోంది. ముతాల మఠంగా మారి, సమాజం లో పరువూ ప్రతిష్ఠ కలిగిన వ్యక్తులూ, వ్యవస్థలపై దుమ్మెత్తి పోయడం, బురద చల్లడమే పరమ లక్ష్యంగా చెలరేగిపోతోంది. ఇటుకా ఇటుకా పేర్చి, కష్టపడి కట్టుకొన్న పలువురి జీవితాల, వ్యక్తిత్వాల పునాదుల్ని పెకిలించి వికటాట్టహాసం చేస్తోంది. సంచలనం పేరిట సామాజిక కల్లోలానికి, అశాంతికీ ఆజ్యం పోస్తోంది. ఎలాంటి పరిధులు, పరిమితులు, నీతి రీతి నియంత్రణలూ లేకుండా విశృంఖల విహారం చేస్తోంది.

మాఫియా అవతారం ఎత్తి భయోత్పాతం సృష్టిస్తున్న ఈ సోషల్ మీడియాకు లక్ష్మణరేఖలు గీసేదెవరు? కళ్లెం బిగించి అదుపులోకి తెచ్చేదెప్పుడు, ఎలా?

ఒక్క పోస్ట్.. బతుకులను బద్నామ్ చేస్తోంది. ఒక్క మెసేజ్.. జీవితాలను పాతాళానికి తోసేస్తోంది. ఒక్క ఫేక్ న్యూస్.. పాతికేళ్లుగా నిర్మించుకున్న జీవిత సౌధాన్ని ధ్వంసం చేస్తోంది. వైరల్ ప్రపంచంలో సోషల్ మీడియా వైరస్‌గా మారి విషం కక్కుతోంది. విమర్శ పరిధి దాటి.. విచక్షణ మరిచిన వైరల్ నాగులు.. వాస్తవాలపై బుసలు కొడుతున్నాయి. లైక్‌లు,

మిగతా 2వ పేజీలో...



ఒకవైపు ఆడ్వాణీ నమస్కారం చేస్తుండగా దాన్ని పట్టించుకోకుండా సీపీఎం నేత మాణిక్‌సర్కార్ వద్దకు వెళ్లి మాట్లాడుతున్న ప్రధాని నరేంద్రమోదీ

ఆడ్వాణీకి అవమానం!

తల తిప్పేసిన ప్రధాని మోదీ

నమస్కారం చేస్తే ప్రతి నమస్కారం లేదు.. కనీసం పలకరింపూ కరువు

మాణిక్ సర్కార్‌కిచ్చిన గౌరవమూ ఇవ్వలేదు.. త్రిపుర వేదికపై ఘటన 18

సోషల్ మీడియాలో హల్‌చల్.. మోదీ దురహంకారి అంటూ విమర్శలు



డీజే చప్పుడుతో గుండెపోటు!

చావు మేళమైన పెళ్లి మేళం

బాజాల ధ్వనితో నవవధువు కన్నుమూత 14

శనివారం రాత్రి పెళ్లి ఊరేగింపులో విషాదం

నేడు పల్స్ పోలియో 2

రైల్వే టికెట్లను బదిలీ చేసుకోవచ్చు

మార్గదర్శకాలు జారీ 18

థర్డ్‌పార్టీ వాహన బీమా ప్రీమియం తగ్గింపు

ఏప్రిల్ 1 నుంచి ఇ-వే బిల్లులు 12

టీడీపీ అభ్యర్థులుగా

రమేశ్, వర్ల!

పార్టీ నేతలతో చంద్రబాబు కసరత్తు

బీసీల కోణంలో మస్తాన్‌రావు పరిశీలన

ఆశావహులతో ముఖ్యమంత్రి చర్చలు

సమీకరణాలపై సుదీర్ఘ కసరత్తు

మూడో స్థానానికి పోటీ లేనట్లే?

ఇలాగైతే 3 రాజ్యసభ సీట్లూ ఏకగ్రీవం



పేర్ల ప్రకటన నేడే

అమరావతి, మార్చి 10 (ఆంధ్రజ్యోతి): తెలుగుదేశం పార్టీ తన రాజ్యసభ అభ్యర్థుల ఎంపిక కోసం చేస్తున్న కసరత్తులో సీఎం రమేశ్, వర్ల రామయ్య వైపు మొగ్గు కనిపిస్తోంది. శనివారం ఇక్కడ సచివాలయంలో ఆ పార్టీ అధినేత చంద్రబాబు రాజ్యసభ స్థానం ఆశిస్తున్న నేతలతో మాట్లాడారు. ఆయనను కలిసి మాట్లాడిన వారిలో ప్రస్తుత రాజ్యసభ సభ్యుడు సీఎం రమేశ్, మాజీ రాజ్యసభ సభ్యుడు కంభంపాటి రామ్మోహనరావు, కడప జిల్లా పార్టీ అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు బీద మస్తాన్‌రావు, నల్లగట్ల

మిగతా 15వ పేజీలో...



సినిమాలను మించిన

డబుల్ పోజ్

34 కోట్లు వెనక్కి రాగానే పొగడ్తలా?

ఇటు ప్రశంస.. అటు అవిశ్వాసమా?

బీజేపీ హోదా ఇవ్వనంటుంటే ఆ పార్టీయే ఇస్తుందంటారా?

ఎవరి చెవిలో పూలు పెడతారు?

వైసీపీపై యనమల, కళా విసుర్లు 15

ఏమని చెప్పేది?

ఓవైపు పార్టీ.. మరోవైపు రాష్ట్ర ప్రయోజనం

ఏపీ బీజేపీ నేతల ఇరకాటం

ప్రజాగ్రహంపై ఆందోళన

జనంలోకి వెళ్లేదెలా?

నేడు కోర్ కమిటీ భేటీ



2.55 లక్షల మందికి

ఆదరణ

125 బీసీ కులాలకు ప్రత్యక్ష లబ్ధి

90% రాయితీతో ఉపకరణాలు

3 శ్లాబులుగా స్కీము అమలు

30వేలు దాటితే 'ఆదరణ ప్లస్'

మార్గదర్శకాలు విడుదల 14

యూసీలపై బొంకుడు!

ఇవ్వలేదని కేంద్రం, బీజేపీ నేతల బుకాయింపు

కేంద్ర బృందం పర్యటనతో తప్పని తేలిన వైనం

యూసీలు అందాయి.. పనులు భేషుగ్గా ఉన్నాయి

తాత్కాలిక అసెంబ్లీ, సచివాలయానికి ఇంకా రూ.650 కోట్లు ఇవ్వండి

డ్రైనేజీ పనులకు మరో రూ.115 కోట్లు

రాజధానిలో పర్యటించి కేంద్రానికి నివేదిక

15





చూసినంతనే పాపాలు తొలగించే నర్మద


పరంజ్యోతి



సరస్వతీ నదీజలం మూడు రోజుల్లో పాపాలను పోగొడుతుంది. యమునా జలాలు ఏడు రోజుల్లో.. గంగానది స్నానం చేసిన వెంటనే.. పాపాలను పోగొడతాయి. కానీ.. నర్మదానది మాత్రం దర్శనమాత్రాననే సర్వపాపాలనూ పోగొడుతుందని మత్స్యపురాణం చెబుతోంది. మిగతా నదులకు, నర్మదకు అంత భేదం. ఆ నదిలో స్నానం చేశారా.. నీటిని కనీసం ముట్టుకున్నారా.. తాగారా అన్నదానితో సంబధం లేదు. ఆ నది పేరు నర్మద అని తెలియకపోయినా.. ఒక్కసారి ఆ నది వంక చూస్తే చాలు. నదీతీర ప్రాంతంలోనే కాదు.. కలశంలో ఉన్న నర్మదాజలాలను చూసినా చాలు.. ఆవిడ ప్రీతిపొంది అనుగ్రహించేస్తుంది. ఇది మిగిలిన నదులకు అన్వయం కాదు. ఇంకా విశేషమేమిటంటే.. నర్మదానది జలాలను పుక్కిటపట్టి ఉమిస్తే ఒక యాగం చేసిన ఫలితం లభిస్తుంది. ఒకానొకప్పుడు పరమశివుడు ఋక్షపర్వతం మీద తపస్సు చేస్తుంటే ఆయన లోంచి పుట్టిన ఘర్మజలం నదీప్రవాహంగా బయల్దేరింది. అప్పుడా హరుడు.. 'నీయందు నీరు సమృద్ధమగుగాక, నీవు ఎండిపోకుండెదవు గాక' అని వరమిచ్చాడు. అందుకే నర్మదానది జలాలు అడుగంటడం ఉండదు. ప్రళయం సంభవించినప్పుడు మార్కండేయుడికి వటపత్రశాయి దర్శనమైంది నర్మదా నది జలాలలోనే. ఒక రావి ఆకు మీద పడుకుని ప్రళయజలాలలో తేలుతున్నట్లు ఉండి.. చేత్తో తన కాలు పట్టుకుని కాలి బొటనవేలు నోట్లో పెట్టుకుని చీకుతూ కనిపించిన కృష్ణ పరమాత్మను స్తోత్రం చేసిన మార్కండేయుడు ఆయనలోకి వెళ్లిపోయాడు. మళ్లీ పునఃసృష్టియందు బయటికి వచ్చాడు. అందుకే శంకరుల వారు 'జగల్లయే మహాభయే మృకండుసూను హర్మ్యదే' అంటూ నర్మదాదేవి పాదాలకు నమస్కరించారు.

- చాగంటి కోటేశ్వరరావు శర్మ

సోషల్ మాఫియా



(మొదటి పేజీ తరువాయి)

వ్యూస్‌ల కోసం దిగజారుడు కథనాలతో వ్యక్తిత్వ హననం యథేచ్ఛగా సాగిపోతోంది. ట్వీట్‌కీ ట్వీట్‌కీ..పోస్ట్‌కీ పోస్ట్‌కీ మధ్య.. నిజమైన వార్త తన నమ్మకాన్ని నిలబెట్టుకోవడానికి ప్రతి క్షణం డీఎన్ఏ పరీక్షను ఎదుర్కొంటోంది! నిజం గడప దాటేసరికి అబద్ధం ప్రపంచాన్ని చుట్టేస్తుందట....! ఇది ఏ మీడియా లేని రోజుల నుంచీ చెబుతున్న మాట. ఆ తర్వాత రేడియో, పేపర్, టీవీ... ఇలా పలు ప్రసార మాధ్యమాలొచ్చాయి. వాటిపై ఎంతో కొంత నియంత్రణ ఉంది. ఇప్పుడు సోషల్ మీడియా వచ్చాక పరిస్థితి మరింత ఘోరంగా మారింది. ఇక్కడ నిప్పు లేకుండానే దుష్ప్రచారాల పొగలు సెగలు కక్కుతున్నాయ్! కడుపు మంట కొద్దో, కుట్రతోనే ఎవరో బాధ్యత లేకుండా పోస్టులు పెడితే షేర్లు.. ఫార్వార్డ్‌లు.. రీట్వీట్లతో వ్యక్తులు, సెలబ్రిటీల జీవితాలను సుడిగుండంలో పడేస్తున్నారు. సొంత ప్రయోజనాలను నెరవేర్చుకునేందుకు ప్రత్యర్థులపై ఫేస్‌బుక్, యూట్యూబ్, ట్విటర్లలో బురద జల్లిస్తున్నారు. లేనివి ఉన్నట్టుగా కల్పించి, కథలల్లి వైరల్ చేస్తున్నారు. వ్యక్తుల పరువు రోడ్డుకీడ్చి కుటుంబ సభ్యులకు మనశ్శాంతి లేకుండా చేస్తున్నారు.

వ్యవస్థీకృతంగా..!

చాలా మందికి తెలియని నిజమేంటంటే.. ఫేక్ న్యూస్ వ్యాప్తి గాలివాటుగా జరగదు. పకడ్బందీగా వ్యవస్థీకృతంగా జరుగుతుంది. కొన్ని రకాల వెబ్‌సైట్ల నిర్వాహకులు, కొందరు వ్యక్తులు తమ నైపుణ్యాన్నంతా రంగరించి ఆసక్తికరమైన కథనాలను రూపొందించి చూడగానే ఆకట్టుకునే హెడ్డింగ్స్‌తో ఆన్‌లైన్‌లో ట్యాగ్ చేస్తారు. ఎన్ని ఎక్కువ క్లిక్కులు వస్తే వారికి అంత సంపాదన. ఉదాహరణకు.. ఒక యూట్యూబ్ చానల్‌నే తీసుకుంటే ఏడాదికి 1000 మంది సబ్‌స్క్రైబర్లు ఉండి, ఏడాదిలో 4000 గంటలపాటు వీక్షకులు ఆ చానల్‌ను చూస్తే.. ఆ చానల్ యూట్యూబ్ పార్ట్‌నర్‌షిప్ ప్రోగ్రామ్‌లో భాగమవుతుంది. వారి కంటెంట్ మధ్యలో యాడ్స్ వస్తాయి. తద్వారా ఆదాయం వస్తుంది. మెయిన్‌స్ట్రీమ్ చానళ్లు యూట్యూబ్‌లో కంటెంట్ పెడితే అందరూ చూస్తారు. మరి ఊరూపేరూ లేని వ్యక్తులు ఎవరో ఏదో యూట్యూబ్ చానల్ పెడితే అది ప్రజలకు తెలిసేదెలా? అక్కడే ఈ దుష్ప్రచార ఎజెండా రంగంలోకి వస్తుంది. అప్పటికి ట్రెండింగ్‌లో ఉన్న టాపిక్‌లనో.. సెలబ్రిటీలనో లక్ష్యంగా చేసుకుని.. 'యాంకర్‌తో నటుడి పెళ్లి (నిజంగా కాదు.. అదేదో షూటింగ్‌లో సీన్ అయి ఉంటుంది)' 'రాత్రికి అది లేనిదే నిద్రపట్టదు: ప్రముఖ హీరోయిన్ (జ్యూస్ తాగనిదే నిద్రపట్టదని ఆ హీరోయిన్ చెప్పి ఉంటుంది)' తరహాలో తప్పుదోవ పట్టించే శీర్షిక ఒకటి పెట్టి తమ చానల్‌లో పెడతారు. కుతూహలం కొద్దీ వీక్షకులు ఆ వీడియోను క్లిక్ చేస్తారు. ఆ వీడియోలకు వ్యూయర్‌షిప్ పెరుగుతున్న కొద్దీ ఆదాయం పెరుగుతుంది. అదేసమయంలో.. ఆ వీడియో ఫేస్‌బుక్, ట్విటర్, వాట్సాప్‌లలో షేర్ అయ్యి అసలు విషయం మరుగున పడి అవాస్తవాలు, అభూతకల్పనలే నిజాలుగా చలామణీ అయిపోతాయి.

మనమూ కారణమే..

సోషల్ మీడియాలో ఫేక్ న్యూస్ ప్రచారం కావడానికి తెలిసో తెలియకో సామాన్యులు కూడా కారణమవుతున్నారు. ఉదాహరణకు.. మనకు ఒక పార్టీ మీదో, ఒక కులం మీదో, మతం మీదో ఒక అభిప్రాయం ఉంటుంది. దానికి ఊతమిచ్చే పోస్టు ఏదైనా కనపడితే వెంటనే దాన్ని షేర్ చేస్తాం. వాట్సప్‌లో అయితే మనకు తెలిసినవారందరికీ, గ్రూపులకు ఫార్వర్డ్ చేసేస్తాం. అతివాదులైనా, మితవాదులైనా, అసాంఘిక శక్తులైనా.. ఈ బలహీనతనే వినియోగించుకుని ప్రత్యేకంగా అదే పనిలో నిమగ్నులై ఉంటారు. సామాన్యులు ప్రచారం చేయనంతవరకూ వదంతులు వ్యాప్తి చెందవు. మామూలు వ్యక్తులు కూడా స్పందించడం ప్రారంభిస్తే మాత్రం ఆ దుష్ప్రచారాన్ని ఆపడం చాలా కష్టం. ప్రధాన స్రవంతి ప్రసార మాధ్యమాలు, పత్రికలు.. ఆ ప్రచారం కట్టుకథేనని రోజుల తరబడి విస్తృత ప్రచారం చేస్తేనే ఆగుతుంది. గోధుమ పిండిలో ప్లాస్టిక్ ఉందంటూ ఇటీవలికాలంలో జరిగిన దుష్ప్రచారమే ఇందుకు ఉదాహరణ. సదరు గోధుమ పిండి కంపెనీ పేపర్లలో, టీవీల్లో ప్రకటనలు ఇచ్చాక.. దానిపై పత్రికల్లో కథనాలు వచ్చాక మాత్రమే దానికి అడ్డుకట్ట పడింది.



ప్రజల కోసం కొట్లాడుతామేగానీ..

తెలంగాణ మంత్రి ఈటల రాజేందర్ బీజేపీలో చేరుతున్నారంటూ వస్తున్న వార్తలపై ఆయన స్పందించారు. "నేను బీజేపీలో చేరుతున్నట్లు సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేస్తున్నారు. నా గురించి నా సైద్ధాంతిక విలువల గురించి తెలిసినవారు అటువంటి ప్రచారం చేయరు. చరిత్ర కాలగర్భంలో కలిసిపోతుందా? ఇన్నేళ్లలో సంపాదించుకున్నది క్యారెక్టర్. పైసలు, పదవులు వస్తాయి పోతాయి. హృదయం అనేది ఒకటి ఉంటుంది. దానికి గాయం చేస్తే ఏమనాలి? నేను బీజేపీలోనో కాంగ్రెస్‌లోనో చేరుతానని తప్పుడువార్తలు ఎందుకు పుట్టిస్తున్నారో తెలియదు. మాలాంటివాళ్లం ప్రజలకోసం కొట్లాడుతామేగానీ.. తప్పుడు పనులు చేయం."

నేతలనూ ఇబ్బందిపెట్టగలరు

సెలబ్రిటీలు, నాయకులపైనా దుష్ప్రచారం జరుగుతోంది. హరీశ్‌రావు పార్టీ మారుతున్నారన్న ప్రచారమూ అలాంటిదే. ఆయన స్వయంగా విలేకరుల సమావేశం పెట్టి చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో 60 స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థుల జాబితా ఇదేనంటూ ఇటీవల సోషల్ మీడియాలో ప్రచారమైన పోస్ట్ తెలంగాణవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. దీనివల్ల పార్టీలోనే కుమ్ములాట వచ్చే ప్రమాదం ఉండడంతో టీపీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్ రెడ్డి రంగంలోకి దిగి వివరణ ఇవ్వాల్సి వచ్చింది. పార్టీ ఎలాంటి జాబితానూ విడుదల చేయడం లేదని, కాంగ్రెస్ శ్రేణులను గందరగోళపరిచే కుట్ర ఇదని చెప్పారు. కిషన్‌రెడ్డి టీఆర్ఎస్‌లో చేరుతారన్న ప్రచారమూ ఇలాంటిదే. ఆయన ఆ దుష్ప్రచారాన్ని తీవ్రంగా ఖండించారు. వేలమంది కేసీఆర్‌లు, లక్షల సంఖ్యలో టీఆర్ఎస్ పార్టీలు వచ్చినా తనను ప్రలోభ పెట్టలేరని కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు.

ప్రత్యేక విభాగాలు పెట్టి మరీ

కొన్ని రాజకీయ పార్టీలైతే సోషల్ మీడియాలో దుష్ప్రచారం కోసం ఏకంగా ప్రత్యేక విభాగాలనే ఏర్పాటు చేసి జీతాలిచ్చి మరీ ప్రత్యర్థి పార్టీలపై, ఆ పార్టీ నాయకులపై బురదజల్లిన సందర్భాలూ మనకు కొత్తవేం కాదు. ఈ కిరాయి మూకలు బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తూ ప్రత్యర్థులపై బురద జల్లడమే లక్ష్యంగా దుర్మార్గంగా వ్యవహరిస్తుంటాయి. ప్రముఖుల స్థాయిని దిగజార్చే పదజాలం.. వారిని కించపరిచేలా మార్ఫింగ్ చేసిన చిత్రాలు ఉంటాయి. ఆంధ్రప్రదేశ్ శాసన మండలిని, ఏపీ మంత్రి నారా లోకేశ్‌ను కించపరిచేలా పెట్టిన పోస్టులు ఈ కోవలోనివే. ఇంకో ఉదాహరణ.. గత ఏడాది ఏపీలో నంద్యాల నియోజకవర్గానికి ఉప ఎన్నికలు జరిగినప్పుడు టీడీపీ ఎమ్మెల్యే బొండా ఉమ.. నంద్యాలలో టీడీపీ ఓడిపోతే తాను గుండు కొట్టించుకుంటానని, వైసీపీ ఓడితే రోజా గుండు కొట్టించుకుంటారా అని సవాల్ విసిరారు. దీనికి రోజా స్పందించలేదు. ఎన్నికల్లో వైసీపీ ఓడిపోయాక సోషల్ మీడియాలో రోజాపై విస్తృతంగా దుష్ప్రచారం ప్రారంభమైంది. గుండు కొట్టించుకున్నట్టుగా ఆమె ఫొటోను మార్ఫింగ్ చేసి ఫేస్‌బుక్‌లో, ట్విటర్‌లో, వాట్సాప్‌లో వైరల్ చేశారు. దీనిపై రోజా తీవ్రంగా స్పందించినప్పటికీ.. ఒక దశలో తట్టుకోలేక కన్నీరు పెట్టారు. ప్రత్యర్థి హీరోల సినిమాలు విడుదలైనప్పుడు అభిమానులు పరస్పరం ప్రచారంలో పెట్టే మీమ్స్, వాట్సాప్ పోస్టులైతే సభ్యసమాజం తలదించుకునే బూతు మాటలతో ఉంటాయి.



సాయి పల్లవి-గంటా కుమారుడిపై రూమర్స్

ఏపీ మంత్రి గంటా శ్రీనివాసరావు కుమారుడు రవితేజ, హీరోయిన్ సాయిపల్లవితో ప్రేమించుకుంటున్నారని.. త్వరలో పెళ్లి చేసుకోబోతున్నారని ఫేక్ న్యూస్ యూ-ట్యూబ్, ఫేస్‌బుక్‌లో వైరల్ అయింది. ఇది పూర్తి నిరాధారమైన వార్త అని చివరకు గంటా వివరణ ఇవ్వాల్సి వచ్చింది. రవితేజ-సాయిపల్లవి మధ్య ఎలాంటి సంబంధం లేదని ఆయన స్పష్టం చేశారు. తన కుమారుడికి ఇప్పటికే పెళ్లయిందని గంటా తెలిపారు.

అనంతలో వాట్సాప్ వార్

ఏపీలోని అనంతపురం నగరపాలక సంస్థ వేదికగా ఎంపీ జేసీ దివాకర్ రెడ్డి వర్గీయులు, ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి వర్గీయుల మధ్య కొంతకాలంగా సాగుతున్న ఆధిపత్య పోరు వాట్సాప్ వార్‌గా మారింది. ఇరు వర్గాలూ వాట్సప్‌లో దూషణభూషణలకు, దుష్ప్రచారాలకు, బూతులకు దిగడంతో వ్యవహారం పోలీస్‌స్టేషన్ దాకా చేరింది. చివరకు జిల్లా పోలీసు యంత్రాంగం జోక్యం, కౌన్సెలింగ్‌లు, హెచ్చరికలతో సమస్య సద్దుమణిగింది. తెలుగు రాష్ట్రాల్లో ఇప్పటికీ వాట్సప్ గ్రూపుల్లో కులాల పేరుతో ఘోరాతిఘోరమైన ప్రచారం జరుగుతోంది. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఇంట విషాదం అలముకుందని పవన్ భార్య అన్నా లెజెనోవా తల్లి మరణించారని, ఆ వార్త తెలిసిన చిరంజీవి, సురేఖ ఆందోళనతో పవన్ ఇంటికి వెళ్లి ఓదార్చారని యూ-ట్యూబ్‌లో ఓ వార్త ట్రెండ్ అయింది. హీరో శ్రీకాంత్ ప్రమాదానికి గురయ్యారని ఆయన పరిస్థితి విషమంగా ఉందంటూ ఓ యూట్యూబ్ చానల్ తప్పుడు వార్త సృష్టించింది.

- ఆంధ్రజ్యోతి న్యూస్‌నెట్‌వర్క్

నాదెండ్ల మనోహర్ పోటీ కథ!



నాదెండ్ల మనోహర్ వచ్చే ఎన్నికల్లో మల్కాజ్‌గిరి పార్లమెంటు స్థానం నుంచి పోటీ చేస్తారని సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం జరుగుతోంది. ఇవన్నీ కట్టుకథలని ఆయన కొట్టిపడేశారు. "ఒకసారి కూకట్‌పల్లి నుంచి.. ఇంకోసారి జూబ్లీహిల్స్ నుంచి..మరోసారి శేరిలింగంపల్లి నుంచి పోటీ చేస్తాననే ప్రచారాలు సోషల్ మీడియాలో జరుగుతున్నాయి. ఫొటో పెట్టడం, 4 లైన్లు రాయటం అలవాటుగా మారింది." అన్నారు.

మీడియానూ వాడేస్తున్నారు!



సోషల్ మీడియాను స్వప్రయోజనాలకు వాడుకుంటున్న అరాచకశక్తులు.. వారితో ఏ సంబంధమూ లేని మీడియాను కూడా ఆ బురదలోకి లాగేస్తున్నాయి. ఉదాహరణకు.. టీవీచానెళ్లు, పత్రికల లోగోలను పెట్టి ఏదో ఒక పిచ్చి వార్తను ట్విటర్, ఫేస్‌బుక్, వాట్సాప్‌ల్లో వ్యాపింపజేస్తారు. కొంతమందికి దాన్ని చూడగానే అది ఫేక్ వార్త అని తెలిసిపోతుంది గానీ.. టెక్నాలజీ మీద అంతగా అవగాహన లేనివారు అది నిజమేనేమోనని నమ్మే ప్రమాదం కూడా ఉంది.

ప్రత్యేక చట్టం కావాలి



సామాజిక మాధ్యమాల్లో జరుగుతున్న అసత్య ప్రచారాలను కట్టడి చేసేందుకు ఇప్పటి వరకూ ఎలాంటి చట్టం లేదు. సామాజిక మాధ్యమాల్లో జరిగే దుష్ప్రచారాలపై సెక్షన్ 499 కింద క్రిమినల్ కేసు పెట్టడం మినహా మరో మార్గం లేదు. ఇందుకోసం ప్రత్యేకంగా చట్టం రూపొందించాల్సిన అవసరం ఉందని జస్టిస్ చలమేశ్వర్ ఢిల్లీ కళాశాల విద్యార్థికి సంబంధించిన కేసులో వ్యాఖ్యానించారు. నిజానికి మెయిల్స్, ఫేస్‌బుక్ తదితర మాధ్యమాల ద్వారా చక్కర్లు కొట్టే సందేశాల మూలాలను ఐపీ అడ్రస్‌ల ద్వారా తెలుసుకునే వీలుంది. వాట్సాప్ మెసెంజర్ ద్వారా వ్యాపించే సందేశాలను ఒకరి నుంచి మరోకరికి పంపుకుంటూ ఉంటారు కాబట్టి వాటి మూలాలు కనుక్కోవడం అసాధ్యంగా మారుతున్నది. సామాజిక మాధ్యమాల్లో జరిగే ప్రచారాన్ని కట్టడి చేసేందుకు ప్రత్యేక మార్గదర్శకాలు రూపొందించే అంశంపై 'లా కమిషన్' అధ్యయనం చేస్తున్నది. నిపుణుల అభిప్రాయాలు సేకరించి, కట్టుదిట్టమైన సూత్రాలు రూపొందించే పనిలో ఉంది.

-వేదాంతం సీతారామావధాని,
భారత సుప్రీంకోర్టు మాజీ సెక్రటరీ జనరల్, హైదరాబాద్

ఎవరికి వారు బాధ్యత తీసుకుంటే అరికట్టడం సాధ్యమే!

ఫేక్‌న్యూస్ క్రియేట్ చేసేవారు డబ్బు కోసమే ఆ పని చేస్తారు. అలాగే, రాజకీయ పార్టీల సోషల్‌మీడియా వింగ్స్ వల్ల ప్రత్యర్థి పార్టీలకు నష్టం జరిగే అవకాశాలను కాదనలేం. నిజానికి 30% ఈ ఫేక్ న్యూస్ పార్టీల సోషల్ మీడియా వింగ్స్ వల్లనే ప్రచారమవుతోందని అంచనా. యూట్యూబ్ చానల్స్ వచ్చిన తరువాత పలు మీడియా చానళ్లు సైతం ఈ రెవెన్యూ కోసం తప్పుదోవ పట్టించే శీర్షికలు పెడుతున్నాయి. ఒకప్పుడు ఏ ప్రచారం జరిగినా పాత్రికేయులు ధ్రువీకరించుకున్న తర్వాతే ఇచ్చేవారు. ఇప్పుడు పోటీ వల్ల.. ఏదో ఒక న్యూస్ ఉంటే చాలన్న స్థితికి వచ్చేశాం. దీన్ని నియంత్రించడం కష్టం. ఫేక్‌న్యూస్ క్రియేట్ చేసే వాళ్లపై కేసులు పెట్టి జైళ్లలో పెడితే కొంతమేరకు వీటికి అడ్డుకట్టవేయవచ్చు. అలాగే ఎవరికి వారు బాధ్యత తీసుకుని.. అలాంటి వార్తలను వేరొకరికి పంపకుండా నిగ్రహించుకోగలిగితే దీన్ని అరికట్టడం సాధ్యమే!

-నల్లమోతు శ్రీధర్, సాంకేతిక నిపుణులు

అశ్లీల మార్ఫింగ్‌కు మూడేళ్ల జైలు

▸▸ ఐటీ చట్టం సెక్షన్ 67 కింద కేసు



సోషల్ మీడియాను దుర్వినియోగం చేసేవారిపై చట్టప్రకారం చర్యలు తీసుకునే వెసులుబాటు ఉంది. నిందితులపై ఐటీ చట్టం సెక్షన్ 67 కింద పోలీసులు కేసు నమోదు చేస్తారు. నేరం రుజువైతే నిందితుడికి మూడేళ్ల వరకు జైలు శిక్ష పడుతుంది. సోషల్ మీడియాను దుర్వినియోగం చేస్తే పోలీసులు రెండు రకాలుగా కేసులు నమోదు చేస్తారు. ఒకటి... అశ్లీలం ఉంటే, రెండోది... ఎదుటివారి పరువుకు భంగం కలిగితే కోర్టు ఆదేశాల మేరకు కేసులు నమోదు చేస్తారు. బాధితులు స్థానిక పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయవచ్చు. అయితే.. ఫొటోలు, వీడియోల్లో అశ్లీలం లేకుండా పరువుకు భంగం కలిగించే విధంగా మార్ఫింగ్ చేయడం, ఇష్టం వచ్చిన రాతలు రాసే వారిపై నిబంధనల ప్రకారం పోలీసులు కేసు నమోదు చేసే అవకాశం ఉండదు. బాధితులు కోర్టును ఆశ్రయించాలి. కోర్టు ఆదేశాల మేరకు కేసు నమోదు చేస్తారు.

-సీఐడీ (సైబర్ క్రైం) ఎస్పీ రామ్మోహన్

లోకం తీరు



ఉష్ణోగ్రతలు

కేంద్రం	గరిష్ఠం	కనిష్ఠం
కర్నూలు	38.3	22.6
కడప	38.0	22.0
గుంటూరు	38.0	22.0
అనంతపురం	37.6	16.4
హైదరాబాద్	37.0	21.5
విజయవాడ	35.5	23.2
చిత్తూరు	35.0	18.7
విశాఖపట్నం	34.8	22.0



మందిరం నిర్మించేది మేమే!

రామమందిరం విషయంలో ఇప్పటివరకు బీజేపీ-ఆర్ఎస్ఎస్ రాజకీయం చేస్తూ వచ్చాయి. మందిర నిర్మాణం వాటి వల్ల కాదు. అయోధ్యలో మేమే(ఆర్జేడీ) ఆలయాన్ని నిర్మిస్తాం.

- తేజ్ ప్రతాప్ యాదవ్
(ఆర్జేడీ చీఫ్ లాలూ కుమారుడు)




ఆజంఖాన్.. ఖిల్జీ ఒకటే

పద్మావత్ సినిమాలో ఖిల్జీ విలన్ పాత్రను చూస్తుంటే సమాజ్‌వాదీ పార్టీ సీనియర్ నేత ఆజంఖాన్ గుర్తొచ్చారు. ఎన్నికల్లో నేను పోటీ చేసినప్పుడు ఆయన ఎలా వేధించారో గుర్తొచ్చింది. యూపీలోని రాంపూర్ నియోజకవర్గం నుంచి నేను ఎన్నిక కాకుండా ఆజంఖాన్ శతవిధాలా అడ్డుపడ్డారు.

- సినీనటి జయప్రద

నేడు పల్స్ పోలియో

అమరావతి, మార్చి 10(ఆంధ్రజ్యోతి): రాష్ట్రవ్యాప్తంగా రెండో విడత పల్స్ పోలియో కార్యక్రమం ఆదివారం నిర్వహించనున్నారు. ఇందుకు ఆరోగ్యశాఖ ఏర్పాట్లు పూర్తి చేసింది. 5 ఏళ్లలోపు 50,90,132 మంది చిన్నారులు లక్ష్యం కాగా, 65,75,680 వ్యాక్సిన్లను, 37,538 బూత్‌లను సిద్ధం చేశారు. తొలిరోజు ఉదయం 7 గంటల నుంచి ఆయా బూత్‌లలో, సోమవారం నుంచి ఇంటింటికీ తిరిగి చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తారు. కార్యక్రమ పర్యవేక్షణకు ఆరోగ్యశాఖ 13 జిల్లాలకు ప్రత్యేక అధికారులను నియమించింది.



నిద్రలేమి.. జన్యులోపం!

లాస్ ఏంజెలిస్, మార్చి 10: సరిగా నిద్రపట్టడం లేదనే ఫిర్యాదులు తరచూ వింటుంటాం. కొందరు నిద్ర మాత్రలు వేసుకోవాల్సిన పరిస్థితి. మానసిక, శారీరక సమస్యల వల్ల ఈ రుగ్మత వచ్చే అవకాశం ఉంటుందని తెలుసు. అవి మాత్రమే కాదు.. జన్యులోపం వల్ల కూడా నిద్రలేమి సమస్య ఉత్పన్నమయ్యే అవకాశం ఉంటుందని అమెరికాలోని యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియా శాస్త్రవేత్తలు తెలిపారు. నిద్రలేమికి, మానసిక రుగ్మతలకు, మధుమేహానికి గల లింకును కూడా గుర్తించినట్లు వెల్లడించారు.

కొత్త మందులతో చెవుడుకు చెక్

న్యూయార్క్, మార్చి 10: కోక్లియర్ కణాలు.. ధ్వని సరిగా వినిపించేందుకు దోహదం చేసే కణాలు. సైక్లిన్ డిపెండెంట్ కైనేస్(సీడీకే2) అనే ఎంజైమ్ వీటి పనితీరును అడ్డుకొని వినికిడి లోపాన్ని కలిగిస్తుంది. ఆ ఎంజైమ్‌ను నియంత్రిస్తే చెవుడుక్ చెక్‌పెట్టవచ్చని, దానికి 'కెన్‌పాలోన్' అనే సమ్మేళనం ఉపయుక్తంగా పనిచేస్తుందని అమెరికాలోని రాక్‌ఫెల్లర్ యూనివర్సిటీ శాస్త్రవేత్తలు తెలిపారు. వినికిడి లోపాన్ని సరిచేసేందుకు దాదాపు 4వేల రకాల ఔషధాలను పరీక్షించగా కెన్‌పాలోన్ సీడీకే2 ఎంజైమ్‌ను అణిచిపెట్టి ఉంచిందని వివరించారు.

శ్రీవారిసేవలో హైకోర్టు న్యాయమూర్తి


ఆలయం ముందు సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ జగన్నాథరావు

తిరుమల, మార్చి 10: తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామిని శనివారం తెలుగు రాష్ట్రాల ఉమ్మడి హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎంఎస్ రామచంద్రరావు దర్శించుకున్నారు. ఉదయం వీఐపీ బ్రేక్‌లో ఆయన తన తండ్రి, సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ జగన్నాథరావుతో వచ్చి ధ్వజస్తంభానికి మొక్కుకుని శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేసి ప్రసాదాలు అందజేశారు.

బస్సు టైరు ఊడి పొలాల్లో పడింది!

» తప్పిన ప్రమాదం



డోన్(రూరల్), మార్చి 10: కర్నూలు జిల్లాలో పెను ప్రమాదం తప్పింది. డోన్ ఆర్టీసీ డిపోకు చెందిన తెలుగు వెలుగు బస్సు 20 మంది ప్రయాణికులతో శనివారం మధ్యాహ్నం రాచర్ల నుంచి డోన్‌కు బయలుదేరింది. గోసానిపల్లె గ్రామ సమీపంలో బస్సు వెనుక టైరు ఊడిపోయి పొలాల్లో పడింది. ఒక్కసారిగా శబ్దంతో పాటు కుదుపు వచ్చి, ప్రయాణికులు ఒకరిమీద ఒకరు పడ్డారు. ఆ సమయంలో బస్సు వేగం తక్కువగా ఉండడంతో పెను ప్రమాదం తప్పింది. టైరు ఊడిపోగానే కాస్త ముందుకు వెళ్లి నిలిచిపోగా.. ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారు.

అదుపులో అతిసారం

» మరణాలకు ఈకోలినే కారణం
» గుంటూరు డీఎంహెచ్‌వో స్పష్టీకరణ
» వాటర్ రిజర్వాయర్లలో 'సూపర్ క్లోరినేషన్'

గుంటూరు (మెడికల్), మార్చి 10: గుంటూరు నగరంలో ఇటీవల అతిసారం మరణాలకు తాగునీటిలో కలిసిన ఈకొలి (ఏషరీషియా కొలి) బ్యాక్టీరియానే కారణమని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ జె యాస్మిన్ వెల్లడించారు. గుంటూరు ప్రభుత్వాస్పత్రిలో శనివారం విలేకరుల సమావేశంలో సూపరింటెండెంట్ డాక్టర్ డీఎస్ రాజునాయుడుతో కలిసి ఆమె మాట్లాడారు. అతిసారం ప్రబలిన ఆనందపేట, పాత గుంటూరు, సంగడిగుంట తదితర ప్రాంతాల్లో నీటి నమూనాలు సేకరించి.. గుంటూరు మెడికల్ కాలేజీలోని రీజనల్ వాటర్ ల్యాబొరేటరీలో పరీక్షించినట్లు తెలిపారు. 92 శాతం నమూనాల్లో ఈకొలి బ్యాక్టీరియా ఉన్నట్లు నివేదికలు వచ్చాయని చెప్పారు. మిగిలిన నమూనాల్లో క్లెప్సెల్లా, ఇతర సూక్ష్మజీవులు ఉన్నట్లు తేలిందన్నారు. నగరంలోని ఆరు డివిజన్లలో అతిసారంతో బాధపడున్న 962 మందిని గుర్తించినట్లు తెలిపారు. బాధితులకు గుంటూరు ప్రభుత్వాస్పత్రిలో చికిత్సలు చేసినట్లు వివరించారు. నీటి నమూనాల్లో ఈకొలి ఉన్నట్లు గుర్తించడంతో చికిత్సల్లో సిప్రోఫ్లాక్సిన్, డాక్సిసైక్లిన్, మెట్రోనిడజోల్ వాడామని, రోగులు పూర్తిగా కోలుకుంటున్నట్లు చెప్పారు. ప్రస్తుతం నగరంలో పరిస్థితి పూర్తి అదుపులో ఉందని డీఎంహెచ్‌వో ప్రకటించారు. అతిసారం ప్రబలిన ప్రాంతాల్లో 50 వేల ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశామని చెప్పారు.

తీవ్రత తగ్గుముఖం

అతిసారం తీవ్రత తగ్గడంతో పాటు ప్రభుత్వాస్పత్రికి వస్తున్న రోగుల సంఖ్య శనివారం 125కు తగ్గిందని సూపరింటెండెంట్ డాక్టర్ డీఎస్ రాజునాయుడు తెలిపారు. 962మంది అతిసారం బాధితుల్లో 295 మందిని ఇన్‌పేషెంట్లుగా చేర్చుకొని చికిత్స చేశామని చెప్పారు. వారిలో 190 మంది కోలుకోవడంతో డిశ్చార్జ్ చేశామని, ప్రస్తుతం 105 మంది చికిత్స పొందుతున్నారని వివరించారు. 20 మందిని జీజీహెచ్ నుంచి ప్రైవేటు వైద్యశాలలకు పంపామని తెలిపారు. ప్రభుత్వాస్పత్రిలో 4, ప్రభుత్వ జ్వరాల ఆస్పత్రిలో 1, ప్రైవేటు ఆస్పత్రుల్లో 3 మరణాలు నమోదైనట్లు చెప్పారు. రోగుల సంఖ్య తగ్గడంతో 6 డయేరియా వార్డుల్లో ఒకటి శనివారం తొలగించామన్నారు.


రిజర్వాయర్‌లో సూపర్ క్లోరినేషన్ చేస్తున్న సిబ్బంది


మాట్లాడుతున్న డాక్టర్ రాజునాయుడు, డీఎంహెచ్‌వో యాస్మిన్

నివారణ చర్యలు వేగవంతం

యుద్ధప్రాతిపదికన అతిసారం నివారణ చర్యలను గుంటూరు నగర పాలక సంస్థ చేపట్టింది. ప్రధానంగా కలుషిత నీటి ద్వారా డయేరియా ప్రబలినట్లు నిర్ధారణ కావడంతో నీటి వనరులను శుభ్రం చేయడంపై దృష్టి సారించారు. నగర పాలక సంస్థ కమిషనర్ చల్లా అనురాధ పర్యవేక్షణలో నగరంలోని రిజర్వాయర్‌లను, ప్రధాన పైపులైన్లను శుభ్రపరిచేందుకు సూపర్ క్లోరినేషన్ చేపట్టారు. అర్ధరాత్రి 12 గంటల నుంచి తెల్లవారుజామున 3 వరకు సూపర్ క్లోరినేషన్ ప్రక్రియ చేపడుతున్నారు. ఆ సమయంలో కుళాయిల ద్వారా నీరు పట్టుకోవద్దని ప్రకటించారు. ఎల్‌వీఆర్ నగర్, బీఆర్ స్టేడియం, నాజ్‌సెంటర్, నెహ్రూనగర్, శారదా కాలనీ, హనుమయ్య నగర్, కొరిటెపాడు తదితర రిజర్వాయర్‌లను శుభ్రపరిచే ప్రక్రియ పూర్తిచేశారు. గుంటూరులో మొత్తం 23 రిజర్వాయర్‌లు ఉండగా, శనివారం నాటికి 15 రిజర్వాయర్‌లను శుభ్రపరిచారు. ఆదివారం మిగిలిన 8 రిజర్వాయర్‌లను శుభ్రం చేస్తామని అధికారులు తెలిపారు. దీని కోసం విజయవాడ నగర పాలక సంస్థ నుంచి కొన్ని ప్రత్యేక బృందాలను గుంటూరు పంపారు. మొత్తం 60 బృందాలు రంగంలోకి దిగాయి.



ఇబ్బందుల మధ్యే తరలింపు

అతిసారం ప్రభావ కాలనీల్లో కష్టాలు అన్నీఇన్నీ కావు. ఆనందపేటలో డ్రైనేజీ నీరు, మంచినీటి పైపులైన్ల ద్వారా సరఫరా అయ్యే నీరు కలిసి పోవడంతో మూడు వీధుల్లోనూ పైప్‌లైన్ల మరమ్మతుల కోసం తవ్వేశారు. దీంతో ఆ ప్రాంతంలో అతిసార బాధితులను ఆస్పత్రులకు తరలించేందుకు రోడ్డుపై ఖాళీ ఉండట్లేదు.

రాష్ట్ర వ్యాప్తంగా దివ్యాంగుల సర్వే

మచిలీపట్నం టౌన్, మార్చి 10: దివ్యాంగులకు ఇవ్వాల్సిన సేవలను సక్రమంగా సమకూర్చే లక్ష్యంతో రాష్ట్ర వ్యాప్తంగా సర్వశిక్ష అభియాన్ ఆధ్వర్యంలో దివ్యాంగుల సర్వే జరుగుతోంది. ఫిబ్రవరి 16 నుంచి నిర్వహిస్తున్న ఈ సర్వే ఈ నెల 17తో ముగియనుంది. ఎస్ఎస్ఏలో పని చేస్తున్న ఇన్‌క్లూజివ్ ఎడ్యుకేషన్ రిసోర్స్ పర్సన్లు, క్లస్టర్స్ రిసోర్స్ పర్సన్లు, డివిజనల్ స్థాయి మానిటరింగ్ కమిటీ సభ్యులు, డ్రాయింగ్, క్రాఫ్ట్, పార్ట్ టైం ఇన్‌స్ట్రక్టర్లు ఇంటింటికి తిరిగి సర్వే నిర్వహిస్తున్నారు. సహిత విద్యను పటిష్ట పరిచే చర్యల్లో భాగంగా...అంధత్వం, మానసిక వైకల్యం, బధిరత్వం, శారీరక వైకల్యం ఇలా 21 కేటగిరీల్లో ఉన్న దివ్యాంగుల సర్వే జరుగుతోంది.

లక్ష్మయ్య ఐఏఎస్ స్టడీ సర్కిల్ అభ్యర్థి ప్రతిభ

గుంటూరు(విద్య), మార్చి 10: ఏపీపీఎస్సీ విడుదల చేసిన గ్రూపు-2 ఫలితాల్లో డాక్టర్ లక్ష్మయ్య ఐఏఎస్ స్టడీసర్కిల్‌లో సివిల్స్‌కు శిక్షణ పొందుతున్న దుద్దెల అమరేశ్వరి డిప్యూటీ తహసీల్దార్ పోస్టుకు ఎంపిక అయ్యారని డైరెక్టర్ పి పద్మజరాణి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా అమరేశ్వరి మాట్లాడుతూ డాక్టర్ లక్ష్మయ్య ఐఏఎస్ అకాడమి తిరుపతి బ్రాంచిలో కోచింగ్ తీసుకున్నట్లు తెలిపారు. కోచింగ్‌లో అధ్యాపకులు ఇచ్చిన శిక్షణ బాగుందని పేర్కొన్నారు. తమ సంస్థల నుంచి 2011లో గ్రూపు-1 ఆంధ్రప్రదేశ్ నుంచి 20 మంది, తెలంగాణ నుంచి 10మంది, 2017లో గ్రూపు2లో 9మంది, 2017లో సివిల్స్‌లో ఒకరు(ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్), ఎస్ఎస్‌సిలో ఇద్దరు, ఆర్ఆర్‌బిలో ఇద్దరు, పివో,క్లర్క్స్ ఒక్కొక్కరు చొప్పున ఎంపికయ్యారని తెలిపారు.


దుద్దెల అమరేశ్వరిని అభినందిస్తున్న డాక్టర్ లక్ష్మయ్య తదితరులు

సీమలోనే హైకోర్టు: తులసిరెడ్డి డిమాండ్



మదనపల్లె క్రైం, మార్చి 10: రాయలసీమలో హైకోర్టు ఏర్పాటు చేయాలని న్యాయవాదులు చేస్తున్న ఉద్యమానికి కాంగ్రెస్ సీనియర్ నేత తులసిరెడ్డి సంఘీభావం తెలిపారు. చిత్తూరు జిల్లా మదనపల్లెలో శనివారం స్థానిక బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాయలసీమ న్యాయవాదుల జేఏసీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తులసీరెడ్డి మాట్లాడుతూ శ్రీబాగ్ ఒప్పందం ప్రకారం రాయలసీమలో రాజధాని కానీ, హైకోర్టు కానీ ఏర్పాటు చేయాల్సి ఉన్నా పాలకుల నిర్లక్ష్యంతో అమలుకు నోచుకోలేదన్నారు. 60 సంవత్సరాల తర్వాత తిరిగి కొత్తగా ఏర్పడిన రాష్ట్రంలో అయినా రాయలసీమలో హైకోర్టు ఏర్పాటు చేయాలని ఈ ప్రాంత ప్రజలు కోరుకోవడంలో తప్పులేదని చెప్పారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో రాయలసీమలో హైకోర్టు ఏర్పాటు చేసేందుకు ఎటువంటి అభ్యంతరాలు లేవని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు తలచుకుంటే రాయలసీమకు హైకోర్టు వస్తుందన్నారు. అయితే రాజధాని నిర్మాణంలో ప్రపంచ దేశాలను ఆకర్షించే క్రమంలో రాజధానిలోనే అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ఉండాలన్న సీఎం నిర్ణయం కారణంగా.. న్యాయవాదులు 46 రోజులుగా ఉద్యమాలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు.


ప్రత్యేక వాహనంలో వస్తున్న విధుశేఖర భారతి స్వామి

రాజధాని నిర్మాణం నిర్విఘ్నంగా సాగాలి

» విధుశేఖర భారతి స్వామి

విజయవాడ (సత్యనారాయణపురం), మార్చి 10 : నవ్యాంధ్ర రాజధాని నిర్మాణం నిర్విఘ్నంగా సాగాలని, రాష్ట్రాభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు చేస్తున్న ప్రయత్నాలు దిగ్విజయంగా నెరవేరాలని శృంగేరి శారదాపీఠం ఉత్తరాధికారి శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతిస్వామి అన్నారు. ఆంధ్రప్రదేశ్ విజయయాత్రలో భాగంగా 13 రోజుల పర్యటన నిమిత్తం ఆయన శనివారం సాయంత్రం విజయవాడ చేరుకున్నారు. దుర్గాపురంలోని ఘంటసాల వెంకటేశ్వరరావు ప్రభుత్వ సంగీత, నృత్యకళాశాల వద్ద స్వామివారికి ఘనస్వాగతం లభించింది. ఉమ్మడి హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ బి.శివశంకరరావు, జస్టిస్ ఎం.సీతారామమూర్తి, మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమా, తెలంగాణ ఎమ్మెల్యే కొత్తపల్లి దయాకర్, రిటైర్డ్ డీజీపీ టి.సీతారామారావు.. వేదపండితులు, శృంగేరి శారదాపీఠ పరిపాలిత శివరామకృష్ణక్షేత్రం ధర్మాధికారి శిష్టా హనుమత్ ప్రసాద్‌లు పూర్ణకుంభంతో స్వామివారికి స్వాగతం పలికారు. అక్కడినుంచి ప్రత్యేకంగా అలంకరించిన వాహనంలో స్వామిని శివరామ కృష్ణ క్షేత్రానికి తీసుకువచ్చారు. అక్కడ స్వామి అనుగ్రహభాషణ చేస్తూ విజయవాడను వేదభూమిగా వర్ణించారు.

అర్చకుల సమస్యలపై సీఎం చొరవ: ఆనంద సూర్య

విజయవాడ, మార్చి 10(ఆంధ్రజ్యోతి):అర్చకుల సమస్యల పరిష్కారానికి సీఎం చంద్రబాబు ఎంతో చొరవ తీసుకుంటున్నారని రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్ వేమూరి ఆనంద సూర్య పేర్కొన్నారు. విజయవాడలోని సీఎం క్యాంపు కార్యాలయంలో శనివారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. అర్చకులను తప్పుదోవ పట్టించే విధంగా ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి ఐవైఆర్ కృష్ణారావు ప్రవర్తిస్తున్నారని మండిపడ్డారు.

తిరుమలలో
వారాంతపు రద్దీ

» సర్వదర్శనానికి 15 గంటలు

తిరుమల, మార్చి 10 (ఆంధ్రజ్యోతి): వారాంతపు సెలవులతో తిరుమలకు భక్తుల రాక పెరిగింది. నిర్దేశిత 20 వేల దివ్యదర్శన టోకెన్ల జారీ ముగిసినా నడకమార్గంలోనూ భక్తుల తాకిడి తగ్గలేదు. రూ.300 టిక్కెట్లు, దివ్యదర్శన టోకెన్ల స్లాట్ కావడంతో క్యూలైను బయటకు రాలేదు. తమ స్లాట్ సమయం వచ్చేవరకు దివ్యదర్శన భక్తులు చెట్లకింద సేదతీరారు. సర్వదర్శనం క్యూలైను మాత్రం మూడు కిలోమీటర్ల వరకు వ్యాపించింది. రెండో వైకుంఠం క్యూ కాంప్లెక్స్ ముందున్న సర్వదర్శన కాంప్లెక్స్ కూడా భక్తులతో సందడిగా మారింది. సర్వదర్శనానికి 15 గంటల సమయం పడుతుందని టీటీడీ అధికారులు ప్రకటించారు. గదుల కేటాయింపు మధ్యాహ్నానికే ముగిసింది. అనూహ్య రద్దీని దృష్టిలో ఉంచుకుని వీఐపీ బ్రేకు టిక్కెట్లను జేఈవో శ్రీనివాసరాజు కుదించారు.

ఆన్‌లైన్ టిక్కెట్ల కుదింపు

వారాంతపు రోజుల్లో నెలకొనే రద్దీని దృష్టిలో పెట్టుకుని రూ.300 ఆన్‌లైన్ టిక్కెట్ల జారీని టీటీడీ కుదించింది. సర్వ దర్శనం క్యూలో భక్తులకు ఎదురయ్యే సమస్యల దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నారు. సాధారణ రోజుల్లో ఉదయం 9 నుంచి రాత్రి 7 గంటల వరకు 11 స్లాట్లలో దాదాపు 20 వేల రూ.300 ఆన్‌లైన్ టిక్కెట్లను జారీ చేస్తారు. దీనిని శని, ఆదివారాల్లో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల స్లాట్ వరకే పరిమితం చేస్తూ మూడు నెలల కిందటే నిర్ణయం తీసుకున్నారు. ఆ ప్రకారం ఈ శని, ఆదివారాల్లో ఆరు స్లాట్లకు కలిపి దాదాపు 14వేల టిక్కెట్లనే ఆన్‌లైన్‌లో జారీ చేస్తున్నారు.


సర్వదర్శనం క్యూ కాంప్లెక్స్‌లో భక్తుల రద్దీ



బీజాపూర్‌లో పేలిన ప్రెషర్‌బాంబు

» జవాన్‌కు తీవ్ర గాయాలు

చింతూరు, మార్చి 10: ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో మావోయిస్టులు అమర్చిన ప్రెషర్‌బాంబు పేలడంతో ఓ జవాను తీవ్రంగా గాయపడ్డాడు. పామేడు పోలీసుస్టేషన్ పరిధిలోని తిప్పాపురం అటవీ ప్రాంతంలో డీఆర్‌జీ పోలీసులు శనివారం కూంబింగ్ చేపట్టారు. మావోయిస్టులు అమర్చిన ప్రెషర్ బాంబుపై కానిస్టేబుల్ సురాజ్‌మండావి అడుగు వేయడంతో పేలింది. తీవ్రంగా గాయపడిన అతడిని భద్రాచలం ఏరియా ఆస్పత్రికి తరలించారు.

13న ప్రత్యేక హోదాపై ర్యాలీ, ప్రదర్శనలు

» ఏపీఎన్జీవో అధ్యక్షుడు అశోక్‌బాబు

కాకినాడ సిటీ, మార్చి 10 (ఆంధ్రజ్యోతి): ప్రత్యేక హోదా డిమాండ్‌తో ఏపీజేఏసీ ఆధ్వర్యంలో అన్ని జిల్లాల్లో ఉద్యోగులందరూ ఈనెల 13న ప్రత్యేక ర్యాలీలు, ప్రదర్శనలు నిర్వహించనున్నట్లు ఏపీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షుడు పి. అశోక్‌బాబు తెలిపారు. కాకినాడలో శనివారం ఆయన మాట్లాడుతూ ప్రత్యేక హోదా కల్పించకపోవడంతో రాష్ట్రం నష్టపోతున్న నేపథ్యంలో ఉద్యోగుల సామాజిక బాధ్యతగా నిరసన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. తాము కూడా రోడ్డెక్కేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. కంప్యూటరైజేషన్ తర్వాత రాష్ట్రంలో అవినీతి తగ్గుముఖం పట్టిందని, ఈ విషయంలో రెవెన్యూ, పోలీసు విభాగాల్లో ఇంకా కొంతమార్పు రావాల్సి ఉందన్నారు. ఏ రాష్ట్రంలో లేనివిధంగా ఉద్యోగులకు ఇక్కడ జీతాలు అందిస్తున్నారని, వీఆర్వోలు పారదర్శకంగా విధులు నిర్వర్తించి వ్యవస్థకు చెడ్డపేరు రాకుండా చూడాలని కోరారు. వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అశోక్‌బాబు హామీ ఇచ్చారు.

చెన్నై టు చైనా వయా విశాఖ!

» గుట్టుగా ఎర్రచందనం స్మగ్లింగ్
» రూటుమార్చిన స్మగ్లర్లు

(ఆంధ్రజ్యోతి/విశాఖపట్నం)



ఎర్ర చందనం స్మగ్లర్లు రూటు మార్చారు. చెన్నై పోర్టులో నిఘా పెరగడంతో విశాఖను సేఫ్ జోన్‌గా ఎంచుకుంటున్నారు. చిత్తూరు, నెల్లూరు, కడప జిల్లాల్లో కొన్ని ప్రాంతాల్లో మాత్రమే లభ్యమయ్యే ఎర్రచందనానికి ప్రపంచవ్యాప్తంగా మంచి డిమాండ్ ఉంది. దీంతో మన రాష్ట్రంతోపాటు తమిళనాడు, కర్ణాటకల్లోని స్మగ్లర్లు నెట్‌వర్క్‌ను ఏర్పాటుచేసుకున్నారు. మన రాష్ట్రంలో లభ్యమయ్యే ఎర్రచందనాన్ని దుంగలుగా మార్చి చెన్నై పోర్టుకు... అక్కడ నుంచి కంటైనర్ల ద్వారా చైనాకు తరలిస్తున్నారు. చాలాకాలంగా ఈ తంతు నడుస్తోంది. అయితే ఎర్రచందనం స్మగ్లింగ్ నిరోధానికి రాష్ట్ర ప్రభుత్వం తమిళనాడు, కర్ణాటకతో కలిసి ఉమ్మడిగా చర్యలకు ఉపక్రమించింది. ఇందులో భాగంగా చైన్నై పోర్టులో కస్టమ్స్ అధికారులతోపాటు డైరెక్టరేట్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ అధికారులు (డీఆర్ఐ) అధికారులు తనిఖీలు ముమ్మరం చేశారు. ఈ నేపథ్యంలో స్మగ్లర్లు విశాఖ పోర్టులో పెద్దగా తనిఖీలు ఉండకపోవడం గుర్తించారు. దీంతో ఎర్రచందనాన్ని సేకరించిన ప్రదేశంలోనే దుంగలుగా మార్చి.. కంటైనర్లలో రోడ్డుమార్గంలో విశాఖ పోర్టుకు తరలిస్తున్నారు. కర్రతో చేసిన బొమ్మలు, చేపలు...పాల ఉత్పత్తులుగా కన్‌సైన్‌మెంట్ ఫారమ్‌లో చూపించి.. ఇక్కడి నుంచి చైనా, హాంగ్‌కాంగ్, జపాన్‌లకు కంటైనర్‌ను బుక్ చేస్తున్నారు. కస్టమ్స్ అధికారులు కూడా కంటెయినర్ తెరిచేందుకు సవాలక్ష నిబంధనలు ఉండడంతో.. కన్‌సైన్‌మెంట్ ఫారాన్ని మాత్రమే పరిశీలించి వాటిని నౌకలోకి అనుమతించేస్తున్నారు. దీంతో స్మగ్లర్లు విశాఖను సేఫ్ జోన్‌గా మార్చుకున్నారు. 2014లో సుమారు 25 టన్నుల ఎర్రచందనాన్ని తమిళనాడు నుంచి వచ్చిన ఒక లారీ నుంచి విశాఖలో ఒక కంటైనర్‌లోకి లోడ్ చేస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. తాజాగా డీఆర్ఐ అధికారులు విశాఖపట్నం కంటైనర్ టెర్మినల్‌లో రూ.4 కోట్ల విలువైన 10.1 టన్నుల ఎర్రచందనాన్ని స్వాధీనం చేసుకున్నారు. చైనా తరలించేందుకు వీటిని చెన్నై నుంచి కంటెయినర్లలో తీసుకువచ్చినట్టు గుర్తించారు. ఈ వ్యవహారంపై మరింత లోతుగా దర్యాప్తు చేస్తామని డీఆర్ఐ అడిషనల్ డైరెక్టర్ జనరల్ ఎంకే సింగ్ తెలిపారు.



ఆర్కే RK

కొత్తపలుకు

చంద్రుల చక్రం తిరిగేనా?

హమ్మయ్య..!

ఓ పనైపోయింది. ప్రధాని నరేంద్ర మోదీ మంత్రివర్గం నుంచి తెలుగుదేశం పార్టీకి చెందిన మంత్రులు వైదొలిగారు. ఎన్‌డీఏ నుంచి తెలుగుదేశం పార్టీ బయటకు రావాలన్న కొంతమంది కోరిక కూడా త్వరలోనే తీరుతుంది. అయితే రాష్ట్రానికి, ప్రజలకు ఏమి ఒరిగింది అన్నదే ఇప్పుడు ప్రశ్న! ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు పూర్తిగా కలుషితమయ్యాయి కనుక ఈ ప్రశ్నకు సమాధానం దొరకదు. చెప్పేవారు కూడా లేరు. కేంద్ర మంత్రుల రాజీనామాలతో ఏమి వస్తుంది? కేంద్ర ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెడదాం రండి అని ప్రతిపక్ష నాయకుడు జగన్మోహన్‌రెడ్డి తాజాగా పిలుపునిచ్చారు. వీగిపోయే అవిశ్వాస తీర్మానం వల్ల ఏమి వస్తుందో ఆయనకే తెలియాలి. మిత్రపక్షానికి చెందిన మంత్రులే రాజీనామాలు చేసినా స్పందించని నరేంద్ర మోదీ సర్కారు, ఇప్పుడు అవిశ్వాస తీర్మానం పెట్టినా, ఏప్రిల్ 6 తర్వాత ఎంపీలతో రాజీనామాలు చేయించినా స్పందిస్తుందా? ఏమీ జరగదని ఆ ప్రకటనలు చేస్తున్నవారికి కూడా తెలుసు. అయినా రాజకీయ ప్రయోజనాల కోసం ఎవరి ఆట వారు ఆడుతూనే ఉన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి తెలుగుదేశం పార్టీ మంత్రులు ఎప్పుడో వైదొలగవలసిందని ఇప్పుడు కొంతమంది వ్యాఖ్యానించడం కూడా రాజకీయాలలో భాగమే! దిక్కూదివాణం లేని ఆంధ్రప్రదేశ్ కొంతలో కొంతైనా నిలదొక్కుకోవాలంటే కేంద్రం సహకారం అవసరం. అయితే ప్రజలలో భావోద్వేగాలు చెలరేగినపుడు వాస్తవాలకు, హేతుబద్ధతకు చోటు ఉండదు. ఇప్పుడు అదే జరుగుతోంది. రాష్ట్ర ప్రజలు ఇప్పుడు భారతీయ జనతా పార్టీపై మండిపడుతున్నారు. ఇందుకు అనేక కారణాలు. ఆ మంటలు తమకు అంటుకోకూడదన్న ఉద్దేశంతో తెలుగుదేశం పార్టీ కేంద్ర ప్రభుత్వం నుంచి తప్పుకొంది. దీంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సేఫ్ జోన్‌లోకి చేరుకున్నారు. రాష్ట్రంలో అధికార పార్టీని మరింత ఇరకాటంలో పెట్టాలంటే కొత్త కొత్త డిమాండ్లు చేయాలి కనుక ప్రతిపక్ష నాయకుడు జగన్మోహన్‌రెడ్డి ఆ పనిచేస్తున్నారు. ప్రస్తుత పరిణామాలకు ఆంధ్రప్రదేశ్‌లోని ప్రతిపక్షమే కారణమని కేంద్ర మంత్రి అనంతకుమార్ వ్యాఖ్యానించారు. ఇది కొంతవరకు

> **ప్రజలలో భావోద్వేగాలు రగిలించడం తేలికే గానీ అంతిమంగా ఏమి సాధించబోతున్నారన్నది కూడా ఆలోచించుకోవాలి. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబుపై గురుతర బాధ్యత ఉంది. ప్రజల కోసం హోదా పోరాటం కొనసాగించినా, ఈలోపు కేంద్రం ఇస్తానన్నవి అయినా పొందడానికి ప్రయత్నిస్తే రాష్ట్రానికి ఎంతో కొంత ఉపశమనం లభిస్తుంది. హోదా రానప్పుడు ఇస్తామన్నది కూడా తీసుకోకపోవడం అవివేకం అవుతుంది.**

నిజమే గానీ, ప్రతిపక్షానికి ఆ అవకాశం ఇచ్చింది ఎవరు? నరేంద్ర మోదీ ప్రభుత్వమే కదా? ప్రత్యేక హోదా బదులు ప్రత్యేక ప్యాకేజీని ప్రకటించి ఏడాదిన్నర అవుతున్నా అమలుచేయకపోవడమే ప్రస్తుత పరిణామాలకు కారణం కాదా? ప్రకటించిన ప్యాకేజీ అమలు ప్రారంభిస్తున్నామని కేంద్ర బడ్జెట్‌లో ప్రస్తావించి ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదు కదా? రాష్ట్రానికి ఎంతో కొంత మేలు జరిగేది. కేంద్ర ప్రభుత్వ అహంకారపూరిత లేదా నిర్లక్ష్య ధోరణి వల్ల మిత్రబంధం తెగిపోవడమే కాకుండా రాష్ట్రం కూడా నష్టపోతున్నది. రెండు రోజుల క్రితం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ హావభావాలు, చేసిన వ్యాఖ్యల కారణంగా పరిస్థితి పూర్తిగా విషమించింది. దేశ రక్షణకు కేటాయించిన నిధులు కూడా కావాలని అడిగేట్లు ఉన్నారు అన్న భావన కలిగేలా మాట్లాడటంతో తెలుగు ప్రజలు అవమానంగా భావించారు. దీంతో ఇక లాభం లేదనుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కేంద్రం నుంచి తమ మంత్రులు రాజీనామా చేస్తున్నట్టు ప్రకటించారు. ఈ చర్య వల్ల తమకు కలిగే ప్రయోజనం ఏమీ లేకున్నా ప్రజలు ఉపశమనం పొందారు. కర్ణుడి చావుకు ఎన్నో కారణాలు అన్నట్టుగా ఆంధ్రప్రదేశ్ ప్రజలకు నష్టం చేయడంలో ఎవరికి వారు తమ వంతు పాత్ర పోషించారు. దీని ఫలితంగా తెలుగుదేశం–భారతీయ జనతా పార్టీల మధ్య అపోహలు మొదలయ్యాయి. బీజేపీపై స్థానికంగా ఆగ్రహావేశాలు పతాకస్థాయికి చేరడంతో మైత్రీ బంధాన్ని కొనసాగించలేని స్థితికి తెలుగుదేశం పార్టీ చేరుకుంది. అదే సమయంలో తాము రాష్ట్రానికి ఏమి చేసినా తెలుగుదేశం పార్టీ తమతో ఉంటుందన్న గ్యారంటీ లేదన్న అభిప్రాయానికి కమలనాథులు వచ్చారు. బీజేపీ అధ్యక్షుడు అమిత్ షా ఇదే అభిప్రాయాన్ని ఒక ముఖ్యుడి వద్ద వ్యక్తంచేశారు కూడా! ఏదైతేనేమి జరగాల్సింది జరిగిపోయింది. రెండు రోజుల క్రితం అరుణ్ జైట్లీ చెప్పినట్లు ప్యాకేజీ అయినా ఇప్పుడు అమలుచేస్తారా? అన్న ప్రశ్న ఉత్పన్నం అవుతోంది. ప్రత్యేక హోదాను సెంటిమెంట్‌గా మార్చినవాళ్లు ఇప్పుడు ప్యాకేజీ అయినా అమలుచేయించడానికి బాధ్యత తీసుకుంటారా? నిజనిర్ధారణ కమిటీ అని హడావుడి చేసిన జనసేన నాయకుడు పవన్ కల్యాణ్ ఇప్పుడు ఏమి చేస్తారు? ఈ ప్రశ్నలకు సమాధానాలు దొరకవు. ఎన్‌డీఏలో ఇంకా భాగస్వామిగానే ఉన్నామని చెబుతున్న తెలుగుదేశం పార్టీ కూడా మరికొంతకాలం వేచి చూసి బీజేపీతో తెగదెంపులు చేసుకుంటుంది. అక్కడితో వారి బాధ్యత తీరిపోతుంది. నికరంగా మునిగేది రాష్ట్ర ప్రజలే కదా! కాంగ్రెస్ పార్టీతోపాటు భారతీయ జనతా పార్టీ కూడా రాష్ట్రానికి అన్యాయం చేసిన విషయం వాస్తవం. కాళ్లు, చేతులు చచ్చుబడి మూలనపడి ఉన్న కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో తాము అధికారంలోకి వస్తే ప్రత్యేక హోదా ఇస్తామని చెబుతోంది. కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో ఎప్పుడు అధికారంలోకి రావాలి? ఎప్పుడు హోదా ఇవ్వాలి? పాచిపోయిన లడ్డూలు ఏమి చేసుకోవాలని ఎద్దేవా చేసిన పవన్ కల్యాణ్ వద్ద హోదా సాధనకు ఏమైనా మార్గం ఉందా? ఇంత జరిగినా ఇంకా అవిశ్వాస తీర్మానం, రాజీనామాలు అంటున్న జగన్మోహన్‌రెడ్డి అయినా ప్రత్యేక హోదా సాధనకు పూచీ పడతారా? పూచీ పడేటట్లైతే ఎలా సాధిస్తారో చెబుతారా? కేంద్రంలో భారతీయ జనతా పార్టీ అధికారంలో ఉన్నంతవరకు రాష్ట్రానికి ప్రత్యేక హోదా రాదు. అరుణ్ జైట్లీ చెప్పినట్టుగానే ఆంధ్రప్రదేశ్‌కు హోదా ఇస్తే బిహార్ తదితర రాష్ట్రాలు అడుగుతాయి. ఇప్పటికే బిహార్ ముఖ్యమంత్రి ఈ డిమాండ్‌ను తెరపైకి తెచ్చారు. రేపు మరో రాష్ట్రంలో ఇదే తరహా డిమాండ్ వస్తుంది. ఈ నేపథ్యంలో లేని, రాని ప్రత్యేక హోదాపై ప్రజలలో ఆశలు కల్పించిన వారంతా దోషులే! సాధారణ ఎన్నికలకు మరో ఏడాది మాత్రమే వ్యవధి ఉంది. అప్పటిలోపు ఏమీ జరగదు. ఎన్నికల తర్వాత నరేంద్ర మోదీ తిరిగి అధికారంలోకి వస్తారో లేదో తెలియదు. వస్తే గిస్తే సొంత బలంతో వస్తారా? లేక ఇతరుల మద్దతుతో అధికారం అందుకుంటారో కూడా తెలియదు. బీజేపీకి

> **ప్రస్తుత పరిణామాలకు ఆంధ్రప్రదేశ్‌లోని ప్రతిపక్షమే కారణమని కేంద్ర మంత్రి అనంతకుమార్ వ్యాఖ్యానించారు. ఇది కొంతవరకు నిజమే గానీ, ప్రతిపక్షానికి ఆ అవకాశం ఇచ్చింది ఎవరు? నరేంద్ర మోదీ ప్రభుత్వమే కదా? ప్రత్యేక హోదా బదులు ప్రత్యేక ప్యాకేజీని ప్రకటించి ఏడాదిన్నర అవుతున్నా అమలు చేయకపోవడమే ప్రస్తుత పరిణామాలకు కారణం కాదా? ప్రకటించిన ప్యాకేజీ అమలు ప్రారంభిస్తున్నామని కేంద్ర బడ్జెట్‌లో ప్రస్తావించి ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదు కదా? రాష్ట్రానికి ఎంతో కొంత మేలు జరిగేది. కేంద్ర ప్రభుత్వ అహంకారపూరిత లేదా నిర్లక్ష్య ధోరణి వల్ల మిత్రబంధం తెగిపోవడమే కాకుండా రాష్ట్రం కూడా నష్టపోతున్నది.**



సొంతంగా మెజారిటీ రాని పక్షంలో ప్రధానమంత్రిగా నరేంద్ర మోదీ కొనసాగడం అనుమానమే! మిత్రపక్షాలలోనే కాదు సొంత పార్టీలో కూడా ఆయనపై వ్యతిరేకత ఉంది. ఈ కారణంగా ఇతరుల సహకారంతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాల్సిన పరిస్థితి ఏర్పడితే నరేంద్ర మోదీ నాయకత్వాన్ని మార్చాలన్న డిమాండ్ రావచ్చు. ఇక కాంగ్రెస్ పార్టీ సొంతంగా అధికారంలోకి రావడమనేది కల్ల! ఈ నేపథ్యంలో ఎన్నికల తర్వాత అయినా ప్రత్యేక హోదా సాధించాలనుకుంటే కొత్తగా ఏర్పాటయ్యే ప్రభుత్వానికి ఆంధ్రప్రదేశ్ నుంచి ఎన్నికయ్యే ఎంపీల మద్దతు కీలకం అవ్వాలి. అప్పుడు ఏమేమి ఈక్వేషన్స్ ఉంటాయో తెలియదు. అంటే మబ్బును చూసి చెంబులో నీళ్లు ఒలకబోసుకున్నట్టుగా.. ప్రత్యేక హోదా అని కలవరిస్తూ వచ్చే అవకాశం ఉన్న ప్యాకేజీని కూడా వదులుకుంటున్నారు. ప్రజలలో భావోద్వేగాలు రగిలించడం తేలికే గానీ అంతిమంగా ఏమి సాధించబోతున్నారన్నది కూడా ఆలోచించుకోవాలి. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబుపై గురుతర బాధ్యత ఉంది. ప్రజలకోసం హోదా పోరాటం కొనసాగించినా, ఈలోపు కేంద్రం ఇస్తానన్నవి అయినా పొందడానికి ప్రయత్నిస్తే రాష్ట్రానికి ఎంతో కొంత ఉపశమనం లభిస్తుంది. విత్తు ముందా చెట్టు ముందా అన్నట్టుగా ఇది జరగాలన్నా తెలుగుదేశం పార్టీ ఎన్నికల వరకు తమతోనే ఉంటుందన్న భరోసా బీజేపీ నాయకులకు కలగాలి. అలా కలగాలంటే బీజేపీతో పొత్తు కొనసాగించినా రాజకీయంగా నష్టం లేదన్న అభిప్రాయానికి తెలుగుదేశం రావాలి. అది రావాలంటే రాష్ట్ర ప్రజలలో బీజేపీపై ఆగ్రహావేశాలు చల్లారాలి. చచ్చినోడి పెళ్లికి వచ్చిందే కట్నం అన్నట్టుగా హోదా రానప్పుడు ఇస్తామన్నది కూడా తీసుకోకపోవడం అవివేకం అవుతుంది. ముష్టి వేస్తున్నారా? అని విమర్శించడం తేలికే గానీ, ఆ ముష్టి కూడా లభించకపోతే అని ఆలోచించాలి కదా! ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రజలు సంయమనంతో, విజ్ఞతతో వ్యవహరిస్తే ఎంతో కొంత మేలు జరుగుతుంది. రాజకీయ పార్టీల పంతాలు, పట్టింపుల వల్ల రాష్ట్ర ప్రజల పరిస్థితి పెనం మీద నుంచి పొయ్యిలో పడినట్టు అవ్వకూడదని కోరుకోవడంలో తప్పులేదుగా!

ఆ ఇద్దరి వల్లే!

ఆంధ్రప్రదేశ్ పరిణామాలను గమనించిన వారెవరికైనా కమలనాథులు.. ముఖ్యంగా మోదీ–షా ద్వయం నేర్చుకోవలసింది ఎంతైనా ఉందనిపిస్తోంది. ఈ ఇరువురు నాయకుల వ్యవహార శైలి కారణంగా మిత్రపక్షాలే కాదు– ప్రజలు కూడా దూరం కాబోతున్నారు. కమ్యూనిస్టుల కంచుకోట అయిన త్రిపురలో పాగా వేశామని సంబరపడిపోతూ ఉండవచ్చు గానీ అక్కడ లభించిన విజయానికి క్షేత్రస్థాయిలో ఏమి చేశారో కమలనాథులకు బాగా తెలుసు. మిడతల దండు తరహాలో వేలాదిమంది ఆర్‌ఎస్‌ఎస్ కార్యకర్తలు త్రిపురలో నెలల తరబడి మకాం వేసి కోట్ల రూపాయలు ఖర్చు చేశారు. దీనికితోడు మార్క్సిస్టులు తమ బూజుపట్టిన సిద్ధాంతాలను సవరించుకోకపోవడం కూడా బీజేపీ విజయానికి ప్రధాన కారణం. త్రిపురలో కాంగ్రెస్ పార్టీతో పొత్తుపెట్టుకుని ఉంటే సీపీఎం ఓటమిపాలయ్యేది కాదు. కారణాలు ఏమైనా గెలుపు గెలుపే! త్రిపురలో కూడా గెలిచాం– ఇంకా మాకు తిరుగులేదని కమలనాథులు విర్రవీగితే పప్పులో కాలేసినట్టే! ప్రజాభిప్రాయం మారడానికి ఎంతో కాలం పట్టదు. ఇవ్వాళ కేంద్రంలో నరేంద్ర మోదీ ప్రభుత్వం ఏర్పడటానికి ప్రధాన కారణం ఉత్తరాది రాష్ట్రాలలో లభించిన బలమే! ఇప్పుడు అదే ఉత్తరాది రాష్ట్రాలలో ఎదురుగాలి వీస్తున్నట్టు వార్తలు వస్తున్నాయి. అయినా తమ రాజకీయ వ్యూహాలతో ఏ ఎన్నికలోనైనా విజయం సాధించగలమన్న అతి విశ్వాసంతో మోదీ– షా ద్వయం ఉన్నట్టు కనిపిస్తోంది. ఆంధ్రప్రదేశ్ విషయంలో వారు వ్యవహరించిన తీరే ఇందుకు నిదర్శనం. గోటితో పోయేదాన్ని గొడ్డలిదాకా తెచ్చుకున్నారు. ప్యాకేజీ ప్రకటన తర్వాత ప్రత్యేక హోదా అంశం కనుమరుగయ్యింది. హోదా అనేది ముగిసిన అధ్యాయం అని వెంకయ్యనాయుడు వంటివారు ప్రకటించినా ప్రజలు అంగీకరించారు. ఆ ప్యాకేజీకి కూడా దిక్కు లేకుండా పోవడంతో పరిస్థితి తిరగబడింది. రాష్ట్రంలో పరిస్థితులు చేయి దాటిపోయాయి. ఇంత జరిగాక అయినా ప్రజలను సంతృప్తిపరచడానికి కేంద్ర పెద్దలు కనీస ప్రయత్నం చేయలేదు. రైల్వే జోన్ అంశం ఏమైందని విలేకరులు ప్రశ్నించగా అది నా సబ్జెక్ట్ కాదని అరుణ్ జైట్లీ తప్పుకొన్నారు. చంద్రబాబు కోసం కాకపోయినా ఆంధ్రప్రదేశ్ ప్రజలకు కూడా తాము జవాబుదారీనే అని మోదీ– షా ద్వయం భావించి ఉంటే సంబంధిత మంత్రులందరితో విలేకరుల సమావేశం పెట్టించి, ఆంధ్రప్రదేశ్‌కు ఫలానావి చేస్తామని ప్రకటించి ఉంటే పరిస్థితి మరోలా ఉండేది. అలా చేయకపోగా అరుణ్ జైట్లీ వ్యవహారశైలి పుండు మీద కారం రాసినట్టు అయ్యింది. ప్రత్యక్ష ఎన్నికలలో ఓడిపోయిన అరుణ్ జైట్లీకి ప్రజల సెంటిమెంట్ ఏమి తెలుస్తుంది? తాము ఉత్తరాదికి మాత్రమే పరిమితం కాదని చెప్పుకొంటున్న కమలనాథులు దక్షిణాది ప్రజల మనసు చూరగొనడానికి అందివచ్చిన అవకాశాన్ని కూడా జారవిడుచుకున్నారు. తమిళనాడులో ఇప్పుడు బీజేపీ పేరెత్తితేనే అక్కడి ప్రజలకు అరికాలి మంట తలకెక్కుతోంది. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో కూడా అదే పరిస్థితి. తెలంగాణలో భ్రమల్లో బతుకుతున్నారు. ఆంధ్రప్రదేశ్ పరిణామాల ప్రభావం తెలంగాణలో కూడా బీజేపీపై పడుతుంది. హైదరాబాద్‌లో ఉంటున్న సీమాంధ్రులు బీజేపీకి ఎందుకు ఓటేస్తారు? మొత్తంమీద అతి విశ్వాసమో? అహంకారమో? తెలియదు గానీ నమ్మకమైన మిత్రుడిగా ఉండే చంద్రబాబునాయుడిని కమలనాథులు పోగొట్టుకుంటున్నారు. ఇప్పటికైనా మించిపోయింది ఏమీ లేదు. విజ్ఞతతో వ్యవహరించి ఆంధ్రప్రదేశ్‌ను ఆదుకుంటే ప్రజల మనసు మారుతుంది.

చంద్రులు.. వ్యూహాలు!

ఇక జాతీయ స్థాయిలో నరేంద్ర మోదీని అడ్డుకోవాలంటే ముఖాముఖి పోటీ విధానం అవసరమన్న వాదన ఇప్పుడు మొదలయ్యింది. ఉత్తరప్రదేశ్‌లో బీజేపీని ఎదుర్కోవడానికై బద్ధశత్రువులైన సమాజ్‌వాదీ పార్టీ, బహుజన్ సమాజ్ పార్టీ ఏకమవుతున్నాయి. రేపోమాపో కాంగ్రెస్ కూడా వారితో జతకడుతుంది. నరేంద్ర మోదీని నిలువరించడానికి కమ్యూనిస్టులు, కాంగ్రెస్‌తో చేతులు కలపడానికి కూడా సిద్ధమన్న సంకేతాలను పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఇప్పటికే పంపారు. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇకపై ఏమి చేయబోతున్నారన్న ఉత్సుకత సహజంగానే ఏర్పడుతుంది. రాష్ట్ర ప్రయోజనాలే తనకు ముఖ్యమని భావిస్తున్న ఆయన ప్రస్తుతానికి తటస్థంగా ఉండాలని నిర్ణయించుకున్నట్టు చెబుతున్నారు. మున్ముందు కేంద్ర ప్రభుత్వం నుంచి లభించే సహాయ సహకారాలను బట్టి ఆయన తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. బీజేపీతో వైరం మరింత ముదిరితే జాతీయ రాజకీయాలపై కూడా ఆయన దృష్టిసారించే అవకాశం లేకపోలేదు. గతంలో ఉన్న అనుభవం, వివిధ పార్టీల నాయకులతో ఉన్న పరిచయం కారణంగా జాతీయ రాజకీయాలలో ఆయన కీలక పాత్ర పోషించడం పెద్ద కష్టమేమీ కాదు. అయితే తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు కాంగ్రెస్, భారతీయ జనతా పార్టీలకు ప్రత్యామ్నాయంగా ఫెడరల్ ఫ్రంట్ ఏర్పాటు చేయబోతున్నట్టుగా ప్రకటించినందున ఆయన నాయకత్వంలో పనిచేయడానికి చంద్రబాబు ఇష్టపడకపోవచ్చు. అంతేకాదు రాజకీయ ప్రయోజనాల విషయంలో కూడా ఇరువురికీ వైరుధ్యాలు ఉన్నాయి. తెలంగాణలో ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ప్రధాన రాజకీయ ప్రత్యర్థి కాంగ్రెస్ పార్టీ. ఎన్నికల తర్వాత కూడా కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వడానికి గానీ, మద్దతు తీసుకోవడానికి గానీ ఆయన ఇష్టపడరు. బీజేపీతో ఆయన అధికారానికి వచ్చే ప్రమాదం ఏమీ లేదు. ఆంధ్రప్రదేశ్ పరిస్థితులు ఇందుకు భిన్నం. అక్కడ కాంగ్రెస్, బీజేపీ బలంగా లేవు. అందువల్ల చంద్రబాబునాయుడికి అవి ప్రధాన ప్రత్యర్థి పార్టీలు కావు. రాష్ట్ర ప్రయోజనాల పేరిట ఎన్నికల తర్వాత ఎవరికి మద్దతు ఇవ్వడానికైనా, తీసుకోవడానికైనా ఆయనకు వెసులుబాటు ఉంది. ఇప్పుడు తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన మూడో ప్రత్యామ్నాయం గురించి చర్చించుకుందాం. సంచలన నిర్ణయాలు తీసుకోవడంలో దిట్ట అయిన కేసీఆర్ ఉరుములు, పిడుగులు లేకుండానే ప్రత్యామ్నాయ ఫ్రంట్ ప్రకటన చేశారు. నిజానికి కాంగ్రెస్, బీజేపీలకు ప్రత్యామ్నాయంగా ఏ ఫ్రంట్ ఏర్పడినా సొంతంగా అధికారంలోకి రావడం అసాధ్యం. ఎన్నికల తర్వాత రెండు జాతీయ పార్టీలలో ఎవరో ఒకరికి మద్దతు ఇవ్వడమో, తీసుకోవడమో చేయాలి. ఈ విషయం కేసీఆర్‌కు తెలియంది కాదు. రాజకీయ వ్యూహరచనలో గండరగండడుగా పేరుగాంచిన కేసీఆర్ పక్కా వ్యూహంతోనే ఫెడరల్ ఫ్రంట్ ప్రకటన చేశారు. తాను జాతీయ రాజకీయాలలోకి వెళుతున్నందున రాష్ట్రంలో అధికారాన్ని తన కుమారుడు కల్వకుంట్ల తారకరామారావుకు అప్పగించడమనేది ఆయన వ్యూహంలో భాగమని చెబుతున్నారు. అన్నింటి కంటే ముఖ్యమైనది ఏమిటంటే ఫెడరల్ ఫ్రంట్ ప్రకటనతో తెలంగాణ సమాజాన్ని ఉలిక్కిపడేటట్టు చేయగలిగారు. ఈ ఒక్క ప్రకటనతో ప్రధాన సమస్యల నుంచి రాష్ట్ర ప్రజల దృష్టిని మరల్చగలిగారు. అదే సమయంలో జాతీయ రాజకీయాలలో కీలక పాత్ర పోషించే అవకాశం తెలంగాణ బిడ్డకు వస్తున్నదని తెలంగాణ ప్రజలు గర్వపడేలా చేయవచ్చునన్నది కేసీఆర్ వ్యూహంలో భాగం. పనిలోపనిగా కేటీఆర్‌కు భవిష్యత్తులో ప్రతిబంధకాలు ఏర్పడకుండా సీనియర్లందరినీ పార్లమెంట్‌కు తీసుకువెళ్లాలని కూడా యోచిస్తున్నట్టు వార్తలు వస్తున్నాయి. అయితే కేటీఆర్‌కు అధికారం అప్పగించడంలో కేసీఆర్ తొందరపడుతున్నారన్న అభిప్రాయం బలంగా ఉంది. ఎన్నికలకు ఏడాది మాత్రమే వ్యవధి ఉన్న ఈ తరుణంలో కేసీఆర్ రాష్ట్రం వదిలి జాతీయ రాజకీయాలంటూ ఇతర రాష్ట్రాలలో తిరిగితే సొంతగడ్డలో పట్టు కోల్పోయే ప్రమాదం లేకపోలేదు. గతంలో ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు జాతీయ రాజకీయాలంటూ నేషనల్ ఫ్రంట్ ఏర్పాటు చేసి, దేశవ్యాప్తంగా పర్యటించడం ఆయనకు రాజకీయంగా నష్టంచేసింది. 1989లో నేషనల్ ఫ్రంట్ కేంద్రంలో అధికారంలోకి వచ్చినా రాష్ట్రంలో ఎన్టీఆర్ ఓడిపోయారు. రాష్ట్ర ప్రజల బాగోగులు చూసుకోమని అధికారం అప్పగిస్తే, మీకు జాతీయ రాజకీయాలు ఎందుకు? అని ప్రజలు భావించే పరిస్థితి

> **రాజకీయ వ్యూహరచనలో గండరగండడుగా పేరుగాంచిన కేసీఆర్ పక్కా వ్యూహంతోనే ఫెడరల్ ఫ్రంట్ ప్రకటన చేశారు. తాను జాతీయ రాజకీయాలలోకి వెళుతున్నందున రాష్ట్రంలో అధికారాన్ని తన కుమారుడు కల్వకుంట్ల తారకరామారావుకు అప్పగించడమనేది ఆయన వ్యూహంలో భాగమని చెబుతున్నారు. అన్నింటి కంటే ముఖ్యమైనది ఏమిటంటే ఫెడరల్ ఫ్రంట్ ప్రకటనతో తెలంగాణ సమాజాన్ని ఉలిక్కిపడేటట్టు చేయగలిగారు. ఈ ఒక్క ప్రకటనతో ప్రధాన సమస్యల నుంచి రాష్ట్ర ప్రజల దృష్టిని మరల్చగలిగారు. అదే సమయంలో జాతీయ రాజకీయాలలో కీలక పాత్ర పోషించే అవకాశం తెలంగాణ బిడ్డకు వస్తున్నదని తెలంగాణ ప్రజలు గర్వపడేలా చేయవచ్చునన్నది కేసీఆర్ వ్యూహంలో భాగం.**

> **కేసీఆర్ ఏర్పాటు చేయబోయే ఫ్రంట్ వల్ల తమకు నష్టం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ ఉలిక్కిపడుతుండగా, తమ వ్యతిరేక ఓటు చీలిపోతే మంచిదేగా అని భారతీయ జనతా పార్టీ అభిప్రాయపడుతోంది. ఏదిఏమైనా రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులైన చంద్రబాబునాయుడు, కేసీఆర్ భవిష్యత్తు కార్యాచరణ పట్ల జాతీయ స్థాయిలో ఆసక్తి ఏర్పడింది. ఈ పరిణామం అంతిమంగా తెలుగు ప్రజలకు మేలు చేస్తుందని ఆశిద్దాం!**

లేకపోలేదు. అయితే కేసీఆర్ వ్యూహం వేరు కనుక ఆయన అటువంటి పరిస్థితి తెచ్చుకోకపోవచ్చు. ప్రచారం జరుగుతున్నట్టుగా హరీశ్‌రావు, తుమ్మల నాగేశ్వరరావు, కడియం శ్రీహరి, ఈటెల రాజేందర్ వంటి వారిని లోక్‌సభకు పోటీ చేయిస్తే పార్టీ శ్రేణులు ఎలా స్పందిస్తాయన్నది వేచి చూడాలి. అయినా దేశంలోని ప్రాంతీయ పార్టీలన్నీ ఒకే వేదికపైకి రావడానికి ఉమ్మడి ప్రాతిపదిక ఉండాలి కదా! అది ఏమిటన్నది ఇప్పుడు ప్రశ్న. ఒక్కో ప్రాంతీయ పార్టీది ఒక్కో పరిస్థితి! ఒడిసాలో బిజూ జనతాదళ్, పశ్చిమ బెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్, ఉత్తరప్రదేశ్‌లో ఎస్పీ–బీఎస్పీ, బిహార్‌లో ఆర్‌జేడీ వంటి పార్టీలకు భారతీయ జనతా పార్టీ ప్రధాన శత్రువు. తమిళనాడులో బీజేపీతో ఏ పార్టీ పరోక్షంగా కూడా సంబంధాలు పెట్టుకోలేని పరిస్థితి. ఈ పార్టీలన్నింటికీ ఎన్నికల తర్వాత కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినా అభ్యంతరం ఉండదు. తెలుగుదేశం పార్టీది కూడా ఇదే పరిస్థితి. ఫెడరల్ ఫ్రంట్‌కు నాయకత్వం వహిద్దామనుకుంటున్న కేసీఆర్ పరిస్థితి ఇందుకు పూర్తి భిన్నం. ప్రాంతీయ పార్టీలన్నింటినీ హరించాలని భారతీయ జనతా పార్టీ భావిస్తున్నందున, తెలంగాణ రాష్ట్ర సమితి మినహా ప్రధాన ప్రాంతీయపార్టీలేవీ కూడా బీజేపీకి ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా లాభం కలిగేందుకు అంగీకరించవు. ఈ నేపథ్యంలో కేసీఆర్ ప్రతిపాదించిన ఫెడరల్ ఫ్రంట్‌కు భవిష్యత్తు ఉంటుందా? లేదా? అన్నది ప్రశ్నార్థకమే! రాజకీయాల గురించి, కేసీఆర్ వ్యూహాల గురించి సరైన అవగాహన లేని పవన్ కల్యాణ్ వంటి వారు హడావుడిగా మద్దతు ప్రకటించారు. జార్ఖండ్‌కు చెందిన హేమంత్ సొరెన్ ఫ్రంట్‌కు మద్దతు ప్రకటించిన రెండు రోజులకే కాంగ్రెస్‌తో జట్టు కట్టారు. జాతీయ స్థాయిలో ఏ పార్టీ బలంగా ఉంటే దానికి వ్యతిరేకంగా ఫ్రంట్ ఏర్పడటం సహజం. కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా ఏర్పడిన నేషనల్ ఫ్రంట్‌కు బద్ధ విరోధులైన కమ్యూనిస్టులు, బీజేపీ కూడా మద్దతు ఇచ్చాయి. ఎందుకంటే అప్పుడు కాంగ్రెస్ బలంగా ఉండేది. ఇప్పుడు భారతీయ జనతా పార్టీ బలంగా ఉంది కనుక ఏ ఫ్రంట్ ఏర్పడినా దానికి బీజేపీ వ్యతిరేకతే ప్రాతిపదిక అవుతుంది. కేసీఆర్ ప్రకటించిన ఫెడరల్ ఫ్రంట్ ఏమవుతుందో అన్న విషయం పక్కనపెడితే ఆ సందర్భంగా ఆయన లేవనెత్తిన కొన్ని అంశాలు మాత్రమే అందరినీ ఆలోచింపచేస్తున్నాయి. రాష్ట్రాలలో రిజర్వేషన్లు ఎంత శాతం ఉండాలన్న దానిపై కేంద్రం పెత్తనం ఏమిటన్నది ఇందులో ముఖ్యమైనది. నిజమే! ఒక్కో రాష్ట్రంలో ఆయా కులాలు, మతాల జనాభా ఒక్కో రకంగా ఉంటుంది. తెలంగాణలో ముస్లింలు ఎక్కువగా ఉన్న మాట వాస్తవం కాదా? ఉత్తరాఖండ్‌లో అగ్రవర్ణాలవారు ఎక్కువ. ఛత్తీస్‌గఢ్ వంటి రాష్ట్రాలలో గిరిజనులు అధికం. దీన్నిబట్టి స్థానిక పరిస్థితులకు అనుగుణంగా రిజర్వేషన్లు ఇచ్చుకునే వెసులుబాటు రాష్ట్రాలకు ఇవ్వడం వాంఛనీయం కాదా? కేంద్రం పెత్తనంపై గతంలో ఎన్టీఆర్ కూడా పోరాడారు. గవర్నర్ల వ్యవస్థను కూడా ఆయన తీవ్రంగా వ్యతిరేకించారు. రాష్ట్రాలపై కేంద్రం అజమాయిషీ మరీ ఎక్కువగా ఉంటోందన్న భావన ఎప్పటి నుంచో ఉంది. ఉదాహరణకు రాష్ట్రాలలో పనిచేసే ఐఏఎస్, ఐపీఎస్ వంటి అఖిల భారత సర్వీసు అధికారులపై చర్యలు తీసుకునే అధికారం రాష్ట్రాలకు ఉండదు. మహా అయితే సస్పెండ్ చేయగలరు. ఎంత తీవ్ర తప్పిదం చేసినా వారిని డిస్మిస్ చేయాలంటే కేంద్ర ప్రభుత్వ అనుమతి అవసరం. ఇలాంటి వెసులుబాటు ఉంది కనుకే రాష్ట్రప్రభుత్వాలు తమపై చర్య తీసుకునే అవకాశం ఉందన్న అనుమానం కలిగిన అధికారులు కేంద్ర సర్వీసుకు వెళ్లిపోతుంటారు. కేసీఆర్ ఏర్పాటు చేయబోయే ఫ్రంట్ వల్ల తమకు నష్టం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ ఉలిక్కిపడుతుండగా, తమ వ్యతిరేక ఓటు చీలిపోతే మంచిదేగా అని భారతీయ జనతా పార్టీ అభిప్రాయపడుతోంది. ఏదిఏమైనా రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులైన చంద్రబాబునాయుడు, కేసీఆర్ భవిష్యత్తు కార్యాచరణ పట్ల జాతీయ స్థాయిలో ఆసక్తి ఏర్పడింది. ఈ పరిణామం అంతిమంగా తెలుగు ప్రజలకు మేలు చేస్తుందని ఆశిద్దాం!

యూట్యూబ్‌లో 'కొత్త పలుకు' కోసం
http://www.youtube.com/abntelugutv

'తాళ'లేని అధికార దాహం!



అధికారం తాటిచెట్టులాంటిది. అంతెత్తున, ఆకాశమంతాన ఉంటుంది. పైదాకా ఎక్కాలంటే ఎవడో ఒకడి భుజాలపైకెక్కి, వాడిని తొక్కుతూ కొంత వరకు లేవాలి. అంతమాత్రాన దాంతోనే మీదిదాకా వెళ్తామా అంటే వెళ్లలేం. తర్వాత చేతులతోనూ, కాళ్లతోనూ మొదలంటా మొదలును, చెట్టును గట్టిగా పట్టుకుని, పట్టు దొరకబట్టుకుని, నిట్టనిటారుగా, సూటిగా, సూర్యుడి దిక్కుగా ఎగబాకాలి. కిందకి చూస్తే కళ్లుతిరిగి పడిపోతామేమో అనే పరేషాన్. పైకి చూస్తే సొంతం ఎక్కగలమా అనే సందేహం. మధ్యమధ్యలో గాలికి గత్తరొచ్చి గస్సున కొడుతుంది. కొమురెల్లి మల్లన్న జాతరలో మాతంగి మల్లవ్వ శిగమూగినట్టు చెట్టు ఎగాదిగా ఉయ్యాలలూగుతుంది. పైప్రాణాలు చెట్టు పైనుంచే పోయినట్టు అనిపిస్తుంది. ఇంతా కష్టపడి చెట్టుపైకి చేరాక... కిందున్నోడు అరుస్తూ అందరితో అంటాడు కదా... 'వీణ్ని తాటిచెట్టు ఎక్కించింది నేనే' అని! 'అవమానమిది. వాడు లేపింది ఐదడుగులే. అమాంతం 60 అడుగులు ఎగబాకింది నేనే కదా' అనిపిస్తుంది పైన ఉన్నోడికి! ఏది నిజం?

ఏది నిజమో తేలకే కిందున్నోడికి, మీదున్నోడికి తాటి చెట్టంత తఫరకులు వస్తుంటాయి. బీజేపీ దేశమంతా విస్తరించడానికి కారణం అయోధ్య పునాదిలో ఆడ్వాణీ వేసిన రామ శిలా? మోదీ గుజరాత్‌లో గురిపెట్టి వదిలిన అభివృద్ధి బాణమా? తెలంగాణ ఏర్పడి స్వపరిపాలన రావడానికి కారణం కేసీఆర్ రాజకీయ పోరాటమా? కోదండరాం, ప్రజా సంఘాల ఆరాటమా? నాడైనా నేడైనా రెండుసార్లు చంద్రబాబు వల్ల బీజేపీ లబ్ధి పొందిందా? బీజేపీ వల్ల చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాడా? ప్రకాశ్ కారట్ అన్నట్టు కాంగ్రెస్‌తో పొత్తు లేకుంటే కమ్యూనిస్టులకు లాభమా? ఏచూరి అన్నట్టు ఉంటే ప్రయోజనమా? మహారాష్ట్రలో శివసేనే కమలాన్ని పెంచి పోషించిందా? కమలం నీడలో శివసేన ఆశ్రయం పొందిందా? హజారేవల్ల కేజ్రీవాల్ ముఖ్యమంత్రి అయ్యాడా? కేజ్రీవాల్ వల్ల హజారే ఉద్యమం నడిచిందా? సీనియర్ల వ్యూహాల వల్ల రాహుల్ ప్రధాని అవుతాడా? రాహుల్ వల్ల సీనియర్లకు పదవులు దక్కుతాయా? తదితర అమాంబాపతు ధర్మ సందేహాలకు కారణం.. కనిపించని అగాధమే! అధికార పీఠాన్ని అధిరోహించడం తమ సొంత ప్రతిభేనంటారు పైనున్న వాళ్లు! గద్దెనెక్కించిన బుద్ధిమంతులం తామేనని, సద్దు చేస్తుంటారు కిందున్న పెద్ద మనుషులు! 'తాటి చెట్టెక్కలేవు తాటికల్లు తీయలేవు. ఈత చెట్టెక్కలేవు ఈతకల్లు తీయలేవు' అని కిందున్న వాళ్లను పార్టీ పెట్టాలంటూ రెచ్చగొడుతుంటారు చుట్టూ ఉన్నవారు! 'ఈసారి నువ్వు చెట్టెక్కి లొట్టి దింపు కురా! మోదుగాకులో పోసుకుని మనిషింత తాగుదాం' అని ఊరిస్తుంటారు! కిందున్నోడు చెట్టెక్కేలా లేపడానికి పనికొస్తాడే తప్ప తానుగా చెట్టెక్కలేడు. పైనున్నోడు చెట్టును పట్టుకున్నాక, మొండి పట్టుదలతో, పట్టువదలకుండా ఎగబాకగలడు తప్ప ఇంకోణ్ని లేపలేడు. చెట్టెక్కడానికి ఒకరికొకరు కావాలి. తాను ఎక్కించినవాడు తను చెప్పినట్టు విని తీరాలని కిందున్నోడు అనుకుంటాడు. చల్లటి, తియ్యటి కల్లును ఫుల్లుగా తన కోసం దింపుకు రావాలని ఆశిస్తాడు. అయితే చెట్టు మీదున్నోడు వింటాడా? 'తాడి దాటినాంక బోడ మల్లన్నా' అంటాడు. 'ముంతలో కల్లు నాకు.. ముంజలో గింజలు నీకు' అంటూ విసురుగా కిందకు విసురుతాడు. ప్రతి 'ఫలం' ఇచ్చినట్టూ ఉండె... తాటి పండు తగిలి, తల పండు పగిలి... పోతే, పీడాబోయె. ఇదీ పైవాడి లెక్క!

తాటి చెట్టుమీద ఉన్నోడిది, అధికారంలో ఉన్నోడిది అచ్చంగా ఒకే స్థితి. కల్లు మద్యం కాదు, పానీయం అని సుప్రీంకోర్టులో వాదించినా, అది మత్తు ఇస్తుందన్న మాటైతే నిజమే కదా! పొద్దాళ్ల కల్లైనా, పరుపుదాడు కల్లైనా; పండుదాడు కల్లైనా కల్లు కల్లే! గెల్లు లోంచి చల్లగా, తెల్లగా జాలువారే కల్లు తాగీ తాగీ చెట్టుమీద ఉన్నోడికి అధికారపు మత్తు మరీ ఎక్కుతుంది. ఆ మత్తులో గమ్మత్తు విన్యాసాలన్నీ చేస్తుంటాడు. పుసుక్కున పట్టు తప్పి.. జర్రున కిందకు జారి, పటుక్కున పక్కకు పడి, అడ్డంగా నడ్డి విరిగే ప్రమాదాన్ని గుర్తించడు. తాను చాలా ఉన్నతంగా ఉన్నానని అనుకుంటాడు. కానీ వెంట ఎవరూ లేరనీ, ఒంటరినయ్యానని గుర్తించడు. తాను అందరికంటే పైనున్నాననీ, చుట్టూ పది కిలోమీటర్ల మేర అన్నీ తనకు కనిపిస్తున్నాయని గర్వపడతాడు. కానీ చెట్టు మొదలు మొదలంటా కదులుతున్నదని గుర్తించడు. తీరా కిందపడ్డాక, తాట తీసి, తాటికమ్మలు కట్టి ఊరేగిస్తున్నప్పుడుగానీ అసలు సంగతి అర్థం కాదు. 'తాడి దన్నే వాడి తల దన్నే వాడిని నేనే' అని కిందున్నోడు అహంకరిస్తాడు. ఇల్లు పీకి పందిరేసే ప్రయత్నం చేస్తాడు. చివరికి తనకు మిగిలేది తాటాకుల గుడిసే అని గుర్తించడు.

> **కమల వికాసమంతా తన ప్రతిభేనని మోదీ మోసగించినా, తెలంగాణ ఏపీల్లో అధికారంలోకి వస్తామని అమిత్‌షా అహంకరించినా, మహారాష్ట్ర తమదేని ఠాక్రే పులి గాండ్రించినా, కాంగ్రెస్ లేకుండా గెలుస్తామని వామపక్షం వాదులాడినా, పార్టీ పెట్టి గెలిచి తన రాజకీయం నిరూపిస్తానని కోదండరాం కోపగించినా.. ఇంతే! ఎవరి బలం వారిదే! ఎవరి శక్తి వారిదే! కానీ తాటి చెట్టు స్ప్రింగులా వంగి పైకి ఎగరేయడానికి ఇది బాహుబలి సినిమా కాదని గుర్తించరు. తాళపత్ర గ్రంథాల మీద చరిత్ర రాసి ఉండొచ్చు. కానీ అధికారం తాటాకు మంటలాటిది. అప్పుడే అద్భుతంగా వెలుగుతుంది.. అంతలోనే అమాంతం ఆరిపోతుంది. తస్మాత్ జాగ్రత్త!!**

కమల వికాసమంతా తన ప్రతిభేనని మోదీ మోసగించినా, తెలంగాణ, ఏపీల్లో అధికారంలోకి వస్తామని అమిత్‌షా అహంకరించినా, మహారాష్ట్ర తమదేని ఠాక్రే పులి గాండ్రించినా, కాంగ్రెస్ లేకుండా గెలుస్తామని వామపక్షం వాదులాడినా, పార్టీ పెట్టి గెలిచి, తన రాజకీయం నిరూపిస్తానని కోదండరాం కోపగించినా ఇంతే! ఎవరి బలం వారిదే! ఎవరి శక్తి వారిదే! కానీ తాటి చెట్టు స్ప్రింగులా వంగి పైకి ఎగరేయడానికి ఇది బాహుబలి సినిమా కాదని ఇద్దరూ గుర్తించరు. తాళ పత్ర గ్రంథాల మీద చరిత్ర రాసి ఉండొచ్చు. కానీ అధికారం తాటాకు మంటలాటిది. అప్పుడే అద్భుతంగా వెలుగుతుంది అంతలోనే అమాంతం ఆరిపోతుంది. తస్మాత్ జాగ్రత్త!!

చివరాఖరు: త్రిపురలో 20 ఏళ్ల లాంగ్ మార్చ్ ముగియడానికి కారణం లెఫ్ట్– కాంగ్రెస్ మధ్య ఏర్పడ్డ తాటి చెట్టంత అపోహలే! 'రైట్ పర్సన్ ఇన్ రాంగ్ పార్టీ' మాణిక్ సర్కారు ఎంత నిజాయతీపరుడైనా.. ఎర్ర రంగు వెలిసి కాషాయం కాకుండా కాపాడలేకపోయారు. 'సర్కార్' వారి సర్కారు కూలిపోతేనేం! 'దేవుడి' దయ వల్ల త్రిపురలో 'విప్లవం' వచ్చింది, 'విప్లవ్ దేవ్' ముఖ్యమంత్రి అయ్యాడు.! విప్లవం–దేవుడు ఒకే చోట... అద్భుతం కదా! ఏమంటారు కామ్రేడ్స్?

■ కృ.తి.
kruthi1972@gmail.com

విజయవాడ ఎయిర్‌పోర్టుకు జాతీయ అవార్డు

- సీఐడీసీ విశ్వకర్మ అవార్డ్స్ - 2018కు ఎంపిక
- బెస్ట్ కన్‌స్ట్రక్షన్స్ ప్రాజెక్టు కేటగిరిలో అగ్రస్థానం



విజయవాడ, మార్చి 10(ఆంధ్రజ్యోతి): నవ్యాంధ్రప్రదేశ్‌కు మకుటాయమానమైన విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయానికి జాతీయ అవార్డు దక్కింది. కన్‌స్ట్రక్షన్ ఇండస్ట్రీ డెవలప్‌మెంట్ కౌన్సిల్ (సీఐడీసీ) విశ్వకర్మ అవార్డ్స్ - 2018కు.. విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయం ఎంపికైంది. బెస్ట్ కన్‌స్ట్రక్షన్స్ ప్రాజెక్టు కేటగిరిలో దేశంలోని ఎయిర్‌పోర్టులను వెనక్కినెట్టి ఈ అవార్డును సాధించింది. నీతిఆయోగ్ పరిధిలో కన్‌స్ట్రక్షన్ ఇండస్ట్రీ డెవలప్‌మెంట్ కౌన్సిల్ (సీఐడీసీ) పనిచేస్తుంది. ఏటా విభిన్న రంగాలలో పురోగతి సాధిస్తున్న సంస్థలకు సంబంధించి ఈ సంస్థ అవార్డులను ప్రకటిస్తుంది. ఢిల్లీలో రెండు రోజుల కిందట జరిగిన పదవ సీఐడీసీ అవార్డ్స్ కార్యక్రమంలో విజయవాడ ఎయిర్‌పోర్టు చీఫ్ ఇంజనీర్ రామాచారి.. ఎలక్ట్రికల్ ఇంజనీర్ లోకనాథం ఈ పురస్కారాన్ని స్వీకరించారు. విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఇటీవల ఇంటీరియం టెర్మినల్ బిల్డింగ్‌తో పాటు అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. తక్కువ సమయంలో నిర్మాణాలు పూర్తిచేయటంతో పాటు మెగాఇన్‌ఫ్రా దిశగా విస్తరణ తదితర అంశాల్లో ఈ అవార్డుకు ఎయిర్‌పోర్టు ఎంపికైంది.



తమిళ సర్కారును ఒప్పించరూ!

- తెలుగు, ఇతర భాషా విద్యార్థులకు మాతృభాషలోనే చదివే వీలుండాలి..
- ఈ పని మీరుమాత్రమే చేయగలరు
- చంద్రబాబుతో లింగ్విస్టిక్ మైనారిటీ ఫోరం ప్రతినిధుల భేటీ.. అభ్యర్థన
- డైనమిక్ సీఎం అంటూ కితాబు

అమరావతి, మార్చి 10 (ఆంధ్రజ్యోతి): తమిళనాడులో ఉన్న తమిళేతర విద్యార్థులకు వారి మాతృభాషలోనే విద్యాభ్యాసం సాగేలా ఆ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించాలని లింగ్విస్టిక్ మైనారిటీ ఫోరం ఆఫ్ తమిళనాడు అధ్యక్షుడు ప్రొఫెసర్ సిఎంకే రెడ్డి నేతృత్వంలో ప్రతినిధి బృందం ముఖ్యమంత్రి చంద్రబాబుకు విజ్ఞప్తి చేసింది. శనివారం వారు వెలగపూడి సచివాలయంలో సీఎం చంద్రబాబును కలిసి, సమస్యను వివరించారు. "ప్రతి ఏటా కోర్టు ఆదేశాల మేరకు తమిళేతరులకు వారి మాతృభాషలో పరీక్షలను రాసేందుకు తమిళనాడు ప్రభుత్వం అనుమతిస్తోంది. ఇతర భాషావాదులు మాతృభాషలో చదువుకుని పరీక్షలు రాసేలా తమిళనాడు ప్రభుత్వాన్ని మీరు ఒప్పించాలి. ఈ పనిని మీరు మాత్రమే చేయగలరని నమ్ముతున్నాం" అని సీఎంకు విజ్ఞప్తి చేశారు. తమిళనాడులో నలభైశాతం మంది ఇతర భాషల వారు వారి మాతృభాషలో విద్యను అభ్యసించడానికి ఆసక్తి చూపుతున్నారని చంద్రబాబు దృష్టికి తెచ్చారు. తమిళనాడులో తెలుగు, ఉర్దూతోపాటు పలు ఇతర భాషావాదులు మాతృభాషలో చదువుకోవడంలో వివక్షకు గురవుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై సీఎం సానుకూలంగా స్పందించారు. తమిళనాడులో సాంస్కృతిక కేంద్రం, తెలుగు అకాడమీ ఏర్పాటు విషయంలో కూడా ఆయన సుముఖత వ్యక్తం చేశారు. దీనిపై చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. "తమిళనాడులో తమిళేతరులు తమ మాతృభాషల్లో విద్య కొనసాగించే విషయంలో నా వంతు కృషి చేస్తాను. మీ ప్రయత్నాలు కూడా ముమ్మరం చేయండి" అంటూ వారిని ఆయన ఉత్సాహపరిచారు. చంద్రబాబును డైనమిక్ సీఎంగా అభివర్ణించిన ఈ ప్రతినిధులు, ఏపీ అభివృద్ధికి బాగా పని చేస్తున్నారని, ఇలాంటి నేతలు దేశంలో మరొకరు లేరని కితాబిచ్చారు.


సీఎం చంద్రబాబును కలిసిన తమిళనాడు లింగ్విస్టిక్ మైనారిటీ ఫోరం ప్రతినిధులు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

O/o స్పెషల్ కలెక్టర్ (భూ.సే), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం

ఆర్.ఓ.సి.నెం: C1/593/2017 తేది : 08.03.2018

ఫారం నెం.VII

(2013వ సంవత్సరం 30వ చట్టము వలన భూసేకరణ, పునరావాసం, పునఃస్థాపనలలో న్యాయపరమైన నష్టపరిహారం పొందే హక్కు పారదర్శకత చట్టంలో సెక్షన్ 19 (1) మరియు ఆంధ్రప్రదేశ్ నియమావళి 2014లో రూల్ 25, సబ్‌రూల్ (1) ననుసరించి)

రూఢీ ప్రకటన

ఈ క్రింది షెడ్యూలులో నిర్దిష్టపరచిన భూములను మరియు వాటి విస్తీర్ణంలను ప్రజా ప్రయోజనముకై అనగా చింతలపూడి ఎత్తిపోతల పథకం కొరకు పశ్చిమగోదావరి జిల్లా బుట్టాయిగూడెం మండలం బుట్టాయిగూడెం గ్రామంకు సంబంధించిన భూములు అవసరమైనవని స్పెషల్ కలెక్టరు (భూ.సే), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు భావించినందున, 2013వ సంవత్సరం 30వ చట్టంలోని 15వ విభాగంననుసరించి సంబంధిత వ్యక్తుల నుంచి వచ్చిన అభ్యంతరములపై విచారణ జరిపిన పిమ్మట స్పెషల్ కలెక్టరు (భూ.సే), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు సంతృప్తి చెంది ఈ దిగువ షెడ్యూల్లు దాఖలా భూములను ప్రజా ప్రయోజనాల నిమిత్తం భూసేకరణ గావించుటకు నిర్ణయించినారు. మరియు భూసేకరణ కోరిన సంస్థ వారు అవసరమగు బడ్జెట్ నిధులను ఆర్థిక సంవత్సరం 2017-18నకు సమకూర్చినారు. ఈ క్రింది రూఢీ ప్రకటన 2013 వ సంవత్సరం 30వ చట్టంలోని 19 (1) విభాగంననుసరించి చేయబడినది.

రూఢీ ప్రకటన

స్పెషల్ కలెక్టరు (భూ.సే) , పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు 2013వ సంవత్సరం 30వ చట్టంలోని 19 (1) విభాగం ననుసరించి ఈ దిగువ సుదహరించిన షెడ్యూల్లు దాఖలా భూములు మరియు సుమారుగా వాటి విస్తీర్ణము యి. 3.98 సెంట్లులను ప్రజా ప్రయోజనముకై అనగా చింతలపూడి ఎత్తిపోతల పథకం Additional Land Acquisition Area Off Main Canal కొరకు అవసరమైనవని ఇందుమూలంగా ప్రకటన చేసియున్నారు.

షెడ్యూలు

జిల్లా : పశ్చిమగోదావరి | మండలం : బుట్టాయిగూడెం | గ్రామం : బుట్టాయిగూడెం

క్రమ సంఖ్య	సర్వే నెం/ సబ్ డి. నెం.	మొత్తం విస్తీర్ణం	సేకరించిన విస్తీర్ణం	వర్గీకరణ	సంబంధిత ఆసామి పేరు మరియు చిరునామా	సరిహద్దులు ఉత్తరం	దక్షిణం	తూర్పు	పడమర	చెట్లు మరియు కట్టడములు వివరాలు	
1	2	3	4	5	6	7				8	
1	1592/2ఎ2	1.00	0.01	స.నంజ	బుద్దుల చిన వెంకన్న తండ్రి పెద వెంకన్న	1592/2ఎ1	1592/2బి	1592/3ఎ2	1590	జామాయిల్‌తోట	--
2	1592/3ఎ2	0.62	0.04	స.నంజ	బుద్దుల శ్రీను తండ్రి శంకురుడు	1592/3ఎ1	1592/2బి	1593/4ఎ2	1593/2ఎ2	జామాయిల్‌తోట	--
3	1592/4ఎ2	0.90	0.06	స.నంజ	బుద్దుల సూరయ్య	1592/4ఎ1	1592/2బి	1608	1592/3ఎ2	జామాయిల్‌తోట, గానుగ-1, తాడి-6	--
4	1608/1ఎ2	0.18	0.05	స.నంజ	జోడి బ్రహ్మయ్య తండ్రి జోడి వెంకన్న	1592	1608/1బి	1608/2ఎ2	1592	ప్రత్తిపంట	--
5	1608/2ఎ2	0.46	0.05	స.నంజ	పొట్లా సహదేవుడు	1608/2ఎ1	1608/1బి	1608/3ఎ2	1608/1ఎ	జామాయిల్‌తోట	--
6	1608/3ఎ2	0.54	0.04	స.నంజ	బద్దం సింగయ్య	1608/3ఎ1	1608/1బి	1608/3ఎ1, 4ఎ2	1608/2ఎ2	జామాయిల్‌తోట	--
7	1608/4ఎ2	0.65	0.04	స.నంజ	పొడియం రామమ్మ భర్త రాములు	1608/4ఎ1	1608/1బి	1608/5ఎ2	1608/3ఎ2	జామాయిల్‌తోట	--
8	1608/5ఎ2	0.73	0.02	స.నంజ	వంకా సంకురుడు	1608/5ఎ1	1608/1బి	1608/6ఎ2	1608/4ఎ2	--	--
9	1608/6ఎ2	0.77	0.01	స.నంజ	పొడియం స్వామి	1608/6ఎ1	1608/1బి	1612	1608/5ఎ2	--	--
10	1593/1బి1	0.24	0.06	స.నంజ	తాటి లక్ష్మడు తండ్రి మల్లయ్య	1593/1ఎ	1593/1బి2	1593/4బి1	1594 1593 1బి2	జామాయిల్‌తోట	--
11	1593/4బి2	2.73	0.10	స.నంజ	కణితి వెంకటలక్ష్మి భర్త సత్యనారాయణ	1593/1ఎ	1593/4బి1	1593/4బి3	1593/1బి1	--	--
12	1593/4బి3		0.06	స.నంజ	కణితి బుచ్చమ్మ భర్త గంగరాజు	1593/1ఎ	1593/4బి1	1593/4బి4	1593/4బి2	--	--
13	1593/4బి4		0.11	స.నంజ	పైదా చినగంగరాజు తండ్రి సింగయ్య	1593/1ఎ	1593/4బి1	1607	1593/4బి3	--	--
14	1607/2ఎ	0.47	0.11	స.నంజ	బుద్దుల భీమమ్మ భర్త సింగయ్య బుద్దుల సంకురమ్మ భర్త సంకురుడు బుద్దుల లక్ష్మమ్మ తండ్రి చిన బుచ్చన్న	1607/1	1607/2బి	1605	1605	--	--
15	1606/3ఎ1	0.51	0.05	స.నంజ	పాయం సోమమ్మ భర్త వెంకటేశ్వరరావు	1607, 1606/3బి	1606/3ఎ2	1606/6బి1	1606/3ఎ2	జామాయిల్‌తోట	--
16	1613/1బి1	1.21	0.10	స.నంజ	మిడియం ముత్యాలు తండ్రి గంగులు	1613/1ఎ	1613/1బి2	1613/1బి2	1606	ప్రత్తిపంట, తాడి-4	--
17	1426/1బి	9.02	0.53	స.నంజ	తెల్లం బుచ్చిరాజు తండ్రి రాముడు	1426/1ఎ	1426/2	1424	1428	ప్రత్తిపంట	--
18	1427/3ఎ	7.63	0.35	స.నంజ	తెల్లం సింగారమ్మ భర్త పెంటయ్య	1427/2	1427/3బి	1427/3సి	1428	పొగాకుపంట	--
19	1427/3సి		0.20	స.నంజ	కుంజా బాపనమ్మ భర్త వెంచురాజు	1427/2	1427/3బి	1424	1427/3ఎ	జామాయిల్‌తోట	--
20	1418/1ఎ2	2.63	0.16	స.నంజ	తెల్లం పోతురాజు తండ్రి మోయప్ప	1418/1ఎ1	1418/1బి	1418/2ఎ2	1416	జామాయిల్‌తోట	--
21	1418/2ఎ2	2.24	0.21	స.నంజ	ఉడతా శిరమయ్య తండ్రి రాముడు	1418/2ఎ1	1418/1బి	1428	1418/1ఎ2	వేప-1, చింత-1	--
22	1418/2సి1	1.37	0.23	స.నంజ	ఉడతా భీరయ్య తండ్రి వెంకన్న	1418/1బి	1418/2సి2	1428	1428	జీడిమామిడి-4	పాక-1
23	1416/3ఎ	0.23	0.13	స.నంజ	తెల్లం కన్నయ్య తండ్రి సంకురుడు	1416/2	1416/3బి	1417	1417	ప్రత్తిపంట	--
24	339/4సి2	1.20	0.15	స.నంజ	కణితి చంద్రరావు తండ్రి చినరాయుడు	339/4బి	339/4సి1	339/4సి3	339/3సి1	జామాయిల్‌తోట, తాడి-3, వేప-1	--
25	339/4సి3		0.08	స.నంజ	కణితి కృష్ణ తండ్రి చినరాయుడు	339/4బి	339/4సి1	339/10	339/4సి2	జామాయిల్‌తోట	--
26	340/1బి1	0.06	0.04	స.నంజ	కణితి రామచంద్రరావు తండ్రి చినరాయుడు	341/1ఎ	341/2	341/1ఎ	339	తాడి-1	--
27	340/2బి1	1.38	0.11	స.నంజ	వంకా పోతురాజు తండ్రి ధర్మయ్య	340/1ఎ	340/2బి2	359	339	జామాయిల్‌తోట	--
28	340/2బి2		0.15	స.నంజ	వంకా రాముడు తండ్రి ధర్మయ్య	340/1ఎ	340/2బి2	359	339	జామాయిల్‌తోట	--
29	363/1ఎ2	0.33	0.04	స.నంజ	సున్నం వీరయ్య -0.01 తండ్రి గంగయ్య సున్నం కన్నయ్య - 0.03 తండ్రి గంగయ్య	363/1ఎ1	363/1బి	363/2ఎ2	358	--	--
30	363/2ఎ2	0.17	0.10	స.నంజ	కొమరం వెంకటేశ్వరరావు తండ్రి రాముడు	363/2ఎ1	363/1బి	364	363/1ఎ2	--	--
31	363/3బి1	1.67	0.04	స.నంజ	కొమరం రాజమ్మ భర్త ముత్యాలు	363/1బి	363/3బి2	366	359	జామాయిల్‌తోట	--
32	363/3బి3		0.12	స.నంజ	మడకం మహాలక్ష్మి భర్త ధర్మరాజు	363/1బి	363/3బి2	366	359	--	--
33	364/3ఎ2	1.53	0.11	స.నంజ	కొమరం భీమమ్మ భర్త గంగయ్య	364/3ఎ1	363, 364/3బి	366	363	ఖాళీ	--
34	366/1ఎ2	0.67	0.06	స.నంజ	మడకం సీతామహాలక్ష్మి భర్త అబ్బులు	366/1ఎ1	366/1బి	366/2ఎ2	369	ఖాళీ	--
35	366/1సి1	0.70	0.08	స.నంజ	కొమరం గోపమ్మ భర్త వెంకన్న	366/1బి	366/1సి2	V.No.58 Pattenna palem	369	ఖాళీ	--
36	341/1బి	3.01	0.07	స.నంజ	కణితి కృష్ణ -0.03 తండ్రి చినరాములు కణితి రామచంద్రరావు-0.04 తండ్రి చినరాములు	341/1ఎ	341/2	341/1ఎ	339	పొగాకుపంట	--
37	1531/1బి1	6.65	0.06	స.నంజ	కేతం గంగరాజు తండ్రి వెల్లయ్య	1531/1ఎ	1531/1బి2	1531/2	1532	పొగాకుపంట	--
	మొత్తం		3.93								

ఈ భూముల ప్లాన్లు స్పెషల్ డిప్యూటీ కలెక్టరు (భూ.సే), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు కుడి ప్రధాన కాలువ, యూనిట్ 1, కొవ్వూరు వారి కార్యాలయంలో ఉంచడమైనది. దానిని ఈ కార్యాలయపు పనివేళలలో ఏ సమయంలోనైనా తనిఖీ చేసుకోవచ్చును. చట్టంలోని అంశములను అనుసరించి, శ్రీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వారిచే తయారు చేయబడిన నివేదిక ఆధారంగా ఈ భూసేకరణ వలన ప్రాజెక్ట్ ప్రభావిత కుటుంబములు మరియు ప్రాజెక్టు నిర్వాసిత కుటుంబములు ఎవ్వరులేరు.

బొగ్గు గనులు, ఇనుపరాయి, పలకరాయి లేదా ఇతర ఖనిజ సంపద సదరు భూమిలో గాని లేదా ఒక ప్రత్యేక భాగములో గాని ఉంటే అటువంటి భూములలో ప్రాజెక్టు నిర్మాణమునకు అవసరమైన భూభాగములను మాత్రమే త్రవ్వుట గాని తొలగించుట గాని చేయవలెను.

సం/- సి.హెచ్.భాను ప్రసాద్, స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం, తూ.గో.జిల్లా


జ్యోతి వెలిగించి వర్క్‌షాపును ప్రారంభిస్తున్న అనురాధ

ప్రాసిక్యూషన్‌లో వెనుకబడ్డాం

- గట్టి ఆధారాలతోనే నేరస్థులకు శిక్ష
- హోంశాఖ ముఖ్యకార్యదర్శి అనురాధ

విజయవాడ, మార్చి 10(ఆంధ్రజ్యోతి): నేరస్థుల ప్రాసిక్యూషన్‌లో మనం ఇంకా వెనుకబడి ఉన్నామని, ఈ పరిస్థితి మారాల్సిన ఆవశ్యకత ఉందని హోంశాఖ ముఖ్యకార్యదర్శి అనురాధ స్పష్టం చేశారు. కొన్ని కేసుల్లో సాక్ష్యాలు ఉండకపోవడంతో నేరగాళ్లు నిర్దోషులుగా బయటకు వస్తున్నారని, దానిని అడ్డుకొనేందుకు సాంకేతికపరమైన ఆధారాలను కోర్టుల్లో ప్రవేశపెట్టాలని సూచించారు. 'ఎమర్జెన్సీ లీగల్ ట్రెండ్స్' అనే అంశంపై రాష్ట్రంలోని పబ్లిక్ ప్రాసిక్యూటర్లకు విజయవాడ ఆపరేషనల్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో శనివారం వర్క్‌షాపు నిర్వహించారు. ఈ సదస్సుకు అనురాధ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఒక నేరగాడికి పడిన శిక్షను చూసి మిగిలిన వారు నేరం చేయాలన్న ఆలోచనలను మానుకోవాలన్నారు. నేరాల సంఖ్య ఎంత తక్కువగా ఉంటే... ఆ దేశం అంత అభివృద్ధి చెందుతుందన్నారు. భావితరాలకు నేర రహిత సమాజాన్ని అందించడానికి పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, పోలీసులు కృషి చేయాలని అనురాధ పిలుపునిచ్చారు. సమాజానికి భద్రతగా నిలవాలని, నేర రహిత సమాజ రూపకల్పనకు నడుంబిగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రాసిక్యూషన్స్ జాయింట్ డైరెక్టర్ రఘురాం, విజయవాడ జాయింట్ పోలీసు కమిషనర్ టి.కాంతిరాణా తదితరులు పాల్గొన్నారు.

గీత దాటితే బుక్కైపోతారు!

- హౌసింగ్‌లో వాహనాలకు 'జియోట్యాగింగ్'
- కేటాయించిన పరిధిలోనే తిరగాలి

అమరావతి, మార్చి 10 (ఆంధ్రజ్యోతి): అధికారుల పనితీరు మెరుగుపరిచేందుకు గృహనిర్మాణ శాఖలో అధికారుల వాహనాలకు జియోట్యాగింగ్ విధానం అమలులోకి తీసుకొచ్చారు. దీంతో పనిచేసిన ప్రాంతాల్లోనే వారి వాహనాలు తిరగాల్సి ఉంటుంది. ప్రస్తుతం ప్రాజెక్టు డైరెక్టర్ వాహనానికి నెలకు రూ.30వేలు, డీఈ, ఈఈల వాహనాలకు రూ.24వేలు చొప్పున అలవెన్సులు ఇస్తున్నారు. అయితే వారు ఇతర ప్రాంతాల్లో ఎక్కువగా ఉంటున్నారని ఈ విధానం ప్రవేశపెట్టారు. నియోజకవర్గానికొకరు చొప్పున రాష్ట్రంలో 175 మంది డిప్యూటీ ఇంజనీర్లు ఉన్నారు. అలాగే రెవెన్యూ డివిజన్‌కు ఒక ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, జిల్లాకో ప్రాజెక్టు డైరెక్టర్ ఉన్నారు. వారికి కేటాయించిన వాహనాలు వారి పరిధి దాటి తిరగకూడదని గృహనిర్మాణశాఖ అధికారులు జియోఫెన్సింగ్ ఏర్పాటుచేసి, వాహనాలకు జియోట్యాగింగ్ పెట్టారు. ఈ టెక్నాలజీతో ఆయా వాహనాలు వారి పరిధి కాకుండా ఇతర ప్రాంతాల్లోకి వెళ్తే వెంటనే అధికారులకు సమాచారం అందుతుంది. మండలం, రెవెన్యూ డివిజన్, జిల్లా యూనిట్లుగా జియోఫెన్సింగ్ అమలుచేస్తున్నారు. అయితే దీనివల్ల ఇబ్బంది అవుతోందని అధికారులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. అధికారిక సమావేశాలు, అత్యవసర పనులపై ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చినపుడు ఈ నిబంధన అవరోధంగా మారుతోందని అంటున్నారు. భౌగోళిక పరిస్థితుల దృష్ట్యా తమ నియోజకవర్గంలోకే అయినా కొన్నిసార్లు ఇతర నియోజకవర్గాల నుంచి ప్రయాణించాల్సి వస్తుందని, దానిని కూడా తప్పుబడితే ఎలాగని ప్రశ్నిస్తున్నారు. అయితే అధికారిక సమావేశాలకు మినహాయింపు ఇచ్చామని అధికారులు తెలిపారు.

ప్రజల్లో నుంచి వచ్చినోళ్లకే అవకాశం

- రాజ్యసభకు ఎంపికపై చంద్రబాబుకు దేవేందర్ గౌడ్ లేఖ

న్యూఢిల్లీ, మార్చి 10(ఆంధ్రజ్యోతి): ప్రజల్లో నుంచి వచ్చిన వ్యక్తులను రాజ్యసభకు ఎంపిక చేయాలని టీడీపీ జాతీయ అధ్యక్షుడు, ఏపీ సీఎం చంద్రబాబుకు దేవేందర్ గౌడ్ లేఖ రాశారు. ప్రస్తుతం టీడీపీ తరఫున రాజ్యసభ సభ్యునిగా ఉన్న ఆయన పదవీ కాలం ఏప్రిల్ 2తో ముగుస్తుంది. ప్రజా శ్రేయస్సు కోసం పనిచేయాలన్న తపన ఉండి ఉన్నత వ్యక్తిత్వంతో అందరి గౌరవాన్ని పొందుతూ ప్రజాస్వామ్య ఔన్నత్యాన్ని ఇనుమడింపజేయగలవారికి అవకాశం ఇవ్వాలని దేవేందర్ గౌడ్ సూచించారు. తాను ఒక సారి జడ్పీ చైర్మన్‌గా, 3 సార్లు ఎమ్మెల్యేగా, 10 సంవత్సరాలు రాష్ట్ర మంత్రిగా, ఒకసారి రాజ్యసభ సభ్యునిగా ప్రజలకు సేవ చేశానని గుర్తు చేసుకున్నారు. ఇక ముందు కూడా క్రియాశీలకంగా పనిచేస్తానని, అవకాశం ఇవ్వాలని కోరారు.

సురేశ్ ప్రభుకు పౌరవిమానయానం

న్యూఢిల్లీ, మార్చి 10(ఆంధ్రజ్యోతి): కేంద్ర వాణిజ్యశాఖ మంత్రి సురేశ్ ప్రభుకు... పౌరవిమానయాన శాఖ అప్పగిస్తున్నట్లు రాష్ట్రపతి భవన్ వర్గాలు ఓ ప్రకటనలో వెల్లడించాయి. ఈ బాధ్యతలు నిర్వహించిన అశోక్ గజపతిరాజు తన పదవికి రాజీనామా చేయడంతో ఆ శాఖను సురేశ్ ప్రభుకు అదనపు బాధ్యతగా అప్పగించారు. ప్రధాని సూచన మేరకు రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఈ నిర్ణయం తీసుకున్నారని రాష్ట్రపతి భవన్ ప్రకటించింది. బీజేపీకి చెందిన సురేశ్ ప్రభు ఆంధ్రప్రదేశ్ నుంచి రాజ్యసభకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. మోదీ ప్రభుత్వంలో రైల్వే శాఖ మంత్రిగా కూడా ఆయన పనిచేశారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

O/o స్పెషల్ కలెక్టర్ (భూ.సే), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం

ఆర్.ఓ.సి.నెం: C1/604/2017 తేది : 08.03.2018

ఫారం నెం.VII

(2013వ సంవత్సరం 30వ చట్టము వలన భూసేకరణ, పునరావాసం, పునఃస్థాపనలలో న్యాయపరమైన నష్టపరిహారం పొందే హక్కు పారదర్శకత చట్టంలో సెక్షన్ 19 (1) మరియు ఆంధ్రప్రదేశ్ నియమావళి 2014లో రూల్ 25, సబ్‌రూల్ (1) ననుసరించి)

రూఢీ ప్రకటన

ఈ క్రింది షెడ్యూలులో నిర్దిష్టపరచిన భూములను మరియు వాటి విస్తీర్ణంలను ప్రజా ప్రయోజనముకై అనగా చింతలపూడి ఎత్తిపోతల పథకం కొరకు పశ్చిమగోదావరి జిల్లా బుట్టాయిగూడెం మండలం కోటరామచంద్రపురం గ్రామంకు సంబంధించిన భూములు అవసరమైనవని స్పెషల్ కలెక్టరు (భూ.సే), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు భావించినందున, 2013వ సంవత్సరం 30వ చట్టంలోని 15వ విభాగంననుసరించి సంబంధిత వ్యక్తుల నుంచి వచ్చిన అభ్యంతరములపై విచారణ జరిపిన పిమ్మట స్పెషల్ కలెక్టరు (భూ.సే), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు సంతృప్తి చెంది ఈ దిగువ షెడ్యూల్లు దాఖలా భూములను ప్రజా ప్రయోజనాల నిమిత్తం భూసేకరణ గావించుటకు నిర్ణయించినారు. మరియు భూసేకరణ కోరిన సంస్థ వారు అవసరమగు బడ్జెట్ నిధులను ఆర్థిక సంవత్సరం 2017-18నకు సమకూర్చినారు. ఈ క్రింది రూఢీ ప్రకటన 2013 వ సంవత్సరం 30వ చట్టంలోని 19 (1) విభాగంననుసరించి చేయబడినది.

రూఢీ ప్రకటన

స్పెషల్ కలెక్టరు (భూ.సే) , పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు 2013వ సంవత్సరం 30వ చట్టంలోని 19 (1) విభాగం ననుసరించి ఈ దిగువ సుదహరించిన షెడ్యూల్లు దాఖలా భూములు మరియు సుమారుగా వాటి విస్తీర్ణము యి. 6.39 సెంట్లులను ప్రజా ప్రయోజనముకై అనగా చింతలపూడి ఎత్తిపోతల పథకం Additional Land Acquisition Area Off Main Canal కొరకు అవసరమైనవని ఇందుమూలంగా ప్రకటన చేసియున్నారు.

షెడ్యూలు

జిల్లా : పశ్చిమగోదావరి | మండలం : బుట్టాయిగూడెం | గ్రామం : కోటరామచంద్రపురం

క్రమ సంఖ్య	సర్వే నెం/ సబ్ డి. నెం.	మొత్తం విస్తీర్ణం	సేకరించిన విస్తీర్ణం	వర్గీకరణ	సంబంధిత ఆసామి పేరు మరియు చిరునామా	సరిహద్దులు ఉత్తరం	దక్షిణం	తూర్పు	పడమర	చెట్లు మరియు కట్టడములు వివరాలు	
1	2	3	4	5	6	7				8	
1	10/1బి	0.32	0.01	స.పుంజ	సున్నం బాలయ్య తండ్రి వెంకటస్వామి	10/1ఎ	10/2ఎ2	10/2ఎ1	V.No.19 Maha deva puram	--	--
2					సున్నం భూదేవి భర్త లక్ష్మయ్య					--	--
3	10/2ఎ2	0.77	0.29	స.పుంజ	సున్నం బాలయ్య తండ్రి వెంకటస్వామి	10/2ఎ1	10/2బి	10/3	10/1బి	--	--
4					సున్నం భూదేవి భర్త లక్ష్మయ్య					--	--
5	10/2ఎఫ్	0.08	0.08	స. మాన్యారి	సున్నం భూదేవి భర్త లక్ష్మయ్య	10/2బి	11	11	V.No.19 Mahadeva puram	--	--
6	11/1ఎ1	0.41	0.21	స.పుంజ	కొవ్వాసు మంగ తండ్రి పోతయ్య	11/1బి	11/1ఎ2	12	10	--	--
7	11/2ఎ	0.56	0.01	స.పుంజ	కొవ్వాసు మంగ తండ్రి పోతయ్య	11/1ఎ1	11/2బి	12	12/2బి	--	--
8	12/1ఎ	0.08	0.08	స.పుంజ	గుజ్జ అక్కమ్మ భర్త వెంకటరమణారెడ్డి	8	12/1బి	12/3ఎ2	10	--	బోరు-1
9	12/3ఎ2	0.16	0.08	స.పుంజ	పూనెం ముత్యాలమ్మ భర్త రాముడు	12/3ఎ1	12/1బి	12/4ఎ2	12/1ఎ	--	--
10	12/4ఎ2	0.22	0.08	స.పుంజ	కాకి బ్రహ్మదేవుడు తండ్రి బుచ్చిరెడ్డి	12/4ఎ1	12/1బి	13	12/3ఎ2	--	--
11	12/2బి1	1.87	0.22	స.పుంజ	పూనెం వెంకటేష్ తండ్రి కన్నయ్య	12/1బి	12/2బి2	12/3సి	11	--	--
12					పూనెం వీరయమ్మ భర్త సత్యనారాయణ					--	--
13	12/3సి	0.06	0.06	స.పుంజ	పూనెం ముత్యాలమ్మ భర్త రాముడు	12/1బి	15	15	12/2బి2	--	--
14	13/1బి	3.55	0.53	స.పుంజ	సున్నం బాలయ్య తండ్రి వెంకటస్వామి	13/1ఎ	13/2	22	12	పుగాకు	--
15					సున్నం భూదేవి భర్త లక్ష్మయ్య					--	--
16	14/2ఎ1	1.55	0.02	స.పుంజ	కోర్స ముక్కమ్మ భర్త పెంటయ్య	14/1	14/2ఎ2	14/2బి	15	పుగాకు	--
17			0.24		పూనెం కృష్ణ తండ్రి సిరమయ్య					పుగాకు	--
18	15/2ఎ	3.97	0.29	స.పుంజ	దేవర సత్యవతి భర్త రాజారావు	15/1	15/2బి	14	12	జామాయిల్‌తోట	--
19	23/1బి	7.26	0.11	స.పుంజ	యండాపు సత్యవతి భర్త వెంకట్రావు	23/1ఎ	23/2	46	22	పుగాకు	--
20	43/1బి	2.81	0.11	స.పుంజ	పులి వెంకటేష్ తండ్రి దేవయ్య	43/1ఎ	43/2	43/6	45	పుగాకు	--
21	43/6	0.05	0.05	స.పుంజ	కొవ్వాసు ముక్కమ్మ భర్త పెద్దనర్సయ్య	43/1ఎ	43/2	43/9బి	43/1బి	తాడి-15	--
22	43/9బి	0.18	0.09	స.పుంజ	కొవ్వాసు వెంకటేష్ తండ్రి కన్నయ్య	43/9ఎ	43/2	43/10బి	43/6	జీడిమామిడితోట, తాడి-15, మామిడి-2, టేకు-1	--
23	43/10బి	0.34	0.10	స.పుంజ	కొవ్వాసు మంగ తండ్రి పోతయ్య	43/10ఎ	43/2	69	43/9బి	జీడిమామిడితోట, మామిడి-1 (పెద్దది), 1(చిన్నది), తాడి-5	--
24	46/1బి	1.36	0.16	స.పుంజ	యండాపు సత్యవతి భర్త వెంకట్రావు	46/1ఎ	46/2	45	23	పుగాకు	--
25	46/4బి1	0.71	0.15	స.పుంజ	న్యా వరలక్ష్మి భర్త అప్పారావు	46/2	46/4బి2	45	46/4ఎ	--	--
26	53/1ఎ	8.05	0.01	స.పుంజ	ఊర వెంకటేశ్వరరావు తండ్రి సుబ్బారావు	54	53/1బి	53/2బి1	54	--	--
27	53/2బి1	2.61	0.03	స.నంజ	మిడియం మంగతాయారు భర్త గణేష్	53/2ఎ	53/2బి2	56	53/1ఎ	--	--
28			0.02		వోడెం కన్నమ్మ భర్త నాగేశ్వరరావు					--	ఆర్ సిసి బిల్డింగ్ (భాగం) బాత్ రూమ్
29	54/1సి1	4.66	0.32	స.పుంజ	ఉయికే బొజ్జయ్య తండ్రి ముక్కయ్య	54/1ఎ	54/1సి2	53	48	జామాయిల్‌తోట	--
					లూథరన్ హైస్కూల్					--	--
30	56/2బి5ఎ	0.52	0.07	స.నంజ	ఉయికే బొజ్జయ్య తండ్రి ముక్కయ్య	56/2బి1	56/2బి 5బి	58	53	జామాయిల్‌తోట	--
31			0.13		బొజ్జ కనకమహాలక్ష్మి తండ్రి మునేంద్రరావు					--	--
32	58/2బి1ఎ	1.01	0.10	స.నంజ	కోర్స వెంకటేశ్వరరావు తండ్రి పెంటయ్య	58/2ఎ	58/2బి1బి	58/2బి2	56	జామాయిల్‌తోట, తాడి-15	బోరు-1, పైపులైన్ -1
33	58/3బి2ఎ	0.33	0.03	స.పుంజ	కోర్స భీమాయమ్మ భర్త చిన్నబ్బాయి	58/2ఎ	58/3బి2బి	61	58/2బి2	ప్రత్తి	--
34	60/1బి1	2.32	0.13	స.పుంజ	సున్నం వెంకటలక్ష్మి భర్త గంగరాజు	60/1ఎ	60/1బి2	60/2బి1	61	జామాయిల్‌తోట	--
35	60/2బి1	0.87	0.07	స. మాన్యారి	సున్నం వెంకటలక్ష్మి భర్త గంగరాజు	60/1ఎ	60/2బి2	60/2బి1	60/1బి1	జామాయిల్‌తోట	--
36	60/3బి1	0.78	0.15	స.పుంజ	సున్నం వెంకటలక్ష్మి భర్త గంగరాజు	60/1ఎ	60/3బి2	104	60/2బి1	జామాయిల్‌తోట	--
37	61/1ఎ	0.05	0.05	స.పుంజ	కోర్స ముక్కమ్మ భర్త పెంటయ్య	63	61/1బి	62	64	--	--
38	61/1సి1	0.45	0.23	స.పుంజ	కోర్స భీమాయమ్మ భర్త చిన్నబ్బాయి	61/1బి	61/1సి2	60	58	--	--
39	62/1బి	2.58	0.32	స.పుంజ	పాయం వెల్లాయమ్మ భర్త పోసియ్య	62/1ఎ	62/2	63	61	జామాయిల్‌తోట	--
40					వట్టి కన్నపరాజు తండ్రి పెదవెంకన్న					--	--
41	64/1బి1బి	0.44	0.14	స.పుంజ	ఉయికే సూరయ్య తండ్రి బోజ్జి	64/1బి 1ఎ	64/1బి 2	64/3ఎ2	57	పుగాకు	--
42	64/3ఎ2	1.00	0.09	స. మాన్యారి	ఉయికే సూరయ్య తండ్రి బోజ్జి	64/3ఎ1	64/1బి 2	64/4ఎ2	64/1బి 1బి	పుగాకు	--
43	64/4ఎ2	0.28	0.10	స.పుంజ	ఉయికే సూరయ్య తండ్రి బోజ్జి	64/4ఎ1	64/1బి 2	64/5ఎ	64/3ఎ2	పుగాకు	--
44	64/5ఎ	0.01	0.01	స. మాన్యారి	ఉయికే సూరయ్య తండ్రి బోజ్జి	64/4ఎ2	64/1బి 2	63	64/1బి2	పుగాకు	--
45	69/1బి	6.80	0.19	స.పుంజ	కొవ్వాసు నర్సయ్య తండ్రి చిన్నయ్య	69/1ఎ	69/2	55	43	ప్రత్తిపంట, తాడి-10	--
46	103/1బి	3.67	0.28	స.పుంజ	కొవ్వాసు జగదీశ్వరి తల్లి లక్ష్మి	103/1ఎ	103/2	108	63	--	--
47					కొవ్వాసు రాజారావు తండ్రి జంగమయ్య					తాడి-11	--
48	104/6ఎ	2.30	0.26	స.పుంజ	కొవ్వాసు చినవెంకటేశు తండ్రి కన్నయ్య	104/1	104/6బి	105	60	--	--
49			0.11		మూలెం వీరాయమ్మ భర్త నరసింహమూర్తి					మిర్చిపంట	--
50	105/1బి 1బి	1.48	0.12	స.పుంజ	కొవ్వాసు ముక్కమ్మ భర్త నర్సయ్య	105/1 బి2	105/1బి 1బి	106	104	మిర్చిపంట	--
51			0.04		కొవ్వాసు వెంకటేశు తండ్రి రాముడు					వంగతోట	--
52			0.11		కొవ్వాసు ముక్కయ్య తండ్రి రాముడు					మిర్చిపంట	--
53	107/2ఎ	3.50	0.31	స.పుంజ	జొన్న చంద్రమ్మ భర్త గంగాధరరావు	107/1	107/2బి	108	108	జామాయిల్‌తోట	--
54					కొవ్వాసు కన్నమ్మ భర్త పోతయ్య						
	మొత్తం		6.39								

ఈ భూముల ప్లాన్లు స్పెషల్ డిప్యూటీ కలెక్టరు (భూ.సే), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు కుడి ప్రధాన కాలువ, యూనిట్ 1, కొవ్వూరు వారి కార్యాలయంలో ఉంచడమైనది. దానిని ఈ కార్యాలయపు పనివేళలలో ఏ సమయంలోనైనా తనిఖీ చేసుకోవచ్చును. చట్టంలోని అంశములను అనుసరించి, శ్రీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వారిచే తయారు చేయబడిన నివేదిక ఆధారంగా ఈ భూసేకరణ వలన ప్రాజెక్ట్ ప్రభావిత కుటుంబములు మరియు ప్రాజెక్టు నిర్వాసిత కుటుంబములు ఎవ్వరులేరు.

బొగ్గు గనులు, ఇనుపరాయి, పలకరాయి లేదా ఇతర ఖనిజ సంపద సదరు భూమిలో గాని లేదా ఒక ప్రత్యేక భాగములో గాని ఉంటే అటువంటి భూములలో ప్రాజెక్టు నిర్మాణమునకు అవసరమైన భూభాగములను మాత్రమే త్రవ్వుట గాని తొలగించుట గాని చేయవలెను.

సం/- సి.హెచ్.భాను ప్రసాద్, స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం, తూ.గో.జిల్లా

కరెంట్ అఫైర్స్

యోగితా రాణాకు 'బేటీ బచావో..' అవార్డు

రాష్ట్రీయం

ఏపీ బడ్జెట్ 2018-19



ఆంధ్రప్రదేశ్ ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు 2018-19కిగాను రాష్ట్ర బడ్జెట్‌ను మార్చి 8న ప్రవేశ పెట్టారు. వివరాలు... మొత్తం బడ్జెట్ రూ.1,91,063.61 కోట్లు. ఇందులో సామాజిక సేవల కోసమే రూ.67,120 కోట్లు కేటాయించారు. గత ఏడాదితో పోల్చితే ఇది 30.9% అధికం. నిరుద్యోగ భృతి కింద వెయ్యి కోట్లు కేటాయించారు. 37 పథకాలను విస్తరించారు లేదా కొత్తగా ప్రవేశ పెట్టారు. జనతా వస్త్రాల పథకాన్ని తిరిగి ప్రవేశపెట్టారు. పోలవరం ప్రాజెక్టుకు రూ.10 వేల కోట్లు కేటాయించారు. మొత్తంగా సాగునీటి శాఖకు రూ.16,978 కోట్లు ఇచ్చారు. విభజన తర్వాత తొలిసారిగా 'రెవెన్యూ' మిగులు చూపించారు. సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి విడిగా వ్యవసాయ బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. 2022 నాటికి అన్నదాతల ఆదాయం రెట్టింపు చేయడమే తమ లక్ష్యమని ప్రకటించారు. సాగు, వ్యవసాయ అనుబంధ రంగాలకు రూ.19 వేల కోట్లు కేటాయించారు.

ఏపీ ఆర్థిక సర్వే 2017-18

ఆంధ్రప్రదేశ్ 2017-18 ఆర్థిక సర్వేను బడ్జెతోపాటు ప్రభుత్వం విడుదల చేసింది. 2017-18లో ప్రస్తుత ధరల వద్ద జీఎస్‌డీపీ రూ. 8,03,873 కోట్లుగా ఉంది. ప్రస్తుత ధరల వద్ద రాష్ట్ర తలసరి ఆదాయం రూ. 1,42,054 రూపాయలకు చేరుతుందని అంచనా వేసింది. గడచిన మూడేళ్లలో రాష్ట్రం సగటున 11 శాతం వృద్ధి రేటు నమోదు చేస్తుందని ఆర్థిక సర్వే పేర్కొంది. రాష్ట్ర జనాభా 5.10 కోట్లకు చేరుకున్నట్లు సామాజిక ఆర్థిక సర్వే వెల్లడించింది.

'పలకరింపు' ప్రారంభం

రాష్ట్ర, జిల్లా, గ్రామీణ ఆరోగ్య బులెటిన్లతోపాటు చిన్నారుల ఆరోగ్యం కోసం నిర్వహించే 'పలకరింపు' కార్యక్రమాలను మార్చి 4న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రారంభించారు. ప్రతి నెలా 4న రాష్ట్ర స్థాయి ఆరోగ్య బులెటిన్‌ను తాను విడుదల చేస్తానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. 'పలకరింపు'లో భాగంగా మార్చి 5 నుంచి 31 దాకా రాష్ట్రంలోని 50 లక్షల చిన్నారుల ఇళ్లకు 57,555 బృందాలకు చెందిన అంగన్‌వాడీ, ఆశ, మెప్మా కార్యకర్తలు వెళ్లి వివరాలు సేకరిస్తారు.

20 మంది మహిళలకు అవార్డులు

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని వివిధ రంగాల్లో ఉత్తమ సేవలందించిన 20 మంది ప్రముఖ మహిళలకు తెలంగాణ ప్రభుత్వం అవార్డులను ప్రకటించింది. అవార్డులకు ఎంపికైన మహిళలు.. కవితా దరియాని (విద్యారంగం), అరుణా రెడ్డి(క్రీడారంగం), సత్యలక్ష్మి(ఆరోగ్యం), చక్రవర్తుల లక్ష్మీనర్సమ్మ, డా.సిరి(సాహిత్యం), మంజుల శ్రీనివాస్(నృత్యం), నిత్య సంతోషిణి (సంగీతం), కవితా దేవుస్కర్ (పెయింటింగ్), నందినీరెడ్డి (సినిమా), యాప భద్రమ్మ (మహిళా సాధికారత), బొగ్గం జయమ్మ (అగ్రికల్చర్), శైలజ (ప్రజా ప్రాతినిధ్యం), గండ్ర రమాదేవి (సమాజ సేవ), ఎదునూరి పద్మ (ఉద్యమగానం), డి. రాజ్యలక్ష్మి (విమెన్ ఎంట్రపెన్యూర్), లతా జైన్, ఎన్.సౌమ్య (జర్నలిజం), సుప్రియ సనం, సరిత (ప్రొఫెషనల్ సర్వీస్).

మహిళా రైల్వే స్టేషన్లు

హైదరాబాద్‌లోని బేగంపేట, విద్యానగర్, ఆంధ్రప్రదేశ్‌లోని న్యూ గుంటూరు, చిత్తూరు జిల్లా చంద్రగిరి రైల్వే స్టేషన్లను దక్షిణ మధ్య రైల్వే మహిళా రైల్వే స్టేషన్లుగా ప్రకటించింది.

వీ-హబ్ ప్రారంభం

మహిళా స్టార్టప్‌లను ప్రోత్సహించేందుకు దేశంలోనే తొలి ఇంక్యుబేషన్ సెంటర్ 'వీ-హబ్'ను అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మార్చి 8న రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ ప్రారంభించారు.

రైతు సమితి కార్పొరేషన్ చైర్మన్‌గా గుత్తా సుఖేందర్‌రెడ్డి

తెలంగాణ రాష్ట్ర రైతు సమన్వయ సమితి చైర్మన్‌గా నల్లగొండ ఎంపీ గుత్తా సుఖేందర్‌రెడ్డిని నియమిస్తూ ప్రభుత్వం మార్చి 8న ఉత్తర్వులు జారీ చేసింది.

యోగితా రాణాకు 'బేటీ బచావో' అవార్డు

మహిళా దినోత్సవం సందర్భంగా రాజస్థాన్‌లో మార్చి 8న నిర్వహించిన కార్యక్రమంలో ప్రధాని మోదీ చేతుల మీదుగా హైదరాబాద్ జిల్లా కలెక్టర్ యోగితా రాణా 'బేటీ బచావో.. బేటీ పఢావో' అవార్డును అందుకున్నారు. కేంద్రం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'బేటీ బచావో.. బేటీ పఢావో' కార్యక్రమానికి మూడేళ్లు పూర్తయిన సందర్భంగా.. దేశవ్యాప్తంగా ఆ కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేసిన 10 జిల్లాలను ఫిబ్రవరి 26న ఎంపిక చేశారు. అందులో భాగంగా హైదరాబాద్ జిల్లాలో 'బేటీ బచావో.. బేటీ పఢావో' కార్యక్రమం కోసం విశేష కృషి చేసిన జిల్లా కలెక్టర్ యోగితా రాణాను ఈ పురస్కారానికి ఎంపిక చేశారు. ఈ అవార్డు పొందిన ఇతర జిల్లాలు: రాయ్‌గఢ్(ఛత్తీస్‌గఢ్), ఉత్తర సిక్కిం(సిక్కిం), సికర్(రాజస్థాన్), బీజాపూర్(కర్ణాటక), తరన్‌తరన్ (పంజాబ్), సోనిపట్(హర్యానా), అహ్మదాబాద్(గుజరాత్), జున్‌జును(రాజస్థాన్), ఉదంపూర్(జమ్మూకాశ్మీర్).



జయమ్మకు నారీ శక్తి పురస్కారం



నారీ శక్తి పురస్కారానికి 2017 సంవత్సరానికిగాను తెలంగాణ నుంచి జయమ్మ ఎంపికయ్యారు. మహిళా దినోత్సవం సందర్భంగా మార్చి 8న రాష్ట్రపతి భవన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ చేతుల మీదుగా ఆమె ఈ పురస్కారాన్ని అందుకున్నారు. తెలంగాణలో సెక్స్ వర్కర్ల కుటుంబాల్లోని మహిళలను ఆదుకోవడం, హెచ్ఐవీ విస్తృతం కాకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం, అక్రమ రవాణా ద్వారా పడుపు వృత్తిలోకి చేరిన యువతులను గుర్తించి వారిని రక్షించడం వంటి సేవా కార్యక్రమాలు 20 ఏళ్లుగా చేస్తున్నందున ఆమెకు ఈ గౌరవం దక్కింది.

ఆర్థిక రంగం

ఫోర్బ్స్ సంపన్నుల జాబితా 2018

2018లో ప్రపంచంలోనే అత్యంత సంపన్నుడిగా అమెజాన్ చీఫ్ జెఫ్ బెజోస్ నిలిచాడని ఫోర్బ్స్ మేగజైన్ మార్చి 6న వెల్లడించింది. గడచిన 24 ఏళ్లలో 18 ఏళ్లపాటు అత్యంత సంపన్నుల జాబితాలో మొదటి స్థానంలో ఉన్న మైక్రోసాఫ్ట్ బిల్‌గేట్స్ ఈ ఏడాది రెండో స్థానంలో ఉన్నారని పేర్కొంది. మూడో స్థానంలో 8,400 కోట్ల డాలర్లతో వారెన్ బఫెట్ నిలిచారు. 7,200 కోట్ల డాలర్లతో ఫ్రెంచ్ పారిశ్రామికవేత్త బెర్నార్డ్ ఆర్నాల్ట్ నాలుగో స్థానంలో, 7,100 కోట్ల డాలర్లతో ఫేస్‌బుక్ మార్క్ జుకర్‌బర్గ్ ఐదో స్థానంలో ఉన్నారు. భారత్ విషయానికొస్తే, ప్రపంచ బిలియనీర్ల జాబితాలో మొత్తం 119 మంది భారతీయులకు చోటు దక్కింది. వీరిలో 18 మంది కొత్తగా ఈ జాబితాకెక్కారు. అత్యంత సంపన్న భారతీయుడైన రిలయన్స్ అధినేత ముకేశ్ అంబానీ ఈ జాబితాలో 19వ స్థానంలో ఉన్నారు. ఆయన సంపద 4,010 కోట్ల డాలర్లుగా (దాదాపు రూ.2.61 లక్షల కోట్లు) ఉంది. ఈయన తరవాత స్థానాల్లో అజీమ్ ప్రేమ్‌జీ (18.8 బి.డాలర్లు, 58వ స్థానం), లక్ష్మీ మిత్తల్ (18.5 బి.డాలర్లు, 62వ స్థానం), శివ్ నాడార్ (14.6 బి.డాలర్లు, 98వ స్థానం), దిలీప్ సంఘ్వీ (12.8 బి.డాలర్లు, 115వ స్థానం) ఉన్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ 3.1 బి.డాలర్ల సంపదతో 766వ స్థానం పొందారు. ఈ జాబితాలోని తెలుగు వారు.. అరబిందో ఫార్మా సహ వ్యవస్థాపకుడు పీవీ రామ్‌ప్రసాద్ రెడ్డి (2.5 బి.డాలర్లతో 965వ స్థానం), దివీస్ ఛైర్మన్ దివి మురళి (2.3 బి.డాలర్లతో 1070వ స్థానం) పొందారు.

జాతీయం

ఈశాన్య రాష్ట్రాల్లో కొత్త ప్రభుత్వాలు



- మేఘాలయ అసెంబ్లీలో మొత్తం 60 స్థానాలు ఉండగా... 59 స్థానాలకు ఎన్నికలు జరిగాయి. ఇందులో కాంగ్రెస్‌కు 21, ఎన్‌పీపీకి 19, యునైటెడ్ డెమొక్రటిక్ పార్టీ (యూడీపీ)కి 6, బీజేపీకి 2, ఇతరులకు 11 స్థానాలు లభించాయి. బీజేపీ, ప్రాంతీయ పార్టీల మద్దతుతో మేఘాలయ 12వ ముఖ్యమంత్రిగా నేషనల్ పీపుల్స్ పార్టీ (ఎన్‌పీపీ) అధ్యక్షుడు కన్రాడ్ సంగ్మా మార్చి 6న ప్రమాణ స్వీకారం చేశారు.
- నాగాలాండ్‌లో 60 స్థానాలకు ఎన్నికలు జరగగా అధికార నాగా పీపుల్స్ ఫ్రంట్ (ఎన్పీఎఫ్)కు 29 స్థానాలు, బీజేపీ, ఎన్‌డీపీపీ కూటమికి 29 సీట్లు లభించాయి. నాగాలాండ్ ముఖ్యమంత్రిగా ఎన్‌డీపీపీ నాయకుడు నెఫ్యూ రియో మార్చి 8న ప్రమాణ స్వీకారం చేశారు. సీఎం పగ్గాలు చేపట్టడం రియోకు ఇది నాలుగోసారి.
- త్రిపుర అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించింది. 60 సీట్ల అసెంబ్లీలో 59 సీట్లకు ఎన్నికలు జరిగాయి. బీజేపీ సొంతంగా 35 సీట్లు; మిత్రపక్షం ఇండిజినస్ పీపుల్స్ ఫ్రంట్ ఆఫ్ త్రిపుర (ఐపీఎఫ్‌టీ)తో కలిసి 44 సీట్లను సాధించింది. అధికార సీపీఎం 16 స్థానాలను దక్కించుకుంది. త్రిపుర ముఖ్యమంతిగా బీజేపీకి చెందిన విప్లవ్‌కుమార్ దేవ్ మార్చి 9న ప్రమాణ స్వీకారం చేశారు.



గడ్చిరోలి జిల్లా గిన్నిస్ రికార్డు

మహారాష్ట్రలోని గడ్చిరోలి జిల్లా అరుదైన ఘనత సాధించింది. గడ్చిరోలిలో మార్చి 3న నిర్వహించిన పుస్తక పఠన కార్యక్రమంలో దాదాపు 7,000 మంది ప్రజలు పాల్గొనడంతో, అత్యధికులు హాజరైన కార్యక్రమంగా గిన్నిస్ రికార్డు సృష్టించింది. గతేడాది టర్కీలోని అంకారాలో 5,754 మందితో జరిగిన పుస్తక పఠన కార్యక్రమమే ఇప్పటివరకూ తొలిస్థానంలో ఉండేది. మావోయిస్టుల హింసకు పేరుగాంచిన గడ్చిరోలికి ప్రపంచవ్యాప్తంగా సానుకూల గుర్తింపును తీసుకురావడానికే ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఇందులో భాగంగా 'గాంధీ విచార్ ఆనీ అహింసా' అనే మరాఠీ పుస్తకంలోని ఓ భాగాన్ని ప్రజలు చదివారు.

వియత్నాం అధ్యక్షుడితో ప్రధాని మోదీ చర్చలు

స్వేచ్ఛ, అభివృద్ధితో కూడిన ప్రాంతీయ భద్రత కోసం కలిసికట్టుగా కృషి చేయాలని భారత్, వియత్నాం అంగీకరించాయి. ఈ మేరకు వియత్నాం అధ్యక్షుడు త్రాన్ దాయి క్వాంగ్, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మార్చి 3న న్యూఢిల్లీలో విస్తృతంగా చర్చలు జరిపారు. ఈ సందర్భంగా అణు ఇంధనం, వాణిజ్యం, వ్యవసాయం రంగాలతోపాటు ఆయిల్, గ్యాస్ నిక్షేపాల అన్వేషణలో సహకారం పెంచుకునే కీలక ఒప్పందాలపై సంతకాలు చేశారు.

ఫస్ట్ కంబాట్ ఆఫీసర్‌గా ప్రకృతి

బీహార్‌లోని సమస్తిపూర్ జిల్లాకు చెందిన ప్రకృతి ఇండో - టిబెటన్ బోర్డర్ పోలీస్ ఫోర్స్‌లో చరిత్రలోనే తొలి మహిళా కంబాట్ ఆఫీసర్‌గా ఎంపికయ్యారు.

బెంగళూరులో హెలీ ట్యాక్సీలు

దేశంలోనే మొదటి సారిగా బెంగళూరులో మార్చి 5 నుంచి హెలీ ట్యాక్సీ సేవలు అందుబాటులోకి వచ్చాయి. బెంగళూరులోని ఎలక్ట్రానిక్స్ సిటీ నుంచి కెంపేగౌడ అంతర్జాతీయ విమానాశ్రయానికి ఈ సేవలు ప్రారంభమయ్యాయి.

కర్ణాటకకు కొత్త జెండా



కర్ణాటక రాష్ట్రం కోసం ప్రత్యేకంగా రూపొందించిన మూడు రంగుల జెండాను ఆ రాష్ట్ర సీఎం సిద్దరామయ్య మార్చి 8న లాంఛనంగా ప్రదర్శించారు. జెండాను పసుపు, తెలుపు, ఎరుపు రంగులతో మధ్యలో రాష్ట్ర చిహ్నమైన రెండు తలల గండభేరుండ పక్షి రూపాన్ని పొందుపరిచారు.

క్రీడలు

ప్రపంచ కప్ జిమ్నాస్టిక్స్‌లో అరుణకు కాంస్యం



ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్‌లో జరిగిన ప్రపంచకప్ జిమ్నాస్టిక్స్ టోర్నమెంట్‌లో తెలుగు అమ్మాయి బుద్దా అరుణ రెడ్డి వాల్ట్ ఈవెంట్‌లో కాంస్య పతకాన్ని గెలుచుకుంది. తద్వారా ఈ టోర్నమెంట్ చరిత్రలో పతకం నెగ్గిన తొలి భారతీయ జిమ్నాస్ట్‌గా ఈ హైదరాబాద్ అమ్మాయి రికార్డు నెలకొల్పింది. ప్రపంచ చాంపియన్‌షిప్ తర్వాత అంతే ప్రాముఖ్యత కలిగిన టోర్నమెంట్‌గా ప్రపంచ కప్‌కు పేరుంది.

దేవధర్ విజేత భారత్-బి

దేశవాళీ వన్డే టోర్నమెంట్ దేవధర్ ట్రోఫీని భారత్-బి జట్టు గెలుచుకుంది. మార్చి 8న ధర్మశాలలో జరిగిన ఫైనల్లో కర్ణాటక జట్టును ఓడించింది.

మను భాకర్‌కు స్వర్ణం

మెక్సికోలోని గ్వాడలహారాలో మార్చి 5న జరిగిన ప్రపంచ కప్ షూటింగ్‌లో మహిళల 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ పోటీలో భారత్‌కు చెందిన 16 ఏళ్ల మను భాకర్ స్వర్ణ పతకం సాధించింది. తద్వారా ప్రపంచ కప్ షూటింగ్‌లో స్వర్ణం సాధించిన అతి పిన్న వయస్కురాలిగా నిలిచింది.

అంతర్జాతీయం

2018 మహిళా దినోత్సవ ఇతివృత్తం - 'ప్రెస్ ఫర్ ప్రోగ్రెస్'

ఈ ఏడాదికి మహిళా దినోత్సవం (మార్చి 8న) ఇతివృత్తంగా 'ప్రెస్ ఫర్ ప్రోగ్రెస్' (ప్రగతి కోసం పట్టుబట్టండి) నినాదాన్ని ఐక్యరాజ్య సమితి ఖరారు చేసింది. కొన్నేళ్లుగా స్త్రీలు అనేక రంగాల్లో పురుషులతో సమానంగా రాణిస్తున్నప్పటికీ ఇంకా ఆడ - మగ తారతమ్యాలు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రధానంగా ప్రస్తావించి పురుషులతో సమానంగా హక్కులు సాధించే లక్ష్యంతో ఈ నినాదాన్ని ఎంపిక చేశారు.

మహిళ సాధికారితకు గేట్స్ విరాళం

మహిళలు ఆర్థిక సాధికారిత సాధించడమే లక్ష్యంగా నాలుగు దేశాలకు 170 మిలియన్ డాలర్ల ప్రాజెక్ట్‌ను బిల్, మెలిండా గేట్స్ ఫౌండేషన్ ప్రకటించింది. ఈ నాలుగు దేశాల్లో భారత్, కెన్యా, టాంజానియా, ఉగాండా ఉన్నాయి. ఈ దేశాల్లో లింగ సమానత్వాన్ని పెంచడం, డిజిటల్ ఆర్థిక సమ్మేళనాన్ని విస్తరించడం, ఉద్యోగ అవకాశాలు పెంచడం, వ్యవసాయ రంగానికి, మహిళా బృందాలకు మద్దతు ఇవ్వడం వంటి వాటికోసం ఈ నిధులను ఖర్చుచేస్తారు.

పాక్ ఎగువసభకు హిందూ మహిళ

ముస్లిం మెజారిటీ గల పాకిస్తాన్‌లోని ఎగువసభకు తొలిసారిగా దళిత హిందూ మహిళ ఎన్నికై చరిత్ర సృష్టించింది. సింధ్ రాష్ట్రంలోని నాగర్‌పర్కార్ జిల్లాలో మారుమూల గ్రామానికి చెందిన కృష్ణకుమారి కోహ్లి మైనారిటీ కోటాలో ఎగువసభకు ఎన్నికయ్యారు. బిలావల్ భుట్టో నేతృత్వంలోని పీపీపీలో ఆమె సభ్యురాలు. ఇంతకు ముందు రత్న భగవన్‌దాస్ చావ్లా అనే హిందూ మహిళను పీపీపీ సెనేటర్‌గా ఎన్నుకుంది. 1979 ఫిబ్రవరిలో పేద రైతు కుటుంబంలో కోహ్లి జన్మించారు. సింధ్ యూనివర్సిటీ నుంచి సోషియాలజీలో మాస్టర్స్ డిగ్రీ చేశారు. ఆమె ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు రూప్లో కోహ్లి కుటుంబానికి చెందిన వ్యక్తి. 1857లో సింధ్ రాష్ట్రంపై బ్రిటిష్ వారు దండయాత్ర చేశారు. అప్పుడు రూప్లో కోహ్లి బ్రిటిష్ వారిపై యుద్ధం చేశారు. 1858 ఆగస్టు 22న ఆయన్ను బ్రిటిష్ ప్రభుత్వం అరెస్టు చేసి ఉరితీసింది.

చైనా రక్షణ బడ్జెట్ భారీగా పెంపు

ఈసారి బడ్జెట్‌లో రక్షణశాఖకు చైనా భారీగా నిధులు కేటాయించింది. గత ఏడాది రక్షణశాఖకు 7శాతం నిధులు పెంచగా.. ఈ ఏడాది ఏకంగా 8.1 శాతం నిధులు పెంచింది. దీని ప్రకారం రక్షణ శాఖ కోసం చైనా ఈ ఏడాది రూ.11 లక్షల కోట్లు (175 బిలియన్ డాలర్లు) ఖర్చు చేయనున్నట్లు ఆ దేశ అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ మార్చి 5న వెల్లడించారు. ఈ మేరకు చైనా పార్లమెంటులో నేషనల్ పీపుల్స్ కాంగ్రెస్ (ఎన్‌పీసీ) బడ్జెట్ నివేదిక సమర్పించింది. భారత రక్షణశాఖ బడ్జెట్ (46 బిలియన్ డాలర్లు)తో పోలిస్తే ఈ కేటాయింపులు మూడు రెట్ల కంటే అధికం.

వియత్నాంకు అమెరికా విమానవాహక నౌక

అమెరికా నౌకాదళానికి చెందిన విమానవాహక నౌక 'యూఎస్ఎస్ కార్ల్ విన్సన్' మార్చి 5న వియత్నాం చేరుకుంది. 1975లో వియత్నాం పోరు ముగిశాక అమెరికాకు చెందిన భారీ యుద్ధనౌక ఇక్కడికి రావడం ఇదే మొదటిసారి.

పురస్కారాలు

ఆస్కార్ అవార్డులు



అమెరికాలోని లాస్ ఏంజిల్స్, డాల్బీ థియేటర్‌లో 90వ ఆస్కార్ అవార్డులను మార్చి 5న ప్రదానం చేశారు. ఇదే వేదికపై భారతీయ నటులు శశికపూర్, శ్రీదేవిలకు నివాళులర్పించారు. అవార్డుల వివరాలు..

- ఉత్తమ చిత్రం: ది షేప్ ఆఫ్ వాటర్
- ఉత్తమ దర్శకుడు: గల్లీర్మో డెల్ టోరో (ది షేప్ ఆఫ్ వాటర్)
- ఉత్తమ నటి: ఫ్రాన్సిస్ మెక్‌డోర్మండ్ (త్రీ బిల్ బోర్డ్స్ అవుట్ సైడ్ ఎబ్బింగ్, మిస్సోరీ)
- ఉత్తమ నటుడు: గ్యారీ ఓల్డ్‌మ్యాన్ (డార్కెస్ట్ అవర్)
- ఉత్తమ సహాయ నటి: అల్లీసన్ జెన్నీ (ఐ, టోన్యా)
- ఉత్తమ సహాయ నటుడు: సామ్ రాక్‌వెల్ (త్రీ బిల్ బోర్డ్స్ అవుట్ సైడ్ ఎబ్బింగ్, మిస్సోరీ)
- ఉత్తమ యానిమేటెడ్ చిత్రం: కోకో
- ఉత్తమ యానిమేటెడ్ షార్ట్ ఫిలిం: డియర్ బాస్కెట్‌బాల్
- ఉత్తమ సినిమాటోగ్రఫీ చిత్రం: బ్లేడ్ రన్నర్ 2049
- ఉత్తమ కాస్ట్యూమ్ డిజైనర్: మార్క్ బ్రిడ్జెస్ (ఫాంటమ్ థ్రెడ్)
- ఉత్తమ డాక్యుమెంటరీ ఫీచర్: ఇకారస్
- ఉత్తమ లఘు చిత్రం: హెవెన్ ఈజ్ ఎ ట్రాఫిక్ జామ్ ఆన్ ది 405
- ఉత్తమ విదేశీ చిత్రం: ఎ ఫెంటాస్టిక్ ఉమెన్ (చిలీ)
- ఉత్తమ యానిమేటెడ్ షార్ట్ ఫిలిం : డియర్ బాస్కెట్‌బాల్
- బెస్ట్ విజువల్ ఎఫెక్ట్స్: జాన్ నీల్సన్, గెర్డ్ నెఫ్జర్, పాల్ లాంబర్ట్, రిచర్డ్ ఆర్. హూవర్(బ్లేడ్ రన్నర్ 2049)
- బెస్ట్ లైవ్ యాక్షన్ షార్ట్ ఫిలిం: ది సైలెంట్ చైల్డ్.

ప్రణబ్ ముఖర్జీకి డి.లిట్ ప్రదానం

మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీకి 'ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ సైన్స్ అండ్ టెక్నాలజీ'(ఐఐఈఎస్‌టి) మార్చి 4న డి.లిట్‌ను ప్రదానం చేసింది.

ఉమా సుధీర్‌కు చమేలీ దేవి అవార్డు

ఎన్డీటీవీ ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ ఉమా సుధీర్ 2017 సంవత్సరానికి ప్రతిష్ఠాత్మక చమేలీ దేవి అవార్డుకు ఎంపికయ్యారు. రాజకీయాలు, పిల్లలు, మహిళలు, మానవ హక్కులు, వ్యవసాయం, గ్రామీణ సమస్యలు, మైనారిటీల సమస్యలు తదితరాలపై ఆమె విస్తృతంగా వెలువరించిన కథనాలకు ఈ గుర్తింపు లభించింది.

రామచంద్రారెడ్డి ఉప్పుల



జిప్మర్ నుంచి ఎంబీబీఎస్

దేశంలోని ప్రతిష్ఠాత్మక వైద్య విజ్ఞాన సంస్థల్లో జిప్మర్ (జవహర్‌లాల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పోస్ట్‌గ్రాడ్యుయేట్ మెడికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్) - పుదుచ్చేరి ఒకటి. 1956లో 2008లో ఈ జిప్మర్‌ను జాతీయ ప్రాధాన్యం ఉన్న ఇన్‌స్టిట్యూట్‌గా గుర్తించారు. ఉత్తమ ఫ్యాకల్టీ, అత్యుత్తమ మౌలిక వసతులు, ఉన్నత ప్రమాణాలతో కూడిన వైద్య విద్యను అందించడంలో జిప్మర్‌కు ప్రత్యేక స్థానం ఉంది. ఎంబీబీఎస్ చదవాలనే ఔత్సాహికుల్లో ఈ సంస్థకు మంచి ఆదరణ ఉంది. 2018-19 విద్యా సంవత్సరానికి ఎంబీబీఎస్ కోర్సులో ప్రవేశానికి జిప్మర్ ప్రకటనను జారీ చేసింది. దీనికి సబంధించిన వివరాలను చూద్దాం..

జిప్మర్‌కు పుదుచ్చేరితోపాటు, కరైకల్‌లో క్యాంపస్‌లు ఉన్నాయి. ఈ రెండు క్యాంపస్‌లలో కలిపి అందుబాటులో ఉన్న మొత్తం సీట్లు 200. క్యాంపస్‌ల వారీగా చూస్తే పుదుచ్చేరిలో 150 సీట్లు, కరైకల్‌లో 50 సీట్లు ఉన్నాయి.

- అర్హత: 60 శాతం మార్కులతో (ఎస్సీ/ ఎస్టీ/ దివ్యాంగులకు 50 శాతం) 12వ తరగతి/ తత్సమానం (ఇంగ్లీష్, ఫిజిక్స్, బయాలజీ, కెమిస్ట్రీ సబ్జెక్ట్‌లతో). చివరి సంవత్సరం పరీక్షలకు హాజరవుతున్న వారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు.
- వయసు: 17 ఏళ్లు (2018 డిసెంబరు 31 నాటికి)

ప్రవేశం ఇలా

రాత పరీక్షలో చూపిన ప్రతిభ ఆధారంగా ప్రవేశం కల్పిస్తారు. ఇందుకు దేశ వ్యాప్తంగా 120 కేంద్రాల్లో ఆన్‌లైన్‌లో కంప్యూటర్ బేస్డ్ విధానం(సీబీటీ)లో రాత పరీక్షను నిర్వహిస్తారు. ఆన్‌లైన్ విధానంపై అవగాహన కల్పించేందుకు జిప్మర్ వెబ్‌సైట్‌లో మాక్‌టెస్ట్‌ను అందుబాటులో ఉంచారు. రాత పరీక్షను జూన్ 3న రెండు విడతలుగా నిర్వహిస్తారు. పరీక్ష ఆబ్జెక్టివ్ పద్ధతిలో జరుగుతుంది. ఇందులో ఐదు విభాగాల నుంచి 200 ప్రశ్నలు ఇస్తారు. ప్రశ్నపత్రం ఇంగ్లీష్ భాషలో మాత్రమే ఉంటుంది. సమాధానాలను గుర్తించడానికి 150 నిమిషాల (రెండున్నర గంటలు) సమయం కేటాయిస్తారు. ప్రతి సరైన సమాధానానికి నాలుగు మార్కులు. ప్రతి తప్పునకు ఒక మార్కు కోత విధిస్తారు.

విభాగం	మార్కులు
ఫిజిక్స్	60
కెమిస్ట్రీ	60
బయాలజీ	60
జనరల్ నాలెడ్జ్	10
ఆప్టిట్యూడ్ అండ్ లాజికల్ థింకింగ్	10

సిలబస్, కటాఫ్, సన్నద్ధత

ఈ పరీక్షకు నిర్దేశిత సిలబస్ అంటూ ఏమీ లేదు. ఇంటర్మీడియెట్ / 12వ తరగతి స్థాయిల్లో ఆయా సబ్జెక్ట్‌ల సిలబస్ ప్రమాణాల మేరకు ప్రశ్నల క్లిష్టత ఉంటుంది. ఆదే విధంగా ఇన్‌స్టిట్యూట్ సూచించిన విధంగా అర్హత మార్కులను సాధించిన వారిని మాత్రమే మెరిట్ లిస్ట్ రూపొందించేటప్పుడు పరిగణనలోకి తీసుకుంటారు. ఈ క్రమంలో జనరల్ కేటగిరీ విద్యార్థులు 50 శాతం, జనరల్ కేటగిరీ దివ్యాంగులు 45 శాతం, ఓబీసీ / ఎస్సీ / ఎస్టీ / దివ్యాంగులు 40 శాతం మార్కులను సాధించాలి. నీట్, ఎంసెట్, ఎయిమ్స్ ప్రిపరేషన్ జిప్మర్‌కు ఉపయోగపడుతుంది. మాక్ టెస్ట్‌లు, గత ప్రశ్నపత్రాలను అధ్యయనం చేయడం ద్వారా ప్రశ్నల సరళిపై ఒక అవగాహన ఏర్పడుతుంది. తద్వారా ప్రిపరేషన్‌పై మరింత స్పష్టత ఏర్పడుతుంది. సిలబస్‌ను అనుసరిస్తూ ప్రామాణిక పుస్తకాలను చదివితే సరిపోతుంది.



- దరఖాస్తుకు చివరి తేదీ: ఏప్రిల్ 13, 2018.
- వెబ్‌సైట్: http://jipmer.puducherry.gov.in/

జాబ్ కార్నర్

'ఆత్మ'లో మేనేజర్లు

వికారాబాద్ జిల్లా వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ(ఆత్మ)- పలు పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- ఖాళీలు: 8
- పోస్టులు: అసిస్టెంట్ టెక్నాలజీ మేనేజర్ 7, కంప్యూటర్ ప్రోగ్రామర్/ ఆపరేటర్ 1
- అర్హత: మేనేజర్ పోస్టులకు డిగ్రీ/ పీజీ (వ్యవసాయం/ హార్టీ / వెటరినరీ సైన్స్ / ఫిషరీస్ / అగ్రికల్చర్ మార్కెటింగ్/ ఎకనామిక్స్) పూర్తిచేసి ఉండాలి. ఆపరేటర్ పోస్టుకు బిటెక్ / ఎంసీఏ ఉత్తీర్ణతతోపాటు ఏడాది నుంచి ఏడాదిన్నర అనుభవం ఉండాలి.
- దరఖాస్తుకు ఆఖరు తేదీ: మార్చి 15
- వెబ్‌సైట్: vikarabad.telangana.gov.in

ఎయిమ్స్ భోపాల్

భోపాల్- ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ - నాన్ ఫ్యాకల్టీ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- ఖాళీలు: 11
- పోస్టులు: డిప్యూటీ మెడికల్ సూపరింటెండెంట్ 6, పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ 1, అకౌంట్స్ ఆఫీసర్ 2, లా ఆఫీసర్ 1, సీనియర్ డైటీషియన్ 1
- వెబ్‌సైట్: www.aiimsbhopal.edu.in

నవ్య
కుటుంబ కదంబం



పదేళ్ళు... ఇండస్ట్రీకి నాని హీరోగా వచ్చి!
పదికి పది... నటుడిగా నానికి ప్రేక్షకులు వేసిన మార్కులు!
పది మెట్లు... వరుస విజయాలతో ఏడాదికి ఓ మెట్టు చొప్పున పైకి ఎక్కుతూనే ఉన్నాడు!
నటుడిగా నాని ప్రస్థానమిది.
మరి, మనిషిగా?
హీరోగా వచ్చిన స్టార్‌డమ్ అతనిలో మార్పు తీసుకొచ్చిందా?
అసలు లేదంటున్నారు నాని!
'నేనింకా మిడిల్ క్లాస్ అబ్బాయినే... నానినే...' అంటున్న ఆయనతో నవ్య స్పెషల్ ఇంటర్వ్యూ

ఇంటికెళితే...

సండే సెలబ్రిటీ

మిడిల్ క్లాస్ అబ్బాయినే!

ఇండస్ట్రీకి వచ్చి పదేళ్ళవుతోంది!

అవును! (చిన్నగా నవ్వుతూ) 'అష్టా-చమ్మా' విడుదలై ఈ ఏడాదికి పదేళ్ళు అవుతుంది!

తిరిగి చూసుకుంటే... జీవితం ఎలా ఉంది?

చాలా బాగుంది! మీరూ చూస్తున్నారుగా! ప్రాక్టికల్‌గా ఇంత తక్కువ టైమ్ (పదేళ్ళలో) ఇలాంటి గ్రోత్ గానీ, ఎఫెక్షన్ గానీ, ప్రేక్షకుల ట్రస్ట్ గానీ సాధారణంగా మనం చూడడం జరగదు. నిజాయితీగా చెప్పాలంటే... కేవలం హిట్స్‌తోనో, సినిమాలు బాగుండడం వల్లో వచ్చేయదు. ఎక్కడో తెలియకుండా ప్రేక్షకులకు మన మీద సాఫ్ట్ కార్నర్ ఉంటేనే వస్తుంది. దానికి తోడు అదృష్టం కూడా ఉండాలి. పదేళ్ళూ అద్భుతంగా గడిచాయి. ఈ క్రెడిట్ మొత్తం నాది కాదు. నాకు తెలియకుండా కలిసొచ్చిన విషయాలు చాలా ఉన్నాయి. సినిమాల పరంగా నేను చేసిన చిన్న చిన్న తప్పులను ప్రేక్షకులు క్షమించారు. మనం అంటే ఇష్టం లేదనుకోండి... ఎంత బాగా చేసినా క్షమించరు. కష్టపడి నటించడం మాత్రమే నా చేతుల్లో ఉంటుంది. ఈ రోజు నేనీ స్థాయికి వచ్చానంటే కారణం... ప్రేక్షకులకు నాపై ఏర్పడిన ఇష్టం, వాళ్ళ బ్లెస్సింగ్స్. 'నాని మనోడే' అని వాళ్ళు ఓన్ చేసుకోవడం వల్ల ఈ స్థాయికి వచ్చా. ప్రతి చిత్రాన్ని నేను ఊహించిన స్థాయి కంటే ప్రేక్షకులు ఓ మెట్టు పైకి ఎక్కించారు. విచిత్రంగా... నేను సినిమా ఎంత హిట్ అవుతుందని అనుకుంటానో? అంత కంటే పెద్ద హిట్స్ అయ్యాయి!

ప్రతిసారి మీకు సర్‌ప్రైజ్ అన్నమాట!

అవును. అదీ పాజిటివ్ వేలో! ఉదాహరణకు... 'ఎంసిఏ'కి మిక్స్‌డ్ టాక్ వచ్చింది. రివ్యూలు అంత పాజిటివ్‌గా లేవు. కానీ ప్రేక్షకులు బ్లాక్‌బస్టర్ చేశారు. 'నిన్ను కోరి' మంచి సినిమా. మంచి రివ్యూలు వస్తాయనుకున్నా. దానికి సూపర్‌హిట్‌ని కట్టబెట్టారు. 'నేను లోకల్' వంటి సినిమాలు ప్రేక్షకులందరూ అంతకు ముందు చూసుండొచ్చు. కానీ, నాకు ఆ సినిమా కొత్త. అదీ బ్లాక్‌బస్టర్! ప్రతిసారీ 'ఇంత చాలు' అనుకుంటే... అంతకు ఎక్కువే ఇచ్చారు. షాకింగ్ రెస్పాన్స్! ప్రతి సినిమాకీ ఇంకేదో చేయాలనే తపన, బాధ్యత పెరుగుతున్నాయి.

ఇది కథల ఎంపికపై ప్రభావం చూపుతుందా?

లేదు! 'కథలు వినేటప్పుడు సహాయ దర్శకుడిగా వింటారా? హీరోగా వింటారా?' అని చాలామంది అడుగుతారు. మీరు ఎలాగైనా వినండి. నేను మాత్రం కథ వినేటప్పుడు చిన్నపిల్లాడిలా, ప్రేక్షకుడిగా వింటాను. కథల గురించి మాట్లాడేటప్పుడు చాలామంది 'ప్రేక్షకులకు ఏది నచ్చుతుంది' అంటూ మాట్లాడతారు. ప్రేక్షకులంటే ఎవరో బయట నుంచి వచ్చేయరు. వాళ్ళదేదో వేరే ప్రపంచం కాదు. మీరు, నేనూ, అందరం ప్రేక్షకులమే. ఒక ప్రేక్షకుడిగా నేను కథ వినలేనప్పుడు... హీరోగానో, దర్శకుడిగానో వినడం మొదలుపెట్టినప్పుడు... సమస్యలు వస్తాయి. చిన్నప్పుడు థియేటర్‌లో సినిమా ఎలా చూశానో... అలాగే ఇప్పుడూ కథ వింటాను. బోర్ కొట్టిందంటే బోర్ కొట్టిందని, బాగుందంటే బాగుందని చెబుతా. వ్యక్తిగతంగా నాకు బాగా నచ్చిన కథలే చేస్తా. 'కథ బాగుంది కానీ, సినిమా చేయను' అని చెప్పిన సందర్భాలున్నాయి. 'సమస్య ఏంటి? కథలో ఏమైనా మార్పులు చేయాలా?' అనడిగితే... 'ఏం లేదు. కథ బ్రహ్మాండంగా ఉంది' అంటా. 'మరెందుకు చేయడం లేదు?' అంటే... నాకు సినిమా చేయాలని అనిపించడం వేరు. కొన్ని కథలు విన్నప్పుడు చేయాలని గట్ ఫీలింగ్‌తో వెళతా. నేను చేసిన చివరి పది సినిమాలు తీసుకుంటే... సక్సెస్‌ఫుల్ పేర్లతో నేను పెద్దగా చేయలేదు. నా శ్రేయోభిలాషులు ఎక్కువ మంది 'ఈ టైమ్‌లో ఆ డైరెక్టర్‌తో ఎందుకు? అంత సక్సెస్‌ఫుల్ కాంబినేషన్ వద్దు అంటావేంటి?' అన్నారు. నేనెప్పుడూ సక్సెస్‌ను నమ్మలేదు. ప్రతి రోజూ ఉదయం ఐదింటికి లేచి షూటింగ్‌కి వెళ్ళాల్సింది నేను. నేనే ఎగ్జయిట్ కాకపోతే... ఎనిమిది నెలలు ఒక సినిమా టీమ్‌తో ఎలా ట్రావెల్ చేసేది? పెద్ద పెద్ద పేర్లు మన కళ్ళ ముందు బోల్తా కొడుతుంటే... ఇంకా పేర్ల వెనుక పడడం ఎందుకు? పాయింటే లేదు. ఈ రోజు వరకూ నేను కథ వినకుండా, కథ నచ్చకుండా కేవలం పేర్లు నమ్మి, కాంబినేషన్ నమ్మి ఒక్క సినిమా కూడా చేయలేదు. ఇకపైనా చేయను. నాకింత సక్సెస్ ఇచ్చింది వాళ్ళెవరో... ఏ పేరో... కాదు! సినిమా చూసిన ప్రేక్షకులు ఇచ్చినది. ఏ పేర్లూ లేకుండా వాళ్ళు నాకు విజయాలు ఇచ్చినప్పుడు... నేను పేర్ల వెనకాల ఎందుకు పడాలి? ఎవరికి భయపడాలి? కొన్నిసార్లు ఎక్కువ ఆలోచిస్తే... కాంప్లికేటెడ్ అవుతుంది. నేనది చేయను.

పేరున్న దర్శకుల కథలు తిరస్కరించారా?

వాళ్ళ పేర్లు మాత్రం చెప్పను కానీ, కథ నచ్చలేదని నేను చెప్పగానే కొందరు షాకయ్యారు. 'ప్రాబ్లమ్ ఏంటి?' అనడిగితే... 'అందులో నన్ను నేను చూసుకోలేకపోతున్నా' అనో, మరొకటో చెప్పా. కొన్ని కథలు బాగుంటాయి. కానీ, అవి నేను చేస్తే బాగుండవు. వేరే హీరో చేస్తే హిట్ అవుతాయి. ఇటీవల ఓ ప్రేమకథ విన్నా. అది ష్యూర్‌షాట్ హిట్. నాకు తెలుసు. కానీ, నేను చేయలేదు. ఎందుకంటే... అది విన్నప్పుడు నేను చేసిన 'మజ్ను', మరో సినిమా గుర్తొచ్చాయి. ఇప్పుడు వాళ్ళు 'కథ బాగుందని చెబుతున్నాడు. చేయను అంటున్నాడేంటి?' అనుకుంటారు. ఒకవేళ చేస్తే ఏమవుతుందో నాకు తెలుసు. వేరే హీరో చేస్తే చాలా కొత్తగా ఉంటుంది. ఉదాహరణకు... 'నేను లోకల్' వేరే హీరోలు ఎవరైనా చేస్తే రెగ్యులర్ అనిపించేదేమో! ఏ సినిమాకి అయినా క్యాస్టింగ్ చాలా ముఖ్యం. చిన్నప్పటి నుంచి నేను గమనించింది ఏంటంటే... నటీనటుల వెనక ఎంత అద్భుతమైన సెట్ ఉన్నా, కలర్‌ఫుల్ కాస్ట్యూమ్స్ ఉన్నా, ఇంకేం ఉన్నా... 95 శాతం టైమ్ మన కళ్ళు హీరో మీద మాత్రమే ఉంటుంది. వాడు కథ చెప్పలేకపోతే... సెట్ కథ చెప్పదు. అందమైన బట్టలు కథ చెప్పవు. ఏవీ చెప్పవు. మిగతావి లేకున్నా నష్టం లేదు. కథకు సూటయ్యే ముఖం చాలా ఇంపార్టెంట్. ఇంత చెప్పే నేను కూడా చాలా తప్పులు చేశాననే విషయం నాకు తెలుసు. తప్పులు చేసినప్పుడే మనం నేర్చుకుంటాం. ఇప్పుడు అందరూ వరుసగా ఎనిమిది హిట్స్, పది హిట్స్ అంటుంటే... మనసులో రేపో ఎప్పుడో బ్రేక్ పడుతుంది కదా! అప్పుడు ఏమంటారో చూడాలి' అనుకుంటుంటా!

ఫ్లాప్ వస్తుందేమో అనే భయం ఉందా?

భయం కాదు... నిజం! నా ప్రతి సినిమా చూశాక నేనే... 'ఓహ్! ఇదీ ఆడేస్తుందా? సరే.. నెక్ట్స్ సినిమా పోతుందేమో!' అని ప్రిపేర్డ్‌గా ఉన్నా. నేను, అసలు మనకు తిరుగులేదనుకునే బ్యాచ్ కాదు. అమీర్‌పేటలో పెరిగా. నిజాలు తెలుసు. గాల్లో మేడలు కట్టే టైప్ కాదు. నాకున్న అదృష్టం ఏంటో తెలుసు. ప్రేక్షకులు నన్ను తీసుకువెళ్ళి ఎక్కడ కూర్చోబెట్టారో తెలుసు. నేనున్న స్థానం యొక్క విలువ, గౌరవం మొత్తం తెలుసు. ఎట్ ద సేమ్ టైమ్... ఇంటికి వెళితే అమీర్‌పేట మిడిల్ క్లాస్ అబ్బాయినే. బయటే హీరో. అందరికీ నాని నచ్చాడంటే... సినిమా ఇచ్చిన అదృష్టం. అదే నిజం అనుకుని... నాకు తిరుగులేదనుకుంటే డేంజర్.

మిడిల్ క్లాస్ పనులు ఇప్పుడు చేయలేననే బాధ ఉంటుందా?

ఉంటుంది. కానీ, లైఫ్‌లో అన్నీ కోరుకోవడం తప్పు కదా! 'అష్టా చమ్మా', 'రైడ్' సినిమాలు విడుదలైన తర్వాత ఒక రోజు నేను షాపింగ్ మాల్‌కి వెళ్ళా. నాకు బాగా గుర్తు... అక్కడున్న జనాల్లో కొందరు 'నాని కదా... అతను హీరో నాని కదా' గుర్తు పడితే చాలా బాగా అనిపించింది. 'జనాలు గుర్తుపడితే బావుంటుంది' అనే పరిస్థితి నుంచి ఇప్పుడు బయటకు వెళితే.. 'గుర్తు పట్టకుండా ఉంటే బాగుంటుంద'ని అనుకుంటా! లైఫ్‌లో బ్యాలెన్స్ చాలా ఇంపార్టెంట్. ఒక టైమ్‌లో ఒకటి కోరుకున్నా... పైవాళ్ళు (భగవంతుడు) 'తథాస్తు' అన్నారు. అది వచ్చేసిన తర్వాత మళ్ళీ వద్దనుకుంటే... దేవుడు కన్‌ఫ్యూజ్ అవడూ?

ఈ ఆలోచనా విధానం ఎలా వచ్చింది?

పెరిగిన వాతావరణం అయ్యుండొచ్చు. వుయ్ ఆర్ ఆల్ షేప్డ్ బికాజ్ ఆఫ్ అవర్ సొసైటీ. కుటుంబాన్ని బట్టి మన ఆలోచనా విధానం, సమాజాన్ని చూసే విధానం ఉంటాయి. చుట్టూ వాతావరణం మనపై ప్రభావం చూపిస్తుంది. చూసి నేర్చుకోవడాలు... అనుభవాల ద్వారా నేర్చుకోవడాలు.. రెండూ ఉంటాయి. నా లైఫ్ అంతా రియాలిటీనే కదా! అనూహ్యంగా ఏడెనిమిదేళ్ళలో వచ్చిన మార్పు చూసి ఇదే నిజమనుకుంటే... కష్టం.

సహాయ దర్శకుడిగా చేసినప్పుడు రాసుకున్న కథలు ఇప్పుడు ఉన్నాయా?

అన్నీ ఉన్నాయి. పదేళ్ళ క్రితం కథలు కదా! కొంచెం రీవర్క్ చేసి, ఇప్పటి సందర్భాలకు తగ్గట్టు మార్చుకుని సినిమాలుగా తీస్తే బాగుంటాయి.

సహాయ దర్శకుడిగా ఉన్నప్పుడు ఎవరైనా దర్శకత్వం చేయమని అవకాశం ఇచ్చారా?

మూడు నాలుగు నెలల్లో నా దర్శకత్వంలో సినిమా మొదలవుతుందనగా... 'అష్టా చమ్మా'లో హీరోగా చేసే అవకాశం వచ్చింది. అందుకనే, 'అష్టా చమ్మా' అవకాశం వచ్చినప్పుడు నేను చేయననే చెప్పా. అప్పుడు సురేశ్‌బాబుగారు, అందరూ పిలిచి 'నీకు వయసుంది. దర్శకత్వం ఎప్పుడైనా చేయొచ్చు. యాక్టింగ్ ఇప్పుడే చేయాలి. ఒకసారి ఎందుకు సరదాగా చేసి చూడకూడదు?' అన్నారు. ఇంకో మాట అన్నారు. ఆ మాటకు పడిపోయా. 'నువ్వు యాక్టింగ్ కాదు. డైరెక్షనే చేస్తావ్. భవిష్యత్తులో ఎప్పుడైనా 2007లో నువ్వు ఎలా ఉన్నావో చూసుకోవాలని అనిపించిందనుకో... నీ దగ్గర ఒక డీవీడీ ఉంటుంది కదా' అన్నారు. ఇదేదో ఐడియా బాగుందని యాక్టింగ్‌లోకి దిగా. అదే లైఫ్ అయ్యింది.

చిన్నప్పటి నుంచి దర్శకత్వం మీదే ఆసక్తి ఉందా? ఎప్పుడూ నటుడు కావాలని అనుకోలేదా?

యాక్టర్ కావాలనే ఇష్టం చాలా ఉండేది. కాకపోతే... అమీర్‌పేటలో పెరగడం వల్ల రియాలిటీ, ప్రాక్టికాలిటీ కూడా బాగా తెలుసు. నన్ను నేను క్వశ్చన్ చేసుకోవడం ఎక్కువ. 'యాక్టర్ అవ్వాలనుకుంటున్నావ్! ఎలా అవుతావ్?' అని క్వశ్చన్ చేసుకున్నా. ఒక్క క్వశ్చన్‌కి కూడా సమాధానం దొరకలేదు. 'నువ్వేమైనా ఆరడుగుల ఎత్తు.. సాలిడ్ పర్సనాలిటీ... మంచి కలర్... ప్రాపర్ హీరోలా ఉంటావా?' అని నన్నే క్వశ్చన్ చేసుకున్నా. ఉండను. పోనీ, హార్స్ రైడింగ్, ఫైట్స్ నేర్చుకున్నావా? లేదు! డ్యాన్స్ విషయానికి వస్తే టీవీల్లో చూసి చేయడం తప్పితే సరిగా రాదు. యాక్టింగ్ క్లాసులకు వెళ్ళలేదు. మీ ఇంట్లో హీరోలు ఉన్నారా? లేరు. నిన్ను హీరోగా పెట్టి ఇంట్లోవాళ్ళు సినిమా ప్రొడ్యూస్ చేస్తారా? చేయరు. కాలేజ్ టైమ్‌లో నాకు యాక్టర్ కావాలని ఉంది. కానీ, ఒక్క యాంగిల్‌లో కూడా అయ్యే ఛాన్సులు కనపడలేదు. యాక్టర్ కావడానికి ఆ రోజుల్లో పది పాయింట్స్ అవసరం అయితే... నా దగ్గర పదీ లేవు. కనీసం ఒక్కటి ఉంటే దాన్ని పట్టుకుని వేలాడొచ్చు. అందుకని, నటుడు కావాలనే ఆలోచనను పక్కన పెట్టేశా. కాకపోతే.. సినిమా అంటే పిచ్చి. చిన్నప్పటి నుంచి మణిరత్నం సినిమాలు చూసి పెరిగా. స్నేహితులు ఎవరైనా 'అరే! ఈ సీన్ భలే ఉందిరా' అంటే... 'అవునురా! ట్రాలీ వెనుక నుంచి తిప్పి భలే తీశార్రా' అనేవాణ్ణి. 'వీడు ఏం మాట్లాడుతున్నాడు' అని అందరూ ఒక్కసారి నావైపు చూసేవారు. సినిమా మేకింగ్ పట్ల ఇంట్రెస్ట్ ఉందని అర్థమయింది. సరే... యాక్టింగ్ అంటే బ్యాక్‌గ్రౌండ్ కావాలి. డైరెక్షన్ అలా కాదుగా! ట్యాలెంట్ ఉంటే దర్శకుడిగా ఏదో ఒక రోజు పేరు తెచ్చుకోవచ్చు. డెస్టినీ ఏంటంటే... నన్ను యాక్టర్ చేసింది.

నిర్మాతలు ఎవరైనా వచ్చి 'మీ దగ్గర కథలు ఉంటే చెప్పండి. మీ కథలతో సినిమాలు చేద్దాం' అన్నారా?

చాలామంది అన్నారు! నిర్మాతలకు నాతో సినిమాలు చేయాలని ఉంటుంది. నేను కథ ఒకే చేయను. మనం కథ ఒకే చేయడం అతి పెద్ద సమస్య. ఇప్పుడు కథ ఉన్నవాళ్ళదే సినిమా. ఎవరి దగ్గర కథ ఉంటుందో వాళ్ళే రాజు. ప్రస్తుత పరిస్థితులను చూస్తుంటే... ఒక ఐదారేళ్ళు ఆగితే కాంబినేషన్‌లు గల్లంతా పోతాయి. ఎవరి దగ్గర మంచి కథలు ఉంటాయో... ఎవరు మంచి కథలున్న సినిమాలు చేస్తారో... నటిస్తారో... నిర్మిస్తారో... వాళ్ళదే భవిష్యత్తు. ఇది హండ్రెడ్ పర్సెంట్ పక్కా! ఇప్పుడు మన చేతిలో ఆండ్రాయిడ్ ఫోనులు ఉంటున్నాయి. ఏది కావాలన్నా అందులో చూడొచ్చు. వినోదానికి అర్థం మారుతుంది. అందువల్ల, కటౌట్‌లకు దండలు గల్లంతా వేయడం తగ్గి కంటెంట్ ఉన్న సినిమాలు చూడడం మొదలు పెడతారు. నిర్మాతలు నా దగ్గరకు వచ్చి మనం సినిమా చేద్దామని అడిగితే.. మంచి కథ ఉన్నప్పుడు చేద్దామంటాను. వాళ్ళు మీ దగ్గర ఉన్న కథల్లో ఏదో ఒక కథతో చేద్దామని అడిగినవాళ్ళు ఉన్నారు. నా కథలు నేను చేసుకునేటట్లు అయితే... ఎందుకు? ఇప్పుడు వస్తున్న యువత దగ్గర మంచి మంచి కథలు ఉంటున్నాయి. కాకి పిల్ల కాకికి ముద్దుగా ఉంటుంది, అందుకని, నా కథలతో నేను సినిమాలు చేయను. నటుడిగా ప్రతిభావంతులను ప్రోత్సహించాల్సిన బాధ్యత కూడా నాకుంది. నేను ఇండస్ట్రీలో ఈస్థాయికి వచ్చానంటే... ఎవరో నాలాంటి కొత్తవాణ్ణి ప్రోత్సహించబట్టే కదా! 'అష్టా చమ్మా' దర్శకుడు ఇంద్రగంటి మోహనకృష్ణ, నిర్మాత రామ్మోహన్ వాళ్ళ కుటుంబంలో ఎవరో ఒకర్ని హీరోగా పెట్టి సినిమా తీస్తే... నేను వచ్చేవాణ్ణి కాదు కదా! నేను ఉండేవాణ్ణి కాదుగా! నా కథ నాకు చుట్టంలాంటిది. చుట్టంతో ఎప్పుడూ సినిమా చేయకూడదు. ఇండస్ట్రీ నన్ను నటుణ్ణి చేసింది. నటుడిగా నేను ఇండస్ట్రీకి పనికిరావాలి. అందుకని, నిర్మాతగా 'వాల్‌పోస్టర్'లో కొత్త టాలెంట్‌ని ఎంకరేజ్ చేయాలనుకుంటున్నా. నాకు లాభాలు, డబ్బులు ముఖ్యం కాదు. నటుడిగా వచ్చిన పేరుతో నిర్మాతగా నష్టాలు రాకుండా బయటపడగలననే నమ్మకం ఉంది.

• సత్య పులగం

ఐడియా నాదే!

మీ కొత్త చిత్రం 'కృష్ణార్జున యుద్ధం' కథేంటి?

కృష్ణ, అర్జున అనే వ్యక్తుల కథే సినిమా. ఇద్దరూ అన్నదమ్ములు కాదు.. ట్విన్స్ కూడా కాదు! అసలు ఇద్దరికీ సంబంధమే లేదు. ఇద్దరూ ఒకలా ఉండడం అనేది యాదృచ్ఛికమే. చిత్తూరు జిల్లాలో పెరిగిన మాస్ కుర్రాడు కృష్ణ. ప్రాగ్‌లో రాక్‌స్టార్ అర్జున్. వీరిద్దరి వ్యక్తిత్వాలు, పెరిగిన పరిస్థితులు పూర్తిగా వేర్వేరు. కానీ, ఓ లక్ష్యం కోసం ఒక్కటవుతారు. అదేంటి? అనేది కథ. ఇద్దరి ఆలోచనా విధానాలు వేర్వేరు. వాళ్ళు ఎలా ఒక్కటి అయ్యారేనేది ఆసక్తికరం! నిన్న విడుదలైన టీజర్‌కి మంచి రెస్పాన్స్ వచ్చింది.

ఈ టైటిల్‌కి, ఇంతకు ముందు పాత సినిమా టైటిల్‌కి ఏమైనా ఇన్‌స్పిరేషన్ ఉందా?

సినిమాలో ఇద్దరూ కలిసి ఫైట్ చేసే అంశం ఒకటి ఉంది! చాలామంది 'కృష్ణార్జున యుద్ధం' అనగానే వీళ్ళిద్దరి మధ్య యుద్ధం అనుకుంటారు. కానీ, కాదు. ఇద్దరూ కలిసి చేసే యుద్ధమే సినిమా. ఇదే ఆఫీసులో కూర్చుని దర్శకుడితో మాట్లాడుతున్నప్పుడు... "కృష్ణార్జున యుద్ధం' లాంటి టైటిల్ ఉంటే బాగుంటుంది. మనకు గుర్తున్న ఒక పేరుని గుర్తు చేస్తూ, దాన్ని కొత్తగా చూపించాలి" అన్నా. వెంటనే దర్శకుడు మేర్లపాక గాంధీ "అన్నా... లాంటి టైటిల్ ఎందుకు? ఇదే బాగుంది. కన్ఫర్మ్ చేద్దాం" అన్నాడు. నేనూ సరేనన్నాను. కథా చర్చల్లోనే టైటిల్ ఫిక్స్ అయ్యాం.



పర్సనల్ మాట్లాడితేనే బాధ!

విమర్శలను పాజిటివ్ వేలో తీసుకుంటాను. ఈ రోజు దాకా నా సినిమా బాగోలేకపోతే, బాగాలేదని నేను అనుకున్నదీ లేదు. ఒకరికి కంప్లయింట్ ఇచ్చిందీ లేదు. 'వాళ్లు మన సినిమాని కిల్ చేశారు తెలుసా' అని ఎప్పుడూ అనలేదు. కానీ ఇప్పుడు కొత్తకొత్తగా గాసిప్స్, రూమర్స్‌ని కూడా పాజిటివ్‌గానే తీసుకుంటా. నాని రెమ్యూనరేషన్ పెంచాడంటా, తలపొగరంట అని అన్నా కూడా పాజిటివ్‌గానే తీసుకుంటా. దాన్ని మించి పర్సనల్ లైఫ్‌లోకి అప్పుడప్పుడూ వస్తుంటారు. అప్పుడు బాధనిపిస్తుంది. ఇవన్నీ రాసేవాళ్లు కూడా సినిమానే నమ్ముకుంటున్నారు కదా.. అమ్మ కదా.. తినే ప్లేట్‌లో ఉమ్మేయలేం కదా. రాయండి తప్పులేదు. అటు వైపు ఉన్నది కూడా మనిషే అని ఒక సెకండ్ కూడా ఎందుకు ఆలోచించరు. రాశారని కూడా నేను బాధపడను. కానీ ఏంటి ఇంత దిగజారిపోతున్నామా? అనేదే నా బాధ. దానివల్ల సినిమాకు ఎఫెక్ట్ అవుతుందని నేను అనుకోను. పర్సనల్‌గా ఎవరో ఒకరు రాస్తే, దానివల్ల సినిమాలు ఆడటం మానేస్తాయా?.. 'రేయ్.. ఫలానా హీరో ఇలాంటివాడంట. వాడి సినిమాలు చూడటం మానేద్దాం' అని ఎవరైనా అనుకుంటారా? కాకపోతే మనసు బాధపడుతుంది కదా. ఈ గాసిప్‌ల పేరుమీద ఏదైనా రాయండి. కానీ ఫ్యామిలీ గురించి రాయొద్దు. నాకు ఎవరో ఒక మెయిల్‌చేశారు. అందులో ఓ హీరోయిన్ గురించి ఆర్టికల్ ఉంది. ఆమె నాతో ఎప్పుడో పని చేసిన హీరోయిన్. నాకు టచ్‌లో కూడా లేదు. అయినా ఆ ఆర్టికల్ చూడగానే నాకు భయం వేసింది. ఎందుకంటే ఆ ఆర్టికల్ చదివితే ఆ అమ్మాయి ఎంత బాధపడుతుందో అనేది ఆ క్షణం నా ఫీలింగ్. రెండు రోజులు నాకు టెన్షన్. తెలిసిన వాళ్లు ఎవరైనా ఉంటే మాట్లాడి ఆర్టికల్ తీయించేద్దామా అని కూడా అనిపించింది. సినిమా పరిశ్రమలో పనిచేసే అమ్మాయి అనగానే ఎందుకు అలా రాయాలి? ఇలాంటివి చదివినప్పుడే చాలా బాధగా ఉంటుంది. అందుకే పర్సనల్ లైఫ్‌లోకి మాత్రం రావొద్దని చెబుతుంటా.



అమ్మ - నేను - మా అబ్బాయి!

మామూలుగా షూటింగ్ పూర్తి కాగానే సాయంత్రం ఆఫీస్‌కి వచ్చేస్తాను. ఒక సినిమా షూటింగ్ పూర్తి కాకముందే, మరో సినిమా ప్రీ ప్రొడక్షన్ వర్క్ ఉంటుంది. అందుకే ఆఫీస్‌కి వెళ్తుంటా. అర్జున్ పుట్టాక అది కాస్త మారింది. షూటింగ్ నుంచి ఆఫీస్‌కి వెళ్లినా.. వీలైనంత త్వరగా ఇంటికి చేరుకుంటున్నా. ఏమాత్రం ఖాళీ దొరికినా వాడితోనే ఉంటున్నా. ఈ మధ్యనే తన క్యూట్ ఏజ్ స్టార్ట్ అయింది. చిన్న పిల్లలు చేసే చేష్టల్ని ఇప్పుడు మిస్ అయితే మళ్ళీ చూడలేను. అంతెందుకు... ఎప్పుడైనా వారం రోజులు ఊరెళ్లి వస్తే... 'అప్పుడే పెరిగిపోయాడే' అనిపిస్తుంది. ఆ ఫీలింగ్‌కి వీలైనంత దూరంగా ఉండటానికి ప్రయత్నిస్తున్నా. వాడు చేసే ఏ క్యూట్ థింగ్‌నీ నేను మిస్ కాదలచుకోవడం లేదు. షూటింగ్ నిమిత్తం ఎక్కడికి వెళ్లినా వాడితో వీడియో కాల్‌లో టచ్‌లో ఉంటాను. ఎప్పుడూ వాడి వెంట ఓ వీడియోగ్రాఫర్ ఉంటాడు. వాడు చేసే క్యూట్ థింగ్స్ అన్నిటినీ ఎప్పటికప్పుడు రికార్డ్ చేసి నాకు పంపిస్తుంటాడు. నేను చిన్నప్పుడు ఎలా పాకేవాడినో.. అర్జున్ (మా అబ్బాయి) అచ్చం అలాగే పాకుతున్నాడని అమ్మ చెబుతూ ఉంటుంది. ఇంకా వాడు చేసే చేష్టలని చాలానే నా చిన్నతనంతో పోల్చి అంజుతో చెబుతూ ఉంటుంది. అవన్నీ వినడానికి బావుంటాయి. ఎందుకంటే అవన్నీ నాక్కూడా కొత్తగానే అనిపిస్తుంటాయి కదా!



నాగార్జునగారిలో నన్ను చూసుకున్నా...



చిన్నప్పుడు నాగార్జున గారి 'వజ్రం' చూశా. నాకు సినిమా విపరీతంగా నచ్చేసింది. అది ఫ్లాప్ సినిమా. నాకు ఎందుకు నచ్చిందంటే... అందులో హీరో పాత్ర నాన్నను ద్వేషిస్తుంది. అతడికి నాన్నంటే పిచ్చ కోపం. చిన్నప్పుడు మా నాన్న చాలా స్ట్రిక్ట్‌గా ఉండేవారు. నేను చదవడం లేదని తిట్టేవారు. 'వజ్రం'లో హీరోకి, నాకు.... అందులో తండ్రి పాత్రకు, మా నాన్నకు పోలికలు కనిపించేవి. తెర మీద హీరోకి అలాంటి నాన్నే ఉండేసరికి నేను హీరోగా ఫీలయ్యేవాణ్ణి. అందుకనే 'వజ్రం' నాకు బాగా ఇష్టం. అలా సినిమాలు చూస్తూ... ఏదో ఒక రోజు ఆయన్ను కలిస్తే చాలనుకున్నా. ఇప్పుడు ఆయనతో నటించే అవకాశం రావడం చాలా సంతోషంగా ఉంది. దర్శకుడు శ్రీరామ్ ఆదిత్యతో సినిమా అంగీకరించక ముందు నాగార్జునగారితో పెద్ద పరిచయం లేదు. ఒక్కసారి 'మీలో ఎవరు కోటీశ్వరుడు' కార్యక్రమంలో కలిశా. ఆయనతో సినిమా అనగానే చాలా ఎగ్జయిట్ అయ్యా. సినిమా కూడా బ్రదర్‌హుడ్ మీద ఉంటుంది. పది రోజుల్లో చిత్రీకరణ మొదలవుతుంది. ఈ సినిమా కథ కుదిరిన తర్వాత మూడు నాలుగు సార్లు నాగార్జునగారిని కలిశాను. అంతకు ముందు నాగార్జునగారు, రవితేజగారు వంటివారు సీనియర్ జనరేషన్ పీపుల్ అనుకునేవాణ్ణి. వాళ్లిద్దరినీ కలిశాక, వారితో మాట్లాడాక... వాళ్ళు ఇంకా ఎంత యంగ్ థాట్స్‌లో ఉన్నారో అర్థమైంది. ముఖ్యంగా... అభిమానులు, వ్యాపారం, కథ... ఇలా అన్నిటిని ఆలోచించి బ్యాలెన్స్ చేయడానికి ప్రయత్నిస్తారని తెలుసుకున్నా. పాత్ బ్రేకింగ్ సినిమాలను వాళ్ళు ఎందుకు చేయరంటే... డిస్ట్రిబ్యూటర్, ఫ్యాన్స్... ఇవేకాదు.. ఇంకా వంద ఆలోచిస్తారు. వాటన్నిటినీ పక్కన పెడితే... కాలేజ్‌కి వెళ్ళే కుర్రాళ్ళ కంటే యంగ్‌గా ఆలోచిస్తారు. మనమంతా చాలా కూల్‌గా ఉన్నామనుకుంటాం గానీ... వాళ్ల నెక్స్ట్ లెవల్‌లో ఆలోచిస్తుంటారు. వాళ్లను చూసి నేర్చుకోవలసిన విషయాలు చాలా ఉన్నాయి.


ఈ పాట విన్నారా?

ఆట బొమ్మలం..! అంతా తోలు బొమ్మలం!!

[illegible]

...జీవితంలో అన్నీ మన చేతిలో ఉన్నాయని అనుకుంటాం కానీ, మన చేతిలో ఏమీ లేదు. మనమంతా ఒకరి చేతిలో కీలుబొమ్మలం. హైందవ ధర్మంలో మనం విశ్వసించే మూలం ఇదే. అంతా పైవాడి చేతిలో ఉంది. అతను మట్టితో చేసి, ప్రాణం పోసిన బొమ్మలు మనుషులు. ఈ బొమ్మల గమ్యం ఏంటో, గమనం ఏంటో ఆయనే చూస్తాడు అని నమ్ముతాం."

పల్లవి పాడుకునేలా..!

"ఈ చిత్రంలో 'రంగస్థలం' అనే ఊళ్లో చిట్టిబాబు పాత్ర పాడే పాట ఇది. మామూలుగా రంగు పూసుకుని వేషం వేసుకుంటేనే రంగస్థలం మీద ఆడుతారు. కానీ నిజ జీవితంలో రంగు పూసుకోకపోయినా, వేషం వేయకపోయినా ఆడుతున్నాం. ఈ ఆట ఒకసారి మొదలుపెట్టాక దాన్ని వదలడానికి లేదు. బతికి ఉన్నన్నాళ్లూ వదిలే ప్రసక్తే లేదు. ఒకవేళ మధ్యలో ఆపేశామంటే మానవ జీవన మహోత్సవం నుంచి బయటికి వెళ్లడమే! అంటే మృత్యువే! అందుకే పల్లవిలో

'కనపడని సెయ్యేదో ఆడిస్తున్న ఆట బొమ్మలం అంట
ఇనపడని పాటకి సిందాడేస్తున్న తోలు బొమ్మలం అంట' అని రాశాను. అంటే అదృశ్య హస్తమేదో మనల్ని ఆడిస్తోంది. ఆ హస్తం ఒక శక్తి. విశ్వాసం, భగవంతుడు... ఏదైనా కావచ్చు. విగ్రహారాధకులు ఆ శక్తిని భగవంతుడు అని అంటారు. నమ్మని వాళ్లు ఆత్మ విశ్వాసం అంటారు.. ఇక్కడ కవితాత్మకమైన పంక్తి 'ఇనపడని పాటకి సిందాడేస్తున్న తోలు బొమ్మలం' అనేది. అంతకు ముందు చెప్పిందంతా జీవిత సత్యం. అక్కడి నుంచి కవిత్వం. జీవన తాత్త్వికతను బోధించాక, కవిత్వాన్ని ఆవిష్కరించానన్నమాట."

తొలి చరణం!

"పల్లవిలో ఆవిష్కృతమైన ఆలోచనల కొనసాగింపుగానే తొలి చరణాన్ని రాశాను.

మనం పీల్చుకునే గాలిలోనూ, తాగే నీళ్లలోనూ, వాడుకునే ప్రతి వస్తువులోనూ దేవుడిని చూసే లక్షణం మనది. గాలైనా, నీరైనా, చెట్టైనా, పుట్టైనా, ఆఖరికి తినే పదార్థం ఏదయినా మనకు భగవత్స్వరూపమే. సూర్యుడిని ప్రత్యక్ష నారాయణుడు అంటాం. తులసి, ఉసిరి, రావి చెట్లను పూజిస్తాం. మామిడితోరణాలు, కొబ్బరాకులను విశేషాలకు ముంగిట్లో కట్టుకుంటాం. శివుడాజ్ఞలేనిదే చీమయినా కుట్టదనే విషయం అర్థమయ్యేలా కొన్ని పంక్తులు రాశాను. మన సంతోషానికైనా, మన ఆవేశానికైనా కారణం వాళ్లే. సంతోషంగా ఉంటే పాట పాడుతాం. ఆవేశంగా ఉంటే పోటు వేస్తాం. మన చిత్త ప్రవృత్తులకు అన్నిటికీ వాళ్లే మూలం అనే అంశాన్ని కవితాత్మకంగా కాకుండా, ఒక ప్రకటనగా చెప్పాను."

పురాణాలు... కావ్యేతిహాసాలు!

"మన పురాణాలు, కావ్యాలు, ఇతిహాసాలు అన్నీ మానవుడు ఎలా ప్రవర్తించాలో చెప్పినవే. మార్గదర్శకసూత్రాలను వివరించినవే. ఎన్నటికైనా నుంచి వచ్చే సినిమాల్లో ఇలాంటి సాహిత్యం రాయడం వల్ల ఎక్కువ మందికి చేరువవుతుంది. అర్థం చేసుకుంటారు. విన్న తర్వాత... అవును నిజమే కదా అని అనుకుంటారు. మళ్లీ స్ఫురణకు తెచ్చుకుంటారు. నిజంగా చెప్పాలంటే ఇందులో నేను రాసినవన్నీ అందరికీ తెలిసిన విషయాలే. తెలియని విషయాలు ఏమీ లేవు."

● డా. చల్లా భాగ్యలక్ష్మి

పల్లవి:
రంగా రంగ రంగస్థలానా
రంగు పూసుకోకున్న ఏసమేసుకోకున్నా..
ఆట బొమ్మలం అంట మనమంతా తోలుబొమ్మలం అంట (2)
రంగా రంగ రంగస్థలానా ఆట మొదలెట్టాక మధ్యలోనే ఆపలేని
ఆట బొమ్మలం అంట మనమంతా తోలుబొమ్మలం అంట (2)
కనపడని సెయ్యేదో ఆడిస్తున్న ఆట బొమ్మలం అంట
ఇనపడని పాటకి సిందాడేస్తున్న తోలు బొమ్మలం అంట
డుంగురు డుంగురు డుంగురు డుముకో
డుంగురు డుంగురు డుంగురు...

చరణం:1
గంగంటే శివుడిగారి పెళ్లామంట
గాలంటే హనుమంతుడి నాన్నగారట
గాలి పీల్చడానికైనా గొంతు తడవడానికైనా
వాళ్ల కనికరించాలంట..
వేణువంటే కిట్టమూర్తి వాద్యం అంట
శూలమంటే కాళికమ్మ ఆయుధమంట
పాట పాడటానికైనా పోటు పొడవటానికైనా
వాళ్ల ఆనతిస్తేనే అన్నీ జరిగేనంట

చరణం:2
పది తలలు ఉన్నోడు రావణుడంట
ఒక్క తలపు కూడా చెడు లేదే రాముడికంట
రామరావణుల బెట్టి రామాయణం ఆటగట్టి
మంచిచెడుల మధ్య మనని పెట్టారంట
ధర్మాన్ని తప్పనోడు ధర్మరాజట
దయలేని వాడు యమధర్మరాజట
వీడి బాట నడవకుంటే వాడి వేటు తప్పదంటూ
ఈ బతుకుని నాటకంగా ఆడిస్తున్నారంట..
రంగా రంగ రంగస్థలాన
ఆడడానికంటే ముందు సాధనంటూ చేయలేని
ఆటబొమ్మలం అంట మనమంతా తోలుబొమ్మలం అంట (2)


గీత రచయిత చంద్రబోస్

తెరపై.. తారల కథ!

స్టార్స్ బయోపిక్

తెరపై తమ అందచందాలు, అభినయంతో అలరించే తారల వ్యక్తిగత విషయాలు తెలుసుకోవాలనే కుతూహలం ప్రేక్షకులకు ఉంటుంది కనుక బయోపిక్స్ అనగానే సహజంగానే ఆసక్తి చూపిస్తుంటారు. ఇది గమనించే కొంతమంది పాపులర్ హీరోయిన్ల జీవిత కథలను తెరకెక్కించడానికి దర్శక నిర్మాతలు ముందుకు వస్తున్నారు. శృంగార తార సిల్క్ స్మిత జీవిత కథ ఆధారంగా ఏడేళ్ల క్రితం వచ్చిన 'డర్టీ పిక్చర్' చిత్రం ఓ సంచలనం అయింది. ఆ సినిమా తర్వాత నటీమణుల జీవిత కథల ఆధారంగా మరికొన్ని చిత్రాలు వస్తాయని చాలా మంది ఆశగా ఎదురు చూశారు కానీ ఎందుకో రాలేదు. ఇప్పుడు మళ్లీ బయోపిక్స్ ట్రెండ్ ముమ్మరం కావడంతో బాలీవుడ్, టాలీవుడ్‌లో ఆ తరహా చిత్రాల సందడి పెరిగింది. .. మహానటి సావిత్రి, బాలీవుడ్‌లో ఆమె అభిమాన నటి మధుబాల సహా మరికొంత మంది తారల జీవితకథలు తెరకెక్కుతున్నాయి.

జీవిత చరిత్రలతో సినిమాలు రావడం సినిమా పరిశ్రమలో కొత్తేమీ కాదు. వివిధ రంగాల్లో ప్రఖ్యాతిగాంచిన వారి కథలతో చాలా సినిమాలే తెరకెక్కాయి. ప్రస్తుతం హిందీలో ఎక్కువగా ఈ ట్రెండ్ నడుస్తోంది. ఇందులో భాగంగా ఇప్పుడు సినీ కథానాయికల జీవిత కథలు తెరపైకి రావడం ఊపందుకున్నట్లు కనిపిస్తోంది.


కీర్తీ సురేశ్

దేశాన్ని ఊపేసిన డర్టీ పిక్చర్

1980-90ల దశకంలో ప్రేక్షకలోకాన్ని ఓ ఊపు ఊపిన తెలుగు గ్లామర్‌తార విజయలక్ష్మి అలియాస్ సిల్క్‌స్మిత. రెండు దశాబ్దాలపాటు హీరోయిన్లతో సమానంగా దక్షిణాది చిత్రసీమలో ఓ వెలుగు వెలిగిన ఆమె నిజజీవితంలో మాత్రం ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొని చివరకు చిన్నవయసులోనే అర్థాంతరంగా తనువు చాలించింది. ఆమె జీవిత చరిత్ర ఆధారంగా హిందీలో విద్యాబాలన్ కథానాయికగా 'డర్టీ పిక్చర్'(2011)చిత్రాన్ని తెరకెక్కించారు దర్శకుడు మిలన్ లూథ్రియా. సిల్క్ పాత్ర కోసం నవతరం నటి విద్యాబాలన్ చాలా కష్టపడి న్యాయం చేసింది. సాధారణంగా హీరోయిన్ ఓరియంటెడ్ చిత్రాలకు ప్రేక్షకుల ఆదరణ అంతగా ఉండదు. కానీ 'డర్టీ పిక్చర్' మాత్రం బాలీవుడ్‌లో సంచలన విజయం సాధించి దాదాపు రూ. 100 కోట్లు రాబట్టింది. ఈ తరహా చిత్రాలు మరిన్ని తీయడానికి దర్శకనిర్మాతలకు కాస్త భరోసా ఇచ్చింది.


విద్యాబాలన్


సిల్క్‌స్మిత

ఆ మహానటికి వెండి తెర నివాళి


సావిత్రి

ఒక ప్రాంతానికే పరిమితం కాకుండా దక్షిణాది ప్రేక్షకులందరినీ తన నటనతో అలరించిన మహానటి సావిత్రి. అందానికీ, అభినయానికీ, మంచితనానికీ ఆమెను కేరాఫ్ అడ్రస్‌గా చెబుతారు. అటువంటి కథానాయిక జీవిత కథను తెరపై ఆవిష్కరించే ప్రయత్నం చేస్తున్నారు ప్రముఖ నిర్మాత అశ్వినీదత్ కుమార్తెలు. తెలుగు, తమిళ, మలయాళం, హిందీ భాషల్లో 'మహానటి' టైటిల్‌తో ఈ సినిమా తెరకెక్కుతోంది. సావిత్రి పాత్రను అలనాటి హీరోయిన్ మేనక కూతురు కీర్తి సురేశ్ పోషిస్తోంది. నాగ్ అశ్విన్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం ఎలా ఉండబోతుందో అన్న ఆసక్తి ప్రేక్షకుల్లో నెలకొంది. "తెరపై ఒక సీనియర్ నటి జీవితాన్ని మరో నటి పోషించి మెప్పించడం పెద్ద సవాలే! ప్రస్తుతం నేను ఆ సవాలుతోనే 'మహానటి' సినిమా చేస్తున్నా. సావిత్రిగారి లాంటి నటి పాత్ర వెండితెరపై పండించాలంటే నాలాంటి కొత్తమ్మాయి చాలా కష్టపడాలి. ఆ కష్టాన్ని నేను ఇష్టంగా స్వీకరించి మహానటి పాత్ర పండించేందుకు శాయశక్తులా కృషి చేస్తున్నా" అని కీర్తిసురేశ్ తెలిపారు.

● ఆలపాటి మధు

బాలీవుడ్స్ మోస్ట్ ఐకానిక్ సెలబ్రిటీ - ఒకప్పటి అందాల తార మధుబాల. వీనస్ ఆఫ్ ఇండియన్ సినిమా, బ్యూటీ విత్ ట్రాజెడీ.. ఆమె అందానికి బిరుదులు. మన సావిత్రిలాగానే ఆమె కూడా తెరపై ఓ వెలుగు వెలిగినప్పటికీ నిజజీవితంలో మాత్రం ఎదురు దెబ్బలు తిని, అలసిపోయి 36 ఏళ్ల వయసులోనే కన్నుమూశారు. చాలా మంది తారలకు మధుబాల

వీనస్ ఆఫ్ ఇండియన్ సినిమా

జీవితం ఓ హెచ్చరిక అని చెప్పాలి. అందుకే ఇప్పుడు ఆమె జీవితం ఆధారంగా హిందీలో ఓ సినిమా తీసేందుకు సన్నాహాలు చేస్తున్నారు ఆమె సోదరి మధుర్‌బ్రిజ్. గత ఏడాది ఆగస్ట్ నుంచీ ఈ వార్త బాలీవుడ్‌లో హల్‌చల్ చేస్తోంది. మొదట ఆ పాత్ర కోసం మాధురీదీక్షిత్‌ను అనుకున్నారట. మధుబాలలోని నాటీనెస్ నేటితరం నాయికల్లో కరీనాకపూర్‌లో మాత్రమే కనిపిస్తోందనీ, అందుకే ఆమెతోనే ఈ సినిమా తీసే ప్రయత్నాలు చేస్తున్నామనీ మధుర్‌బ్రిజ్ ఓ సందర్భంలో తెలిపారు. మధుబాల పుట్టుక నుంచీ మరణం వరకు ఆమె జీవితంలో చోటు చేసుకున్న ముఖ్య ఘట్టాలన్నీ ఈ చిత్రంలో ఉండబోతున్నాయని మధుర్ బ్రిజ్ తెలిపారు.


మధుబాల


కరీనాకపూర్

మరో శృంగార నాయిక కథ

ప్రస్తుతం ఇటు తెలుగు చిత్రసీమలోనూ, హిందీ చిత్రసీమలోనూ జోరుగా వినిపిస్తున్నది శృంగార తార షకీలా బయోపిక్ గురించే! తెలుగు, మలయాళ, తమిళ, కన్నడ, భోజ్‌పురి భాషల్లో అడల్ట్ సినిమాల్లో నటించి గుర్తింపు తెచ్చుకున్న షకీలా జీవిత కథ ఆధారంగా హిందీలో ఓ బయోపిక్ రానుందనే వార్త కొద్దిరోజులుగా హల్‌చల్ చేస్తోంది. ఇంద్రజీత్ లంకేశ్ దర్శకత్వం వహించనున్న ఈ చిత్రంలో షకీలా పాత్రను పంజాబీ బ్యూటీ, బాలీవుడ్‌లో పలు చిత్రాలతో ఆకట్టుకున్న రిచా చద్దా పోషించనున్నారు. గత కొనేళ్లుగా ఈ కథపై వర్కవుట్ చేస్తున్నట్లు దర్శకుడు చెబుతున్నారు. షకీలా జీవిత కథ చాలా ఎగ్జైటింగ్‌గా ఉందనీ, ఫ్యాన్స్‌కి ఈ చిత్రం తప్పకుండా నచ్చుతుందనీ రిచా చద్దా అంటున్నారు. అయితే తన గురించి వస్తున్న బయోపిక్ గురించి షకీలా ఇంతవరకూ ఎక్కడా ప్రస్తావించలేదు. ఏప్రిల్‌లో చిత్రీకరణ ప్రారంభించి, వచ్చే ఏడాది సినిమాను విడుదల చేసే సన్నాహాల్లో ఉన్నారు దర్శక నిర్మాతలు.


షకీలా


రిచా చద్దా

ఆ కుక్క ఖరీదు రూ.2 కోట్లా?


రజనీకాంత్

రజనీకాంత్ కథానాయకుడిగా నటిస్తున్న చిత్రం 'కాలా'. ఈ సినిమాకు సంబంధించి ఆసక్తికర వార్తలు బయటికొస్తున్న కొద్దీ అభిమానుల్లో క్రేజ్ పెరిగిపోతుంది. తాజాగా చిత్రంలో రజనీకాంత్ పక్కన నటిస్తున్న శునకం వార్తల్లోకెక్కింది. ఆ శునకరాజు మణి. రజనీ ఓ కుర్చీలో కూర్చొని పక్కనే కుక్కను నిమురుతూ ఫోజ్ ఇచ్చిన పోస్టర్ ఇటీవల బయటికొచ్చింది. సోషల్ మీడియలో ఆ ఫొటో హల్‌చల్ చేస్తోంది. అయితే ఆ మణిని సొంతం చేసుకోవడానికి దేశ విదేశాల్లోని రజనీ అభిమానులు పోటీ పడుతున్నారు. దీనిని కొనడానికి యజమాని సిమన్‌తో చర్చిస్తున్నారు. ఓ అభిమాని అయితే రూ.2 కోట్లకు బేరమాడినట్లు సమాచారం. కానీ ఆయన మణిని వదులుకోడానికి ఆ యజమాని సిద్ధంగా లేనంటూ తేల్చి చెప్పేశాడు. 'కాలా' సినిమా తర్వాత మణికి వరుసగా అనేక చిత్రాల్లో నటించే అవకాశాలు వచ్చినట్లు యజమాని సిమన్ చెబుతున్నారు. "మణి నాకు రోడ్డుపై దొరికింది. ఎవరూ పట్టించుకోకపోతే చలికి ఒణుకుతున్న దానిని చేరదీసి శిక్షణ ఇచ్చాను. సొంత బిడ్డలా పెంచుకుంటున్నా. మణిని అమ్మాలనే ఉద్దేశం నాకు లేదు" అని సిమన్ చెప్పారు.

బీచ్‌లో చీర కట్టుకోమంటారా!


రాధిక ఆప్టే

'రక్తచరిత్ర', 'లెజెండ్', 'లయన్' చిత్రాలతో తెలుగు ప్రేక్షకుల్ని ఆకట్టుకుంది రాధిక ఆప్టే. ఈ మధ్యనే 'ప్యాడ్‌మ్యాన్' చిత్రంతో ఘన విజయం అందుకుంది. ఆమె ఎలాంటి విషయాన్నైనా, ఎదుటివారు ఏ స్థాయి వారైనా తను చెప్పాలనుకున్నది నిర్మొహమాటంగా తేల్చి చెప్పేస్తుంది. సోషల్ మీడియాలో అనవసరమైన కామెంట్లు చేసినా, అసభ్యకరమైన మాటలు మాట్లాడినా ఆగ్రహం వ్యక్తం చేసేవారిలో రాధిక మొదటివరుసలో ఉంటుంది. తాజాగా నెటిజన్లపై ఆమె మరోసారి మండిపడ్డారు. తాను వేసుకున్న దుస్తుల విషయంలో అసభ్యకరంగా కామెంట్లు చేస్తున్న వారిపై ఆగ్రహం వ్యక్త చేసి దీటైనా సమాధానమిచ్చారు. ఇటీవల రాధిక ఆప్టే తన భర్త బెనడిక్ట్‌తో కలిసి గోవా ట్రిప్ వెళ్లారు. అక్కడి బీచ్‌లో దిగిన ఓ ఫొటోను సోషల్ మీడియాలో షేర్ చేశారు. ఆ ఫొటోలు బాగున్నాయంటూ అభిమానులు స్పందిస్తే మరికొందరు బికినీ వేసుకున్నారని, బాడీ షేమింగ్ చేస్తూ కామెంట్లు పెట్టారు. దానికి ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆప్టేను 'నెటిజన్ల కామెంట్లకు మీరెలా స్పందిస్తారు' అని అడిగితే.. దీనికి రాధిక "ఎవరో చెబితే కానీ నాపై కామెంట్లు వస్తున్నాయని తెలీదు. అది పనికారాని టాపిక్. బీచ్‌కి వెళ్లినప్పుడు బికినీ కాకుండా చీర కట్టుకోమంటారా? అని ప్రశ్నించింది. అభిమానులను మినహాయించి ముక్కుమొహం తెలియని వాళ్లు చేసే కామెంట్‌లను నేను పట్టించుకోను" అని ఘాటుగా చెప్పింది రాధిక ఆప్టే.


సిల్క్ స్మిత తొలి మేకప్ స్టిల్

ఫ్లాష్‌బ్యాక్

ఆల్బమ్ పట్టుకొని ఆఫీసుల చుట్టూ...

ఓ తరం ప్రేక్షకుల్ని ఉర్రూతలూగించిన శృంగార తార సిల్క్ స్మిత. ఒకప్పుడు జ్యోతిలక్ష్మి, ఆ తర్వాత ఆమె చెల్లెలు జయమాలిని తమ శృంగార నృత్యాలతో యువ ప్రేక్షకుల్ని ఆకట్టుకొన్నారు. వారి తర్వాత వచ్చిన సిల్క్ స్మిత వాళ్లిద్దరినీ మరిచిపోయేలా చేసి 'శృంగారానికి జత.. సిల్క్ స్మిత' అనిపించుకొంది. ఆ రోజుల్లో హీరో ఎవరైనా సరే.. ఆ చిత్రంలో మాత్రం సిల్క్ స్మిత డాన్స్ ఉండాల్సిందే. లేకపోతే బయ్యర్లు ఒప్పుకొనేవారు కాదు. ఇక ప్రేక్షకులైతే గోలగోల చేసేవారు. శృంగార నృత్యాలకే పరిమితం కాకుండా కొన్ని సినిమాల్లో హీరోయిన్‌గానూ స్మిత నటించారు. ఆమే ప్రధాన పాత్రగా కొన్ని సినిమాలు వచ్చాయి కూడా. స్మిత అసలు పేరు విజయ. ఏలూరు అమ్మాయి. అక్కడే పదో తరగతి వరకూ చదువుకొంది. తల్లిదండ్రుల ప్రోత్సాహంతో సినీరంగంలోకి ప్రవేశించింది. తెలుగు చిత్రపరిశ్రమ ఆమెను మొదట్లో పట్టించుకోలేదు కానీ మలయాళ దర్శకుడు ఆంథోని 'ఇనయతేడీ' సినిమాలో తొలి అవకాశం ఇచ్చారు. ఆ తర్వాత 'వండిచక్రం' తమిళ చిత్రంలో స్మిత నటించింది. తెలుగులో ఆమెకు 'సంగీత' చిత్రంలో తొలి అవకాశం ఇచ్చారు దాసరి నారాయణరావు. ఆ తర్వాత 'వండిచక్రం' ఆధారంగా తెలుగులో రూపుదిద్దుకొన్న 'ఘరానా గంగులు' (శోభన్‌బాబు హీరో)లో కూడా నటించారు. 'ఇనయతేడీ' చిత్రంలో నటించడానికి ముందు చెన్నైలోని ఓ ఫొటో స్టూడియో స్టిల్స్ దిగి, ఆ ఆల్బం తీసుకొని ఆఫీసుల చుట్టూ తిరిగేది విజయ. ఆ సందర్భంగా తీసిన స్టిల్లే ఇది.


బిలీస్..

అది నా అదృష్టం!

"జీవితం అందరికీ వడ్డించిన విస్తరిగా ఉంటుందా? ఏమో.. నాకు అలాగే ఉంది. నన్ను అర్థం చేసుకుని, ఆప్యాయతను కనబరిచే వాళ్ల మధ్యే ఉన్నాను. ప్రతి క్షణాన్ని పాజిటివ్‌గా గడుపుతున్నాను. ఇంత మంచి జీవితాన్ని ఆస్వాదించడం నేను చేసుకున్న అదృష్టం" అని అన్నారు కాజల్. 'లక్ష్మీ కల్యాణం' చిత్రంతో తెలుగులో అడుగుపెట్టిన భామ కాజల్. తొలి చిత్రం హీరో కల్యాణ్‌రామ్‌తో 'ఎం.ఎల్.ఎ'లో మరలా ఇప్పుడు జోడీ కట్టారు. కాజల్ మాట్లాడుతూ "సక్సెస్‌కి దగ్గరి దారులుండవు అని అందరూ అంటారు. కానీ నా సక్సెస్‌కి ఓ దగ్గరి దారి ఉంది. దాని పేరు క్రమశిక్షణ. నేను ఏ పనినీ రేపూమాపూ అని వాయిదా వేయను. మనసులో ఆలోచన వచ్చినంత వేగంగానే పని మొదలుపెడతాను. దాని వల్ల ప్రశాంతత చేకూరుతుంది. అలాంటి సమయంలో చేస్తున్న పనిలో వేగం ఉంటుంది. తడబాటు ఉండదు. తప్పులు దొర్లే ప్రమాదాలు తక్కువ. వీటన్నిటినీ నాకు మా ఆంటీలు నేర్పారు. నా చిన్నతనం నుంచీ నేను ఆంటీలతో చాలా సన్నిహితంగా ఉండేదాన్ని. ఇప్పుడు కూడా ఒకవేళ నేను షూటింగ్‌లో బిజీగా ఉండి వాళ్లను కలవలేకపోతే, వాళ్లే నా సెట్‌కి వచ్చి కలిసి వెళ్తుంటారు " అని అన్నారు.




డైలీ సుడోకు - 128



ఎలా పూరించాలి?

ప్రతి బాక్స్‌లోనూ 9 గళ్లు ఉంటాయి. నిలువుగానూ, అడ్డంగానూ ప్రతి వరుసలోనూ 1 నుంచి 9 వరకు అంకెలను పూరించాలి. ఒకసారి పూరించిన అంకెను తిరిగి వాడకూడదు.

సుడోకు - 127 సమాధానం




వెనక్కి వెళితే... మళ్లీ ఆదరిస్తారు

"సౌత్ ఇండస్ట్రీ అంటే నాకు ఇష్టం లేదన్న వార్తల్లో నిజం లేదు. అది కేవలం పుకారు మాత్రమే. 18 ఏళ్ల వయసులో నేను కథానాయికనయ్యా. తెలుగు సినిమాతో నా కెరీర్ మొదలైంది. అదే నన్ను ఇంతవరకూ తీసుకొచ్చింది" అని అంటోంది గోవా బ్యూటీ ఇలియానా. ఆమె మాట్లాడుతూ "బిగినింగ్‌లో నేను పూర్తిస్థాయిలో పని చెయ్యలేదు. కొన్నాళ్లకు రియలైజ్ అయ్యి వృత్తిని ప్రేమించడం మొదలుపెట్టాక దార్లో పడ్డా. సౌత్ ప్రేక్షకులకు నేనంటే ఎనలేని అభిమానం. నా నటనపై వారికి నమ్మకం. బాలీవుడ్ సినిమాలతో బిజీగా ఉండటం వల్ల దక్షిణాదిలో సినిమాలు చెయ్యలేకపోతున్నా. అంతే కానీ సౌత్‌లో సినిమాలు చెయ్యడం ఇష్టం లేక కాదు. నేనిప్పుడు వెనక్కి వెళ్లినా అక్కడ మంచి సినిమాలొస్తాయి. అదే ఆదరణ, ప్రేమ చూపిస్తారు. ఈ మధ్యనే కొన్ని కథలు నా దగ్గరికి వచ్చాయి. అంత ఎగ్జైటింగ్‌గా లేకపోవడం వల్ల అంగీకరించలేదు" అని తెలిపింది.


ఇలియానా

హృతిక్ రోషన్.. చీరల షాపింగ్!


తల్లి, సోదరితో హృతిక్‌రోషన్

చీరల షాపింగ్ ఆడవారి వ్యవహారమా? కేవలం ఆడవారికే సంబంధించిందని ఎందుకు అనుకోవాలి? కొన్నిసార్లు మగవారు కూడా మగువల మనసుకు నచ్చేలా చీరలు సెలక్ట్ చేస్తుంటారు. అందుకు తాజా ఉదాహరణ హృతిక్ రోషన్ చీరల షాపింగ్. తన తల్లి పింకీ రోషన్‌కీ, సోదరి సునైనా రోషన్‌కూ ఈ మధ్య హృతిక్ స్వీట్ సర్‌ప్రైజ్ ఇచ్చారట. స్వీట్ సర్‌ప్రైజ్ రూపంలో ఆయన ఇచ్చింది చీరలను. వారణాసి నుంచి తెచ్చిన బెనారస్ చీరలను. హృతిక్ కొన్న చీరలు ఆ ఇద్దరికీ చాలా బాగా నచ్చాయట. హృతిక్ ప్రస్తుతం ప్రస్తుతం 'సూపర్ 30'లో నటిస్తున్నారు. ఇందులో మృణాల్ ఠాకూర్ నాయిక. వికాస్ భట్ దర్శకుడు. ప్రముఖ గణిత శాస్త్రవేత్త, సూపర్ 30 కోచింగ్ సెంటర్ అధినేత ఆనంద్ కుమార్ జీవితం ఆధారంగా ఈ చిత్రం తెరకెక్కుతోంది. ఈ చిత్రం షూటింగ్ ఇటీవల వారణాసిలో జరిగింది. ఆ సమయంలోనే హృతిక్ చీరలను కొన్నారు.

మళ్లీ తెరపైకి టెర్మినేటర్!


ఆర్నాల్డ్ స్వాజ్‌నెగ్గర్

కండలవీరుడు ఆర్నాల్డ్ స్వాజ్‌నెగ్గర్ ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తన అభిమానుల్ని అలరించడానికి మరోసారి వస్తున్నాడు. 70 ఏళ్ల వయసున్న ఈ నటుడు 'టెర్మినేటర్ 6' షూటింగ్ జూన్ నుంచి మొదలవుతుందనీ, వచ్చే ఏడాది జూన్‌కు విడుదలవుతుందని ప్రకటించాడు. 'టెర్మినేటర్' సీరిస్‌లో భాగంగా 'టెర్నినేటర్ జెనిసిస్' చిత్రం విడుదలై మూడేళ్లు కావస్తోంది. ఈ చిత్ర కథ, కథనాలు ప్రేక్షకుల్ని ఆకట్టుకోలేక పోవడంతో సినిమా బాక్సాఫీసు దగ్గర బోల్తా పడింది. వసూళ్లు అంతంత మాత్రంగానే ఉండటంతో ఇక 'టెర్మినేటర్' సీరిస్‌లో సినిమాలు రావేమోనని అంతా భావించారు. అయితే అది నిజం కాదని తన ప్రకటనతో స్పష్టం చేశాడు ఆర్నాల్డ్. ఆ సినిమాలో తను కూడా నటిస్తున్నట్లు ఆయన చెప్పారు. 'జూన్ నుంచి 'టెర్మినేటర్ 6' షూటింగ్ మొదలవుతుంది. టి. 800 మోడల్‌గా నా పాత్ర ఉంటుంది. టిమ్ మిల్లర్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తారు. జిమ్ కామరెన్ ఈ ప్రాజెక్టును సూపర్‌వైజ్ చేస్తారు. వచ్చే ఏడాది జూన్ 26న సినిమా విడుదలవుతుంది' అని ఆయన ఓ హాలీవుడ్ వెబ్‌సైట్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్నారు.

టీవీ దృశ్యం

'మనం'.....సౌమ్యం



'వావ్... మంచి కిక్ ఇచ్చే గేమ్ షో' అనే మాట వినబడితే చాలు... ఠక్కున ఎవరికైనా విలక్షణ నటుడు సాయికుమార్ గుర్తొస్తారు. వ్యాఖ్యాతగా 'వావ్...' అనిపించి తెలుగు బుల్లితెర ప్రేక్షకులకు మంచి కిక్ ఇచ్చారాయన. అనిల్ కడియాల దర్శకత్వంలో ఈ షో 250 ఎపిసోడ్లుగా తెలుగు ఛానెల్ 'ఈ' టీవీలో ప్రసారమైన సంగతి తెలిసిందే. నంది అవార్డు గెలుచుకొంది కూడా. మళ్లీ బుల్లితెరపై కనబడలేదు. ఏడేళ్ల గ్యాప్ తర్వాత 'ఈ' టీవీలోనే కనిపించనున్నారు. 'వావ్' (దర్శకుడు అనిల్ కడియాల) టీమ్‌తోనే మళ్లీ ఓ షో చేస్తున్నారు. ఆ షో పేరే 'మనం'. పూర్తిగా ఫ్యామిలీ కాన్సెప్ట్‌తో రూపొందుతోన్న ఈ షోకు ఓ ప్రత్యేకత ఉంది. సాధారణంగా రియాలిటీ షోలంటే సెలబ్రిటీల సందడే ఉంటుంది. గతంలో వచ్చిన 'వావ్' కూడా అటువంటిదే. కానీ 'మనం' షో మాత్రం ఇందుకు భిన్నం. రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన సామాన్యులే ఈ షోలో పోటీదారులు. కేవలం ఆడుతూపాడుతూ వారు లక్షలు సంపాదించవచ్చు. ఈ నెల 27 నుంచి ప్రతి మంగళవారం 'ఈ'-టీవీలో ప్రసారం కానుంది.

సెలబ్రిటీ సెన్స్!

పంచేంద్రియాలు సరిగ్గా పనిచేయకపోతే కష్టమే. వాటికే పరీక్ష పెడితే కష్టపడి ఎలాగోలా గెలుస్తారు. కానీ సిక్త్ సెన్స్‌ను టెస్ట్ చేస్తే గెలుస్తారా? చెప్పడం కష్టమే. ఎందుకంటే ఎప్పుడో ఒకసారి అరుదుగా సిక్త్ సెన్స్‌ను ఫీల్ అవుతూ ఉంటారు. అలాంటిది ఈ సిక్త్ సెన్స్‌కే పరీక్ష పెట్టే రియాలిటీ షో తెలుగులో రూపొందనుంది. అదే 'సిక్త్ సెన్స్' అనే రియాలిటీ షో. ఆడేవాళ్లకు ఎలాగూ టెన్షన్ ఓ రేంజ్‌లో ఉంటుంది. టీవీలో చూసేవాళ్లకు మాత్రం బోల్డెంత ఎంటర్‌టైన్‌మెంట్ గ్యారెంటీ. భారతీయ బుల్లితెరపై ఇప్పటవరకూ రానటువంటి విభిన్నమైన కాన్సెప్ట్‌తో ఈ షో రూపొందుతోందని నిర్వాహకులు చెప్పుకుంటున్నారు. ఇటీవల విడుదలైన ఈ షో ట్రైలర్‌కు మంచి రెస్పాన్స్ వస్తోంది. 'రాజుగారి గది- 1,2' చిత్రాలతో దర్శకునిగా వెండితెరపై మంచి విజయాల్ని అందుకొన్నారు ఒకప్పటి బుల్లితెర వ్యాఖ్యాత ఓంకార్. ఆయన ఈ 'సిక్త్ సెన్స్'తో బుల్లితెరపై స్మాల్‌స్క్రీన్‌కు రీ-ఎంట్రీ ఇస్తున్నారు. ఓక్ ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై ఓంకార్ స్వయంగా నిర్మిస్తున్న ఈ సెలబ్రిటీ గేమ్ షో 'స్టార్-మా' ఛానెల్‌లో త్వరలో ప్రసారం కానుంది.



శ్రేయస్ 'గుల్‌మొహర్'

'ఇక్బాల్' సినిమాలో దివ్యాంగుడైన క్రికెటర్‌గా ఆకట్టుకున్న శ్రేయస్ తాల్పడే 'వెల్కమ్ టు సజ్జన్‌పూర్', 'గోల్‌మాల్ ఎగైన్' వంటి పాతికకు పైగా సినిమాల్లో కనిపించాడు. అయితే పెద్దగా సక్సెస్ కాకపోవడంతో రూటు మార్చుకుని చిన్నితెరపై అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు సిద్ధమయ్యాడు. అతడి కొత్త షో 'గుల్‌మొహర్' ఇటీవలే జీ టీవీలో మొదలయ్యింది. ఇందులో అతడు గిరిజా ఓక్‌తో కలిసి స్క్రీన్ షేర్ చేసుకుంటున్నాడు. 'నవతరాన్ని ప్రతిబింబించే ఒక ఆసక్తికరమైన కాన్సెప్ట్‌తో 'గుల్‌మొహర్' రూపొందింది కాబట్టే దాన్ని నిర్వహిస్తున్నా'నని శ్రేయస్ చెబుతున్నాడు. అయితే అతడికి టీవీరంగం కొత్తేమీ కాదు. గతంలో చాలా మరాఠీ సీరియళ్లలో నటించినప్పటికీ ఒక షోను నిర్వహించడం మాత్రం ఇదే మొదటిసారి. అందుకే బాగా ఎగ్జయిటింగ్‌గా ఉన్న శ్రేయస్ మరికొన్ని షోలను కూడా నిర్వహించే అవకాశం లేకపోలేదంటున్నారు టీవీ విశ్లేషకులు.



కపిల్.. సరికొత్తగా..



ఒకే ఒక్క షోతో టీవీ సూపర్‌స్టార్‌గా మారిన కపిల్‌శర్మ కామెడీషోకు ఆమధ్య బ్రేక్ పడటంతో ఇక అతడి పనైపోయిందని అనుకున్నారు చాలామంది. కానీ కపిల్ కొత్త టీవీ షో 'ఫ్యామిలీ'ని టార్గెట్‌గా చేసుకుని వస్తోంది. దీనికి సంబంధించిన ప్రోమోలో ఆటోవాడికి కపిల్ ఇచ్చే సమాధానం తిరిగి అతడి షోపై ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఇదిలా ఉంటే సినిమాల్లో పెద్దగా క్లిక్ కాలేకపోయిన కపిల్ ఇక టీవీ షోలపైనే దృష్టి సారించాడు. తనకు ఉన్న స్టార్‌డమ్‌కు తగ్గట్టుగా ఇటీవలే సరికొత్త 'వానిటీ వ్యాన్' [illegible] సమకూర్చుకున్నాడు. [illegible] కపిల్‌శర్మ' షో [illegible] త్వ[illegible] ప్ర[illegible]ంది.

మ్యూజికల్ సండే!

తమిళంలో 'నేట్రు-ఇన్రు-నాళై'... తెలుగులో ఈ పదాలకు అర్థం 'నిన్న-నేడు-రేపు'. మ్యూజిక్ లెజెండ్ ఏ.ఆర్.రెహమాన్ స్వరపరిచిన నిన్నటి పాటలు నేడు మాత్రమే కాదు రేపటి తరం కూడా పాడుకొనేంత కిక్‌నిస్తాంటారు అభిమానులు. అందుకేనేమో ఆయన పాటలకే కాదు... లైవ్ షోలకూ అంతే క్రేజ్. ఆ మధ్య చెన్నైలో జరిగిన సంగీత కచేరీకి 'నేట్రు-ఇన్రు-నాళై' అనే పేరు పెట్టారు రెహమాన్. ఈ షో ఇప్పుడు టీవీలో ప్రసారం కానుంది. ఈ షో ఆయనకు ఎంతో స్పెషల్. ఎందుకంటే ఆయన సినీ సంగీత పరిశ్రమలోకి అడుగుపెట్టి 25 ఏళ్లు పూర్తయిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా ఆయన 2017వ సంవత్సరం నుంచి హైదరాబాద్, కాకినాడ, అహ్మదాబాద్, ఢిల్లీలలో ఆయన నిర్వహించిన కచేరీలు సూపర్‌హిట్ అయ్యాయి. ఇదే జోష్‌తో ఈ ఏడాదిలో తొలిసారిగా తన సొంతూరు చెన్నైలో లైవ్ షో నిర్వహించారు రెహమాన్. అభిమానులకు మంచి కిక్‌నిచ్చింది. ఆ షో, అందులో రెహమాన్ బృందం పాడిన సూపర్‌హిట్ పాటలు ఈ రోజు రాత్రి 9:30 గంటలకు తమిళ 'సన్' టీవీలో చూడచ్చు!





మాస్ స్టెప్పేస్తే...

నితిన్, మేఘా ఆకాశ్ జంటగా నటిస్తున్న చిత్రం 'ఛల్ మోహన్‌రంగ'. కృష్ణచైతన్య దర్శకుడు. పవన్ కళ్యాణ్ క్రియేటివ్ వర్క్స్, త్రివిక్రమ్, శ్రేష్ఠ్ మూవీస్ సంస్థలు నిర్మిస్తున్నాయి. తమన్ సంగీతం దర్శకత్వంలో 'పెద్దపులి' అంటూ సాగే పాటను వరంగల్‌లోని వాగ్దేవి ఇంజనీరింగ్ కాలేజీలో యువత కేరింతల నడుమ విడుదల చేశారు. నిర్మాతల్లో ఒకరైన సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ "తెలంగాణ సంస్కృతిని, పెద్దమ్మ తల్లి గొప్పతనాన్ని చాటుతూ బోనాల సంబరాలలో పాడుకునే 'పెద్ద పులి' పాటని అంతే గొప్పగా తమన్, గేయ రచయిత సాహితి చక్కగా రీ క్రియేట్ చేశారు. తమన్ ఫోక్ ఇన్‌స్ట్రుమెంట్స్‌తో, శేఖర్ మాస్టర్ కొరియోగ్రఫీలో నితిన్ మాస్ స్టెప్స్ వేస్తే అభిమానులకి పండగే. సినిమాను మరోస్థాయికి తీసుకెళ్లే పాట ఇది. వచ్చే నెల 5న సినిమాను విడుదల చేస్తాం" అని తెలిపారు.

మంచి లక్షణాలున్న అబ్బాయి

నందమూరి కల్యాణ్‌రామ్ కథానాయకుడిగా నటిస్తోన్న చిత్రం 'ఎంఎల్ఏ'. 'మంచి లక్షణాలున్న అబ్బాయి' అన్నది ఉపశీర్షిక. కాజల్ కథానాయిక. ఉపేంద్ర మాధవ్ దర్శకత్వంలో కిరణ్‌రెడ్డి, భరత్ చౌదరి సంయుక్తంగా నిర్మిస్తున్నారు. నిర్మాతలు మాట్లాడుతూ "లక్ష్మీకల్యాణం' తర్వాత కల్యాణ్‌రామ్, కాజల్ కాంబినేషన్‌లో వస్తున్న చిత్రమిది. చక్కని ప్రేమకథతో వినోదాత్మకంగా సాగుతుంది. వారిద్దరి మధ్య రొమాంటిక్ సన్నివేశాలు ఆకట్టుకుంటాయి. ఇటీవల జరిగిన షెడ్యూల్‌తో షూటింగ్ పూర్తయింది. శరవేగంగా నిర్మాణానంతర కార్యక్రమాలు జరుగుతున్నాయి. సెన్సార్ కార్యక్రమాలు పూర్తి చేసి ఈ నెల 23న విడుదల చెయ్యడానికి సన్నాహాలు చేస్తున్నాం" అని తెలిపారు.


కాజల్, కళ్యాణ్‌రామ్

తొలకరి చూస్తే..!


సమంత, విశాల్

పెళ్లైన తర్వాత సమంత నటించిన చిత్రాల్లో 'అభిమన్యుడు' ఒకటి. ఇందులో ఆమె విశాల్‌తో జోడీ కట్టారు. పి.ఎస్.మిత్రన్ దర్శకత్వంలో రూపొందుతోంది. ఎం.పురుషోత్తమన్ సమర్పకులు. విశాల్ హీరోగా నటించిన 'రాయుడు', 'ఒక్కడొచ్చాడు', 'డిటెక్టివ్' చిత్రాలను తెలుగు ప్రేక్షకులకు అందించిన హరి వెంకటేశ్వర పిక్చర్స్ అధినేత జి.హరి తెలుగులోకి అనువదిస్తున్నారు. ఈ చిత్రంలోని తొలి పాటను ఇటీవల నితిన్ విడుదల చేశారు. 'తొలి తొలిగా తొలకరి చూసి పిల్లాడ్నై.. విప్పారిన కన్నుల్తో లోకాన్నే చూశా' అంటూ సాగే ఈ పాటను శ్రేష్ఠ రచించగా, జితిన్‌రాజ్ ఆలపించారు. జి.హరి మాట్లాడుతూ "హీరో నితిన్‌గారు ఈ చిత్రంలోని మొదటి పాటను విడుదల చేశారు. యువన్ శంకర్‌రాజా అద్భుతమైన సంగీతాన్ని అందించారు. విశాల్ కెరీర్‌లోనే హయ్యస్ట్ బడ్జెట్‌తో రూపొందుతోన్న ఈ సినిమా షూటింగ్ పూర్తయింది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ జరుగుతోంది. త్వరలోనే విడుదల చేస్తాం" అన్నారు. ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ: జార్జి సి. విలియమ్స్, ఎడిటింగ్: రూబెన్, ఫైట్స్: దిలీప్ సుబ్బరాయన్, ఆర్ట్: ఉమేష్ జె.కుమార్, మాటలు: రాజేష్ ఎ.మూర్తి, సహ నిర్మాత: ఇ.కె.ప్రకాశ్.


సుధీర్‌బాబు, అదితీరావు

అనూహ్యం... వినోదం.. 'సమ్మోహనం'

"అనూహ్యమైన కథాంశంతో ఆద్యంతం వినోదాత్మకంగా తెరకెక్కుతోన్న కొత్త తరం ప్రేమ కథా చిత్రం మా 'సమ్మోహనం'. జూన్ 15న విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నాం" అని నిర్మాత శివలెంక కృష్ణప్రసాద్ అన్నారు. సుధీర్‌బాబు హీరోగా మోహనకృష్ణ ఇంద్రగంటి దర్శకత్వంలో శ్రీదేవి మూవీస్ పతాకంపై ఆయన నిర్మిస్తోన్న చిత్రం 'సమ్మోహనం'. అదితీరావు హైదరీ నాయిక. నిర్మాత మాట్లాడుతూ "ఫైనల్ షెడ్యూల్‌ని ఈ నెల 21 నుంచి ఏప్రిల్ 3 వరకు హిమాచల్ ప్రదేశ్, ముంబైలో తెరకెక్కిస్తాం. దాంతో షూటింగ్ పూర్తవుతుంది. ఏప్రిల్, మేలో పోస్ట్ ప్రొడక్షన్ పనులు చేస్తాం. జూన్ 15న చిత్రాన్ని విడుదల చేస్తాం. సంగీతానికి మంచి ప్రాధాన్యమున్న చిత్రమిది. అత్యుత్తమ సాంకేతిక, నిర్మాణ విలువలు ఈ చిత్రానికి ప్రత్యేక ఆకర్షణలుగా నిలుస్తాయి"అని చెప్పారు. దర్శకుడు మోహనకృష్ణ ఇంద్రగంటి మాట్లాడుతూ "కొత్త ఎత్తుగడ , నవీన పోకడ ఉన్న ఈ నవతరం కథలో రొమాన్స్ , హాస్యం సమ్మిళితమై ఉంటుంది. మంచి కథ, కథనానికి చక్కటి నిర్మాణ విలువలు తోడయ్యాయి. టైటిల్‌కి తగ్గట్టుగానే సినిమా మొత్తం అందమైన ఫీల్ క్యారీ అయి సమ్మోహనంగా అనిపిస్తుంది" అని చెప్పారు.

కలెక్టర్ 'కర్తవ్యం'


నయనతార

అధికారులందరూ తమ విధులను సక్రమంగా నిర్వర్తిస్తే అభివృద్ధి ఎంతో దూరంలో ఉండదు. ఓ బిడ్డ బోరు బావిలో పడ్డప్పుడు స్థానిక కలెక్టర్ తన విధులను ఎలా నిర్వర్తించారు అనే కథతో తెరకెక్కిన చిత్రం 'కర్తవ్యం'. నయనతార కలెక్టర్‌గా నటించారు. గోపి నయనార్ దర్శకుడు. ఆర్. రవీంద్రన్, నార్త్ స్టార్ ఎంటర్టైన్మెంట్స్ అధినేత శరత్ మరార్ సంయుక్తంగా ట్రైడెంట్ ఆర్ట్స్ పతాకంపై అనువదిస్తున్నారు. నిర్మాతలు మాట్లాడుతూ " పొలిటికల్ డ్రామా ప్రధానంగా సాగే చిత్రమిది. నయనతార డిస్ట్రిక్ట్ కలెక్టర్ పాత్రలో లీనమై నటించారు. తెలుగులో నిర్మాణానంతర కార్యక్రమాలు పూర్తయ్యాయి. ఈనెల 16న విడుదల చేస్తున్నాం. మహిళా దినోత్సవం సందర్భంగా ఫస్ట్ లుక్ టీజర్ విడుదల చేశాం. తమిళంలో ఆ మధ్య విడుదలై ఘన విజయం సాధించింది. నయనతారకు లేడి సూపర్‌స్టార్ ఇమేజ్ ని తెచ్చిపెట్టింది. తెలుగులోనూ పెద్ద హిట్ అవుతుంది" అని చెప్పారు.



ప్రతి క్షణం ఆనందంగా..

జీవితంలోని ప్రతి క్షణాన్నీ ఆనందంగా గడపాలనే కోరిక ప్రతి ఒక్కరిలో ఉంటుంది. మిగిలిన రోజుల సంగతి ఎలా ఉన్నా కాలేజీలో, క్యాంపస్‌లో సరదాగా గడిపే క్షణాలు మాత్రం ఆనందానికి కేరాఫ్ అడ్రెసులని చెప్పవచ్చు. అలా ప్రతి ఒక్కరూ తమ కాలేజీ రోజుల్లో ఆస్వాదించిన ఆనందాన్ని మళ్లీ తెరపై చూపించడానికి సన్నాహాలు చేస్తున్నారు సుఖీభవ మూవీస్ అధినేత ఎత్తరి గురురాజ్. మలయాళంలో హిట్ అయిన 'ఆనందం' చిత్రాన్ని అదే పేరుతో ఆయన తెలుగు ప్రేక్షకులకు ఈ నెల 23న అందించనున్నారు. ఈ చిత్రానికి గణేశ్ రాజ్ దర్శకుడు. నటీనటులందరూ దాదాపు కొత్త వారే. ఈ సందర్భంగా నిర్మాత గురురాజ్ మాట్లాడుతూ 'అనువాద కార్యక్రమాలు దాదాపుగా పూర్తయ్యాయి. ఈ నెల 17న పాటల వేడుకను గ్రాండ్‌గా నిర్వహిస్తాం. తెలుగులో కూడా సినిమా విజయం సాధిస్తుందనే నమ్మకం ఉంది' అని తెలిపారు. అరుణ్ కురియన్, థామస్ మాథ్యూ, రోషన్ మాథ్యూ, విశాఖ్ నాయర్, అన్ను ఆంటోని తదితరులు నటించిన ఈ చిత్రానికి సహ నిర్మాతలు: వీరా వెంకటేశ్వరరావు, విఆర్‌బి రాజు, రవివర్మ చిలువూరి, సమర్పణ: ఆర్.సీతారామరాజు.

న్యూ ఏజ్ లవ్‌స్టోరీ!



వాసుదేవ్ హీరోగా నటిస్తూ, దర్శకత్వం వహిస్తున్న 'నాలో ప్రేమ నువ్వేనా' చిత్రం షూటింగ్ పార్ట్ పూర్తయింది. అవని, రాశీ సైనా కథానాయికలు. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ జరుగుతోంది. ఇటీవల ఈ చిత్రం లోగోను ఛాయాగ్రాహకుడు చోటా కె.నాయుడు ఆవిష్కరించారు. చిత్రం గురించి వాసుదేవ్ మాట్లాడుతూ 'ఇది న్యూ ఏజ్ లవ్‌స్టోరీ. ప్రేమకథాచిత్రాల్లో వైవిధ్యంగా నిలిచిపోతుంది. త్వరలో పాటల్నిచ సమ్మర్‌లో సినిమానూ విడుదల చేస్తాం' అని తెలిపారు.

465 వెనకున్న రహస్యం ఏమిటీ?



తమిళంలో విడుదలై విజయం సాధించిన '465' చిత్రం ఇప్పుడు అదే పేరుతో తెలుగులోకి అనువాదమవుతోంది. లక్ష్మీ వాసంతి ప్రొడక్షన్స్ పతాకంపై అడ్డాల వెంకట్రావు, ఎ.టి.కృష్ణన్ ఈ సినిమాకు నిర్మాతలు. 'హారర్, సస్పెన్స్ కథాంశాలతో చిత్రం రూపుదిద్దుకొంది. రహస్యమంతా 465 నంబర్ కలిగిన ఇంట్లో ఉంటుంది. ఉత్కంఠభరితంగా సినిమా సాగుతుంది. కార్తీక్, నిరంజన హీరోహీరోయిన్లుగా నటించారు. త్వరలో టీజర్ విడుదల చేస్తాం' అని తెలిపారు నిర్మాతలు. సాయిసత్యం దర్శకత్వం వహించారు.

10 'స్లమ్' సమాఖ్యలకు పురస్కారాలు

అమరావతి, మార్చి 10(ఆంధ్రజ్యోతి): జాతీయ స్థాయి స్వచ్ఛతా ఎక్సలెన్స్ పురస్కారాల్లో రాష్ట్రానికి చెందిన 10 మహిళా సమాఖ్యలు అవార్డులు దక్కించుకున్నాయి. వీటిల్లో గుంటూరు జిల్లాకు చెందిన 5, ప్రకాశం, విజయనగరం జిల్లాకు రెండేసి, తూర్పు గోదావరి జిల్లాలోని ఒక సమాఖ్య ఉన్నాయి. కేంద్ర గృహ, పట్టణాభివృద్ధి వ్యవహారాల మంత్రిత్వశాఖ ప్రకటించిన ఈ అవార్డులను ఈ నెల 23న న్యూఢిల్లీలో అందజేయనున్నారు.

ఇవే ఆ సమాఖ్యలు.. గుంటూరు జిల్లాలోని నరసరావుపేటకు చెందిన శివపార్వతి స్లమ్ సమాఖ్య, సత్తెనపల్లిలోని రంగా కాలనీ, గుంటూరులోని అభ్యుదయ శివ నాగరాజు, బాలాజీనగర్-1, తెనాలిలోని ఇస్లాంపేట మహిళా స్లమ్ సమాఖ్యలు, లక్ష్మీగాయత్రి(ప్రకాశం జిల్లా చీరాల), సాయికృష్ణ(చీమకుర్తి), శ్రీ శ్యామలగౌరి (విజయనగరం జిల్లా సాలూరు), శ్రీ విద్యా స్లమ్ సమాఖ్య(నెల్లిమర్ల), శ్రీరామ స్లమ్ సమాఖ్య(తూ.గో.జిల్లా సామర్లకోట) అవార్డులు అందుకున్నాయి. ఈ సందర్భంగా రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి.నారాయణ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఏరియా లెవెల్ ఫెడరేషన్ (స్లమ్ సమాఖ్యలు)లకు మొత్తం 57 అవార్డులు ప్రకటించగా, వాటిలో 10 మన రాష్ట్రానికి దక్కడం హర్షణీయమన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు మార్గనిర్దేశకత్వంలో, 'మెప్మా' ఆధ్వర్యంలో జరిగిన స్వచ్ఛాంధ్ర అవగాహన కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనడంతో ఈ పురస్కారాలు లభించాయని చెప్పారు. సమిష్టి కృషితో ఇవి సాధించామన్నారు.

మీ పాట్లు మీవే!

- ఇళ్ల రాయితీలో కొత్త మెలిక
- ఇటుకలతో ఫొటో తప్పనిసరి
- ఉపాధి నిధుల కోసం లబ్ధిదారుల ఇక్కట్లు

అమరావతి, మార్చి 10(ఆంధ్రజ్యోతి): పక్కా ఇళ్ల రాయితీల విషయంలో లబ్ధిదారులకు కొత్త చిక్కు వచ్చిపడింది. రాయితీలను ఉపాధి హామీ పథకంతో అనుసంధానం చేయడం వల్ల ఇప్పటికే అనేక ఇబ్బందులు ఎదుర్కొంటుండగా.. ఇపుడు ఇటుకలతో ఫొటో దిగి సమర్పించాలన్న కొత్త నిబంధన.. మరింత ఇబ్బందిగా మారింది. రాష్ట్ర ప్రభుత్వం ఒక్కో ఇంటికి ఇస్తున్న లక్షన్నర రాయితీలో రూ.55 వేలు ఉపాధిహామీ పథకంతో అనుసంధానమయ్యాయి. అందులో రూ.25 వేలు ఇటుకల కొనుగోలు కోసం ఇస్తున్నారు. మిగతా నిధుల్లో రూ.17,460 ఉపాధి వేతనంగా, మరో రూ.12వేలు మరుగుదొడ్డి నిర్మాణానికి ఇస్తున్నారు. ఈ నిధుల విడుదలకు ఇబ్బంది లేకపోయినా, ఇటుకల కొనుగోలు విషయంలో మాత్రం పాట్లు తప్పడం లేదు. కేంద్రం నిబంధన ప్రకారం ఇటుకలు సొంతంగా తయారుచేసుకుంటేనే రాయితీ విడుదల చేయాలి. కానీ ఒక్క ఇంటి కోసం సొంతంగా ఇటుకలు తయారు చేసుకునే పరిస్థితి ఎక్కడా లేదు. గతాన్ని పక్కన పెడితే.. ఇప్పుడు ఆ నిబంధనను కచ్చితంగా అమలుచేయాలని కేంద్ర అధికారులు స్పష్టంచేయడంతో గృహనిర్మాణశాఖ అధికారులు లబ్ధిదారులపై ఒత్తిడి చేస్తున్నారు. ఇటుకలు సొంతంగా తయారు చేసుకోకపోయినా, తయారీ కేంద్రం వద్ద ఫొటోలు దిగి ఇవ్వాల్సిందేనని, లేదంటే నిధులు విడుదలయ్యే అవకాశం లేదని ఖరాఖండిగా చెబుతున్నారు. అయితే తయారీ కేంద్రాల యాజమాన్యాలు అందుకు అంగీకరించకపోవడంతో లబ్ధిదారులు మల్లగుల్లాలు పడుతున్నారు.

ఎన్నో ఇక్కట్లు...

ఇప్పటికే ఉపాధి హామీ నిధులను రాష్ట్ర ప్రభుత్వం పలు పథకాల్లో వినియోగిస్తోంది. వాస్తవంగా ఉపాధి హామీలో 60 శాతం కూలీలకే ఉపయోగించాలన్న నిబంధన ఉంది. మిగిలిన 40 శాతం నిధులను అన్ని పథకాలకూ ఒకేసారి ఇవ్వడం సాధ్యంకాకపోవడం వల్ల ఇళ్లకు ఇబ్బందిగా మారుతోంది. ఆ 40 శాతం మెటీరియల్ కాంపొనెంట్ నిధులు కూడా 60 శాతం కూలీలకు పని కల్పించిన తర్వాతే ఇవ్వాల్సి వస్తుండటం మరింత ఇబ్బందిగా మారుతోంది. ఇలా ఉపాధి నిధులు ఇళ్లకు రావడమే కష్టంగా మారిన తరుణంలో.. ఇప్పుడు సొంతంగా ఇటుకలు తయారు చేసుకోవాలనే నిబంధన లబ్ధిదారులకు గుదిబండగా మారింది.

సబ్‌రిజిస్ట్రార్స్ అధ్యక్షుడిగా రామారావు

- ప్రధానకార్యదర్శిగా కొండారెడ్డి... నూతన కార్యవర్గాల ఎన్నిక



రామారావు, కొండారెడ్డి

అమరావతి/గుంటూరు, మార్చి 10(ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ సబ్ రిజిస్ట్రార్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా పటమట(విజయవాడ) సబ్‌రిజిస్ట్రార్ రామారావు తిరిగి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా చిత్తూరు జిల్లా నగరి సబ్‌రిజిస్ట్రార్ కొండారెడ్డి తిరిగి ఎన్నికయ్యారు. శనివారం గుంటూరులో రిజిస్ట్రేషన్ శాఖల ఉద్యోగ సంఘాలకు ఎన్నికలు నిర్వహించారు. సబ్‌రిజిస్ట్రార్స్ అసోసియేషన్ కోశాధికారిగా ఆనందకుమార్(విశాఖ), ఉపాధ్యక్షులుగా ఎ.గోపాల్(మార్కాపూర్) ఎన్నికయ్యారు. అలాగే ఏపీ రిజిస్ట్రేషన్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడిగా రామ్మోహన్‌రావు(విజయవాడ), ప్రధాన కార్యదర్శి నర్సేశ్వర్‌రెడ్డి, కోశాధికారిగా మిక్కిలి వాసిరావు తిరిగి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సంఘాల కార్యవర్గాలు మూడేళ్లపాటు పనిచేయనున్నాయి.



వధువు కావలెను



★ **కుల పట్టింపులేదు** (2వ పెళ్లి) / 55 / 5'8" / B.Tech / సెంట్రల్ Govt. ఎంప్లాయ్ (రైల్వేస్) / 50,000/- P.M. / గల వరుడికి వధువు కావలెను. **ఫోన్ :** 8978894173
AJH-133

★ **రెడ్డి** / లేట్ మ్యారేజ్ / 41 / 5'9" / Ph.d / సైంటిస్ట్ / వెల్ సెటిల్డ్ వరుడికి కులపట్టింపులేని వధువు కావలెను. **ఫోన్ :** 8340826530
AJH-133

★ **కమ్మ: 37, 5.11, 10th, 4L/A, 20Cr** ఆస్తి కలిగిన వరుడుకి ఏదైనా డిగ్రీ చదివిన కమ్మ వధువు మాత్రమే కావలెను. (కట్నం ప్రసక్తిలేదు). **92901 97179**
AJB- 454498

★ **మాల, క్రిస్టియన్, 40, 6", లేట్** మ్యారేజ్, ప్రైవేట్ జాబ్ వరుడికి వధువు కావలెను. Caste No Bar. డైరెక్ట్ సంప్ర॥ **87908 89299**
AJB- 454444

★ వైశ్య 28, ఎరుపు, 5.5, M.Sc, B.Ed., TTC చేసి ప్రైవేట్ లెక్చరర్, 36 వేలు అబ్బాయికి వైశ్య అమ్మాయి కావెలెను. డైరెక్ట్ నల్లగొండ, సెల్ : 9618418981 సొంత ఇల్లు, 3 ఎ. భూమి. వి. మ్యారేజస్, MIG9HB మునుగోడు రోడ్,
AJY_447190

★ BC/ లేట్ మ్యారేజ్/34y / బిజినెస్ చేస్తున్న Fair సంప్రదాయ అబ్బాయికి వధువు కావలెను. 1వ,2వ అయినా OK డైరెక్ట్ సం॥ ☎ : 7012000178 (నో బ్రోకర్స్)
AJH-450097

★ **కుల ప్రసక్తి లేదు** / హిందూ జైస్వాల్ : నెలకు 20,000/- ఆదాయం భార్య చనిపోయిన 55 సం.ల వరుడికి వివాహ అలస్యం లేదా వితంతువు 35-45 సం.ల వధువు కావలెను. బాధ్యతలు లేవు. డైరెక్ట్ : **ఫోన్ :** 9885514509 / 9885514612
AJH-133

★ కుల పట్టింపు లేదు, 48/5.6/డిగ్రీ, హార్డ్‌వేర్ షాప్ & సివిల్ కాంట్రాక్టర్ గల వరునికి 45-60 సం.ల వధువు కావలెను. నో బ్రోకర్స్, సంప్ర: 7702494836
AJK-449428


★ వెలమ : CA/ చార్టర్డ్ అకౌంటెంట్ / 80,000/-P.m, 5'-11" ఎత్తు, 28 సం.ల V.Fair వరునికి వధువు కావలెను సెల్ : 9908222406
AJJ : 416632

★ SC హిందు మాదిగ : M.Tech/ C.Govt Asst. ఇంజనీర్ / BHEL / 72,000/-P.m, 5'-9" ఎత్తు, 28సం.ల V.Fair వరునికి వధువు కావలెను సెల్ : 8008939651
AJJ : 416632

★ హిందు మాల : M.Tech/ Govt Asst. ఇంజనీర్ జన్‌కో / 60,000/-P.m, 5'-11" ఎత్తు, 29సం.ల అందమైన వరునికి వధువు కావలెను సెల్ : 8008939651
AJJ : 416632

★ ముదిరాజ్ : MBA/C. Govt Asst., మేనేజర్ బ్యాంక్ ఆఫ్ బరోడా / 60,000/-P.m, 5'-10" ఎత్తు, 28 సం.ల అందమైన వరునికి వధువు కావలెను సెల్ : 9618008271.
AJJ : 416632

★ మాల క్రిస్టియన్ లేట్ మ్యారేజ్. 44 సం॥ B.Sc, 5.3 ఎరుపు పాస్టర్ పార్మింగ్ ప్రైవేట్ సర్వేయర్ 20 ల స్థిరాస్తి తగిన ప్రార్థనా వధువు కావలెను. డై. సం॥ 99486 04039.
AJY_417193



వరుడు కావలెను



★ **కుల పట్టింపులేదు** (2వ పెళ్లి) / 45 / 5'4" / ఇంటర్ / ఓన్ టిఫిన్ సెంటర్ / 30,000/-P.M. / స్వంత ఇల్లు గల అందమైన వధువుకు వరుడు కావలెను. **ఫోన్:8790045436/8978894043**
AJH-133

★ **కమ్మ** / 43 / విడో / 5'4" / Industries Pramotion Officer / Govt. Job / వెల్ సెటిల్డ్ వధువుకు కులప్రసక్తి లేని వరుడు కావలెను. **ఫోన్:7893253989**
AJH-133

★ **నాయుడు / లేట్ మ్యారేజ్** / 29 / 5'2" / రియల్ ఎస్టేట్ వధువుకు కులప్రసక్తి లేని వరుడు కావలెను. **ఫోన్:7287896285**
AJH-133

★ **కమ్మ** / లేట్ మ్యారేజ్ / 29 / 5'4" / ఆటోమొబైల్స్ బిజినెస్ వధువుకు కులప్రసక్తి లేని వరుడు కావలెను. **ఫోన్:8790788977**
AJH-133

★ **కుల ప్రసక్తిలేదు** / 35 / విడో / ఫెయిర్ / 5'4" / వధువుకు వరుడు కావలెను. **ఫోన్:7893575126**
AJH-133

★ **పద్మశాలి** / విడో / 31 / 5'5" / టెక్స్‌టైల్స్ బిజినెస్ గల అందమైన వధువుకు కుల పట్టింపులేని వరుడు కావలెను. **ఫోన్:8106499144**
AJH-133

★ **కుల పట్టింపులేదు** / 41 / 5'4" / డిగ్రీ / Hyd లో బ్యూటీషియన్ / 60,000/- P.M. / వధువుకు వరుడు కావలెను. **ఫోన్:9912916046**
AJH-133

★ **రెండవపెళ్లి** / విడో / 46 / 5'4" / డిగ్రీ / Advocate (Hyd) / Own House (Rents) / వధువుకు FC/BC వరుడు కావలెను. **ఫోన్:9912038880**
AJH-133

★ **కుల పట్టింపులేదు** / 2వ పెళ్లి, విడో / 36 / 5'4" / M.Com / C.Govt. Job / వధువుకు వరుడు కావలెను. **ఫోన్:7993507466**
AJH-133

★ **రెండవపెళ్లి** / బెస్త, డైవర్సీ / 30 / 5'4" / 10th / నాన్న Govt. Emp. (Hyd) / Own House (Rents) / వధువుకు FC/BC వరుడు కావలెను. **ఫోన్:9394288881**
AJH-133

★ **కాపు** / విడో / 52 / 5'3" / M.A. B.Ed / Govt Teacher (VRS) own House / Rents వధువుకు FC/BC వరుడు కావలెను. **ఫోన్:9912753645**
AJH-133

★ **కమ్మ** / విడో / 48 / 5'4" / Govt. లెక్చరర్ / 80,000/- P.M. / 1 పాప (USA) వధువుకు వరుడు కావలెను. **ఫోన్:9603059815**
AJH-133

★ **యాదవ / డైవర్సీ / 41 / 5'4" / Govt. నర్స్ వధువుకు వరుడు కావలెను. ఫోన్: 7893895763**
AJH-133

★ **తెలగ / కాపు** / 62 / 5'3" / Fair / డిగ్రీ / Govt. పెన్షనర్ / Own House గల వెల్ సెటిల్డ్ వధువుకు FC/BC వరుడు కావలెను. **ఫోన్:8686310368**
AJH-133

★ **BC** / విడో / 49 / 5'4" / V. Fair / MBA / ప్రైవేట్ Job / Own House / సాంప్రదాయ వధువుకు వరుడు కావలెను. CNB. **ఫోన్:9705205253**
AJH-133

★ **యాదవ** / విడో / 52 / 5'4" / చామన ఛాయ / House Wife / రెండు ఎకరాల పొలం / వధువుకు FC/BC వరుడు కావలెను. **ఫోన్:9705349153**
AJH-133

★ **FC** / విడో / 58 / 5'3" / Fair / Inter / CNB / రెండవ పెళ్లి / ప్రైవేట్ Job / వధువుకు వరుడు కావలెను. **ఫోన్:9573380048**
AJH-133

★ **రెడ్డి** / 55 / విడో / 5'3" / Govt. Job (VRS) / 40,000/-P.M. / వెల్ సెటిల్డ్ గల వధువుకు వరుడు కావలెను. కుల ప్రసక్తి లేదు. **ఫోన్:9581085453**
AJH-133

★ **వైశ్య** / 36 / విడో / 5'4" / సొంత బిజినెస్ & సొంత ఇల్లు కలిగిన అందమైన వధువుకు వరుడు కావలెను. కుల ప్రసక్తి లేదు. **ఫోన్:9502993350**
AJH-133

★ **యాదవ** / 48 / విడో / M.Com / Govt. Job / Own ఫర్నీచర్ షాప్ / Rents కలిగిన వధువుకు FC/BC వరుడు కావలెను. **ఫోన్:9989394054**
AJH-133

★ **కుల ప్రసక్తి లేదు** / FC / విడో / 60 / బాగా చదువుకున్న వెల్ సెటిల్డ్ వధువుకు వరుడు కావలెను. **ఫోన్:8125469489**
AJH-133

★ **యాదవ** / 48 / విడో / 5'3" / సెంట్రల్ Govt. Job / 70,000/-P.M. / మంచి సాంప్రదాయమైన కుటుంబంలోని వధువుకు వరుడు కావలెను. **ఫోన్:8179751503**
AJH-133

★ **రెడ్డి** / 38 / 5'3" / విడో / మార్బుల్ గ్రానైట్ బిజినెస్ / సొంత ఇల్లు వధువుకు FC/BC వరుడు కావలెను. **ఫోన్:9642399013**
AJH-133

★ **రెడ్డి** / విడో / 54 / 5'4" / Fair / Govt. Job / 70 K P.M. / వెల్ సెటిల్డ్ / అందమైన వధువుకు వరుడు కావలెను. **ఫోన్:8499909096**
AJH-133

★ **Kapu**/49y/widow/5'5/PG/Railways Job VRS/ PM 30,000/ iron,Cement shop/Own house well settled గల వధువుకు, కులపట్టింపు లేని వరుడు కావలెను. ☎ : 9704442356
AJH -79

★**Padmasali**/49y/5'4/widow/MBA/Bank employ VRS/ PM 37,000/Own Business/ Own house వధువుకు FC/BC వరుడు కావలెను. ☎ : 8187873088
AJH -79

★ **Mudiraj** /48y//widow/5'4/BSC/Govt Nurse VRS/ PM 35,000/ Foot Wear Business/ గల వధువుకు FC/BC వరుడు OK. ☎ : 7659864753
AJH -79

★ కుల,ఆస్తి,ప్రసక్తి లేదు/48y/widow/ 5'4/PG/Govt VRS/PM 38,000/Own Business/ Own House /వధువుకు FC/BC వరుడు కావలెను. ☎ : 8179390318
AJH -79

★ **కాపు /విడో/**40y / 5'4" / డిగ్రీ / Govt. Job/ 40000 P/M./ ఆంధ్రలో ల్యాండ్స్, అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్, Hyd.లో సొంత ఇల్లు. వధువుకి వరుడు కావలెను. **ఫోన్ : 7093467996**
AJH-16430

★ **యాదవ** /40y / 5'4" / విడో / Govt. Teacher/ 50000 P/M./ వెల్ సెటిల్డ్ గల అందమైన వధువుకు వరుడు కావలెను. కుల ప్రసక్తి లేదు. డైరెక్ట్. **ఫోన్ : 9703546294**
AJH-16429

★ **కుల ఆస్తి పట్టింపు లేదు** /విడో /46y / Govt. Employee/ పొగాకు కంపెనీ గల అందమైన వధువుకు వరుడు కావలెను. **ఫోన్ : 7842204968**
AJH-16429

★ **కమ్మ** /31y / 5'5" / విడో / ఒంటరి / ఫెయిర్ / సొంత ఫర్నిచర్ బిజినెస్. ఏ బాదరబందీ లేని అందమైన వధువుకు కుల పట్టింపులు లేని వరుడు కావలెను. Hyd.లో సొంత ఇల్లు. **ఫోన్ : 8790527332**
AJH-16429

★ **రెడ్డి** /విడో /35y / 5'5" / B.Tech/C.Govt. రిజర్వ్ బ్యాంక్ అకౌంటెంట్ / 35,000/-P/M, 10 Cr. ప్రాపర్టీ, రెంట్స్ 30,000/- గల వధువుకి కుల, ధన ప్రసక్తి లేని వరుడు కావలెను. **ఫోన్ : 6309112458**
AJH-16429

★ **కుల పట్టింపు లేదు / క్షత్రియ** /36y / 5'5" / MBBS/ గైనకాలజిస్ట్ / విజయవాడలో బిజినెస్ & ఓన్ క్లినిక్ గల వధువుకు FC/BC వరుడు కావలెను. **ఫోన్ : 7658991795**
AJH-133

★ **కుల పట్టింపు లేదు / కమ్మ** /40y /విడో/ 5'4" / స్టేట్ బ్యాంక్ ఎంప్లాయి / రాజమండ్రిలో సొంత ఇల్లు / అగ్రికల్చర్ ల్యాండ్ వధువుకు FC/BC వరుడు కావలెను. **ఫోన్ : 9959936450**
AJH-133

★ **కాపు** / 28y /5'3" / MBA / లేట్ మ్యారేజ్ / ఫెయిర్ / సొంత కాంప్లెక్స్ / ఫ్యాషన్ డిజైనర్/ అందమైన వధువుకు కుల పట్టింపు లేని వరుడు కావలెను. **ఫోన్ : 7386494014**
AJH-133

★ **రెడ్డి** / విడో / 27y /B.Tech./ వధువుకి వరుడు కావలెను. ఆస్తి కుల ప్రసక్తి లేదు. మీ ఫోటో డిటెయిల్స్ whatsapp చేయండి. **ఫోన్ : 7330185586**
AJH-133

★ **రెడ్డి** / విడో / 29y /B.Tech./ వధువుకి వరుడు కావలెను. మీ ఫోటో డిటెయిల్స్ whatsapp లో send చేయండి. **ఫోన్ : 7207214624**
AJH-133

★ **రెడ్డి** / డైవర్సీ / 30y / 5'4" / Full fair / సొంత ఫైనాన్స్ & ట్రావెల్స్ బిజినెస్ గల అందమైన వధువుకు కుల పట్టింపు లేని వరుడు కావలెను. **ఫోన్: 9666442604**
AJH-411644

★ **కాపు** / లేట్ మ్యారేజ్ / 29y / 5'5" / Fair / సొంత ఎలక్ట్రానిక్ షోరూం గల వధువుకు కుల పట్టింపులు లేని వరుడు కావలెను. **ఫోన్: 7997913167**
AJH-411644

★ **రెడ్డి** / విడో / 35y / 5'5" / గుంటూరులో సొంత ఇల్లు, ఫ్యాన్సీ స్టోర్, బ్యూటీ పార్లర్ ఉన్న అందమైన వధువుకు వరుడు కావలెను. **ఫోన్: 9652331745**
AJH-411644

★ **రెడ్డి** / విడో / 34y / 5'5" / వరంగల్‌లో సొంత ఇల్లు, సొంత పొలాలు ఉండి చీరల వ్యాపారం చేసుకుంటూ ఉన్నటువంటి పెద్దగా ఆస్తిపాస్తులు లేని వధువుకు వరుడు కావలెను. **ఫోన్: 9652331745**
AJH-411644

★ **రాజులు** / విడో / 45y / 5'4" / Fair / MBA / పెట్రోల్ బంకు గల వధువుకి కుల ప్రసక్తి లేని వరుడు కావలెను (నో బ్రోకర్స్) **ఫోన్: 9515552539/ 7730915235**
AJH-16196

★ **రెడ్డి** / విడో / 47y / 5'3" / నెల్లూరులో పొలాలు/Hydలో సొంత బిజినెస్ / చూసుకునే వధువుకి వరుడు కావలెను (నో బ్రోకర్స్) **ఫోన్: 9581776711/ 9581151051**
AJH-16200

★ గౌడ : B.Tech/ C.Govt P.O/ బ్యాంక్ ఆఫ్ బరోడా / 50,000/-P.m, 5'-6" ఎత్తు, 25సం.ల అందమైన వధువుకు వరుడు కావలెను సెల్ : 9618007918
AJJ : 416632

★ రెండవ పెళ్లి : Widow / భీమవరం / High-Govt Teacher 60,000/-P.m / Own- ల్యాండ్ లీజ్ / పిల్లలు లేరు / Full - వెల్ సెటిల్డ్, అందమైన వధువుకు Fc/Bc వరుడు కావలెను కుల ఆస్థిప్రసక్తి లేదు. సెల్ : 9948070006
AJJ : 416632

★ **కమ్మ డైవర్సీ: 27, 5.8, M.Tech,** 1Cr PA, 150Cr ఆస్తి కలిగిన అందమైన వధువుకి IIT, IIM, ISB, MBA, B.Tech, M.Tech చదివి Well Settled, ఇండస్ట్రీస్, విద్యాసంస్థలు కలిగిన Well off సంపన్న కుటుంబానికి చెందిన కమ్మ వరుడు మాత్రమే కావలెను. దయచేసి డిగ్రీ వాళ్ళు, చిన్న వ్యాపారస్తులు ఫోన్ చెయ్యవద్దు. మాకు సరిపోయే వాళ్ళు అనుకొంటేనే Call చెయ్యగలరు. పూర్తిగా చదివి Call చెయ్యండి. Direct (No Brokers) - **91339 94567** lakshmilingam1970@gmail.com
AJB- 454499

స్నేహా మ్యారేజ్ బ్యూరో
(కమ్మవారికి మాత్రమే)



గత 20 సంవత్సరముల నుండి దేశ విదేశాలలో ఉన్న వేలాది కమ్మ జంటలను కలిపిన అత్యుత్తమ కమ్మ వివాహ వేదిక www.snehamarriage.com.
H.O: D.No.11-160, గడ్డం రత్తయ్యవీధి, Near Time హాస్పిటల్, అశోక్‌నగర్, VJA-7: 92465 12689, 92461 82689.
B.O: పద్మావతి ప్లాజా, 3rd floor, Shop No. 424, Kphb Main Road, కూకట్‌పల్లి, Hyd: 040-48540511, 9951032647, Rjy : 99121 04761, Vsp : 92985 55658, Khm : 98480 79629, 83745 39819 (whatsapp)

వరుడు కావలెను

కమ్మ 30, 5.6, MCH (న్యూరోసర్జన్), 6Cr ★ 30, 5.9, MD(GM), 30Cr ★ 26, 5.8 MD (కార్డియాలజీ), 4Cr ★ 25, 5.5, PG (అనస్తీషియా), 4Cr ★ 25, 5.6, MS(GS), 2Cr ★ 98480 79629

కమ్మ 25, 5.8, MD(GM), 25Cr ★ 26, 5.5, MS (OBG), (ఫెలోషిప్), 13L/A, 20Cr ★ 27, 5.6, MS(Gyn), 25Cr ★ 29, 5.3, MD (డెర్మటాలజీ), 40Cr ★ 30, 5.6, MD (రేడియాలజీ), 50Cr ★ 99894 76375

కమ్మ 23, 5.2, MS, $60K, 4Cr ★ 25, 5.10, MS, $70K, 4Cr ★ 25, 5.6, MS, $107K, 6Cr ★ 27, 5.8, MS, $90K, 8Cr ★ 28, 5.3, MS, $90K, 10Cr ★ 98485 79629

కమ్మ 26, 5.8, MS, $90K, 50Cr ★ 28, 5.6, MS, $120K, 50Cr ★ 27, 5.7, MS, $90K, 25Cr ★ 31, 5.6, MS, $110K, 6Cr ★ 31, 5.1, MS, $110K, 3Cr ★ 99510 32647

కమ్మ 23, 5.3, IIT (కాన్పూర్), 8L/A, 10Cr ★ 23, 5.2, IIIT, 25Cr ★ 24, 5.5, CA(CS), 10Cr ★ 25, 5.7, IIT, 17L/A, 6Cr ★ 27, 5.4, IIM, 15L/A, 6Cr ★ 33, 5.7, B.Arch, 15L/A, 20Cr ★ 98480 79629

కమ్మ : 24, 5.4, MBA, 19L/A, 8Cr ★ 26, 5.4, MBA, 21L/A, 8Cr ★ 27, 5.5, MBA, 24L/A, 2Cr ★ 31, 5.8, MBA, 27L/A, 50Cr ★ 32, 5.8, MBA, 36L/A, (ముంబాయి), 80Cr ★ 99894 76375

కమ్మ 26, 5.8, MBA, 10L/A, 15Cr ★ 25, 5.6, MBA, 6L/A, 10Cr ★ 26, 5.4, MBA, 4L/A, 6Cr ★ 26, 5.3, MBA, 10L/A, 4Cr ★ 29, 5.3, LLB, 22L/A, 10Cr ★ 98485 79629

కమ్మ 24, 5.11, M.Tech, 5L/A, 5Cr ★ 25, 5.7, M.Tech, 5L/A, 30Cr ★ 26, 5.8, M.Tech, 10L/A, 15Cr ★ 26, 5.6, M.Tech, 6L/A, 15Cr ★ 33, 5.5, M.Tech(IIT), 26L/A, 3Cr ★ 99510 32647

కమ్మ 22, 5.5, BE, 8L/A, 10Cr ★ 22, 5.7, BE, 6L/A, 8Cr ★ 24, 5.5, BE, 6L/A, 15Cr ★ 24, 5.4, BE, 6L/A, 5Cr ★ 25, 5.7, BE, 5L/A, 2Cr ★ 98480 79629

కమ్మ 21, 5.9, BE, 7Cr ★ 22, 5.3, BE, 5L/A, 10Cr ★ 22, 5.6, BE, 4L/A, 15Cr ★ 24, 5.5, BE, 6L/A, 15Cr ★ 26, 5.4, BE, 7L/A, 5Cr ★ 99894 76375

కమ్మ (డైవర్సీ) 25, 5.6, MS, $70K, 2Cr ★ 25, 5.5, M.Tech, 5L/A, 1Cr ★ 26, 5.4, MS, $60K, 1Cr ★ 28, 5.4, MD(Int Med), 1Cr ★ 28, 5.4, BE, 6L/A, 2Cr ★ 98485 79629

కమ్మ(డైవర్సీ): 28, 5.7, MBA, 7L/A, 20Cr ★ 29, 5.6, MS, 15L/A, 20Cr ★ 29, 5.3, MD(GM), 40Cr ★ 29, 5.0, MS, 7L/A, 15Cr ★ 30, 5.6, M.Tech, 5L/A, 10Cr ★ 99510 32647

వధువు కావలెను

కమ్మ 25, 5.8, MD (పీడియాట్రిక్ అంకాలజీ), 30Cr ★ 28, 5.11, MD(EM), 10L/A, 25Cr ★ 28, 5.8, MS(GS), 10Cr ★ 30, 5.10, MS (ఆర్థో), 10L/A, 7Cr ★ 30, 5.9, MD(రేడియాలజీ), 1Cr ★ 98480 79629

కమ్మ 30, 5.9, DM (నెఫ్రాలజీ), 2Cr ★ 30, 5.10, MCH (సర్జికల్ అంకాలజీ), 10Cr ★ 30, 5.10, DM (న్యూరాలజీ), 100Cr ★ 31, 5.11, DM (గ్యాస్ట్రో), 50Cr ★ 29, 5.7, MCH (యూరాలజీ),15Cr ★ 99894 76375

కమ్మ 26, 6, MS(GS), 10Cr ★ 29, 5.11, MD(GM), 5Cr ★ 30, 5.11, MD(GM), 11L/A, 5Cr ★ 30, 5.8, MD(EM), 15L/A, 3Cr ★ 31, 5.9, MS(GS), 20Cr ★ 98485 79629

కమ్మ 25, 6, MS, $120K, 50Cr ★ 26, 6, MS, $90K, 15Cr ★ 27, 5.10, MS, $110K, 50Cr ★ 28, 5.8, $125K, 30Cr ★ 32, 5.11, MS, $120K, 10Cr ★ 99510 32647

కమ్మ 26, 5.10, M.Arch, 1.5Cr/A, 50Cr ★ 30, 6, IIT(IIM), 75L/A, 10Cr ★ 29, 5.11, CA, 12L/A, 10Cr ★ 30, 5.11, CA, 16L/A, 4Cr ★ 28, 5.11, IIT (రూర్కీ), Ph.D, 1Cr ★ 98480 79629

కమ్మ : 24, 5.10, MS, 20L/A, 50Cr ★ 26, 5.8, MS, 24L/A, 25Cr ★ 27, 6.1, ACM, 25L/A, 50Cr ★ 28, 5.5, MS, 20L/A, 40Cr ★ 31, 5.8, MS, 25L/A, 40Cr ★ 99894 76375

కమ్మ 30, 5.11, M.Tech (ISB), 1Cr/A, 15Cr ★ 29, 5.7, M.Tech, 8L/A, 8Cr ★ 26, 5.11, M.Tech, 10L/A, 2Cr ★ 26, 5.11, M.Tech, 5L/A, 4Cr ★ 25, 6, M.Tech, 12L/A, 25Cr ★ 98485 79629

కమ్మ 26, 6.1, MBA, 6L/A, 10Cr ★ 28, 6.2, MBA, 8L/A, 3Cr ★ 29, 5.9, MBA, 24L/A, 25Cr ★ 29, 5.9, MBA, 12L/A, 15Cr ★ 31, 6, MBA, 13L/A, 8Cr ★ 99510 32647

కమ్మ 23, 6, BE, 24L/A, 8Cr ★ 25, 5.11, BE, 24L/A, 15Cr ★ 25, 5.9, BE, 16L/A, 10Cr ★ 28, 6, BE, 6L/A, 10Cr ★ 28, 6, BE, 25L/A, 8Cr ★ 98480 79629

కమ్మ 27, 5.9, BE, 6L/A, 4Cr ★ 28, 5.11, BE, 9L/A, 2Cr ★ 30, 6, BE, 20L/A, 15Cr ★ 30, 6, BE, 13L/A, 5Cr ★ 31, 6, BE, 18L/A, 1Cr ★ 99894 76375

కమ్మ(డైవర్సీ): 34, 5.7, MD (పీడియాట్రిక్స్), 12L/A, 40Cr ★ 30, 5.8, MBA, 25L/A, 100Cr ★ 30, 5.8, MBA, 24L/A, 40Cr ★ 29, 5.11, MBA, 20L/A, 50Cr ★ 35, 6, BE, 23L/A, 1Cr ★ 98485 79629

★ **CNB, OC, విడో, 44/5.4/B.Com** 2 కోట్లు, వధువునకు జాబు, బిజినెస్ వరుడు కావలెను. సెల్: **98851 44375, 85559 80066**
AJB-454621

★ కుల పట్టింపులేదు, కమ్మ, 26Y, 5'.4" Fair, 20CR ప్రాపర్టీ, Well Seatled గల అందమైన వధువుకి వరుడు కావలెను. Ph/Whatsapp: 8341821035
AJA-455405

★ **హిందూ మాల:** 23Y, B.Tech, SWE, Infosys (Hyd) జాబ్ జీతం : 60వేలు గల వధువుకి సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ /డాక్టర్ జాబ్ / ఇతర స్టేట్స్‌లో జాబ్ చేస్తున్న హిందూ లేక క్రిస్టియన్ వరుడు కావలెను. డైరెక్ట్ : 9121191105.
AJG-457052

★ **చౌదరి,** 24, B.Tech, ఫుల్‌ఫెయిర్, 5.4, కుల ఆస్థి ప్రసక్తి లేదు. హైదరాబాద్‌లో బిజినెస్, ఒక అపార్ట్‌మెంట్, ఒక కుమార్తె, గల వధువుకు వరుడు కావలెను. Whatsapp 7997644637.
AJG-1833

★ **చౌదరి విడో,** 5.3, 34, డిగ్రీ, ఫుల్‌ఫెయిర్, కుల ప్రసక్తి లేదు. సొంత బిజినెస్ గల అందమైన వధువుకు 1,2 వరుడు కావలెను. Whatsapp 8297056836
AJG-1834

★ **చౌదరి విడో, 27 సం॥,** MBA, ఫుల్‌ఫెయిర్, కుల ఆస్థి ప్రసక్తి లేదు. భర్తను కోల్పోయిన అందమైన వధువుకు 1,2 వరుడు కావలెను. Whatsapp 7337274224.
AJG-1835

★ **చౌదరి విడో, 29 సం॥,** B.Tech, ఫుల్‌ఫెయిర్, 5.5, కుల ఆస్థి ప్రసక్తి లేదు. 3సం॥ పాప గల అందమైన వధువుకు 1, 2 వరుడు కావలెను. Whatsapp 8341705336
AJG-1836

★ వాల్మీకి బోయ : M.Sc / C.Govt అకౌంటెంట్ / పోస్టల్ డిపార్ట్‌మెంట్ / 35,000/-P.m, 5'-4" ఎత్తు, 24 సం.ల అందమైన వధువుకు వరుడు కావలెను సెల్ : 9618007823.
AJJ : 416632

అన్నపూర్ణ మ్యారేజెస్

● అన్ని కులముల వారికి పెళ్ళి సంబంధములు కుదర్చబడును ●

www.annapurnamarriages.com
గుంటూరు హెడ్ ఆఫీస్ - 9397979718,
విజయవాడ బ్రాంచ్ ఆఫీస్ - 83673 44466, ఒంగోలు బ్రాంచ్ ఆఫీస్ - 93937 63666,
తెనాలి బ్రాంచ్ ఆఫీస్ - 99851 44113, నెల్లూరు బ్రాంచ్ ఆఫీస్-93979 79750

పెళ్ళి కావలసిన వరుడు, వధువు మీ పూర్తి వివరములను FREEగా ఇచ్చి IDగా రిజిష్టర్ చేసుకోగలరు.

వరుడు కావలెను

★ కాపు- (29338); A-32; 5'5"; Ph.D Cancer Biology Studying at USA; ఆదాయం- 15.54 La/pa; ఆస్థి- పొలం + Gold; ప్రాపర్టీ ఉన్న అందమైన సాంప్రదాయమైన వధువుకు B.Tech/MS(Eng)/ Ph.D చదివి USA లో జాబ్ చేసే వెల్‌సెటిల్డ్ వరుడు కావలెను. 9397979750

★ హిందు మాదిగ- (26449); A-36; 5'3"; MD/MS (Medical); Doctor at USA; ఆదాయం- 55 La/Pa, ఉన్న వధువుకి కుల పట్టింపు లేని USA లో Doctor వరుడు కావలెను. 9397979718

★ ఆర్యవైశ్య- (32763); A-24; 5'2"; M.Com ; ఆస్థి- 40 Lakhs ప్రాపర్టీ కలిగిన సాంప్రదాయమైన అందమైన వధువుకు PG చేసి వెల్‌సెటిల్డ్ Job/ Business చేసే వరుడు కావలెను. 8886953666

★ రెడ్డి- (32636); A-23; 5'4"; B.Tech; చక్కటి చదువు కలిగిన సాంప్రదాయమైన అందమైన వధువుకు B.Tech చదివి SWE/Govt. Job చేసే వెల్‌సెటిల్డ్ వరుడు కావలెను. 8367033366

★ రెడ్డి-(31201); A-26; 5'4"; MS (Eng); SWE at USA; ఆదాయం- 52La/pa; ఆస్థి- 1Crore; ప్రాపర్టీ కలిగిన సాంప్రదాయమైన అందమైన వధువుకు MS (Eng) చేసి USA లో జాబ్ చేసే వెల్‌సెటిల్డ్ వరుడు కావలెను. 8367055566

★ కాపు- (29542); A-28; 5'5"; MBA; చక్కటి చదువు కలిగిన సాంప్రదాయమైన అందమైన వధువుకు PG చదివిన కులపట్టింపు లేని వెల్‌సెటిల్డ్ వరుడు కావలెను. 8367244499

★ కమ్మ- డైవర్సి-(29015); A-29; 5'6"; M.Pharm; Pvt.Job; ఆదాయం- 3.6La/pa; వున్న సాంప్రదాయమైన అందమైన వధువుకు M.Pharm చదివి Pvt.Job/Business చేసే వరుడు కావలెను. 8886953666

★ సగర-డైవర్సి-(26108); A-29; 5'6"; B.Ed; Pvt.Job; ఆదాయం- 2La/pa; వున్న సాంప్రదాయమైన అందమైన వధువుకు B.Tech చదివి SWE చేసే కులపట్టింపు లేని వరుడు కావలెను. 9985144113

★ క్రిస్టియన్ మాల-(32071); A-24; 5'1"; M.Pharm (Commencing); ఆస్థి- 10 Lakhs ప్రాపర్టీ కలిగిన అందమైన వధువుకు M.Pharm చదివి Govt. Job/SWE జాబ్ చేసే వరుడు కావలెను. 9397979718

వధువు కావలెను

★ కమ్మ-(32793); A-31; 5'5"; MS (Eng); SWE at Bangalore; ఆదాయం- 12 La/Pa, వున్న వెల్‌సెటిల్డ్ వరుడుకు B.Tech చదివి SWE జాబ్ చేసే సాంప్రదాయమైన అందమైన వధువు కావలెను. 9397979720

★ కాపు-(32525); A-30; 5'11"; M.Sc; Pvt.Job; ఆదాయం- 5.76 La/Pa, ఆస్థి- 1crore ప్రాపర్టీ కలిగిన వెల్‌సెటిల్డ్ వరుడుకు డిగ్రీ చదివి Pvt.Job చేసే సాంప్రదాయమైన అందమైన వధువు కావలెను. 8367033366

★ ఆర్యవైశ్య-(25349); A-28; 5'5"; B.Tech; SWE; ఆదాయం- 15 La/Pa, వున్న వెల్‌సెటిల్డ్ వరుడుకు B.Tech చదివి SWE జాబ్ చేసే సాంప్రదాయమైన అందమైన వధువు కావలెను. 8367033366

★ రెడ్డి-(30256); A-31; 5'10"; MBBS; DNB (Ortho); Doctor; ఆదాయం- 4 La/Pa, వున్న వెల్‌సెటిల్డ్ Doctor వరుడుకు MBBS చదివిన సాంప్రదాయమైన అందమైన Doctor వధువు కావలెను. 8367355577

★ రెడ్డి-(05576); A-33; 5'8"; MS(Eng); SWE at UK; ఆదాయం- 60 La/Pa, ఆస్థి-1 House ప్రాపర్టీ కలిగి UKలో Permanent Resident కలిగిన వరుడుకు B.Tech చదివి SWE జాబ్ చేసే సాంప్రదాయమైన అందమైన వధువు కావలెను. 8367355577

★ బ్రహ్మక్షత్రియ-(32344); A-28; 6'; B.Com; Pvt.Job; ఆదాయం- 2.4 La/Pa, వున్న వెల్‌సెటిల్డ్ వరుడుకు B.Com చదివిన సాంప్రదాయమైన అందమైన వధువు కావలెను. 8367244499

★ పద్మశాలి-(29339); A-27; 5'7"; Intermediate; Business; ఆదాయం- 24 La/Pa, ఆస్థి- 3 Sites, 1 House & 3 acres land ప్రాపర్టీ కలిగిన వరుడుకు డిగ్రీ చదివిన సాంప్రదాయమైన అందమైన వధువు కావలెను. 8367033366

★ క్షత్రియులు-(32578); A-34; 5'8"; B.Com; Business; ఆదాయం- 2.4 La/Pa, ఆస్థి- 12 acres land ప్రాపర్టీ కలిగిన వరుడుకు 10th చదివిన సాంప్రదాయమైన అందమైన వధువు కావలెను. 8367022266

★ ముస్లిం-(28009); A-27; 5'4"; B.Tech; SWE; ఆదాయం- 6 La/Pa, ఆస్థి- 2 stairs building ప్రాపర్టీ కలిగిన వరుడుకు డిగ్రీ చదివి Pvt. Job చేసే సాంప్రదాయమైన అందమైన వధువు కావలెను. 9397979720

★ డా॥ వధువుకు (MPT Neuro) కంసాలి Age: 27 years, ఎత్తు: 5'.5" Fair Colour కు తగిన MBBS, PG వరుడు కావలెను. Cont: 7337451580, 9392630040.
AJW-460503

★ గౌడ 27 / 5'4" / M.Tech 25 Lakhs+32Y. 5."4" B.D.S, 25Lakhs+ 28Y. 5."6" M.Sc 45 Lakhs + 28Y 5."5" M.C.A. 50PM, 40 Lakhs, Cell:98486 77948, 8464916399
AJM-428416

★ "విశ్వ బ్రాహ్మణ" తేది : 23-03-1985, B.Tech., సం.ప్ర. సెల్ : 9885379765, 8074874597.
AJR-452967

★ యాదవ వివాహ పరిచయ వేదిక సాఫ్ట్‌వేర్ ఇంజనీర్స్, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగస్తులు, విదేశ యాదవ వధూవరుల సంబంధముల కొరకు సంప్ర॥ సెల్: **94943 98845, 92471 14891**
AJB-447597

★గజలక్ష్మీ మ్యారేజ్ బ్యూరో 1st, 2nd లేటు అన్ని కులాల వారికి వయస్సుతో నిమిత్తం లేకుండా, వ్యక్తిగత శ్రద్ధతో సర్వీస్ చేసి 1 నెలలోనే సంబంధం కుదుర్చబడును సెల్ : 8639575579(వాట్సప్), 9059900033.
AJJ : 416632

★ **సూజిత్ మ్యారేజ్ బ్యూరో** / అన్ని కులాల వారికి వయసుతో నిమిత్తం లేకుండా వ్యక్తిగత శ్రద్ధతో సర్వీస్ చేస్తూ 1 నెలలో సంబంధం కుదుర్చబడును. స్త్రీ. ఫ్రీ. పు. సర్వీస్ చార్జ్ ఓన్లీ .**ఫోన్:7893688483**
AJH-5342

కళ్యాణ వేదిక

★ **గంగపుత్రుల పెళ్లిసంబంధాలకై** శ్రీ గంగాభవాని గంగపుత్రుల వివాహ పరిచయాలు (అగ్నికుల క్షత్రియ, బెస్త, గూండ్ల, జాలరి, వాడబలిజ & ఇతరత్ర అంబర్ పేట్, హైదరాబాద్. **ఫోన్:9000541008**
AJH-133

★ **Whats app your Photo & Biodata** to 9347262769. We will send the suitable matches www.pellisandadi.com. ESTD.1991
AJH-133

★ **కాపు మ్యారేజ్ బ్యూరోలో** అన్ని కులాల, మతాల 1వ, 2వ, దేశ, విదేశ, విడో, డైవర్సీ, లేటు సంబంధాలు వెంటనే కుదుర్చబడును. ఫీజు : 1000/-, **ఫోన్: 7660971900** email : devirazia@gmail.com
AJH-133

★ అనూష మ్యారేజ్ బ్యూరోలో మీకు తగిన సంబంధములు కుదుర్చబడును. సంప్ర॥ ఫాస్టర్ స్యామేల్, **ఫోన్: 9441311090.**
AJH-133

గమనిక

ఆంధ్రజ్యోతి తలంబ్రాలు ఒక వివాహ వేదిక మాత్రమే. ప్రకటనదారులకు సంబంధించి ఎట్టి హామీలకు పత్రిక సాక్ష్యం కాదు. ఈ వేదికలో వచ్చే ప్రకటనల సాధ్యాసాధ్యాలు, వధూవరుల వివరాలను పెండ్లి పెద్దలు స్వయంగా వెళ్ళి పరిశీలించిన తరువాత నిర్ణయాలు తీసుకోవాలి. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/ డిపాజిట్ చేయవద్దు. కావున పాఠకులు ఈ విషయాన్ని గమనించి మీకు తగిన సంబంధాన్ని నిర్ణయించుకోండి.

ఆంధ్రజ్యోతి తలంబ్రాలు ప్రకటనల కొరకు

మీ దగ్గరలోని ఆంధ్రజ్యోతి ప్రాంతీయ కార్యాలయాలలో సంప్రదించండి

మహబూబ్‌నగర్	: 9985411365	రంగారెడ్డి	: 9985410909	ఒంగోలు	: 9985411483
నిజామాబాద్	: 9985411453	మెదక్	: 9985410904	గుంటూరు	: 9985411217
కరీంనగర్	: 9985411273	కర్నూలు	: 9985411363	విజయవాడ	: 9985411614
ఆదిలాబాద్	: 9985411293	అనంతపురం	: 9985411165	తణుకు	: 9985411543
వరంగల్	: 9985411172	కడప	: 9985411183	కాకినాడ	: 9985411204
ఖమ్మం	: 9985401672	తిరుపతి	: 9985411423	విశాఖపట్నం	: 9985411641
నల్గొండ	: 9985410384	నెల్లూరు	: 9985411013	విజయనగరం	: 9985411522

ప్రతి 4 లైన్ల ప్రకటనకు రూ.800/- (కంబైన్డ్)
ప్రతి అదనపు లైన్‌కు రూ.130/- (GST అదనం)

ఆంధ్రజ్యోతి బిల్డింగ్స్, ప్లాట్ నం.76, రోడ్ నం.70, అశ్విని లే అవుట్, హుడా హైట్స్, జూబ్లిహిల్స్, హైదరాబాద్ - 33. ఫోన్ : 040-23558233/44/55/66. సెల్ : 9985921380.

ఫ్రాన్స్ సంస్థతో స్పైస్‌జెట్ భారీ డీల్

సాఫ్రాన్‌తో రూ.81వేల కోట్ల ఒప్పందం

న్యూఢిల్లీ: ఫ్రాన్స్‌కు చెందిన సాఫ్రాన్ గ్రూప్‌తో చౌక విమానయాన సేవల సంస్థ స్పైస్‌జెట్ మెగా ఒప్పందం కుదుర్చుకుంది. 1,250 కోట్ల డాలర్ల (రూ.81 వేల కోట్ల పైమాటే) సిఎఫ్ఎం ఎయిర్‌క్రాఫ్ట్ ఇంజిన్ల కొనుగోలుకు ఆర్డరిచ్చింది. దేశీయ విమాన రంగంలో ఇప్పటివరకు కుదిరిన అతిపెద్ద ఒప్పందాల్లో ఇదొకటి. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఎమ్మాన్యుయెల్ మాక్రాన్ భారత్ పర్యటనలో భాగంగా శనివారం జరిగిన ఇండో-ఫ్రెంచ్ ఆర్థిక భాగస్వామ్య సదస్సులో ఈ ఒప్పందం జరిగింది. సఫ్రాన్, జనరల్ ఎలక్ట్రిక్‌ల భాగస్వామ్యంలో ఏర్పాటైన సిఎఫ్ఎం ఇంటర్నేషనల్ సంస్థ సిఎఫ్ఎం బ్రాండ్‌నేమ్‌తో విమాన ఇంజిన్లను తయారు చేస్తోంది. అందులో లీప్-1బి మోడల్ ఇంజిన్ల కొనుగోలు కోసం ఇరు సంస్థల మధ్య డీల్ కుదిరింది.

రుణం రూ.50 కోట్లు దాటితే
పాస్‌పోర్ట్ వివరాలు తప్పనిసరి

ఆర్థిక సేవల కార్యదర్శి రాజీవ్ కుమార్



న్యూఢిల్లీ: యాభై కోట్ల రూపాయలు, అంతకుపైగా రుణం తీసుకునేవారు తమ పాస్‌పోర్టు వివరాలను సమర్పించడం తప్పనిసరని ఆర్థిక సేవల కార్యదర్శి రాజీవ్ కుమార్ స్పష్టం చేశారు. విజయ్ మాల్యా, నీరవ్ మోదీ, మెహుల్ చోక్సీలు బ్యాంకులకు వేల కోట్లు ఎగవేసి విదేశాల్లో తలదాచుకుంటున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఇకపై భారీ మొత్తాల్లో రుణం తీసుకొని మోసగించినవారు దేశం విడిచి పారిపోకుండా నివారించేందుకు ప్రభుత్వం ఈ నిబంధన విధించిందని రాజీవ్ కుమార్ ట్వీట్ చేశారు. ఇక నుంచి బ్యాంకులు రూ.50 కోట్లకు పైగా రుణం తీసుకుంటున్నవారి పాస్‌పోర్ట్ వివరాలు సేకరించనుందన్నారు. ఇప్పటికే రుణం తీసుకున్న వారి నుంచి 45 రోజుల్లో పాస్‌పోర్ట్ వివరాలు సేకరించాలని బ్యాంకులను ప్రభుత్వం ఆదేశించింది.

వజ్రాల వ్యాపారి నీరవ్ మోదీ, ఆయన మేనమామ, గీతాంజలి జెమ్స్ ఓనర్ మెహుల్ చోక్సీలు పిఎన్‌బికి రూ.13 వేల కోట్లకు కుచ్చుటోపీ పెట్టారు. ఈ తరహా స్కామ్‌లను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు కేంద్రం ప్రత్యేక బిల్లును రూపొందించింది. ఈ బిల్లుకు గతవారం కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ఎగ్గొట్టేవారి నేరగాళ్ల ఆస్తులను జప్తు చేసి, విక్రయించడం ద్వారా వారి నుంచి బకాయిలు రికవరీ చేయడమే ఈ ప్రతిపాదిత చట్టం ముఖ్యోద్దేశం.

ఇ-వే బిల్లులు
ఏప్రిల్ 1 విడుదల

ఆమోదం తెలిపిన జిఎస్‌టి మండలి

న్యూఢిల్లీ : రాష్ట్రాల మధ్య సరుకుల రవాణాకు సంబంధించి జిఎస్‌టి మండలి శనివారం కీలక నిర్ణయం తీసుకుంది. ఏప్రిల్ 1 నుంచి కీలకమైన ఎలక్ట్రానిక్ రహదారి (ఇ-వే) బిల్లు విధానం అమలు చేయాలని కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ అధ్యక్షతన సమావేశమైన జిఎస్‌టి మండలి సమావేశం నిర్ణయించింది. ఈ నిర్ణయంతో రూ.50,000 అంతకంటే ఎక్కువ విలువైన సరుకులు తీసుకెళ్లే ప్రతి వాహన డ్రైవర్ ఇక తప్పనిసరిగా ఇ-వే బిల్లు కలిగి ఉండాలి. దీంతో సరుకు రవాణా వాహనాలు చెక్‌పోస్టుల దగ్గర తనిఖీల కోసం గంటల కొద్దీ వేచి చూడాల్సిన దురవస్థ తప్పుతుంది. మధ్యలో ఎక్కడైనా జిఎస్‌టి ఇన్‌స్పెక్టర్ అడిగితే ఇ-వే బిల్లు చూపిస్తే సరిపోతుంది. ఫలితంగా చెక్‌పోస్టుల దగ్గర జరిగే అవినీతికీ చెక్‌పడుతుందని భావిస్తున్నారు. దీని వలన పన్నుల ఎగవేతకూ చెక్‌పడి ప్రభుత్వ పన్నుల వసూళ్లు పెరుగుతాయని అంచనా. గత అనుభవాన్ని దృష్టిలో ఉంచుకుని ముందుగా రాష్ట్రాల మధ్య జరిగే సరుకుల రవాణాకే ముందుగా ఇ-వే బిల్లు విధానం వర్తిస్తుంది.

ఎగుమతిదారుల కోసం 'ఇ-వాలెట్'

ఎగుమతిదారులకు చెల్లించాల్సిన రీఫండ్‌ల కోసం ఇ-వాలెట్ పథకం అమలు చేయాలని జిఎస్‌టి మండలి నిర్ణయించింది. ఈ సంవత్సరం అక్టోబరు 1 నుంచి ఈ పథకం అమలులోకి వస్తుంది. అప్పటి వరకు ఎగుమతిదారులు సరుకుల ఎగుమతి విలువలో 0.1 శాతం పన్నుగా చెల్లించి రీఫండ్‌గా క్లెయిమ్ చేసుకోవచ్చు.

గ్రూపులుగా రాష్ట్రాలు

ఏప్రిల్ 15 నుంచి మాత్రం ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రం మధ్య జరిగే సరుకుల రవాణాకూ ఇ-వే బిల్లు విధానాన్ని అమలు చేస్తారు. ఇది కూడా ఒకేసారి కాకుండా దశలవారీగా అమలు చేస్తారు. ఇందుకోసం దేశంలోని రాష్ట్రాలను నాలుగు గ్రూపులుగా విభజించారు. తొలి విడత ఏయే రాష్ట్రాల్లో ఇ-వే బిల్లు అమలు చేయాలనే విషయాన్ని ఏప్రిల్ 7న జరిగే జిఎస్‌టి సమావేశంలో నిర్ణయిస్తారు. అయితే జూన్1 కల్లా అన్ని రాష్ట్రాల అంతర్ రవాణాకు ఇ-వే బిల్లు విధానాన్ని వర్తింపజేస్తారు. నిజానికి ఈ సంవత్సరం ఫిబ్రవరి 1 నుంచే దేశ వ్యాప్తంగా ఇ-వే బిల్లు విధానం అమలులోకి రావలసి ఉంది. అయితే దీన్ని అమలు చేసే జిఎస్‌టిఎన్ నెట్‌వర్క్ సాంకేతిక సమస్యలతో కుప్పకూలడంతో వాయిదా పడింది.



న్యూఢిల్లీలో శనివారం జరిగిన జిఎస్‌టి మండలి సమావేశంలో పాల్గొన్న కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ

కుదరని ఏకాభిప్రాయం

వ్యాపార, పారిశ్రామికవర్గాలు ఎంతో ఆశగా ఎదురుచూస్తున్న రిటర్న్‌ల సరళీకరణపై జిఎస్‌టి మండలిలో ఏకాభిప్రాయం కుదరలేదు. దీంతో జూన్ వరకు ప్రస్తుత జిఎస్‌టిఆర్-1, జిఎస్‌టిఆర్-3బి రిటర్న్‌ల వ్యవస్థను కొనసాగించాలని నిర్ణయించారు. దీంతో దీనిపై చర్చించేందుకు రాష్ట్రాల ఆర్థిక మంత్రులతో ఒక గ్రూప్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. 'రిటర్న్‌ల సరళీకరణపైనా వివరంగా చర్చించాం. ప్రతి నెలా అత్యంత సులభమైన పద్ధతిలో పన్నుల ఎగవేతను నిరోధించేలా ఒక రిటర్న్‌కు మించకుండా ఉండేలా విధానాన్ని సరళీకృతం చేయాలని మండలి భావిస్తోంది. అయితే దీనిపై ఇవాల్టి సమావేశంలో ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. ప్రస్తుత విధానాన్నే మరో మూడు నెలలు పొడిగించాలని నిర్ణయించాం' అని అరుణ్ జైట్లీ చెప్పారు.

శ్రీ సిటీకి ప్రతిష్ఠాత్మక ఆసియా బ్రాండ్స్ అవార్డు

వరదయ్యపాళెం: చిత్తూరు జిల్లాలోని శ్రీసిటీకి మరో అరుదైన గౌరవం దక్కింది. అత్యంత ప్రతిష్ఠాత్మక ఆసియా బ్రాండ్ అవార్డుతోపాటు భారత్‌లో యాభైలోపు అత్యుత్తమ సిఎఫ్ఒ అవార్డులను శ్రీసిటీ సొంతం చేసుకుంది. వైట్ ఫ్రీజ్ ఇంటర్నేషనల్, యుకె ఆసియన్ బిజినెస్ కౌన్సిల్ సంస్థ సంయుక్తంగా సింగపూర్‌లోని రిట్జ్ కార్లట్స్ ప్రాంతంలో శుక్రవారం జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఈ అవార్డులను శ్రీసిటీ ప్రతినిధి నాగరాజన్ అందుకున్నారు. ఈ అవార్డులను అందుకోవడం తమకు గర్వకారణమని శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ రవీంద్ర సన్నారెడ్డి తెలిపారు. వివిధ ఉత్తమ సంస్థలకు ఈ తరహా అవార్డులతో గుర్తింపు ఇవ్వడంతోపాటు వారి అభిప్రాయాలను, విజయ ప్రస్థానాలను చర్చించుకునేందుకు అవకాశం కల్పించిన వైట్‌ఫేజ్ ఇంటర్‌నేషనల్ నిర్వాహకులను రవీంద్ర సన్నారెడ్డి ప్రశంసించారు. అలాగే శ్రీసిటీ ఉన్నత ప్రమాణాలకు ఈ అవార్డు విలువైన గుర్తింపు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 250 కంపెనీల సిఇఒలతోపాటు ఆసియా పారిశ్రామిక వేత్తలు, ప్రచార రంగ ప్రముఖులు, వివిధ పరిశ్రమలకు చెందిన కార్పొరేట్ సారథులు పాల్గొన్నారని ఆయన తెలిపారు.



అవార్డును అందుకుంటున్న శ్రీసిటీ సిఎఫ్ఒ నాగరాజన్

ఎల్‌ఒయు లెక్కలు తీయండి..
2011 నుంచి వివరాలు ఇవ్వాలని ఆర్‌బిఐ ఆదేశం





న్యూఢిల్లీ: పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పిఎన్‌బి)లో వెలుగుచూసిన రూ.13 వేల కోట్ల కుంభకోణం దేశీయ బ్యాంకులన్నింటిపైనా ప్రభావం చూపుతోంది. పిఎన్‌బి నుంచి లెటర్ ఆఫ్ అండర్ టేకింగ్ (ఎల్‌ఒయు)లు పొందడం ద్వారా నీరవ్ మోదీ, ఆయన మేనమామ మెహుల్ చోక్సీలు ఈ వేల కోట్ల స్కామ్‌కు పాల్పడిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో 2011 నుంచి జారీ చేసిన లెటర్ ఆఫ్ అండర్‌టేకింగ్‌ల వివరాలను సమర్పించాలని ఆర్‌బిఐ వాణిజ్య బ్యాంకులను ఆదేశించినట్లు తెలుస్తోంది. అంతేకాదు, జారీ చేసిన ఎల్‌ఒయుల్లో గడువు తీరాల్సినవెన్ని?, రుణ పరిమితులను ముందుగానే ఆమోదించారా?, గ్యారంటీలు జారీ చేసేముందు తగినంత సొమ్ము వాటి కోసం పక్కకు పెట్టారా..?లాంటి ప్రశ్నలకూ వివరంగా సమాధానాలివ్వాలని కోరింది. పిఎన్‌బి స్కామ్ నేపథ్యంలో బ్యాంకులపై ఆర్‌బిఐ ఒత్తిడి పెంచింది. తనిఖీలను ముమ్మరం చేసింది. కార్యకలాపాల నిర్వహణ లోపాలను సరిదిద్దుకునేందుకు నిర్దిష్ట గడువు విధించింది. ఏదైనా ఒక బ్యాంకులో సమస్య తలెత్తితే బ్యాంకింగ్ వ్యవస్థనంతా జల్లెడ పడుతున్నారని ఓ సీనియర్ బ్యాంకర్ వాపోయారు. పిఎన్‌బి కుంభకోణం తర్వాత బ్యాంక్ ప్రోటోకాల్స్‌కు సంబంధించి చాలా మార్పులు జరిగినట్లు బ్యాంకింగ్ వర్గాలు తెలిపాయి. బ్యాంకింగ్ కార్యకలాపాల్లో డజనుకుపైగా చెక్ పాయింట్స్ విషయంలో గడువులోగా లోపాలను సరిదిద్దుకోవాలని ఆర్‌బిఐ బ్యాంకులను ఆదేశించింది. ముఖ్యంగా ఎల్‌ఒయులను జారీ చేసేందుకు అవసరమైన స్విఫ్ట్ ఇంటర్ బ్యాంకింగ్ మెసేజింగ్ సిస్టమ్‌ను బ్యాంకులు తమ కోర్ బ్యాంకింగ్ వ్యవస్థతో అనుసంధానం చేసేందుకు వచ్చేనెల 30వరకు గడువు ఇచ్చింది.

రూ.6 వేల కోట్ల ఎల్‌ఒయులకు ఈ నెలాఖరు వరకే గడువు

నీరవ్ మోదీ, చోక్సీలకు జారీ చేసిన ఎల్‌ఒయుల్లో దాదాపు రూ.6,000 కోట్ల విలువైన గ్యారెంటీల గడువు ఈనెల 31లోగా తీరనుంది. అప్పటిలోగా మోదీ, చోక్సీలకు చెందిన కంపెనీలు ఈ సొమ్మును చెల్లించాలి. లేదంటే, ఈ బకాయిలను తీర్చాల్సిన బాధ్యత పిఎన్‌బిదే. సిబిఐ వద్ద బ్యాంక్ దాఖలు చేసిన ఫిర్యాదు ప్రకారం.. మెహుల్ చోక్సీకి చెందిన గీతాంజలి గ్రూప్ కంపెనీలకు జారీ చేసిన 143 ఎల్‌ఒయుల్లో 124 గ్యారెంటీల గడువు ఈ నెలాఖరుతో ముగియనుంది. నీరవ్ మోదీకి జారీ చేసిన గ్యారెంటీ గడువు సైతం ప్రస్తుత ఆర్థిక సంవత్సరం చివరికల్లా పూర్తి కానుందని బ్యాంక్ తన ఫిర్యాదులో పేర్కొంది. పిఎన్‌బి నీరవ్, చోక్సీ కంపెనీల తరఫున భారతీయ బ్యాంకులకు చెందిన విదేశీ శాఖలకు ఎల్‌ఒయులు జారీ చేసింది. దాంతో ఆ ఫారిన్ బ్రాంచ్‌లు రుణ నిధులను నోస్ట్రో అకౌంట్‌లోకి బదిలీ చేశాయి.

వీరిద్దరూ కలిసి చేసిన మోసం వల్ల కలిగిన నష్టాన్ని పూడ్చుకునేందుకు నాలుగు త్రైమాసికాల (ఏడాది)పాటు ప్రొవిజనింగ్ జరుపుకునే వెసులుబాటు కల్పించాలని పిఎన్‌బి ఆర్‌బిఐని కోరింది. ఒకవేళ సెంట్రల్ బ్యాంక్ ఒప్పుకోకపోతే, మార్చి క్వార్టర్‌లోనే బ్యాంక్ రూ.6,000 కోట్ల నిధులు కేటాయించాల్సి వచ్చేటట్టుంది.

పిఎన్‌బి స్కామ్‌పై నెలలోగా నివేదిక ఇవ్వండి

పంజాబ్ నేషనల్ బ్యాంక్‌లో వెలుగుచూసిన కుంభకోణంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసిన పార్లమెంటరీ కమిటీ.. ఈ కేసులో సమగ్ర విచారణ జరిపి నెలలోగా నివేదికను సమర్పించాలని ఆర్థిక శాఖను కోరింది. అంతేకాదు, భవిష్యత్‌లో ఈ తరహా మోసాలు జరగకుండా తగిన నిబంధనలను ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ నాయకుడు ఎం వీరప్ప మొయిలీ అధ్యక్షత వహిస్తున్న ఆర్థిక వ్యవహారాల పర్యవేక్షక స్టాండింగ్ కమిటీ సూచించింది.

ప్రైవేటు వైపు పిఎస్‌బి సీనియర్ అధికారుల చూపు

పిఎన్‌బి కుంభకోణం నేపథ్యంలో ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో సీనియర్ ఉద్యోగాలపై మోజు మరింత తగ్గిందని జాబ్ మార్కెట్ వర్గాలంటున్నాయి. సీనియర్ హోదాలో పనిచేస్తున్న పిఎస్‌బి సిబ్బందిలో ప్రైవేట్ బ్యాంక్ లేదా విదేశీ బ్యాంక్‌ల్లో ఉద్యోగాల కోసం చూస్తున్న వారి సంఖ్య గణనీయంగా పెరిగిందని ఓ ప్రముఖ జాబ్ కన్సల్టింగ్ కంపెనీ ప్రతినిధి తెలిపారు. ప్రైవేట్ బ్యాంక్‌లో ఉద్యోగాల కోసం వారి నుంచి వచ్చే కాల్స్ ఈ మధ్యకాలంలో అధికమయ్యాయని ఆయన అన్నారు. పిఎస్‌బిలో ఉద్యోగమంటే భద్రత, ఆర్థిక ఉన్నతికి మారుపేరుగా ఉండేవి. కానీ, మొండిబకాయిల సమస్య తీవ్రతరం కావడంతో తమపై ఒత్తిడి పెరిగిందని వారంటున్నారు. బకాయిలను రికవరీ చేసే సామర్థ్యం ఉన్నా నియంత్రణపరమైన సవాళ్లు ప్రధాన అడ్డంకిగా మారాయని, ప్రతిభను గుర్తించే వాతావరణం లేదని వారు వాపోతున్నారు. చొరవ తీసుకొని పరిస్థితులకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకుందామంటే.. భవిష్యత్‌లో జరిగే దర్యాప్తుల్లో బలి పశువు అవుతామేమోనన్న భయం పట్టుకుంది వీరికి. దాంతో కొంత మంది ప్రైవేట్ జాబ్స్ వైపు మొగ్గుచూపుతున్నారట.

మరో 20 మార్గాల్లో
ట్రూజెట్ సర్వీసులు

వెల్లడించిన టర్బో మేఘా ఎయిర్‌వేస్

2020 నాటికి 20 విమానాలు

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): హైదరాబాద్ కేంద్రంగా విమాన సర్వీసులు అందిస్తున్న లోకాస్ట్ విమానయాన సంస్థ ట్రూజెట్ త్వరలో మరో 20 కొత్త మార్గాల్లో విమాన సర్వీసులు ప్రారంభించనుంది. ఇందుకు అవసరమైన అన్ని అనుమతులు లభించినట్టు ట్రూజెట్‌ను ప్రమోట్ చేసిన టర్బో మేఘా ఎయిర్‌వేస్ ప్రైవేట్ లిమిటెడ్ (ఎంఇఐఎల్ గ్రూప్ కంపెనీ) తెలిపింది. ఈ రూట్లలో అహ్మదాబాద్ నుంచి పోరుబందర్, జైసల్మీర్, నాసిక్, జల్గావ్‌తోపాటు గువహతి నుంచి కుచ్బిహర్, బురన్పూర్, తేజు, తేజ్‌పూర్‌వంటివి కూడా ఉన్నట్టు కంపెనీ పేర్కొంది. విమాన సర్వీసులు పెరుగుతున్న నేపథ్యంలో కొత్త విమానాల సంఖ్యను కంపెనీ పెంచుకుంటోంది. ప్రస్తుతం ఒక్కోటి 72 సీట్ల సామర్థ్యం ఉండే ఐదు ఎటిఆర్ విమానాల ద్వారా దేశంలోని 13 నగరాలకు రోజూ 32 విమాన సర్వీసులు నడుపుతోంది. తమ ఎటిఆర్ విమానాల సంఖ్య వచ్చే ఏడాది డిసెంబరు నాటికి 12కు, 2020 నాటికి 20కి పెరుగుతాయని హైదరాబాద్‌లో జరుగుతున్న 'వింగ్స్ ఇండియా-2018' విమాన ప్రదర్శన సందర్భంగా కంపెనీ మార్కెటింగ్ హెడ్ అంతారా 'ఆంధ్రజ్యోతి బిజినెస్'తో చెప్పారు. ప్రాంతీయ విమాన సేవలు అందించే లోకాస్ట్ ఎయిర్‌లైన్స్‌లో తమ కంపెనీ విమానాలు మాత్రమే 80 శాతం లోడ్ ఫ్యాక్టర్‌తో నడుస్తున్నట్టు తెలిపారు. ప్రాంతీయప్రయాణికులపైనే దృష్టి పెట్టడం, మెరుగైన సేవలు ఇందుకు కారణమన్నారు.



కొత్తగా చెన్నై-సేలం సర్వీస్

ట్రూజెట్ ప్రస్తుతం హైదరాబాద్, ఔరంగాబాద్, చెన్నై, గోవా, రాజమండ్రి, విజయవాడ, తిరుపతి, బెంగళూరు, ముంబై, నాందేడ్, కడప, మైసూర్, విద్యానగర్ నగరాలు, పట్టణాలకు కేంద్ర ప్రభుత్వ 'ఉడాన్' పథకం కింద విమాన సర్వీసులు అందిస్తోంది. ఈ నెల 25 నుంచి చెన్నై, సేలం మధ్య కొత్త విమాన సర్వీసు ప్రారంభించనుంది. రెండున్నరేళ్లకాలంలోనే ప్రాంతీయ విమానయాన కంపెనీ స్థాయి నుంచి జాతీయ విమాన కంపెనీగా ఎదిగినట్టు ట్రూజెట్ తెలిపింది. ఇప్పటికే పది లక్షల మంది ప్రయాణికులను తమ గమ్యస్థానాలకు చేర్చినట్టు పేర్కొంది. కాగా విమానాల్లో ఎక్కువ మంది ప్రయాణించేందుకు వీలుగా తమ విమాన టికెట్ల ధర రూ.599 నుంచే ప్రారంభం అవుతుందని టర్బో మేఘా ఎయిర్‌వేస్ కమర్షియల్ హెడ్ సెంథిల్ రాజా తెలిపారు. హైదరాబాద్-ఔరంగాబాద్ వంటి రూట్లలో తమ కంపెనీ మాత్రమే సర్వీసులు అందిస్తోందని చెప్పారు. తమ కస్టమర్లకు మెరుగైన సర్వీసులు అందిస్తూ నూతన స్థాయిలకు చేరుకుంటున్నట్టు ఆయన తెలిపారు.

కస్టమ్స్ సుంకంతో కార్ల అమ్మకాలకు దెబ్బ: జెఎల్‌ఆర్

కోల్‌కతా: కార్ల విడిభాగాలపై కస్టమ్స్ సుంకం పెంపు, ప్రీమియం కార్లపై అధిక జిఎస్‌టి విధింపు కారణంగా ఈ ఏడాదిలో కార్ల అమ్మకాల వృద్ధి తగ్గే అవకాశం ఉందని జాగ్వార్ లాండ్ రోవర్ (జెఎల్‌ఆర్) ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ రోహిత్ సూరి అన్నారు. విడిభాగాలు, కిట్స్‌పై ఐదు శాతం కస్టమ్స్ సుంకం విధింపు ఫలితంగా జెఎల్‌ఆర్ కార్ల ధరలు 3.5 శాతం నుంచి 5 శాతం వరకు పెరుగుతాయని ఆయన అన్నారు. బడ్జెట్‌లో కస్టమ్స్ సుంకాన్ని పెంచుతూ చేసిన ప్రకటన నిరాశ పరిచిందని ఆయన చెప్పారు.

బులియన్

బంగారం (10 గ్రాములు)	హైదరాబాద్	విజయవాడ	విశాఖపట్నం	ప్రొద్దుటూరు	చెన్నై
24 క్యారెట్లు	31,420	31,340	31,340	---	30,660
క్రితం ముగింపు	31,360	31,370	31,340	31,350	30,500
22 క్యారెట్లు	29,090	29,100	28,830	---	29,210
క్రితం ముగింపు	29,040	29,100	28,830	28,980	29,050
వెండి (కిలో)	39,600	40,000	39,300	---	41,600
క్రితం ముగింపు	39,400	39,800	39,300	39,500	41,500

ఫామ్‌గేట్ ధర (కిలో) రూ. — వెన్‌కాబ్ బ్రాయిలర్ చికెన్

హైదరాబాద్	68.00	విజయవాడ	68.00
కరీంనగర్	69.00	గుంటూరు	68.00
వరంగల్	68.00	ఒంగోలు	70.00
మహబూబ్‌నగర్	68.00	చిత్తూరు	67.00
కర్నూలు	68.00	నెల్లూరు	67.00
విశాఖపట్నం	72.00	అనంతపురం	71.00
గోదావరి	68.00		

రిటైల్ (ఒక గుడ్డు) ధర రూ. 3.90 — నెక్ (100 గుడ్లు)

హైదరాబాద్	330.00	చిత్తూరు	363.00
వరంగల్	332.00	చెన్నై	370.00
విజయవాడ	320.00	నమక్కల్	360.00
గోదావరి	320.00	బెంగళూరు	365.00
విశాఖపట్నం	330.00	ముంబై	370.00

ఆటుపోట్లు ఉన్నా ఢోకా లేదు

కార్వీ గ్రూప్ ఫౌండర్ పార్థసారథి

ఐదుగురు చార్టర్డ్ అకౌంటెంట్లు కలిసి 1982లో ప్రారంభించిన కార్వీ గ్రూప్ గడిచిన మూడు దశాబ్దాల్లో దేశీ క్యాపిటల్ మార్కెట్‌లో దిగ్గజ సంస్థగా ఆవిర్భవించింది. స్టాక్ బ్రోకింగ్, మర్చెంట్ బ్యాంకింగ్, షేర్ ట్రాన్స్‌ఫర్, డేటా మేనేజ్‌మెంట్, వెల్త్ మేనేజ్‌మెంట్ దేశవిదేశాల్లో 20పైగా కంపెనీలను నిర్వహిస్తోంది. కార్పొరేట్ సంస్థలకు, స్టాక్ మార్కెట్ ఇన్వెస్టర్లుకు, ఇంటర్‌మీడియరీలకు డజన్ల సంఖ్యలో సర్వీసులను అందిస్తోంది. సంస్థ ప్రస్థానం, భారత ఆర్థిక వ్యవస్థ, ఈక్విటీ మార్కెట్లు, అంతర్జాతీయ పరిణామాలువంటి అంశాలపై కార్వీ సారథి సి పార్థసారథి ఎబిఎన్ ఆంధ్రజ్యోతి 'బెస్ట్ ఇన్ ది బిజినెస్'తో ముచ్చటించారు. ఆ వివరాలు...

కార్వీ అంతర్జాతీయ స్థాయికి చేరుతుందని ఊహించారా?

మేము ఐదుగురం.. కుటుంబరావు, యుగంధర్, అజయ్ కుమార్, రామకృష్ణ, నేను.. కలిసి కార్వీ అండ్ కంపెనీని ప్రారంభించాం. స్వయం ఉపాధి కోసమని ఈ కంపెనీని ప్రారంభించాం అంతేకానీ పెద్దగా ఆశలు పెట్టుకోలేదు. అయితే అందరికంటే భిన్నంగా ఉండాలని భావించి ఆడిట్, టాక్సేషన్ సేవలను అందించాం. అదే సమయంలో ఆటోమేషన్ (కంప్యూటర్) విప్లవం ప్రారంభమైంది. దీన్ని అందిపుచ్చుకోవటం కూడా కలిసి వచ్చింది. ఆటోమేషన్ క్రెడిట్ అంతా అప్పటి భాగస్వామి అజయ్ కుమార్‌దే.

సరళీకృత ఆర్థిక విధానాలే మీ వృద్ధికి చోదక శక్తిగా నిలిచాయా ?

సరళీకృత విధానాల వల్ల ఆర్థిక వ్యవస్థలో విలువను సృష్టించటంలో కీలకంగా ఉన్న రంగాలన్నీ వృద్ధి బాటపట్టాయి. అదే సమయంలో కార్వీ కూడా అత్యంత వేగంగా వృద్ధి చెందింది. వృద్ధికి ఆటంకంగా కొన్ని నిబంధనలు తొలగిపోవటంతో నిదానంగా అన్నీ విభాగాల్లోకి కార్యాకలాపాలను విస్తరించుకుంటూ వెళ్లాం. అందరికంటే భిన్నంగా మేం ఆలోచించటంతో కార్యకలాపాలు ప్రారంభించిన విభాగాల్లో అగ్రస్థానాన్ని అందుకున్నాం.

కార్వీ గ్రూప్‌లో ఎన్ని సంస్థలున్నాయి. వీటిని ఎలా నిర్వహిస్తున్నారు?

స్టాక్ బ్రోకింగ్ నుంచి షేర్ ట్రాన్స్‌ఫర్, డేటా మేనేజ్‌మెంట్ నుంచి వెల్త్ మేనేజ్‌మెంట్ వరకు పలు సంస్థలున్నాయి. నేను గ్రూప్‌కి సంబంధించిన అన్ని విభాగాలను పర్యవేక్షిస్తాను. ఒక్కో విభాగానికి ఒక్కో సిఇఒను నియమించుకుని సేవలందిస్తున్నాం. బోర్డు సమావేశాల్లో వీరు నాకంటే పవర్‌ఫుల్. ఎందుకంటే వీరు ఆయా రంగాల్లో అపారమైన అనుభవం ఉన్న వారు కావటం కార్వీకి ఎంతగానో కలిసి వచ్చింది.

ప్రస్తుతం స్టాక్ మార్కెట్లు ఆటుపోట్లను ఎదుర్కొంటున్నాయి. వీటికి దేశీయ పరిస్థితులే కారణమా?

స్టాక్ మార్కెట్లలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులకు దేశీయంగా ఎలాంటి కారణాలు లేవు. భారత ఆర్థిక పరిస్థితి బాగుంది. ప్రస్తుత మార్కెట్ పరిస్థితులకు అంతర్జాతీయ పరిణామాలే కారణాలుగా నిలుస్తున్నాయి. ఇందుకు ప్రధాన కారణం కూడా అమెరికానే. అంతర్జాతీయ ఇన్వెస్టర్లందరూ.. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ధోరణులను గమనిస్తూ మార్కెట్ నుంచి తమ పెట్టుబడులను ఉపసంహరించుకుంటూ వస్తుండటంతో మార్కెట్లు పెద్ద ఎత్తున ఆటుపోట్లకు లోనవుతున్నాయి.

దీర్ఘకాలిక పెట్టుబడులతో లాభమేనా?

ప్రపంచంలో అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థల్లో భారత్ ఒకటి. దీన్ని దృష్టిలో పెట్టుకుంటే ఇప్పుడు స్టాక్ మార్కెట్లో వచ్చే ఒడిదుడుకులు స్వల్పకాలిక (షార్ట్ టర్మ్) కరెక్షన్ అని భావించవచ్చు. స్టాక్ మార్కెట్లు పెట్టుబడులు పెట్టిన వారు ఇప్పటికిప్పుడు కొంత నష్టపోయినా రెండు మూడేళ్ల తర్వాత మాత్రం కచ్చితంగా లాభాలను కళ్లజూస్తారు. ఇన్వెస్టర్లు దీర్ఘకాలిక పెట్టుబడులు పెట్టినా వాటిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుండాలి. బ్రోకర్స్ లేదా మార్కెట్ నిపుణులు, ఇన్వెస్ట్‌మెంట్ అడ్వైజర్స్ నుంచి సలహాలు తీసుకోవాలి. దీర్ఘకాలిక దృష్టితో పెట్టుబడులు పెట్టిన వారందరూ మంచి లాభాలు ఆర్జించటం సర్వసాధారణంగా ఉంటోంది.

విదేశీ సంస్థలతో జాయింట్ వెంచర్స్ ఏమైనా ఉన్నాయా?

ఆస్ట్రేలియాకు చెందిన షేర్ రిజిస్ట్రీ సంస్థ కంప్యూటర్ షేర్‌తో కలిసి ఒక జాయింట్ వెంచర్‌ను ఏర్పాటు చేశాం. అయితే ప్రస్తుతం ఈ సంస్థ నుంచి కంప్యూటర్‌షేర్ తప్పుకుంది. దీన్ని ప్రస్తుతం కార్వీ సొంతంగా నిర్వహిస్తోంది. కొత్త ఇన్వెస్టర్‌ను చేర్చుకోవాలని చూస్తున్నాం. 1995 నుంచి ప్రైవేట్ ఈక్విటీ ఇన్వెస్టర్లు సంస్థలో పెట్టుబడులు పెడుతూ వస్తున్నారు. జాడిన్ ఫ్లెమింగ్ (ప్రస్తుతం జెపి మోర్గాన్), ప్యాసటిక్ సైబర్ సెక్యూరిటీస్ (హాంకాంగ్), బేరింగ్స్ (సింగపూర్), ఐసిఐసిఐ వెంచర్స్ వంటి ఈక్విటీ సంస్థలు.. కార్వీలో పెట్టుబడులు పెట్టాయి. తాజాగా జనరల్ అట్లాంటిక్ పెట్టుబడులు పెట్టేందుకు సుముఖంగా ఉంది. దీనికి సెబి నుంచి ఇంకా అనుమతులు రాలేదు.



ఈ ఏడాది స్టాక్ మార్కెట్ల గమనం ఎలా ఉండొచ్చు ?

2017-18లో స్టాక్ మార్కెట్లు దాదాపు 29-30 శాతం రిటర్నులు ఇచ్చాయి. ఏటా ఈ స్థాయిలో రిటర్నులు సాధ్యం కాదు. అయితే కొత్త ఆర్థిక సంవత్సరంలో అదే స్థాయిలో రిటర్నులు వచ్చే అవకాశం ఉంది. ఎందుకంటే బ్యాంకింగ్, మాన్యుఫాక్చరింగ్ రంగంతో మరికొన్ని రంగాలు టర్న్ అరౌండ్ బాట పట్టే అవకాశం ఉంది. అయితే ఇన్వెస్టర్లు కొంత అప్రమత్తంగా వ్యవహరించటం మంచిది. సాధారణ ఎన్నికలు ఉండటంతో పెద్ద ఇన్వెస్టర్లు ఆచితూచి వ్యవహరించే అవకాశం ఉంది.

భారతదేశం సగర్వంగా ఆతిథ్యమిస్తోంది

INTERNATIONAL SOLAR ALLIANCE

వ్యవస్థాపక సమావేశానికి

11 మార్చి 2018 | రాష్ట్రపతి భవన్ | న్యూఢిల్లీ



సామాన్య ప్రజానీకానికి మన్నికైన రేట్లలో యూనివర్సల్ ఎనర్జీ యాక్సెస్ అందించు ఉద్దేశ్యంతో సౌరశక్తి ఉపయోగించుటతో పాటు అంతర్జాతీయ సోలార్ అలయన్స్‌ను ప్రపంచానికి అందించుట ప్రధానమంత్రి నరేంద్రమోదీ స్వప్నం

SIXTY SIGNATORY COUNTRIES



అంతర్జాతీయ సోలార్ అలయన్స్ అనునది భారతదేశంలో ప్రధాన నెలవుఅయ్యే అంతర్జాతీయ ప్రభుత్వాల సంస్థ ప్రామాణిక మొదటి ఒప్పందం. ఇది ఉష్ణ మండలాల మధ్య పూర్తిగా లేదా పాక్షికంగా గల ఉన్నత దేశాల సౌర వనరుల ఒప్పందం. ఈ చర్య తీసుకొనడం వలన, సభ్య దేశాలు ఉమ్మడిగా వ్యూహాలను రచించుకుంటాయి మరియు సౌరశక్తి విరివిగా వినియోగానికి ముఖ్యమైన సవాళ్లకు సైతం పరిష్కారం చూపుతుంది.

स्वच्छ भारत
एक कदम स्वच्छता की ओर

నవీన మరియు పునరుత్పాదక శక్తి మంత్రిత్వ శాఖ

సత్యమేవ జయతే

విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ

భారత ప్రభుత్వం

ఇంటర్నేషనల్ సోలార్ అలయెన్స్ గురించి మరింత తెలుసుకోవడానికి QR కోడ్ స్కాన్ చేయండి
www.isolaralliance.org

davp 28101/13/0024/1718

Dwaraka

డీజే సౌండ్స్‌తో గుండెపోటు!

పెళ్లి బాజాల మధ్యే నవ వధువు మృతి


పెళ్లి వేడుకల్లో నవ దంపతులు

సూర్యాపేట, మార్చి 10: పచ్చని పందిట్లో అంగరంగ వైభవంగా పెళ్లి జరిగింది. చుట్టాలు, స్నేహితులు ఆ వధూవరులను నూరేళ్లు పిల్లా పాపలతో వర్ధిల్లాలని దీవించారు. అందరి దీవెనలు అందుకుని దైవ దర్శనానికి వెళ్లారు ఆ నవదంపతులు. కానీ, ఆ మూడు ముళ్ల బంధం ముచ్చటగా మూడు గంటలైనా నిలవలేదు. గుడికి వెళ్లి తిరిగి వస్తుండగా.. ఊరేగింపులో ఏర్పాటు చేసిన డీజే సౌండ్స్ అధికంగా ఉండటంతో ఆ శబ్దాన్ని భరించలేక నవవధువు గుండెపోటుతో మృతి చెందింది. ఈ విషాద ఘటన సూర్యాపేటలో శనివారం రాత్రి సుమారు 10 గంటల ప్రాంతంలో చోటుచేసుకుంది. సూర్యాపేట శంకర్‌విలాస్ సెంటర్ సమీపంలోని ఏపీజీవీబీ బ్యాంకు ఎదుట ఫాస్ట్‌ఫుడ్ సెంటర్ నిర్వహిస్తున్న హనుమయ్య కుమార్తె గాయత్రి(23)ని వరంగల్ జిల్లా నెల్లికుదురుకు చెందిన వేణుతో శనివారం మధ్యాహ్నం వివాహం చేశారు. అనంతరం భారీ శబ్దంతో డీజే సౌండ్స్ పెట్టి ఊరేగింపుతో వధువరులను ఇంటికి తీసుకెళ్తూ స్థానిక వేంకటేశ్వర ఆలయంలో పూజ నిమిత్తం నిలిపారు. నవ దంపతులిద్దరూ దేవుడిని దర్శించుకుని ఇంటికి పయనమవుతుండగా గుడి బయట గాయత్రి ఒక్కసారిగా కుప్పకూలింది. వెంటనే చికిత్స నిమిత్తం కుటుంబ సభ్యులు ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించగా పరిస్థితి విషమంగా ఉందని వైద్యుడు తెలపడంతో ఏరియా ఆస్పత్రికి తీసుకెళ్లారు. కానీ, అప్పటికే ఆమె మృతిచెందింది. గాయత్రి మృతితో ఇరు కుటుంబాల్లో విషాద ఛాయలు అలుముకున్నాయి.

'ఇందూ' ఫ్లాట్లను అటాచ్ చేయలేదు

హైకోర్టుకు నివేదించిన ఈడీ

హైదరాబాద్, మార్చి 10 (ఆంధ్రజ్యోతి): జగన్ అక్రమాస్తుల కేసులో ఇందూ అరణ్య ప్రాజెక్టులోని ఫ్లాట్లు, విల్లాలను అటాచ్ చేయలేదని ఈడీ హైకోర్టుకు నివేదించింది. ఈ ప్రాజెక్టుకు సంబంధించి 1.5 ఎకరాల వాణిజ్య ఆస్తులను మాత్రమే అటాచ్ చేశామని తెలిపింది. ఇందూ అరణ్య ప్రాజెక్టులో ఫ్లాట్లు, విల్లాలు కొన్నవారికి వాటిని రిజిష్టర్ చేయాలని కోర్టు ఆదేశించినా చేయడంలేదని, తెలంగాణ హౌసింగ్ బోర్డు అధికారులను కోర్టు ధిక్కార నేరం కింద శిక్షించాలని కోరుతూ డి.రవిప్రసాద్, మరొకరు హైకోర్టును ఆశ్రయించారు. ఈ వ్యాజ్యాన్ని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పి.నవీన్‌రావు విచారించారు. ఫ్లాట్లు, విల్లాలను అటాచ్ చేయలేదని ఈడీ స్పష్టం చేసిన దృష్ట్యా... కొనుగోలుదార్లకు రిజిస్ట్రేషన్లు చేయడంపై మీ నిర్ణయమేమిటో ఈనెల13లోగా చెప్పాలని హౌసింగ్‌బోర్డు అధికారులను, ఇందూ ప్రాజెక్టు యాజమాన్యాన్ని ఆదేశించారు. ఈ ప్రాజెక్టులోని ఫ్లాట్లను ఈడీ అటాచ్ చేసిందంటూ కోర్టుకు తప్పుడు సమాచారమిచ్చిన అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ప్రత్యేక సెలవుగా సమ్మెకాలం

ఆర్టీసీ యాజమాన్యం ఉత్తర్వులు

అమరావతి, మార్చి 10 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర విభజనను వ్యతిరేకిస్తూ ఆర్టీసీ కార్మికులు సమ్మె చేసిన కాలాన్ని యాజమాన్యం ప్రత్యేక సెలవుగా పరిగణించింది. ఈ మేరకు తాజాగా ఉత్తర్వులు జారీచేసింది. 2013 ఆగస్టు 13 నుంచి అక్టోబరు 11 వరకు సమ్మె చేసిన 60 రోజులను ప్రత్యేక సెలవుగా పరిగణిస్తున్నట్లు పేర్కొంది. సమ్మె కాలాన్ని ప్రత్యేక సెలవుగా పరిగణించాలని ఆర్టీసీ కార్మిక సంఘాలు సుదీర్ఘకాలంగా పోరాటం చేస్తున్నాయి. దీనిపై పలు దఫాలుగా చర్చించిన యాజమాన్యం ఇటీవల జరిగిన సమావేశంలో సానుకూల నిర్ణయం తీసుకుంది. ఇది సర్వీసులో ఉన్నవారితో పాటు రిటైర్ అయిన వారికి కూడా వర్తిస్తుందని ఆర్టీసీ యాజమాన్యం తెలిపింది.

ఎస్వీబీసీ సీఈవో తొలగింపు

ముక్తేశ్వరరావుకు అదనపు బాధ్యతలు

తిరుమల, మార్చి 10 (ఆంధ్రజ్యోతి): తిరుమల తిరుపతి దేవస్థానానికి చెందిన ఎస్వీబీసీ(శ్రీ వేంకటేశ్వర భక్తి చానల్) ఇన్‌చార్జ్ సీఈవోగా ముక్తేశ్వరరావు శనివారం అదనపు బాధ్యతలు స్వీకరించారు. గతంలో సీఈవోగా ఉన్న నరసింహారావు అనేక అక్రమాలకు పాల్పడినట్టు ఆరోపణలు వచ్చాయి. హైకోర్టు ఆదేశాల మేరకు చేపట్టిన విజిలెన్స్ విచారణలో ఆయన అవినీతికి పాల్పడినట్టు నిర్ధారణయింది. దీంతో ఆయన్ను పదవి నుంచి తొలగించారు. ప్రస్తుతం టీటీడీ ప్రాజెక్టుల ప్రత్యేకాధికారిగా ఉన్న ముక్తేశ్వరరావుకు ఇన్‌చార్జ్ సీఈవోగా అదనపు బాధ్యతలు కేటాయించారు. శనివారం రాత్రి తిరుపతిలోని ఎస్వీబీసీ కార్యాలయంలో ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఈ పోస్టుకు ఇప్పటికే అనేక దరఖాస్తులు వచ్చినప్పటికీ సమర్థుడైన వ్యక్తి ఎంపికకు సమయం పడుతున్నందున ముక్తేశ్వరరావుకు అదనపు బాధ్యతలను అప్పగించినట్లు తెలిసింది. కాగా, అవినీతి ఆరోపణలు నిర్ధారణ కావటంతో నరసింహారావుపై త్వరలో శాఖాపరమైన చర్యలు తీసుకోనున్నారు.

హిమాలయాలకు రజనీకాంత్

15 రోజుల వరకు అక్కడే..

ఆధ్యాత్మిక రాజకీయనేత కొండెక్కారు: మంత్రి ఎద్దేవా



చెన్నై, మార్చి 10 (ఆంధ్రజ్యోతి): తమిళ సూపర్‌స్టార్ రజనీకాంత్ హిమాలయాలకు వెళ్లారు. శనివారం ఉదయం చెన్నై నుంచి విమానంలో ఢిల్లీకి పయనమయ్యారు. ఈ సందర్భంగా విమానాశ్రయంలో ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ హిమాలయాల నుంచి వచ్చాక పార్టీ ఏర్పాటుపై కొత్త నిర్ణయాలేవీ ప్రకటించనని స్పష్టం చేశారు. పలు సంవత్సరాల తాను హిమాలయాలకు వెళ్తున్నానని, కనీసం 15 రోజులు అక్కడే పర్యటిస్తానని చెప్పారు. రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న అత్యాచారాల గురించి ప్రశ్నించగా 'నమస్కారం' అంటూ వెళ్లిపోయారు. అంతకుముందు తన నివాసంలో పాత్రికేయులతో మాట్లాడుతూ రాజకీయ ప్రవేశం గురించి ప్రకటన చేసిన తర్వాత హిమాలయాల పర్యటనకు వెళ్లడం తనకేమీ కొత్తగా అనిపించడం లేదన్నారు. మొక్కుబడుల కోసం హిమాలయాలకు వెళ్లడం లేదని చెప్పారు. కావేరి వివాదంపై కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ఉదాశీనవైఖరిపై వ్యాఖ్యానించేందుకు రజనీ నిరాకరించారు. ఎట్టకేలకు ఆధ్యాత్మిక రాజకీయనేత కొండెక్కారని రాష్ట్ర మత్స్యశాఖ మంత్రి డి.విజయకుమార్ ఎద్దేవా చేశారు. కొత్త పార్టీ ఏర్పాట్లపై హడావుడి చేసిన రజనీ ఉన్నట్టుండి హిమాలయాలకు వెళ్లడం వింతగా ఉందన్నారు.

2.55లక్షల మందికి ఆదరణ

125 బీసీకులాలకు ప్రత్యక్ష లబ్ధి

మార్గదర్శకాలు విడుదల

అమరావతి, మార్చి 10 (ఆంధ్రజ్యోతి): వెనుకబడిన తరగతులవారి చేతివృత్తులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ఆదరణ పథకాన్ని పునరుద్ధరించింది. ఆదరణ-2 పేరుతో బీసీలకు చేతివృత్తుల ఉపకరణాలు అందించేలా పథకాన్ని తీసుకొచ్చింది. శనివారం ఈ పథకం మార్గదర్శకాలను విడుదల చేసింది. మొత్తం 2,55,000 మంది చేతివృత్తి కళాకారులకు సహకారం అందించనున్నట్టు తెలిపింది. రూ.10వేలు, రూ.20వేలు, రూ.30వేలు.. ఇలా మూడు శ్లాబుల్లో ఈ పథకాన్ని అమలుచేయనుంది. ఏవైనా ఉపకరణాలకు రూ.30వేలు దాటితే వారికి 'ఆదరణ ప్లస్' అనే పథకాన్ని వర్తింపజేస్తుంది. దానికి సంబంధించిన మార్గదర్శకాలను త్వరలో విడుదల చేయనుంది. ప్రధానంగా పశువులు, గొర్రెల పెంపకందార్లు, కల్లుగీత కార్మికులు, మట్టి పని చేసేవారు, మత్స్యకారులు, చేనేత కార్మికులు, కంసాలి, కమ్మరి, ఇత్తడి పనిచేసేవారు, వడ్రంగి, రాళ్లు కొట్టేవారు, లాండ్రీ, కుమ్మరి, టైలర్లు, మంగలి సహా మొత్తం 125 బీసీ సామాజికవర్గాలకు చెందిన చేతివృత్తులకు ఇందులో ఆర్థిక సహకారం అందుతుంది. బీసీల చేతివృత్తులను ఆధునీకరించి, వారు సులభంగా ఉపాధి పొందడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా తీసుకొస్తోంది. రాష్ట్రంలోని అన్ని మండలాలు, మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్లలో ఈ పథకాన్ని అమలు చేస్తారు. 1,05,000 మందికి రూ.10వేలు యూనిట్ కాస్ట్, 83,000 మందికి రూ.20వేల యూనిట్ కాస్ట్, 67,000 మందికి రూ.30వేల యూనిట్‌కాస్ట్ చొప్పున 2018-19 ఆర్థిక సంవత్సరానికి ఈ పథకాన్ని అమలుచేయనున్నట్లు ప్రభుత్వం తన ఉత్తర్వుల్లో తెలిపింది. యూనిట్‌కాస్ట్‌లో 70శాతం రాష్ట్ర ప్రభుత్వ రాయితీ, 20శాతం జాతీయ వెనుకబడిన తరగతుల ఆర్థికాభివృద్ధి కార్పొరేషన్(ఎన్‌బీసీఎఫ్‌డీసీ) రాయితీ ఉంటాయి. కేవలం 10శాతం రాయితీని లబ్ధిదారులు చెల్లిస్తే సరిపోతుంది. అంటే రూ.10వేల యూనిట్‌కు రూ.వెయ్యి, రూ.20వేల యూనిట్‌కు రూ.2వేలు, రూ.30వేల యూనిట్‌కు రూ.3వేలు మాత్రమే లబ్ధిదారులు వారి వాటా కింద చెల్లించాల్సి ఉంటుంది.

రాయితీలు ఇలా...

యూనిట్ కాస్ట్	ప్రభుత్వ రాయితీ	ఎన్‌బీసీ ఎఫ్‌డీసీ	లబ్ధిదారుని వాటా
10వేలు	7,000	2,000	1,000
20వేలు	14,000	4,000	2,000
30వేలు	21,000	6,000	3,000

ఎంపిక విధానం...

మండల, మున్సిపాలిటీ స్థాయుల్లో నియమించే స్క్రీనింగ్ అండ్ సెలక్షన్ కమిటీ లబ్ధిదారులను ఎంపిక చేస్తుంది. ఒక వేళ ఎంపికలో ఏదైనా విభేదాలుంటే మెజారిటీ సభ్యుల నిర్ణయం ఆధారంగా ఎంపిక చేస్తారు. నాన్ అఫీషియల్ కమిటీల్లో, మండల స్థాయిలో ఎంపీపీ అధ్యక్షుడు కమిటీ అధ్యక్షునిగా ఒక జడ్పీటీసీ సభ్యుడు, ఒక ఎంపీటీసీ సభ్యుడు, సర్పంచ్‌లు సభ్యులుగా, నలుగురు సామాజిక కార్యకర్తలు ఉంటారు. మున్సిపాలిటీ కమిటీలో మున్సిపల్ చైర్మన్ అధ్యక్షునిగా ఒక వార్డుమెంబర్, నలుగురు సామాజిక కార్యకర్తలు సభ్యులుగా ఉంటారు. కార్పొరేషన్ కమిటీలో మేయర్ అధ్యక్షునిగా, ఒక కార్పొరేటర్, నలుగురు సామాజిక కార్యకర్తలు సభ్యులుగా ఉంటారు. అధికారిక సభ్యులుగా ఎంపీడీవో, మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఉంటారు.

ఎవరు అర్హులు?

18 నుంచి 50 సంవత్సరాల మధ్య ఉన్నవారు ఈ పథకానికి అర్హులు. లబ్ధిదారులు కచ్చితంగా యూనిట్ మంజూరుకు ముందే ప్రజాసాధికార సర్వేలో నమోదు చేసుకుని ఉండాలి. ఇప్పటికే చేతివృత్తిలో ఉన్నవారు, మొదటిసారి ప్రభుత్వం నుంచి ఆర్థిక సహకారం పొందేవారు, ప్రభుత్వ నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాల్లో శిక్షణ పొందినవారికి ప్రాధాన్యత ఉంటుంది. ఒకసారి ఈ పథకంలో లబ్ధి పొందితే వచ్చే మూడేళ్లపాటు ఇతర ఆర్థిక సహకార పథకాలకు అర్హులు కారు.

ప్రొక్యూర్‌మెంట్‌కు రాష్ట్ర కమిటీ

ఉపకరణాల కొనుగోలుకు ప్రభుత్వం రాష్ట్ర స్థాయి కమిటీని నియమించింది. ఈ కమిటీకి చైర్మన్‌గా బీసీ కార్పొరేషన్ చైర్మన్ ఉంటారు. బీసీ, పరిశ్రమలు, సెర్ప్, మున్సిపల్, పంచాయతీరాజ్, వ్యవసాయం తదితరశాఖల నుంచి ఒక్కొక్కరు సభ్యులుగా ఉంటారు. అలాగే ఈ పథకం పర్యవేక్షణకు రాష్ట్ర స్థాయిలో కమిటీని నియమించింది. యూనిట్లు ప్రారంభించిన తర్వాత జియోట్యాగింగ్ చేయనున్నారు.

జూన్‌కు ఎఫ్ఎంబీ డిజిటలైజేషన్ పూర్తి

'భూసేవ'లో రిటైర్డ్ ఐఏఎస్ విజయ్‌మోహన్ సేవలు!

అమరావతి, మార్చి 10(ఆంధ్రజ్యోతి): డిజిటల్ ఇండియా ప్రాజెక్టులో భాగంగా భూమి రికార్డులు, చిత్రపటాల డిజిటలైజేషన్ పనులకు కేంద్రాన్ని అదనపు నిధులు కోరాలని సర్కారు నిర్ణయించింది. భూముల రీసర్వే అంశంతో సంబంధం లేకుండా, మిగిలిన సర్వే సంబంధిత అంశాలపై కొత్త ప్రాజెక్టులను అమలు చేసేందుకు, ఇప్పటికే అమల్లో ఉన్న వాటిని పూర్తిచేసేందుకు డీఐఎల్ఆర్ఎంపీ కింద రూ.870 కోట్ల సహాయం కోరారు. ప్రతిపాదనలను కేంద్రానికి పంపించారు. భూ పరిపాలనా ప్రధాన కమిషనర్(సీసీఎల్ఏ) అనిల్ చంద్రపునేఠా ఈ అంశంపై కేంద్రంతో సంప్రదింపులు జరుపుతున్నారు. కేంద్రం ఈ ప్రాజెక్టుకు నిధులు ఇస్తుందని రెవెన్యూశాఖ ఆశాభావం వ్యక్తం చేస్తోంది. డీఐఎల్ఆర్ఎంపీ కింద కేంద్రం ఇచ్చిన ప్రాజెక్టులను విజయవంతంగా పూర్తిచేస్తున్న రాష్ట్రాల్లో ఏపీ ఒకటి. ఇదే అంశాన్ని సీసీఎల్ఏ కేంద్రం దృష్టికి తీసుకెళ్లారు. త్వరలో కేంద్రం నిధులు విడుదల చేస్తుందని ఆయన ఇటీవల జేసీల సమావేశంలోనూ ఆభావం వ్యక్తం చేశారు. ఇదిలావుంటే, సర్వే, సెటిల్‌మెంట్ ఇన్‌చార్జి కమిషనర్ జగన్నాథం శనివారం ఉన్నతస్థాయి సమీక్షాసమావేశం నిర్వహించారు. డీఐఎల్ఆర్ఎంపీ కింద రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన భూమి చిత్రపటాల డిజిటలైజేషన్(ఎఫ్ఎంబీ)పై ఆయన సమీక్షించారు. జూన్ కల్లా ఎఫ్ఎంబీ డిజిటలైజేషన్ పూర్తిచేస్తామని ఆయన 'ఆంధ్రజ్యోతి'కి చెప్పారు. ఎఫ్ఎంబీల డిజిటలైజేషన్ దాదాపుగా పూర్తయిందని, సర్వేయర్, తహసీల్దార్ల స్థాయిలో పరిశీలన జరుగుతోందని తెలిపారు. తహసీల్దార్ డిజిటల్ సంతకాల అనంతరం పూర్తిస్థాయిలో సర్వర్‌కు అప్‌లోడ్ అవుతుందని, ఆ తర్వాత ఎఫ్ఎంబీలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవచ్చని వివరించారు. మరోవైపు ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేయనున్న భూదార్(భూసేవ) ప్రాజెక్టులో రిటైర్డ్ ఐఏఎస్ సేవలు ఉపయోగించుకోవాలని నిర్ణయించింది. సర్వే, సెటిల్‌మెంట్ కమిషనర్‌గా పనిచేసి ఇటీవలే రిటైరైన విజయ్‌మోహన్‌కు భూసేవలో కీలక బాధ్యతలు అప్పగించనున్నారు. డీఐఎల్ఆర్ఎంపీ ప్రాజెక్టులో భాగంగానే భూసేవను పరిగణిస్తున్నారు.

ఫిజియోథెరపిస్ట్‌గా హిజ్రా

దేశంలో తొలిసారిగా తమిళనాడులో నియామకం

చెన్నై, మార్చి 10 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ ఫిజియోథెరపిస్టుగా ఓ హిజ్రా ఉద్యోగం సంపాదించారు. దేశంలోనే ప్రభుత్వ ఫిజియోథెరపిస్టు ఉద్యోగం సాధించిన తొలి హిజ్రాగా రికార్డులకెక్కారు. విరుదునగర్ జిల్లా సాత్తూర్ సమీపంలోని ఓ కుగ్రామంలో జన్మించిన సోలు పాఠశాల విద్యానంతరం కోయంబత్తూర్‌లో నాలుగున్నరేళ్ల ఫిజియోథెరపిస్ట్ కోర్సులో చేరారు. ఇటీవల మదురై జిల్లా ప్రభుత్వాస్పత్రులలో ఫిజియోథెరపిస్ట్ పోస్టుల భర్తీకి అభ్యర్థులను ఎంపిక చేస్తున్నట్లు తెలుసుకుని సోలు కూడా దరఖాస్తు చేసుకున్నారు. అయితే సోలును ఎంపిక చేయడానికి పలువురు అధికారులు ఆటంకాలు కలిగించారు. దీంతో మదురై జిల్లా కలెక్టర్ వీరరాఘవరావును కలుసుకుని సేవా లక్ష్యంగా పనిచేయాలనుకున్నానని, తనకు అన్ని అర్హతలున్నా అధికారులు ఆటంకాలు కల్పిస్తున్నారని విన్నవించారు. తెలుగువారైన వీరరాఘవరావు స్పందించి సోలుకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకున్నారు.

పిడివాద ఉద్యమాలకు కాలం చెల్లు

ప్రజలకు కావలసింది చేయూతే

చట్టసభ సభ్యుల సదస్సులో ప్రధాని


జాతీయ చట్టసభ సభ్యుల సదస్సులో మోదీ, సుమిత్ర

న్యూఢిల్లీ, మార్చి 10: 'పిడివాద రాజకీయాలు.. 24 గంటలూ ఉద్యమాలు.. పోరాట దృక్పథంతో ఫలితాలు సాధిస్తామని గతంలో భావించేవారు. ఈ భావనకు కాలం చెల్లింది. అధికారంలో ఉన్నా.. ప్రతిపక్షంలో ఉన్నా.. ప్రజలకు సాయంగా ఉంటున్నారా లేదా అనేది ఇప్పుడు ప్రధానాంశమైంది' అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. బాగా వెనుకబడిన జిల్లాల అభివృద్ధికి కృషిచేస్తే సామాజిక న్యాయం సాధన దిశగా అడుగులు వేసినట్లేనని స్పష్టం చేశారు. శనివారం పార్లమెంటు సెంట్రల్ హాలులో 'అభివృద్ధి కోసం మనం' అన్న అంశంపై జరిగిన జాతీయ చట్టసభ సభ్యుల సదస్సులో ఆయన మాట్లాడారు. దేశవ్యాప్తంగా తన ప్రభుత్వం గుర్తించిన 115 వెనుకబాటు జిల్లాల సర్వతోముఖాభివృద్ధి గురించి మోదీ మాట్లాడారు. వీటిని వెనుకబడిన జిల్లాలుగా తాము భావించడం లేదని.. అభివృద్ధి కాంక్షిత జిల్లాలుగా పరిగణిస్తున్నామని తెలిపారు. అభివృద్ధి జరక్కపోవడానికి నిధుల లేమి గానీ, వనరుల కొరత గానీ కారణం కాదని.. సరైన పరిపాలన లేకపోవడం వల్లేనని చెప్పారు. ప్రథమ ప్రధాని నెహ్రూ, బీఆర్ అంబేడ్కర్, సర్దార్ పటేల్‌లను స్మరించిన ఆయన, రాజ్యాంగ రచన కోసం వీరంతా పార్లమెంటు సెంట్రల్ హాలులో కూర్చునేవారని చెప్పారు. 'అలాంటిచోట ఇవాళ చట్టసభల సభ్యులు హాజరు కావడం తీర్థయాత్రకు రావడమే. అభివృద్ధి దిశగా పయనించడమే. అంతేకాదు.. వివిధ పార్టీలకు చెందిన పార్లమెంటేరియన్లు, శాసనసభ్యులు అభివృద్ధి కోసం ఒక్క చోట సమావేశం కావడం సమాఖ్య విధానానికి నిలువెత్తు దర్పణం' అని తెలిపారు. ఏడాదిపాటు చట్టసభల సభ్యులు చిత్తశుద్ధితో పనిచేస్తే.. ప్రజలందరినీ భాగస్వాములను చేస్తే అది గొప్ప మార్పు తెస్తుందని చెప్పారు.

యువ ఐఏఎస్‌లనే నియమించండి

రాష్ట్ర కేడర్ నుంచి ఐఏఎస్‌లుగా పదోన్నతుల సాధించిన వారిని గాకుండా.. గుర్తించిన 115 జిల్లాలకు డైరెక్టుగా ఐఏఎస్ చేసిన యువ అధికారులనే కలెక్టర్లుగా నియమించాలని మోదీ కోరారు. 'కలెక్టరు/జిల్లా మేజిస్ట్రేట్‌గా 27-30 ఏళ్ల వయసువారిని నియమించాల్సి ఉంది. కానీ ఈ 115 జిల్లాల అధికారులతో నేను సమావేశమైనప్పుడు 80 శాతానికి పైగా కలెక్టర్లు 40 ఏళ్లకుపైబడిన వారేనని గుర్తించాను. ఈ వయసు వారికి ఇతరత్రా బాధ్యతలు ఉంటాయి' అని అన్నారు.

ఈ జిల్లాల్లో కొన్ని వామపక్ష తీవ్రవాద ప్రాబల్య ప్రాంతాలని.. అందుబాటులో ఉన్న వనరులను, మానవ వనరులను సంపూర్ణంగా వినియోగించి.. ఓ 'మిషన్'లా పనిచేస్తే ఇక్కడ చాలా మంచి ఫలితాలు వస్తాయని చెప్పారు. ఇలా పనిచేసిన చోట పరిస్థితులన్నీ మారిపోయాయన్నారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిరుపేద ప్రాంతాల్లో సమర్థంగా అమలు చేయడం లేదని చెప్పారు. సంపన్న ప్రాంతాల్లో మాత్రం బాగా అమలవుతోందని.. సత్పరిపాలన వల్లే ఇది సాధ్యపడిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో లోక్‌సభ స్పీకర్ సుమిత్రా మహాజన్ కూడా మాట్లాడారు.

సర్కారీ ఆస్పత్రుల్లో మందుల్లేవ్!

విటమిన్-ఏ వ్యాక్సిన్ ఇచ్చి ఏడాదైంది

6 నెలలుగా బీ కాంప్లెక్స్ బయటే కొనుగోలు

పసివాళ్లు, గర్భిణులకు ఇక్కట్లు

పిల్లల్లో తగ్గుతోన్న రోగనిరోధక శక్తి

ప్రచారంపైనా ఆరోగ్యశాఖ నిర్లక్ష్యం



అమరావతి, శ్రీకాకుళం మార్చి 10(ఆంధ్రజ్యోతి): ఆరోగ్యశాఖ నిర్లక్ష్యం కారణంగా ప్రభుత్వాస్పత్రికి వచ్చే రోగులు మందులు దొరక్క గగ్గోలు పెడుతున్నారు. విటమిన్-ఏతో బాధపడుతున్న లక్షల మంది చిన్నారులకు డ్రాప్స్ అంది ఏడాది అవుతోంది. ఇక మిగిలిన రోగులకు ఇచ్చే బీ-కాంప్లెక్స్ మాత్రల సరఫరా ఆరు నెలలుగా నిలిచిపోయింది. వీటిని బయట కొనుగోలు చేయాల్సిన దుస్థితి నెలకొంది. ముఖ్యంగా ఉత్తరాంధ్రలో ప్రజలు రక్తహీనత, ఎముకల బలహీనత, పోషకాహారం లోపంతో బాధపడుతుంటారని వివిధ నివేదికలు చెబుతున్నాయి. వీరికి కాల్షియం గుళికలు క్రమం తప్పకుండా ఇవ్వాలి. ఐరన్ ఫోలిక్ యాసిడ్ లార్జ్ మాత్రలు సైతం అందుబాటులో లేవు. గర్భిణులకు ఇవి అత్యవసరం. ఐరన్ సుక్రోజ్ ఇంజెక్షన్ కూడా ఇవ్వడం లేదు. ఇదే సమయంలో నాణ్యత లేని మందులకు కుప్పలు తెప్పలుగా వచ్చి పడుతున్నాయి. శాంపిల్ పరీక్షలో విఫలమైన మందులు కూడా ఈ జాబితాలో ఉండటం వైద్యవర్గాలను ఆశ్చర్యపరుస్తోంది. ఎసిటైల్ సాలిసిక్ యాసిడ్-150 ఎంజీ(లాకెమికో), డైక్లోఫెనాక్ సోడియం(గ్రీన్‌ల్యాండ్ ఆర్గానిక్), డెక్సాడ్రాన్ ఇంజెక్షన్(ఆల్వాలే బరేటరీస్), ఎమైకాసిన్ 500ఎంజీ ఇంజెక్షన్(ఎరీనోహెల్త్‌కేర్), ఆన్‌డిస్ట్రియన్ మాత్రలు(రాడికో), లోపరమైడ్ (రాడికో), గ్లిబిన్‌క్లయిమేడ్(గ్రీన్‌లాండ్ ఆర్గానిక్), గ్లిమిప్రయిడ్ 2ఎంజీ(సీజన్స్ హెల్త్‌కేర్) వంటి మందులు వెనక్కి పంపిన వాటిల్లో ఉన్నట్లు శ్రీకాకుళం వైద్యులు చెప్తున్నారు.

చిన్నారులు ఏ పాపం చేశారు?

పుట్టిన ప్రతి చిన్నారికి తొమ్మిదో నెల నుంచి 5 ఏళ్లు వచ్చే వరకూ 6 నెలలకోసారి విటమిన్-ఏ డ్రాప్స్ ఇవ్వాలి. దీనివల్ల రే చీకటి, చర్మవ్యాధులు రాకుండా అడ్డుకోవచ్చు. పైగా చిన్నారుల్లో రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. ఇవేమీ ఆరోగ్యశాఖ అధికారులకు పట్టడం లేదు. నిబంధనల ప్రకారం ఆరోగ్య శాఖ ఏటా రెండుసార్లు(మార్చి, సెప్టెంబరు) ప్రజల్లో అవగాహన కోసం ప్రచారం చేస్తుంది. కానీ, గత ఏడాది మార్చి తర్వాత దీనిని చేపట్టలేదు. సాధారణంగా పిల్లల్లో రోగ నిరోధక శక్తి తక్కువగా ఉంటుంది. మన రాష్ట్రంలో పౌష్ఠికాహార లోపంతో 60శాతం చిన్నారులు బాధపడుతున్నారు. వీరందరికీ విటమిన్-ఏ అత్యవసరం. పైగా సీజనల్ వ్యాధులు విజృంభించడంతో చాలామంది పిల్లలు ఆస్పత్రి పాలయ్యారు. ఈ అంశంపై ప్రచారం నిలిచిపోవడానికి ఏపీఎస్ఎంఐడీసీ అధికారుల నిర్లక్ష్యమే ప్రధాన కారణంగా కనిపిస్తోంది.. విటమిన్-ఏ డ్రాప్స్‌ను దిగుమతి చేసుకుని జిల్లాలకు పంపించాల్సిన బాధ్యత ఏపీఎస్ఎంఐడీసీ అధికారులదే. గత ఏడాది డ్రాప్స్ కొనుగోలు చేసి జిల్లాలకు సరఫరా చేశారు. చివరి నిమిషంలో డ్రాప్స్ గడ్డకట్టినట్లు గుర్తించి ప్రచారం నిలిపివేశారు. మందు వెనక్కి తీసేసుకున్నారు. ఆ తర్వాత విటమిన్-ఏ డ్రాప్స్ పంపించే వారే కరువయ్యారు.

అప్పట్లో రూ.30 కోట్ల నష్టం!

నిబంధనల ప్రకారం విటమిన్-ఏ లాంటి కీలక మందుల కొనుగోళ్లు నేరుగా తయారీ కంపెనీ నుంచే చేయాలి. కానీ ఏపీఎస్ఎంఐడీసీ అధికారులు డిస్ట్రిబ్యూటర్ దగ్గర నుంచి కొనుగోలు చేసినట్లు సమాచారం. దీనివల్లే ఏడాది కిందట సమస్య ఏర్పడిందని, ఆరోగ్యశాఖకు రూ.30 కోట్ల నష్టం వచ్చిందని చెబుతున్నారు.

అప్పట్లో వేసిన విచారణ కమిటీ ఏం తేల్చిందో ఎవరికీ తెలియదు. డిస్ట్రిబ్యూటరీ కంపెనీని పక్కన పెట్టి నేరుగా తయారీ కంపెనీకే ఆర్డర్ ఇచ్చినా ఇంకా డ్రాప్స్ దిగుమతి జరగలేదు.



ఆ నరికిన చేతులు ఎవరివి?

రష్యాలోని అముర్ నదిలో బ్యాగులో 54 చేతులు

మాస్కో, మార్చి 10: అది రష్యాలోని సైబీరియా ప్రాంతం.. ఖబరోవ్‌స్క్ నగరంలో ఉన్న అముర్ నదిలో చేపలు పట్టేందుకు ఓ మత్స్యకారుడు వెళ్లాడు. అతడికి అక్కడ చేపలకు బదులు మంచులో ఒక నరికిన చెయ్యి కనబడింది. ఒక్కక్షణం గుండె ఆగిపోయినంత పనైంది. పక్కనే ఓ బ్యాగు.. దాని నిండా నరికిన చేతులే. తేరుకుని ఫొటోలు తీసి మీడియాకు పంపించాడు. ఆగమేఘాల మీద ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు.. బ్యాగును పరిశీలించి మొత్తం 27 జతల నరికిన చేతులు ఉన్నాయని తెలిపారు.

మృత్యువులోనూ వీడని బంధం

ప్రమాదవశాత్తూ బావిలో పడి భార్య మృతి

రక్షించేందుకు యత్నించిన భర్త కూడా..


కాసులమ్మ, కృష్ణస్వామినాయుడు (ఫైల్)

అనకాపల్లి టౌన్, మార్చి 10: పిల్లలు పెద్దవారయ్యారు. వివాహాలు చేసుకుని ఉపాధి రీత్యా కుటుంబాలతో సహా వేర్వేరు ప్రాంతాల్లో ఉంటున్నారు. వృద్ధాప్యంలో ఉన్న ఆ తల్లిదండ్రులు మాత్రం.. ఉన్న ఊరు కన్నతల్లిగా భావిస్తూ సొంతూళ్లోనే ఉండిపోయారు. అయితే ఒకరి కోసం ఒకరు అన్నట్టు అన్యోన్యంగా జీవిస్తున్న ఆ వృద్ధ దంపతులను మృత్యువు ఒకేసారి కబళించింది. విశాఖ జిల్లా అనకాపల్లి మండలం మాకవరంలో శనివారం ఈ విషాదకర సంఘటన చోటుచేసుకుంది. అనకాపల్లి రూరల్ పోలీసుల కథనం ప్రకారం.. మాకవరం సమీపంలో తిరుచోళ్ల కృష్ణస్వామినాయుడు(65)కు పది సెంట్ల స్థలం ఉంది. అక్కడే పాక వేసుకుని భార్య కాసులమ్మ(60)తో కలిసి జీవనం సాగిస్తున్నారు. కాసులమ్మ సాయంత్రం ఐదు గంటల సమయంలో నివాసానికి దగ్గరలోని వ్యవసాయ బావిలో నీళ్ల తోడుతూ ప్రమాదవశాత్తూ అందులో పడిపోయింది. ఆమె ఎంతకీ రాకపోవడంతో కృష్ణస్వామినాయుడు అక్కడికి వద్దకు వెళ్లాడు. ఆమెను కాపాడాలనే యత్నంలో ఆయన కూడా బావిలో దిగి ప్రాణాలు కోల్పోయినట్టు పోలీసులు తెలిపారు. శనివారం తెల్లవారుజామున మార్టూరుకు చెందిన రైతులు నేలబావిలో దంపతుల మృతదేహాలు గమనించి విశాఖ షిప్‌యార్డులో ప్రైవేటు కాంట్రాక్టర్‌గా పనిచేస్తున్న కృష్ణమూర్తినాయుడు కుమారుడు బాలమురళీకృష్ణకు సమాచారమందించారు. ఆయన హుటాహుటిని సంఘటన స్థలానికి చేరుకొని రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

అమెరికాలో ఉన్మాది కాల్పులు..ముగ్గురి మృతి

కాలిఫోర్నియా, మార్చి 10: అమెరికాలో మరో ఉన్మాద దాడి జరిగింది. యుద్ధాల్లో పాల్గొని మానసిక వైకల్యంతో బాధపడుతున్న మాజీ సైనికులకు ఆశ్రయం కల్పించిన వెటరన్స్ హోంపై సాయుధుడు దాడి చేసి, ముగ్గురు మహిళా వైద్యులను బలి తీసుకున్నాడు. ఈ వృద్ధాశ్రమంలో 1,000 మంది మాజీ సైనికులు ఆశ్రయం పొందుతున్నారు. ఇక్కడ ఉదయం ఓ వీడ్కోలు పార్టీ జరుగుతుండగా తుపాకీతో లోపలికి ప్రవేశించిన ఉన్మాది ఆల్బర్ట్ వాంగ్.. ముగ్గురు మహిళా వైద్యులను బంధించి, హతమార్చాడు. పోలీసుల కాల్పుల్లో ఉన్మాది మరణించాడు.

నిర్మాణ పనులు ప్రారంభమెప్పుడు?

ఇండో-యూకే హెల్త్ ఇన్‌స్టిట్యూట్..


బీఆర్ షెట్టి మెడిసిటీ సంస్థలకు సీఆర్డీయే నోటీసులు

విదేశీ విద్యాభాగస్వామిని పెట్టుకోవడంలో అవి విఫలం

భూకేటాయింపులు రద్దయ్యే ప్రమాదం!

అమరావతి, మార్చి 10(ఆంధ్రజ్యోతి): నవ్యాంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిని అంతర్జాతీయస్థాయి వైద్యవిద్య, చికిత్సలకు కేంద్రంగా మార్చడంలో కీలక పాత్ర పోషిస్తాయని భావించిన రెండు ప్రఖ్యాత సంస్థలకు రాజధానిలో కేటాయించిన భూములు రద్దయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి! వాటికి భూములు కేటాయించి నెలలవుతున్నప్పటికీ నిర్మాణపనులను ప్రారంభించడంలో ఆయా సంస్థల యాజమాన్యాలు విఫలమవడంతో ఏపీసీఆర్డీయే వాటికి నోటీసులు జారీ చేసింది. నిర్దిష్ట గడువులోగా పనులు ప్రారంభించకపోవడంతో ఒప్పందంలో పేర్కొన్న నిబంధనలను అవి ఉల్లంఘించినట్లయిందని, ఇకనైనా ఏమాత్రమూ ఆలస్యం చేయకుండా నిర్మాణాన్ని చేపట్టకపోతే భూకేటాయింపులను రద్దు చేస్తామని హెచ్చరించింది. ఇదే విషయాన్ని రాజధానిలో వివిధ సంస్థలకు జరిపిన భూకేటాయింపులు, తదనంతర చర్యలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం కొద్ది రోజుల క్రితం అసెంబ్లీలో ఇచ్చిన సవివర స్టేటస్ రిపోర్ట్‌లోనూ పేర్కొంది.

అంతులేని అన్వేషణ



అమరావతిలో వరుసగా 1,000, 1500 పడకల సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రులతో సహ వందలాది మంది విద్యార్థులకు అత్యాధునాతన వైద్య విద్యనందించే వైద్య కళాశాలలు, నర్సింగ్ విద్యాసంస్థలు, ఇతర అనుబంధ సంస్థలను నెలకొల్పుతామంటూ ఇండో-యూకే హెల్త్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్, బీఆర్ షెట్టి మెడిసిటీ హెల్త్‌కేర్ అండ్ రిసెర్చ్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థలు సీఆర్డీయేతో లెటర్ ఆఫ్ ఇంటెంట్ (ఎల్ఓఐ)లను కొన్ని నెలల క్రితం కుదుర్చుకున్నాయి. అవి స్థాపించబోయే సంస్థల ఆధారంగా ఇండో-యూకే హెల్త్ ఇన్‌స్టిట్యూట్‌కు మొత్తం 150 ఎకరాలు (తొలి దశలో 50, మలి దశలో 100 ఎకరాలు), బీఆర్ షెట్టి మెడిసిటీకి [illegible]దశలో 100 ఎకరాలను ఎకరాకు రూ.50 లక్షల చొప్పున ప్రభుత్వం కేటాయించింది. ఒప్పందం ప్రకారం ఆయా సంస్థల యాజమాన్యాలు తమ ప్రాజెక్టులకు సంబంధించిన పనులను ఇప్పటికే ప్రారంభించాల్సి ఉంది. అయితే ఈ రెండు సంస్థలు ప్రవాస భారతీయులకు చెందినవైనందున నిర్మాణ పనులు చేపట్టేముందే ఒక విదేశీ విద్యా భాగస్వామి(ఫారిన్ అకడమిక్ పార్ట్‌నర్)ను కుదుర్చుకోవాలన్న నిబంధనను ఎల్ఓఐలో సీఆర్డీయే విధించింది. అయితే, ఎంతగా ప్రయత్నించినా ఈ విషయంలో ఆ సంస్థలు సఫలీకృతం కాలేకపోయాయి. దీంతో విదేశీ విద్యాభాగస్వామిని ఎంపిక చేసుకుని, నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని, లేనిపక్షంలో భూకేటాయింపులను రద్దు చేస్తామంటూ సీఆర్డీయే కొన్ని రోజుల క్రితం ఈ సంస్థలకు నోటీసులిచ్చింది. దీంతో, ఫారిన్ అకడమిక్ పార్ట్‌నర్‌ను కనుగొనేందుకు తమకు మరి కొంత సమయమివ్వాల్సిందిగా సీఆర్డీయేను అవి కోరినట్లు తెలిసింది. అయితే భూములు కేటాయించి నెలలు గడిచినా ఆశించిన పురోగతి లేనందున సీఆర్డీయే అందుకు సుముఖంగా లేనట్లు తెలిసింది.

ఏమని చెప్పేది?

ఓవైపు పార్టీ సిద్ధాంతం.. మరోవైపు రాష్ట్ర ప్రయోజనం

- రాష్ట్ర బీజేపీ నేతల ఇరకాటం
- ప్రజాగ్రహంపై ఆందోళన..
- అధిగమించి జనంలోకి వెళ్లేదెలా?

నేడు కోర్ కమిటీ భేటీ



(అమరావతి-ఆంధ్రజ్యోతి)

ఊరంతా ఒకవైపు, వారొక్కరే ఒకవైపు అన్నట్లుగా తయారైంది బీజేపీ రాష్ట్ర నేతల పరిస్థితి! అన్ని పార్టీలు, ప్రజా సంఘాలు, మేధావులు కేంద్రం నవ్యాంధ్రకు తగిన న్యాయం చేయలేదనే చెబుతున్నాయి. అన్ని రాష్ట్రాలకు ఇచ్చినట్లుగానే ఏపీకి ఇచ్చి, వాటినే ఘనంగా చెప్పుకుంటున్నారని బలంగా నమ్ముతున్నాయి. రాజకీయ విమర్శల జోలికి వెళ్లని వ్యాపారవేత్తలు, సినిమా వాళ్లు సైతం బహిరంగంగా కేంద్రంపై మండిపడుతున్నారు. ప్రధాని ఇచ్చిన హామీలను గుర్తుచేసి మోదీని 'మనిషి'గా మారుద్దాం అంటూ దర్శకుడు కొరటాల శివ ఘాటుగా ట్వీట్ చేశారు. పొరుగు రాష్ట్రమైన తెలంగాణలో సైతం ఏపీకి ప్రత్యేక హోదా విషయంలో మోదీ అన్యాయం చేశారనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. పైకి బింకం ప్రదర్శిస్తున్నప్పటికీ లోలోపల మాత్రం ఈ పరిస్థితి రాష్ట్ర బీజేపీ నేతలను కలవరపరుస్తోంది. బీజేపీలో ఒకవర్గం నేతలు ఎలా వాదిస్తున్నా...మరోవర్గం వారు మాత్రం తమ అధిష్ఠానం వైఖరిని బహిరంగంగా సమర్థించుకోలేని పరిస్థితి. ఈ నెల 7న కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ మీడియా సమావేశం పెట్టడంతో... వాతావరణం చల్లబరిచేలా ఏదో ఒక ప్రకటన ఉంటుందని వారు భావించారు. కానీ అదేమీ లేకపోగా అగ్నికి ఆజ్యం పోసినట్లు మాట్లాడడంతో అవాక్కయ్యారు. నిజానికి అదేరోజు అసెంబ్లీలో బీజేపీ శాసనసభా పక్ష నేత విష్ణుకుమార్‌రాజు ప్రభుత్వాన్ని, వ్యక్తిగతంగా సీఎం చంద్రబాబును ప్రశంసించారు. ఆ రాత్రికే టీడీపీ కేంద్ర మంత్రులు అశోక్ గజపతిరాజు, సుజనాచౌదరి రాజీనామాలు చేస్తున్నట్లు ప్రకటించారు. 8న రాష్ట్ర మంత్రి పదవులకు రాజీనామాలు ఇచ్చిన అనంతరం... కామినేని శ్రీనివాస్, మాణిక్యాలరావు శాసనసభలో మాట్లాడారు. అప్పుడు కూడా... రాష్ట్రం కోసం చంద్రబాబు చాలా కష్టపడుతున్నారని, ప్రభుత్వంలో లేకున్నా రాష్ట్రాభివృద్ధి విషయంలో ఆయన వెంట ఉంటామని స్పష్టం చేశారు. ఇదంతా చూస్తే...ఏపీలో టీడీపీతో సుహృద్భావ సంబంధాలనే రాష్ట్ర బీజేపీ నేతలు ఆశిస్తున్నారని అర్థమవుతోంది. వారు పార్టీ సిద్ధాంతానికీ, రాష్ట్ర ప్రయోజనాలకూ మధ్య నలిగిపోతున్నట్లు తెలుస్తోంది. ఈ పరిస్థితుల్లో ప్రజల్లో వ్యక్తమవుతున్న తీవ్ర వ్యతిరేకతను అధిగమించి వారికి చేరువయ్యేందుకు ఏ మార్గం అనుసరించాలో చర్చించి నిర్ణయించాలని బీజేపీ అధిష్ఠానం సూచించింది. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ బీజేపీ కోర్ కమిటీ ఆదివారం విజయవాడలో సమావేశం కానుంది. ఈ భేటీలో పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి సతీశ్‌జీ, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు హరిబాబు, పురందేశ్వరి, సోము వీర్రాజు, రవీంద్రరాజు, ఇతర కోర్ కమిటీ సభ్యులు పాల్గొంటారు. కేంద్ర కేబినెట్ నుంచి టీడీపీ మంత్రులు వైదొలిగినా ఎన్డీఏలోనే కొనసాగుతున్నట్లు ప్రకటించడంతో బీజేపీ నాయకులు మరింత సందిగ్ధంలో పడ్డారు.

అంతరానికి ఇదే నిదర్శనం...

టీడీపీతో స్నేహం, రాష్ట్ర ప్రయోజనాల విషయంలో పార్టీ అధిష్ఠానానికీ, రాష్ట్ర బీజేపీ నేతల ఆలోచనలకు మధ్య 'అంతరం' ఉందని 7వ తేదీనాటి పరిణామాలు స్పష్టం చేస్తున్నాయి. ఆరోజు తమ మంత్రులతో రాజీనామా చేయించేందుకు బీజేపీ అధిష్ఠానం తెగ తొందరపడింది. ఉదయం ఢిల్లీ నుంచి ఫోన్లు వచ్చాయి. "అసెంబ్లీలో చంద్రబాబు కటీఫ్ నిర్ణయం ప్రకటించబోతున్నారు. వారు కేంద్రంలో మంత్రి పదవులకూ రాజీనామాలు చేస్తారు. మీరు కూడా రాజీనామాలు సిద్ధం చేసుకొని ఉండాలి. సీఎం తన నిర్ణయం ప్రకటించిన వెంటనే అసెంబ్లీలోనే మీరూ రాజీనామాల గురించి చెప్పండి. స్పీకర్‌కు ముందుగా సమాచారం ఇచ్చి సభలో మాట్లాడటానికి అనుమతి తీసుకోండి" అని ఆదేశించారు. ఢిల్లీ నేతల హడావుడి చూసి ఇక్కడి బీజేపీ నేతలు ఆశ్చర్యపోయారు. ఇక్కడ తమకు అటువంటి వాతావరణం కనిపించడం లేదని చెప్పినా వారు వినిపించుకోలేదు. నిజానికి ఆ సమయానికి టీడీపీలో 'కటీఫ్' నిర్ణయం ఏదీ జరగలేదు.

నిలబడని వాదన

'చాలా ఇచ్చాం'... అని బీజేపీ నేతలు చెబుతున్నా, 'కొత్తగా, ప్రత్యేకంగా ఏమిచ్చారు' అని రాష్ట్ర ప్రజలు ప్రశ్నిస్తున్న పరిస్థితి. 'చట్టంలో పెట్టినవి, ఇస్తామన్నవే అడుగుతున్నాం' అనే రాష్ట్ర ప్రభుత్వం, ప్రజలు చేస్తున్న వాదన ముందు బీజేపీ నేతల ప్రకటనలు నిలబడడంలేదు. ప్యాకేజీ కింద కూడా పీటముడులు పెట్టి ఒక్క రూపాయి ప్రయోజనం కలిగించలేదని ప్రభుత్వం చెబుతున్న విషయం బాగా ప్రజల్లోకి వెళ్లింది. విభజన చట్టంలో పేర్కొన్న విద్యాసంస్థల్లో కొన్ని ప్రారంభమైనా.. అవన్నీ తాత్కాలిక భవనాల్లోనే ఉన్నాయి. శాశ్వత నిర్మాణాలకు ఇరవై ఏళ్లు పట్టినా ఆశ్చర్యపోనక్కర్లేదు. అందుకే... ఎంతసేపూ రాజధానికి 2500 కోట్లు ఇచ్చాం అని గట్టిగా చెప్పడానికే పరిమితమవుతున్నారు. కానీ రాజధానిలో రాష్ట్రం 9 వేల కోట్లతో రహదారులు నిర్మిస్తున్న విషయాన్ని ఎందుకు విస్మరిస్తున్నారని టీడీపీ నేతలు ప్రశ్నిస్తున్నారు.



యూసీలపై బొంకుడు!

న్యాయం కోసం

ఇవ్వలేదని కేంద్ర మంత్రులు, బీజేపీ నేతల బుకాయింపు.. అధికారుల పర్యటనతో తప్పు అని తేలిన వైనం

అమరావతి, మార్చి 10(ఆంధ్రజ్యోతి): వడ్డించేవాడు మనోడైతే బంతిలో ఎక్కడున్నా పర్వాలేదు. మనవాడు కానప్పుడు ఎక్కడ కూర్చొన్నా ఏమీ రావు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ ఎదుర్కొంటున్న పరిస్థితి ఇదే. రాజధాని నిర్మాణ పనులకు భారీగా డబ్బులు ఇచ్చాం. వాటిని వినియోగించినట్లు సర్టిఫికెట్లు(యూసీలు) రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వలేదని కేంద్ర మంత్రులు, బీజేపీ నాయకులు బుకాయిస్తుండగా..కేంద్ర అధికారులు మాత్రం దీనికి పూర్తి భిన్నంగా స్పందించారు. గత నెల 20, 21 తేదీల్లో అమరావతిలో పర్యటించిన కేంద్ర అధికారుల బృందం..రాజధాని నగర నిర్మాణ పనులపట్ల పూర్తి సంతృప్తిని వ్యక్తం చేసినట్లు సమాచారం. యూసీలు ఇచ్చారంటూ లిఖిత పూర్వకంగానూ అంగీకరించినట్లు తెలుస్తోంది. తాత్కాలిక అసెంబ్లీ, సచివాలయ నిర్మాణ పనులు పూర్తి పారదర్శకంగా జరిగాయని..రాజధాని నగరాభివృద్ధి సంస్థ చేసిన వ్యయాల నివేదికను ఆన్‌లైన్‌లో ప్రజలందరూ చూసేలా ఉంచిందని ధృవీకరించినట్లు సమాచారం. ఇదేసమయంలో..తాత్కాలిక సచివాలయం, అసెంబ్లీ నిర్మాణాలకు కేంద్రంఇచ్చిన నిధులు రూ.1,500 కాకుండా..అదనంగా మరో రూ. 650 కోట్లు ఇవ్వాలని కేంద్రప్రభుత్వానికి ఈ బృందం సిఫారసు చేసిందని అంటున్నారు.

ఆటంకాలు తొలగాలి

రాజధాని ప్రాంత పరిధిలో చేపడుతున్న మురుగునీటి నియంత్రణ వ్యవస్థ, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు నెమ్మదిగా నడుస్తున్నాయని ఈ బృందం పేర్కొంది. అయితే..ఇందుకు కారణాలనూ ప్రస్తావించినట్లు చెబుతున్నారు. ఈ పనులకు ఆక్రమణలను తొలగించడం పెద్ద సమస్యగా మారిందని బృందం పేర్కొంది. ట్రాఫిక్ అవరోధాలనూ గుర్తించింది. పనుల్లో వేగం పెరగాలంటే.. ఆక్రమణలు తొలగించడం..ట్రాఫిక్ నియంత్రణ ప్రధానమైనవిగా సూచించినట్లు తెలుస్తోంది. రాజధాని నగరాభివృద్ధి కోసం కేంద్రం కేటాయించిన రూ.2,500 కోట్ల పనులు ఎలా జరుగుతున్నాయో పరిశీలించిన కేంద్ర కమిటీ ఆ పనుల తీరుపట్ల పూర్తి సంతృప్తిని వ్యక్తం చేసిందని చెబుతున్నారు.

నివేదికలో వాస్తవాలు

అమరావతి పరిధిలో పనులను పర్యవేక్షించిన తర్వాత కేంద్ర బృందం ఇచ్చిన నివేదికలో అనేక కీలకాంశాలను ప్రస్తావించినట్లు సమాచారం. విజయవాడలో మురుగునీటి పారుదలకు, గుంటూరులో భూగర్భ డ్రైనేజీ ఏర్పాటుకు కేంద్రం రూ.1,000 కోట్లు కేటాయించింది. శాసనసభ, శాసనమండలి, తాత్కాలిక సచివాలయం, అసెంబ్లీకి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన, ప్రభుత్వ సిబ్బందికి నివాస భవనాలు నిర్మాణానికి రూ.1,500 కోట్లు కేటాయించింది. ఈ మొత్తంలో విజయవాడలో మురుగునీటి వ్యవస్థ కోసం రూ.460 కోట్లను, గుంటూరులో భూగర్భ డ్రైనేజీకి రూ.540 కోట్లు ఇచ్చారు. ఇందులో విజయవాడలో పనులకు రూ.425.52 కోట్లు, గుంటూరులో రూ.344.82 కోట్లు.. మొత్తం రూ.770.34 కోట్లు ఖర్చు చేశారు. పైగా మురుగునీటి పారుదల వ్యవస్థకు సంబంధించిన రూ.34.88 కోట్లకు, భూగర్భ డ్రైనేజీ వ్యవస్థకు చెందిన రూ.195.18 కోట్లకు వినియోగ పత్రాలను కూడా కేంద్రానికి అందజేసింది. ఇందులో రూ.132.20 కోట్ల రూపాయలకు సంబంధించిన బిల్లులను పరిశీలిస్తున్నారని కేంద్ర బృందం తన నివేదికలో పేర్కొన్నట్లు తెలిసింది. అయితే..ఈ పనుల కోసం అదనంగా మరో రూ.115 కోట్లు చెల్లించాలని కేంద్రానికి ఈ బృందం సిఫారసు చేయడం విశేషం.

జాప్యానికి కేంద్రమే కారణం!

డ్రైనేజీ నిర్మాణ పనుల్లో 17 నెలల జాప్యానికి కేంద్రం నుంచి నిధులు విడుదల ఆలస్యం కావడమే ప్రధాన కారణంగా కేంద్ర బృందం అంగీకరించినట్లు తెలుస్తోంది. 48 శాతం దాకా పనులు జరిగాయని..మరో 18 నెలల్లో పూర్తి చేయాల్సి ఉందని వివరించింది. పనులకు ట్రాఫిక్ సమస్య అడ్డుగా ఉండటంతో స్థానిక పోలీసుల సహకారం తీసుకోవాలని కేంద్ర బృందం సూచించింది. ఈ పనులపై థర్డ్‌పార్టీతో నాణ్యతా పరీక్షలు చేయిస్తే బాగుంటుందని, వీటి సమాచారం ప్రజలకు అందుబాటులో ఉంచలేదని అసంతృప్తిని వ్యక్తం చేసిందని తెలుస్తోంది. కోర్ సిటీ ప్రాంతంలో పనుల ప్రగతి నెమ్మదించిందని, కేవలం 3.47 శాతమే జరుగుతోందని పేర్కొన్నట్లు చెబుతున్నారు.

ఇంకా రూ.765 కోట్లు ఇవ్వండి

తాత్కాలిక అసెంబ్లీ, సచివాలయ నిర్మాణాలు, వాటికి మౌలిక సదుపాయాలు, ప్రభుత్వ సిబ్బంది నివాస భవన సముదాయాల కోసం కేటాయించిన రూ.1,500 కోట్లలో రూ.1,084 కోట్లకు సీఆర్‌డీఏ వినియోగ పత్రాలు సమర్పించింది. ఇందులో రూ.441.96 కోట్లకు సంబంధించిన బిల్లులు కేంద్ర మంత్రిత్వ శాఖ పరిశీలనలో ఉన్నాయి. మరో రూ.623.98 కోట్లకు సంబంధించి బిల్లులు కేంద్రానికి రావాల్సి ఉందని కేంద్ర బృందం పేర్కొంది. ఆలిండియా సర్వీసు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, గెజిటెడ్, నాన్ గెజిటెడ్ సిబ్బంది నివాస భవనాలు వచ్చే ఏడాది ఫిబ్రవరి 12 నాటికి పూర్తి కావాల్సి ఉందని కేంద్ర బృందం నిర్ధారించింది. ఇందుకు సంబంధించి కేంద్రం ఇప్పటికే మంజూరు చేసిన రూ.1,500 కోట్లకు అదనంగా రూ.650 కోట్లు ఇవ్వాలని కూడా కేంద్ర ప్రభుత్వానికి ఈ బృందం సిఫారసు చేయడం గమనార్హం. ఆయా పనుల కోసం దాదాపు రూ.765 కోట్లను అదనంగా కేంద్రం చెల్లించాలని బృందం అభిప్రాయపడిందంటున్నారు. వాస్తవాలు ఇలాఉంటే..కేంద్రం విడుదల చేసిన రూ.2,500 కోట్లకు ఇప్పటిదాకా యూసీలు ఇవ్వలేదంటూ.. కేంద్ర మంత్రులు, బీజేపీ నేతలు వ్యాఖ్యానించడం..రాజకీయంగా చర్చనీయాంశమైంది.

పొత్తుతో బీజేపీకే నష్టం

- బీజేవైఎం నేత విష్ణువర్ధన్ రెడ్డి ధ్వజం

హైదరాబాద్, మార్చి 10 (ఆంధ్రజ్యోతి):టీడీపీతో పొత్తు పెట్టుకోవడం వల్ల తామే ఎక్కువ నష్టపోయామని ఆంధ్రప్రదేశ్ బీజేపీ యువమోర్చా అధ్యక్షుడు ఎస్.విష్ణువర్ధన్‌రెడ్డి చెప్పారు. 2009లో కూడా టీడీపీ తమతో కలిసి పోటీచేసి ఉంటే అప్పుడు కూడా చంద్రబాబే సీఎం అయి ఉండేవారని అన్నారు. శనివారమిక్కడ బీజేపీ తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మాట్లాడారు. బీజేపీ తోడులేకున్నా గెలుస్తామన్న ధీమా ఉన్న టీడీపీ నాయకులు.. కర్నూలు, విశాఖ, తిరుపతి కార్పొరేషన్‌లకు ఎందుకు ఎన్నికలు నిర్వహించరని ప్రశ్నించారు. ప్రత్యేక హోదా పేరుతో రాష్ట్రప్రజలను మోసం చేయవద్దని పార్టీలకు సూచించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చలేక, తప్పులను కప్పిపుచ్చుకోవడానికే చంద్రబాబు తమపై నెపం వేస్తున్నారని ఆరోపించారు. ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో రూ.5,235 కోట్లు మిగులు చూపించారని, తద్వారా రాష్ట్రం లోటు బడ్జెట్‌లో లేదని చెప్పారన్నారు. ఇదే విషయాన్ని తమ పార్టీ నేతలు ప్రస్తావిస్తే.. టీడీపీ నాయకులు ఎదురుదాడికి దిగుతున్నారని విమర్శించారు. పోలవరం ప్రాజెక్టుకు కేంద్రమే నిధులు కేటాయిస్తుంటే, రాష్ట్ర బడ్జెట్‌లో 9 వేల కోట్లు ఎందుకు కేటాయించారో వివరించాలని విష్ణువర్ధన్ డిమాండ్ చేశారు.

బీజేపీకి బైబై.. హోదా కోసం దీక్ష

పొన్నూరు, మార్చి 10 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రానికి ప్రత్యేక హోదా, రైల్వేజోన్ మంజూరు వంటి హామీలు ఇచ్చి, విస్మరించినందుకు నిరసనగా బీజేపీ క్రియాశీల సభ్యత్వానికి, తన పదవికి రాజీనామా చేస్తున్నట్లు బీజేపీ రాష్ట్ర కిసాన్‌మోర్చ కార్యవర్గ సభ్యుడు పూల సుబ్రహ్మణ్యం ప్రకటించారు. ప్రత్యేక హోదా కోరుతూ ఈనెల 12నుంచి గుంటూరు జిల్లా కసుకర్రులో ఆమరణ నిరాహారదీక్ష చేయనున్నట్లు పేర్కొన్నారు. తన రాజీనామా లేఖను బీజేపీ రాష్ట్ర కిసాన్‌మోర్చ అధ్యక్షుడు పూడి తిరుపతిరావు, పార్టీ జిల్లా అధ్యక్షుడికి పంపినట్లు ఆయన వివరించారు.

టీడీపీ అభ్యర్థులుగా రమేశ్, వర్ల!

(మొదటి పేజీ తరువాయి)

స్వామిదాస్, మాజీ ఎమ్మెల్సీ మసాల పద్మజ, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ జూపూడి ప్రభాకరరావు తదితరులు ఉన్నారు. వీరిలో రమేశ్, బీద సోదరులతో ముఖ్యమంత్రి ఎక్కువ సేపు మాట్లాడారు. రమేశ్‌తో మంత్రి గంటా శ్రీనివాసరావు రాగా... శ్రీనివాసరెడ్డితో ఆ జిల్లా మంత్రి ఆదినారాయణరెడ్డి వచ్చారు. మస్తాన్‌రావుతో ఆయన సోదరుడు, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర వచ్చారు. బయటకు వస్తున్న సంకేతాలను బట్టి ప్రస్తుత రాజ్యసభ సభ్యుడు సీఎం రమేశ్‌కు మరోసారి పొడిగింపు లభించే పరిస్థితి కనిపిస్తోంది. పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పటి నుంచి పార్టీని అంటిపెట్టుకుని ఉండడం.. ఢిల్లీలో రాజకీయ సంబంధాలను నిర్వహించే శక్తి సంపాదించడం ఆయన పట్ల మొగ్గుకు కారణంగా వినిపిస్తోంది. ఓసీ వర్గాల నుంచి రాయలసీమకు చెందిన రమేశ్ వైపు మొగ్గు చూపడంతో ఎస్సీల నుంచి కోస్తాకు చెందిన పార్టీ ప్రధాన కార్యదర్శి వర్ల రామయ్య పేరు తెరపైకి వచ్చింది. ఆయన ఇటీవలి వరకూ గృహ నిర్మాణ సంస్థ చైర్మన్‌గా ఉన్నారు. ఈ వర్గాల నుంచి ప్రతిపాదనలో ఉన్న వారిలో రామయ్య బలంగా పార్టీ వాణిని వినిపిస్తారన్న అభిప్రాయం ఉండడం, మాదిగ సామాజిక వర్గాన్ని ప్రోత్సహించాలన్న నిర్ణయం దీనికి కారణంగా వినివిస్తోంది. టీడీపీకి ప్రస్తుతం లోక్‌సభలో ముగ్గురు ఎస్సీ ఎంపీలు ఉన్నారు. వీరు ముగ్గురూ మాల సామాజిక వర్గానికి చెందిన వారే. దీంతో సమతుల్యత కోసం మాదిగ సామాజిక వర్గానికి చెందిన రామయ్య పేరును పరిశీలిస్తున్నారని అంటున్నారు. బీద సోదరులతో చంద్రబాబు ఇరవై నిమషాలపాటు చర్చించారు. మస్తాన్‌రావు పోయినసారి కావలి అసెంబ్లీ సీటు నుంచి పోటీచేసి ఓడిపోయారు. నేరుగా ఎన్నికల్లో పోటీచేయాల్సిన వాళ్లు కూడా పరోక్ష ఎన్నికల్లో సీటు అడిగితే ఎలా అని సీఎం అడిగారు. సమర్థుడైన మరో అభ్యర్థిని అక్కడ పోటీకి తయారు చేసి ఉంచానని, తనకు అవకాశం ఇస్తే రాష్ట్రవ్యాప్తంగా బీసీ వర్గాలను కూడగట్టడానికి ప్రయత్నం చేస్తానని మస్తాన్‌రావు చెప్పారు. మస్తాన్‌రావు సామాజిక వర్గానికే చెందిన పుట్టా సుధాకర్ యాదవ్‌కు టీటీడీ చైర్మన్ పదవి ఇవ్వాలని ఇటీవలే నిర్ణయం తీసుకున్నారు. దీనివల్ల కూడా మస్తాన్‌రావు అవకాశాలు సన్నగిల్లినట్లు చెబుతున్నారు. సుధాకర్ యాదవ్ కూడా శనివారం రాత్రి ముఖ్యమంత్రిని కలిసి మాట్లాడారు. తమ మైదుకూరు నియోజకవర్గ ఇన్‌చార్జి విషయంలో తనకు స్పష్టత కావాలని ఆయన కోరినట్లు సమాచారం. ఇవన్నీ ఉన్నా.. వివిధ కోణాల రీత్యా మస్తాన్‌రావు అభ్యర్థిత్వం చివరిదాకా పార్టీ పరిశీలనలో ఉండే అవకాశం ఉందని, పూర్తిగా కొట్టివేసే వీలు లేదని అంటున్నారు. కడప జిల్లా పార్టీ అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి కలిసినప్పుడు రాయలసీమలో సామాజిక సమీకరణాలపై చర్చ జరిగింది. అక్కడ ప్రభావవంతమైన సామాజిక వర్గాన్ని కాదని వేరేవారికి ఇస్తే రాజకీయంగా అంత ఉపయోగం ఉండకపోవచ్చని శ్రీనివాసరెడ్డి చెప్పారు. ఆ సామాజిక వర్గానికి మంత్రివర్గ విస్తరణలో పెద్దపీట వేశామని, ఇతరత్రా కూడా మంచి అవకాశాలు ఇచ్చామని చంద్రబాబు గుర్తు చేశారు. మాజీ రాజ్యసభ సభ్యుడు కంభంపాటి రామ్మోహనరావుతో కూడా సీఎం విపులంగా చర్చించారు. పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీలో ఉన్న తనకు నాయకత్వంతో ఉన్న అనుబంధం, జాతీయ పార్టీలతో సంబంధాల్లో తన పాత్రను ఆయన వివరించారు. 'నీ గురించి నాకు తెలిసినంతగా ఎవరికీ తెలియదు. నీకు పూర్తి అర్హతలున్నాయి. కానీ కొన్ని సామాజిక సమీకరణాలు నీకు ఆటంకంగా ఉన్నాయి. అయినా పరిశీలిస్తాను' అని ముఖ్యమంత్రి చెప్పారు. కాగా.. టీడీపీ తన అభ్యర్థులను ఆదివారం అధికారికంగా ప్రకటించనుంది. సోమవారం నామినేషన్ల దాఖలుకు ఆఖరి గడువు కావడంతో ఆదివారం తుది నిర్ణయం తీసుకోనున్నారు. యనమల రామకృష్ణుడు, కళా వెంకట్రావు వంటి కొందరు సీనియర్లతో వివిధ సమీకరణలపై చర్చించి తుది నిర్ణయం ప్రకటించాలని సీఎం నిశ్చయించారు.

మూడో అభ్యర్థిపై ఆసక్తి చూపని సీఎం

మూడో అభ్యర్థిని కూడా నిలపాలని కొందరు పార్టీ నేతలు ప్రతిపాదించినా చంద్రబాబు అంత ఆసక్తి చూపలేదని సమాచారం. 'రాష్ట్రానికి కేంద్రం నుంచి సాయం రాబట్టడంపై మనం దృష్టి కేంద్రీరించి ఉన్నాం. ఈ సమయంలో మన దృష్టి మరోవైపు మళ్లాల్సిన అవసరం లేదు. ఒక సీటు వచ్చినా రాకపోయినా వచ్చే తేడా లేదు' అని ఆయన వ్యాఖ్యానించినట్లు సమాచారం. ఈసారి మూడు సీట్లకు రాష్ట్రం నుంచి ఎన్నికలు జరుగుతున్నాయి. ఇందులో ఒక సీటుకు వైసీపీ పోటీ చేస్తోంది. రెండు సీట్లకే టీడీపీ పరిమితమైతే ఎన్నిక ఏకగ్రీవమవుతుంది.

ఆహా.. ఏమి ద్విపాత్రాభినయం!

- 34 కోట్లు వెనక్కి రాగానే పొగడ్తలా?
- ఇటు ప్రశంస.. అటు అవిశ్వాసమా?
- ఎవరి చెవిలో పూలు పెడతారు?
- వైసీపీపై యనమల, కళా విసుర్లు

అమరావతి, మార్చి 10 (ఆంధ్రజ్యోతి): జగన్ కంపెనీల్లో ఈడీ జప్తు చేసిన ఆస్తుల్లో రూ.34 కోట్లు ఇటీవల విడుదలయ్యాయని, అవి రాగానే వైసీపీ నేతలు బీజేపీని ప్రశంసిస్తూ ఇంటర్వ్యూలు ఇవ్వడం మొదలుపెట్టారని తెలుగుదేశం పార్టీ మండిపడింది. ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇచ్చేది లేదని కేంద్రప్రభుత్వమే తెగేసి చెబుతుంటే.. బీజేపీనే హోదా ఇస్తుందని, ఆ నమ్మకం తమకుందని ఈ ఇంటర్వ్యూల్లో చెప్పడం వారి తాపత్రయాన్ని చాటుతోందని ఎద్దేవాచేసింది. వైసీపీ ద్విపాత్రాభినయం.. సినిమాలను మించిపోయిందని వ్యాఖ్యానించింది. ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు, విద్యుత్ మంత్రి కిమిడి కళా వెంకట్రావు, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు కుటుంబరావు శనివారం సచివాలయంలో విలేకరులతో మాట్లాడారు. కేంద్రంపై పోరాడుతున్నామని.. అవిశ్వాసం పెడుతున్నామని బయట చెబుతున్నారు. బీజేపీయే రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇస్తుందని, ఆ నమ్మకం తమకుందని తాజాగా ఇండియా టుడే పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆ పార్టీ ఎంపీ విజయసాయిరెడ్డి బహిరంగంగా చెప్పారు. ఎవరి చెవిలో పూలు పెడదామనుకుంటున్నారు? మేం రాష్ట్రానికి రావలసినవాటిని సాధించడానికి



పోరాటం చేస్తుంటే వైసీపీ తన కేసుల మాఫీ కోసం బీజేపీ చుట్టూ ప్రదక్షిణలు చేస్తోంది. జగన్‌కు రాష్ట్రం ఎటు పోయినా ఫర్వాలేదు. తన కేసులు మాఫీ అయితే చాలు' అని యనమల వ్యాఖ్యానించారు. 'వైసీపీకి ఉన్న ఐదుగురు ఎంపీలతో అవిశ్వాసం నోటీసు చెల్లదు. బీజేపీ గొడుగు కింద చేరాలని చూస్తున్న ఆ పార్టీకి కాంగ్రెస్ మద్దతివ్వదు. అవినీతి కేసుల్లో ముద్దాయిలుగా ఉన్న వారి పార్టీకి మేం మద్దతిచ్చేది లేదు. పైగా మేం ఎన్డీఏలో ఉండి అవిశ్వాసం పెట్టడం అనైతికం' అని స్పష్టం చేశారు. కేంద్ర ఆర్థిక మంత్రి జైట్లీ మాట్లాడిన తీరుకు జగన్ తప్ప రాష్ట్రంలో అందరూ బాధపడ్డారని అన్నారు. ఆయన్ను కేసుల నుంచి బీజేపీ బయట పడేస్తోందని తాము అనడం లేదని, వైసీపీ ఆ పార్టీ చుట్టూ తిరుగుతోందని ఆయన చెప్పారు.

ఆ మూడు చెప్పినా సొంత లెక్కలా?

తమ నిరసన వ్యక్తం చేయడానికి కేంద్ర మంత్రివర్గం నుంచి బయటకు వచ్చామని, దీనిపై కేంద్రం స్పందన ఎలా ఉంటుందో గమనిస్తున్నామని.. తర్వాత ఏం చేయాలో తగిన సమయంలో నిర్ణయిస్తామని యనమల చెప్పారు. 'కేంద్రం అసలేమీ చేయలేదని మేం అనడం లేదు. కొన్ని చేసింది. కానీ విభజన చట్టంలో ఇచ్చిన వాగ్దానాలు, పార్లమెంటు సాక్షిగా ఇచ్చిన హామీలు నెరవేర్చలేదు. అందుకే గట్టిగా అడిగాం. ఇటీవలి కేంద్ర బడ్జెట్‌లో ఈ వాగ్దానాలపై స్పందన లేదు. ఇది మమ్మల్ని గాయపరచింది. తర్వాత మేం ఢిల్లీ వెళ్లి కలిశాం. అప్పుడు కూడా వారి స్పందన బాగోలేదు. అందుకే అధికార కూటమిలో ఉండీ మేం పోరాడాం. హోదా బదులు ప్యాకేజీ ఇస్తామన్నారు. దానినీ అమలు చేయలేదు. రెవెన్యూ లోటు భారీగా ఉందని నీతి ఆయోగ్, కాగ్ కూడా చెప్పాయి. మొదటి సంవత్సరంలో రాష్ట్ర రెవెన్యూ లోటు రూ.14 వేల కోట్లు ఉందని రిజర్వు బ్యాంక్ కూడా తన నివేదికలో చెప్పింది. ఇవన్నీ కాదని కేంద్రం తన సొంత లెక్కలు వేస్తే ఎలా? వీటిపైనే మేం విభేదించాం' అని తేల్చిచెప్పారు. 11 కేసుల్లో మొదటి, రెండో నిందితులుగా ఉన్న జగన్, విజయసాయిరెడ్డి కేవలం తమపై కేసులు ఎత్తివేయించుకోవడానికే వైసీపీని నడుపుతున్నారని కళావెంకట్రావు వ్యాఖ్యానించారు. మళ్లీ జైలుకు వెళ్లకుండా కేసుల మాఫీ కోసం తక్షణం బీజేపీలో చేరిపోదామని సకల ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్రం ముసుగులో సొంత కేసుల కోసం పనిచేస్తున్న ఇలాంటి వ్యక్తులు, పార్టీల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పిలుపిచ్చారు.

సాయం చేయని బీజేపీతో.. స్నేహం అక్కర్లేదు: కేఈ

- ప్యాకేజీ కాదు హోదాయే కావాలి: పితాని.. మోసం చేసిన బీజేపీ: సుజయ్
- కేంద్రానికి చీమ కుట్టినట్లు కూడా లేదు: జేసీ

ఆంధ్రజ్యోతి నెట్‌వర్క్, మార్చి 10 (ఆంధ్రజ్యోతి): కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఆంధ్ర రాష్ట్రానికి సాయం చేస్తుందని ఇన్నాళ్లూ ఎదురుచూసినా ఫలితం లేదని ఉపముఖ్యమంత్రి కేఈ కృష్ణమూర్తి, కార్మిక మంత్రి పితాని సత్యనారాయణ ఆవేదన వ్యక్తం చేశారు. మొండిచేయి చూపడం వల్లే కేంద్ర కేబినెట్ నుంచి టీడీపీ మంత్రులు వైదొలిగారని కేఈ చెప్పారు. రాష్ట్రానికి సాయం అందించని బీజేపీతో తమకు స్నేహం అవసరం లేదన్నారు. శనివారం కర్నూలు ఎస్టీబీసీ కళాశాల మైదానంలో జరిగిన నూతన పింఛన్ల పంపిణీ, పీఎంఏవై కింద గృహ మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమంలో ఆయన, మంత్రి కాల్వ శ్రీనివాసులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేఈ మాట్లాడుతూ 'పదవులకంటే ప్రజాప్రయోజనాలే టీడీపీకి ముఖ్యం. అందుకే ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు ఇద్దరు కేంద్ర మంత్రులు రాజీనామా చేశారు' అని తెలిపారు. కాగా, ప్యాకేజీ ఇస్తామని బీజేపీ మోసం చేసిందని, అందుకే రాష్ట్రానికి హోదాయే కావాలని పితాని శ్రీకాకుళం జిల్లా కంచిలి మండల టీడీపీ కార్యకర్తల సమావేశంలో చెప్పారు. రాష్ట్రంపై బీజేపీ కక్షపూరితంగా వ్యవహరిస్తోందని మంత్రి సుజయ్‌కృష్ణ రంగారావు విజయనగరంలో అన్నారు. హోదా కన్నా ప్రత్యేక ప్యాకేజీ ద్వారానే ఎక్కువ నిధులు వస్తాయని నమ్మించి మోసం చేసిందన్నారు. పార్లమెంట్‌లో తాము చేస్తున్న నిరసనలు కేంద్రానికి చీమకుట్టినట్లు కూడా లేదని ఎంపీ జేసీ దివాకర్‌రెడ్డి అన్నారు. కేంద్రం తాను పట్టిన కుందేలుకు మూడే కాళ్లనే ధోరణిలో ఉందని, ఈ రాష్ట్ర ప్రజలకు కేంద్రం ఏదో చేస్తుందన్న నమ్మకం తనకైతే లేదని హిందూపురంలో చెప్పారు.



బాబుతో పెట్టుకుంటే మోదీకి బోడి ఖాయం

చిత్తూరు అర్బన్/చంద్రగిరి, మార్చి 10: సీఎం చంద్రబాబుతో పెట్టుకుంటే బోడి కావడం ఖాయమని చిత్తూరు ఎంపీ శివప్రసాద్... ప్రధాని మోదీపై వ్యంగ్యాస్త్రాలు సంధించారు. శనివారం ఆయన చిత్తూరు జిల్లా చంద్రగిరి, పూతలపట్టు పట్టణాలతో పాటు చిత్తూరు నగరంలోని గాంధీ విగ్రహం వద్ద డప్పు వాయిస్తూ, కొమ్ముబూర ఊది కేంద్ర ప్రభుత్వ వైఖరిపై వినూత్న నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగువారితో పెట్టుకుంటే బీజేపీకి మనుగడ ఉండదని హెచ్చరించారు.



చీరాల సభలో మాట్లాడుతున్న జగన్


బాబు వల్లే హోదా రాలేదు

- వాళ్ల రాజీనామాలు డ్రామా.. ఏడాదిన్నర కిందే చేయాల్సింది
- ఆయన పాలన అవినీతిమయం.. పందికొక్కుల్లా తింటున్నారు
- చీరాల సభలో జగన్ ధ్వజం

చీరాల, మార్చి 10: రాష్ట్రానికి ప్రత్యేక హోదా రాకపోవడానికి సీఎం చంద్రబాబే కారణమని వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ ఆరోపించారు. శనివారం ఉదయం ప్రకాశం జిల్లా వేటపాలెం శివరా నుంచి 108వ రోజు పాదయాత్రను ప్రారంభించిన ఆయన.. చీరాల గడియారస్తంభం సెంటర్ వరకు నడిచారు. అక్కడ జరిగిన బహిరంగసభలో మాట్లాడారు. రాష్ట్రానికి సాయంపై కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ తాజాగా చేసిన వ్యాఖ్యలకు, 2016 సెప్టెంబరు 18న చేసిన ప్రకటనకు తేడా లేదన్నారు. చంద్రబాబు అప్పుడే కేంద్ర మంత్రుల రాజీనామాల నిర్ణయం తీసుకుని ఉంటే ఈ పాటికి ప్రత్యేక హోదా వచ్చేదని చెప్పారు. 13వ ఆర్థిక సంఘం సిఫారసుల ప్రకారం రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వాలని అప్పటి యూపీఏ ప్రభుత్వం తీర్మానం చేసిందని.. చంద్రబాబు అధికారంలోకి వచ్చాక ఏడు మాసాల పాటు 13వ ఆర్థిక సంఘం సిఫారసులు అమల్లో ఉన్నాయని తెలిపారు. అవకాశం ఉన్నప్పుడు తన వ్యక్తిగత స్వార్థం కోసం మిన్నకుండి.. ఇప్పుడు కేంద్ర మంత్రులతో రాజీనామాల డ్రామా ఆడడం ఎలక్షన్ స్టంటేనని చెప్పారు. ఇప్పటికీ ఆయన ఎన్డీఏ కన్వీనర్‌గా కొనసాగడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. చంద్రబాబు పాలన అవినీతిమయమని ఆరోపించారు. పైస్థాయిలో సీఎం.. కింది స్థాయిలో జన్మభూమి కమిటీ సభ్యుల వరకూ ప్రతి ఒక్కరూ పందికొక్కుల్లా అవినీతికి పాల్పడుతున్నారని ధ్వజమెత్తారు.

మూడో కూటమికి చాన్సే లేదు

- కాంగ్రెస్సే ప్రత్యామ్నాయం.. సమష్టి పోరుతోనే హోదా: రఘువీరా



మడకశిర, మార్చి 10: దేశంలో మూడో ఫ్రంట్‌కు అవకాశం లేదని.. దేశానికి కాంగ్రెస్ పార్టీయే ప్రత్యామ్నాయమని పీసీసీ అధ్యక్షుడు రఘువీరారెడ్డి స్పష్టం చేశారు. శనివారం అనంతపురం జిల్లా మడకశిరలో ఆయన విలేకరులతో మాట్లాడారు. కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో తమదే విజయమని.. వచ్చే ఏడాది దేశంలో కూడా యూపీఏ ప్రభుత్వం అధికారంలోకి రావడం తథ్యమని జోస్యం చెప్పారు. అప్పుడు రాహుల్‌గాంధీ ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టి తొలిసంతకాన్ని ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదాపైనే చేస్తారన్నారు. పార్లమెంటు ఆవరణలో ఉన్న పోలీసు స్టేషన్‌లో దేశప్రధానిపై తాము ఫిర్యాదు చేశామని, ఇది దేశ చరిత్రలో మొదటిసారని చెప్పారు. ఎన్నికల హామీలను నెరవేర్చనందుకు టీడీపీ, బీజేపీల గుర్తింపు రద్దుచేయాలని ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదుచేశామన్నారు. రాహుల్‌గాంధీ ప్రత్యేక హోదాపై స్పష్టమైన ప్రకటన చేశాక తెలుగుదేశం పార్టీ పునాదులు బీటలు వాలుతున్నాయని.. అందుకే కేంద్రమంత్రులతో రాజీనామా డ్రామాకు తెరలేపారని ఆరోపించారు. ఏప్రిల్ 5లోపు అన్ని పార్టీలు కలిసి ప్రత్యేక హోదా కోసం పోరాటం చేద్దామని, ఆ తరువాత ఏ పార్టీ ఏ త్యాగం చేసినా అందుకు ప్రతిఫలం ఉండదన్నారు. ముఖ్యమంత్రి అసెంబ్లీకి వాయిదా ప్రకటించి.. ప్రతిపక్ష నేత పాదయాత్రకు విరామం ఇచ్చి ఢిల్లీలో సమష్టిగా పోరాడితే ఎందుకు ప్రత్యేక హోదా రాదో చూద్దామన్నారు. ఇప్పటికైనా నవ్యాంధ్ర భవిష్యత్ కోసం అన్ని పార్టీలు ఏకతాటిపైకి వచ్చి హోదా, విభజన చట్టంలోని హామీల సాధనే లక్ష్యంగా పోరాడాలని పిలుపిచ్చారు.

మైదాన్
MYDAN
విజయవాడ ● ఆదివారం 11 మార్చి 2018



ఆకాశమే హద్దుగా!

అంతర్జాతీయ క్రీడా యవనికపై భారత మహిళా శక్తి సవాలు విసురుతోంది.. తమకన్నా మెరుగైన ప్రత్యర్థులు ఎదురైనా వెన్నువెరవక నారీమణులు ఢీ అంటే ఢీ అంటూ దూసుకెళ్తున్నారు.. 2000 సిడ్నీ ఒలింపిక్స్‌లో వెయిట్ లిఫ్టర్ కరణం మల్లీశ్వరి సాధించిన కాంస్య పతకంతో ఒక్కసారిగా భారత క్రీడాకారిణుల శక్తిసామర్థ్యాలను లోకానికి చాటి చెప్పినట్టయింది. మహిళలకు చదువే అనవసరం.. పైగా క్రీడలా? అని భావించే సమాజం నుంచి వచ్చిన ఓ క్రీడాకారిణి ప్రపంచ క్రీడలకు అల్టిమేట్‌గా భావించే ఒలింపిక్స్‌లో దేశ పతాకను రెపరెపలాడించగలిగింది. ఆమెకన్నా ముందు అథ్లెటిక్స్ దిగ్గజం పీటీ ఉషకు సియోల్ ఒలింపిక్స్‌లో త్రుటిలో పతకం చేజారినా, మల్లీశ్వరి ఘనతతో ఆమెను స్ఫూర్తిగా తీసుకుని ఎంతోమంది ప్రపంచ క్రీడాపటంపై మెరువగలుగుతున్నారు. 12 ఏళ్ల అనంతరం సైనా నెహ్వాల్, మేరీకోమ్ లండన్ ఒలింపిక్స్‌లో పతకాలు సాధించగలిగారు. 2016 రియో గేమ్స్‌ను గమనిస్తే దేశ గౌరవాన్ని కాపాడింది మహిళలే. వచ్చిన రెండు పతకాలు పీవీ సింధు, సాక్షి మాలిక్ తీసుకొచ్చినవే. ఓవరాల్‌గా గత రెండు దశాబ్దాలుగా ప్రపంచ స్థాయి క్రీడల్లో భారత మహిళామణులు నిలకడగా రాణిస్తూ తామెందులోనూ తీసిపోమని నిరూపిస్తుండడం అభినందనీయం.

రెండువేల దశకం ఆరంభంలో భారత క్రీడాకారిణులు ఎక్కువగా కాంటినెంటల్ చాంపియన్‌షిప్స్ లేదా కామన్వెల్త్, ఆసియా గేమ్స్‌లో మాత్రమే పతకాలు సాధించేవారు. అత్యంత అరుదుగానే ప్రపంచస్థాయి ఈవెంట్స్‌లో మెరుపులు కనిపించేవి. కానీ నిదానంగానైనా మహిళా క్రీడాలోకంలో ఇప్పుడు అనూహ్య మార్పు కనిపిస్తోంది. ఈ రెండు దశాబ్దాల కాలంలో అంతర్జాతీయ ఈవెంట్లలో విరివిగా పాల్గొనడమే కాకుండా ఎలాంటి ఒత్తిడీ లేకుండా పోటీపడి పతకాలతో తిరిగి రాగలుగుతున్నారు. ముఖ్యంగా ఎనిమిదేళ్లుగా భారత అమ్మాయిలు అత్యున్నత స్థాయి ర్యాంకులు సైతం సాధిస్తున్నారు. సిడ్నీ గేమ్స్‌లో మల్లీశ్వరి గెలిచిన పతకం తర్వాత భారత్‌కు చెప్పుకోదగ్గ ప్రదర్శన పారిస్‌లో జరిగిన 2003 ఐఏఏఎఫ్ ప్రపంచ అథ్లెటిక్ చాంపియన్‌షిప్‌లో చోటు చేసుకుంది. లాంగ్‌జంప్‌లో అంజూ బాబీ జార్జ్ కాంస్య పతకంతో అదరగొట్టింది. అంతేకాకుండా ఆ ఈవెంట్‌లో పతకం సాధించిన తొలి భారత అథ్లెట్‌గా నిలిచింది. ఆ తర్వాత ఇతర క్రీడల్లో జరిగే ప్రపంచ చాంపియన్‌షిప్స్‌లో భారత మహిళల నుంచి పతకాలు విరివిగానే వచ్చాయి. 2017లో ఆర్చరీ, బ్యాడ్మింటన్, చెస్, వెయిట్‌లిఫ్టింగ్‌లో ఐదు ప్రపంచ చాంపియన్‌షిప్స్ పతకాలు సాధించగలిగారు. ఇది మరీ ఎక్కువ కాకపోయినా వారి అభివృద్ధికి మచ్చుతునకగా చెప్పుకోవచ్చు.

2010 కామన్వెల్త్ టర్నింగ్ పాయింట్

రాజధాని ఢిల్లీలో జరిగిన 2010 కామన్వెల్త్ గేమ్స్‌ను కీలక మలుపుగా చెప్పవచ్చు. 2006 గేమ్స్‌లో భారత్ 50 పతకాలు సాధించగా ఆతిథ్య హోదాలో నాలుగేళ్ల అనంతరం 101 పతకాలతో మెరిసింది. ఇందులో 36 పతకాలు మహిళల నుంచే రావడం విశేషంగా చెప్పుకోవాలి. అంతకుముందు గేమ్స్‌లో వచ్చినవి 13 మా త్రమే. అంతేకాకుండా ఆసియా క్రీడల ఫలితాల్లోనూ వీరి పతకాల్లో పెరుగుదల కనిపించింది. 2014 ఆసియా గేమ్స్‌లో భారత మహిళా అథ్లెట్ల నుంచి అత్యుత్తమ షో కనిపించింది. ఓవరాల్‌గా 2010 నుంచి గమనిస్తే భారత క్రీడాకారిణులు ఆసియా చాంపియన్‌షిప్స్, ప్రపంచ చాంపియన్‌షిప్స్.. కామన్వెల్త్, ఆసియా క్రీడలలో 276 పతకాలు తమ ఖాతాలో వేసుకున్నారు. ఆర్చర్ దీపికా కుమారి 16ఏళ్ల వయస్సులో 2010 కామన్వెల్త్‌లో స్వర్ణం సాధించడంతో పాటు 2011, 2015 ప్రపంచ చాంపియన్‌షిప్స్‌లో రజతాలను గెలిచింది.

టాప్‌లో బ్యాడ్మింటన్..

వ్యక్తిగత క్రీడలకు సంబంధించి దేశంలో బ్యాడ్మింటన్ టాప్‌లో ఉంటుంది. విజయాల పరంగా దేశంలోని మహిళా బ్యాడ్మింటన్ స్టార్లు నిలకడ ప్రదర్శిస్తున్నారు. గత ఎనిమిదేళ్లలో వచ్చిన 16 పతకాల్లో 15 సైనా నెహ్వాల్, పీవీ సింధు, అపర్ణా పోపట్, జ్వాల-అశ్విని జోడీయే పంచుకుంది. అంతర్జాతీయ స్థాయిలో నిలకడగా ఆడుతూ సైనా ఎందరికో ఆదర్శంగా నిలిచింది. 2010 కామన్వెల్త్‌లో తను తొలి స్వర్ణం సాధించింది. ఇదే జోష్‌లో ఆ తర్వాత రెండేళ్లకు జరిగిన లండన్ ఒలింపిక్స్‌లో కాంస్యం సాధించి వార్తల్లో నిలిచింది. అసలు ఈ క్రీడ నుంచి ఒలింపిక్ పతకం కొట్టిన తొలి వ్యక్తిగా రికార్డు సృష్టించింది. 2015 ప్రపంచ చాంపియన్‌షిప్స్‌లో రజతంతో టాప్‌నకు వెళ్లింది. ఆ తర్వాత సింధు రాకతో ఈ క్రీడ టాప్ గేర్‌లో దూసుకెళుతోంది. ఆమె రియో ఒలింపిక్స్‌లో రజతంతో అదరగొట్టింది. అలాగే 2010 కామన్వెల్త్ గేమ్స్‌లో భారత్ నుంచి తొలి స్వర్ణాన్ని అందుకున్న గీతా ఫొగట్ రెజ్లింగ్ ముఖచిత్రాన్నే మార్చేసింది. అది సాక్షి మాలిక్ ఒలింపిక్స్ పతకం అందుకునే వరకు వెళ్లింది. ఆసియా సీనియర్ రెజ్లింగ్ చాంపియన్‌షిప్‌లో నవజ్యోత్ కౌర్ తొలిసారిగా దేశానికి పతకం అందించగలిగింది. ఇక బాక్సర్ మేరీ కోమ్ ఒలింపిక్ పతకం కొట్టకముందే ఐదుసార్లు ప్రపంచ చాంపియన్‌గా నిలిచిన ఘనత దక్కించుకుంది. వీరి రాణింపు ఇతర మహిళలు ప్రేరణగా తీసుకోవడానికి ఉపయోగపడింది.

సా'నయా చరిత్ర'

హైదరాబాదీ అమ్మాయి సానియా మీర్జా ఓ సంచలనం. ఆమె భారత టెన్నిస్ చరిత్రలో అత్యంత విజయవంతమైన క్రీడాకారిణి. డబుల్స్ ర్యాంకింగ్స్‌లో ప్రపంచ నెంబర్‌వన్‌గా నిలిచింది. గ్రాండ్‌స్లామ్‌ల విషయానికొస్తే సింగిల్స్‌లో 3,4 రౌండ్ల వరకూ వెళ్లగలిగిన సానియా.. డబుల్స్, మిక్స్‌డ్ డబుల్స్‌లో విజేతగా నిలిచింది. మొత్తంగా డబుల్స్, మిక్స్‌డ్‌లలో మూడేసి చొప్పున గ్రాండ్‌స్లామ్ టైటిళ్లు గెల్చుకుంది.

టీమ్ ఈవెంట్స్‌లోనూ సత్తా..

వ్యక్తిగత విభాగాల్లోనే కాకుండా క్రికెట్, హాకీలాంటి జట్టుగా ఆడే ఆటల్లోనూ అమ్మాయిల హవా మామూలుగా లేదు. క్రికెట్‌లో 2005 ప్రపంచకప్ ఫైనల్లో ఓటమి అనంతరం మరోసారి గతేడాది ఇంగ్లండ్‌లో జరిగిన కప్‌లోనూ మహిళల జట్టు అత్యద్భుత ఆటతీరును కనబరిచింది. ఇప్పుడు మహిళల క్రికెట్‌ను కూడా క్రికెట్ ప్రేమికులు ఫాలో అవుతుండడం వీరు సాధించిన గొప్ప విజయంగా చెప్పవచ్చు. ఇక ఆసియా కప్‌లో ఆడిన ఆరుసార్లూ విజేతగా నిలవడం వీరి ప్రతిభకు నిదర్శనం. అలాగే దక్షిణాఫ్రికాలో ఇటీవల ముగిసిన ద్వైపాక్షిక సిరీస్‌లోనూ విజేతగా నిలిచిన తొలిజట్టుగా పేరు తెచ్చుకున్నారు. వన్డే చరిత్రలో అత్యధిక పరుగు లు సాధించిన బ్యాట్స్‌వుమన్‌గా మిథాలీ.. అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా జులన్ గోస్వామి ఇద్దరూ భారతీయులే కావడం మహిళల మరో ఘనత.

హాకీలో మహిళల జట్టు 2002 కామన్వెల్త్ గేమ్స్‌లో స్వర్ణం సాధించగా 2006లో రజతం అందుకుంది. అలాగే 2006, 14 ఆసియా గేమ్స్‌లో కాంస్యాలు సాధించింది. అయితే అన్నింటికన్నా ముఖ్యంగా 2016లో జరిగిన రియో గేమ్స్‌కు వీరు అర్హత సాధించగలిగారు. అదే ఏడాది ఆసియా చాంపియన్స్ ట్రోఫీ, 2017లో ఆసియాకప్‌ను సైతం సాధించి అందరి దృష్టినీ తమవైపునకు తిప్పుకొన్నారు. ఇదే క్రమంలో 8ఏళ్ల అనంతరం ప్రపంచకప్‌కు అర్హత సాధించారు.


మున్ముందు రాణించాలని..

కాంటినెంటల్, కామన్వెల్త్ గేమ్స్‌లో మహిళా అథ్లెట్ల పతకాల సంఖ్య పెరుగుదలను గమనిస్తే ప్రపంచ స్థాయిలో జరిగే ఈవెంట్స్‌లో వీరి అవకాశాలు పెరిగినట్టే భావించాలి. ఒక్క ప్రపంచ చాంపియన్‌షిప్‌లోనే కాకుండా అత్యున్నత క్రీడా వేదికగా భావించే ఒలింపిక్స్‌లోనూ మున్ముందు భారత మహిళలు విరివిగా పతకాలు సాధిస్తారేమో.. అంతకన్నా ముందు ఈ ఏడాదే జరిగే కామన్వెల్త్, ఆసియా గేమ్స్‌లో దేశ పతకాన్ని రెపరెపలాడించాలని ఆశిద్దాం.

(ఆంధ్రజ్యోతి క్రీడా విభాగం)



సానియా



మల్లీశ్వరి



బాంబు విసురుతాడని..

"పద్నాలుగేళ్ల కిందట.. 2004లో పాకిస్థాన్ టూర్‌కు వెళ్లాం. ఈ చారిత్రక పర్యటనలో వన్డే సిరీస్‌లో 3-2తో గెలిచాం. ఆ సిరీస్ ముగిశాక లాహోర్ వీధుల్లో కాసేపు అలా బయటకు వెళ్లాలనుకున్నాం. స్నేహితులంతా కబాబ్స్, తందూరీ వంటకాలకు పేరుగాంచిన గవాల్మండి అనే ఫుడ్ స్ట్రీట్‌లోకి వెళ్లాలని ప్లాన్ చేస్తున్నారు. నేను కూడా సరదాగా బయటకు వెళ్లాలనుకున్నా. కానీ, మేం బస చేసింది అత్యంత పటిష్ఠమైన భద్రతా వలయంలో ఉన్న లాహోర్ స్విష్ పెర్ల్ కాంటినెంటల్ హోటల్‌లో. మా భద్రతా అధికారికి చెబితే వద్దంటాడని తెలుసు. అందుకే, మా టీమ్ మేనేజర్ రత్నాకర్ శెట్టికి చెప్పి హోటల్ బయటి తలుపునుంచి బయటకొచ్చా. నన్నెవరూ గుర్తు పట్టకుండా టోపీ ధరించా. అంతలోనే ఒక వ్యక్తి నన్ను గుర్తు పట్టి 'మీరు సౌరవ్ గంగూలీ కదా?' అని అడిగాడు. నేను నా గొంతును మార్చి కాదని చెప్పా. సరే అంటూనే అతను.. మీరు అచ్చం గంగూలీలానే ఉన్నారన్నాడు. ఎలాగోలా అనుకున్న చోటుకు చేరుకున్నాం. కానీ, డిన్నర్ పూర్తయ్యేలోపే మాకు కొన్ని అడుగుల దూరంలో ఉన్న జర్నలిస్ట్ రాజ్‌దీప్ సర్దేశాయ్ నన్ను గుర్తుపట్టాడు. సౌరవ్.. సౌరవ్.. అంటూ అరవడం మొదలెట్టాడు. ఆలోపే నలువైపుల నుంచి చాలామంది వచ్చి పోగయ్యారు. ఎట్టకేలకు అక్కడి నుంచి బయటకొచ్చి హోటల్‌కు బయల్దేరుదామని కారెక్కాం. కానీ, వెనకాలే ఒక వ్యక్తి బైక్‌పై వేగంగా దూసుకొచ్చి మా కారు పక్కనే ఆగాడు. కారు అద్దం దించాలని నన్ను కోరాడు. కానీ, అతను బాంబు విరుతాడేమోనని భయపడి అద్దం దించొద్దని నా సహచరుడు వారించాడు. అయితే, ఆ వ్యక్తి చేతులు చాచి 'నేను మీకు పెద్ద అభిమానిని. పాకిస్థాన్‌కు మీ లాంటి నాయకుడు కావాలి' అని అరిచాడు. దాంతో ఊపిరి పీల్చుకొని.. మేం సురక్షితంగా హోటల్ చేరుకున్నాం. కానీ, అప్పటికే ఈ వార్త ఆ దేశాధ్యక్షుడు ముషారఫ్‌కు తెలిసింది. దాంతో, ఆయన నాకు కాల్ చేశారు. ఆయన మర్యాదస్తుడే కానీ, నిక్కచ్చి. 'ఈ సారి మీరు బయటకు వెళ్లాలనుకుంటే భద్రతా సిబ్బందికి చెప్పండి. మీకు రక్షణగా వస్తారు. కానీ, దయచేసి ఇలా సాహసాలు చేయకండి. దీనికంటే అక్రమ్ భయంకరమైన ఇన్-కట్టర్లు ఎదుర్కోవడం సులభం' అని సూచించారు" - తన ఆత్మకథ 'ఎ సెంచరీ ఈజ్ నాట్ ఎనఫ్'లో గంగూలీ తెలిపిన విశేషాలివి.

రన్ సుధాకర్ రన్..!

పుట్టింది మారుమూల ప్రాంతం. పేద రైతు కుటుంబం. ఇలాంటి నేపథ్యంలో ఆటలను కెరీర్ ఎంచుకోవాలంటేనే ఎంతో సాహసం కావాలి. తీసుకున్నా.. అందులో రాణించాలంటే కష్టపడాలి.. ఎన్ని కష్టాలు ఎదురైనా లక్ష్యం దిశగా ముందుకు సాగాలి. ఒక్క ముక్కలో చెప్పాలంటే యువ అథ్లెట్ చింతా సుధాకర్‌లా ఉండాలి. భద్రచాలం జిల్లా కొత్తగూడెంకు చెందిన సుధాకర్ పేరు కొన్నాళ్లుగా భారత అథ్లెటిక్స్‌లో ప్రముఖంగా వినిపిస్తోంది. దేశంలో వేగవంతమైన స్ప్రింటర్లలో ఒకడిగా పేరొందిన 20 ఏళ్ల సుధాకర్ తన పరుగుతో రాష్ట్రానికి పేరు తెస్తున్నాడు. ఇప్పటికే 50కి పైగా నేషనల్స్‌లో బరిలోకి దిగిన సుధాకర్ 100, 200 మీటర్లు, 4×100 మీటర్ల రిలేలో ఏపీ, తెలంగాణ రాష్ట్రాలకు ప్రాతినిధ్యం వహించాడు. 30పైగా పతకాలు గెలుచుకున్నాడు. టోక్యో ఒలింపిక్స్ లక్ష్యంగా పరుగులు తీస్తున్నాడు.

తండ్రి కబడ్డీ క్రీడాకారుడు కావడంతో సుధాకర్‌కు చిన్నప్పటి నుంచే ఆటలపై ఇష్టం ఏర్పడింది. అయితే, తండ్రిలా బృంద క్రీడల్లో కాకుండా వ్యక్తిగత ఆటల్లో రాణించాలన్నది అతని ఆశ. అందుకు అథ్లెటిక్స్ సరైనదని నిర్ణయించుకున్నాడు. అప్పుడే జిల్లాలోని కిన్నెరసానిలో గిరిజన సంక్షేమ క్రీడా పాఠశాల ఏర్పాటు కావడం సుధాకర్‌కు వరంగా మారింది. వెంటనే ఆ పాఠశాలలో చేరిపోయాడు. అలా ఐదో తరగతిలో తన 'పరుగు'ను ప్రారంభించాడు. పదో తరగతి వరకు అక్కడే చదివిన అతను.. పీఈటీ హరికృష్ణ దగ్గర ఓనమాలు నేర్చుకున్నాడు. పాఠశాలలోనే తనదైన ముద్ర వేయడంతో అతనికి.. ఇంటర్‌లో ఖమ్మం శాట్స్ అథ్లెటిక్స్ అకాడమీ హాస్టల్‌లో అవకాశం వచ్చింది. అక్కడ ప్రముఖ కోచ్ మహమ్మద్ గౌస్ శిష్యరికం సుధాకర్ కెరీర్‌ను మలుపు తిప్పింది. గౌస్ కోచింగ్‌లో సుధాకర్ తిరుగులేని అథ్లెట్‌గా ఎదిగాడు. సౌత్ జోన్ అండర్-18 అథ్లెటిక్స్ పోటీల్లో 100 మీటర్ల స్వర్ణం, 200 మీటర్ల రజతంతో మెరిశాడు. 2013లో జరిగిన దక్షిణాసియా జూనియర్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్ రిలేలో రజతంతో అతను తొలి అంతర్జాతీయ పతకాన్ని ఖాతాలో వేసుకున్నాడు. 2016లో కొచ్చిలో జరిగిన అఖిల భారత విశ్వవిద్యాలయాల క్రీడల 100 మీటర్ల పరుగులో స్వర్ణంతో మెప్పించాడు. కేవలం 10.53 సెకన్లతో వంద మీటర్లు పూర్తి చేసి 2008లో కేరళ అథ్లెట్ అనిల్ కుమార్ పేరిట 10.60 సెకన్లతో ఉన్న మీట్ రికార్డును బద్దలు కొట్టడంతో ఈ తెలుగు అథ్లెట్‌కు దేశ వ్యాప్తంగా గుర్తింపు దక్కింది. అక్కడితో సుధాకర్ ఆగిపోలేదు. విశ్వవిద్యాలయ స్థాయి నుంచి జాతీయ సీనియర్ స్థాయికి ఎదిగాడు. గతేడాది గుంటూరులో జరిగిన జాతీయ అంతర్రాష్ట్ర అథ్లెటిక్స్ 100 మీటర్ల పరుగులో 10.71 సెకన్ల టైమింగ్‌తో కాంస్యం గెలుచుకున్నాడు. గత నెల చివర్లో పటియాలాలో జరిగిన ఇండియన్ గ్రాండ్ ప్రీ వంద మీటర్ల పరుగును 10.71 సెకన్లతో పూర్తి చేసి కాంస్యం నెగ్గాడు. ప్రస్తుతం కామన్వెల్త్ క్రీడల 4×100 మీటర్ల రిలే ప్రాబబుల్స్‌కు ఎంపికైన సుధాకర్.. పటియాలలో శిక్షణ తీసుకుంటున్నాడు. గతేడాదే డిగ్రీ పూర్తి చేసిన సుధాకర్ 100 మీటర్లలో అత్యుత్తమ టైమింగ్ 10.53 సెకన్లు కాగా.. 200 మీటర్లలో 21.53 సెకన్లు. 2020 టోక్యో ఒలింపిక్స్‌లో పాల్గొనడం లక్ష్యంగా పెట్టుకున్నాడు. అయితే, తనలో తపన ఉన్నా.. కష్టపడుతున్నా.. సుదూరమైన లక్ష్యాన్ని అందుకోవాలంటే ప్రభుత్వ ప్రోత్సాహం కావాలని అంటున్నాడు సుధాకర్. ఖర్చుతో కూడిన మందులు, డైట్ అందుబాటులో లేకపోవడంతో గాయాల నుంచి త్వరగా కోలుకోలేకపోతున్నానని చెబుతున్నాడు. తండ్రి సంపాదనతో చెల్లి, తమ్ముడి చదువు... కుటుంబం నడవడమే కష్టంగా ఉందని చెబుతున్నాడు. ఆర్థిక సాయం అందించాలని జిల్లా కలెక్టర్, శాట్స్‌కు లేఖలు ఇచ్చినా ఫలితం లేకపోయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు.

- ఆంధ్రజ్యోతి క్రీడా ప్రతినిధి



డేవిస్‌కప్‌లో పేస్‌కు చాన్స్?

న్యూఢిల్లీ: భారత టెన్నిస్ హీరో లియాండర్ పేస్ మళ్లీ డేవిస్ కప్‌లో ఆడే అవకాశముంది. ఆసియా/ఓసియానా జోన్ గ్రూప్-1 పోరులో భాగంగా వచ్చేనెలలో చైనాతో భారత్ తలపడనుంది. ఈ పోరుకు భారత జట్టును ఆదివారం ప్రకటించనున్నారు. ఈసారి పేస్‌ను తీసుకుంటే జట్టు మెరుగ్గా రాణించే అవకాశాలున్నాయన్నది సెలెక్టర్ల అభిప్రాయం. గత ఏప్రిల్‌లో ఉజ్బెకిస్థాన్‌తో పోరుకు పేస్‌ను ఎంపిక చేయకుండా జట్టు కెప్టెన్ భూపతి అడ్డుపడ్డ సంగతి తెలిసిందే.



4 పరుగులు.. 5 వికెట్లు

● పాక్ యువ పేసర్ షహీన్ అఫ్రీది సంచలనం

దుబాయ్: పాకిస్థాన్ క్రికెట్‌లో ఇప్పుడు సరికొత్త అఫ్రీది సంచలనం రేపుతున్నాడు. ఆల్‌రౌండర్‌గా షాహిద్ అఫ్రీది ఇప్పటికే తన ముద్రవేసి తప్పుకోగా.. తాజాగా టీనేజ్ పేసర్ షహీన్ అఫ్రీది తన అద్భుత ప్రతిభతో పాక్ అభిమానుల మనసు దోచుకుంటున్నాడు. పాకిస్థాన్ సూపర్ లీగ్ (పీఎస్‌ఎల్)లో అతడి అసమాన బౌలింగ్ నైపుణ్యం ఇప్పుడు రికార్డులకెక్కింది. శుక్రవారం లాహోర్ క్వెలాండర్స్ తరపున బరిలోకి దిగిన ఈ 17ఏళ్ల బౌలర్ 3.5 ఓవర్లలో 4 పరుగులు మాత్రమే ఇచ్చి 5 వికెట్లు తీసి ఔరా అనిపించాడు. ఇతడి సూపర్ షోతో టేబుల్ టాపర్‌గా ఉన్న ముల్తాన్ సుల్తాన్స్‌ను చిత్తుచేసిన లాహోర్ ఈ సీజన్‌లో తొలి గెలుపు అందుకుంది. ఈక్రమంలో టీ20 చరిత్రలో అత్యంత పొదుపుగా బౌలింగ్ చేసిన ఆటగాళ్ల జాబితాలో షహీన్ నిలిచాడు. అలాగే 2009 ఐపీఎల్‌లో కుంబ్లే 5 పరుగులకు 5 వికెట్లు తీసిన రికార్డునూ సవరించాడు. ఆరడుగుల ఆరు అంగుళాల ఎత్తుండే ఈ టీనేజర్ అండర్-19 ప్రపంచకప్‌లోనూ ఆడి భారత కోచ్ ద్రావిడ్ అభినందనలు కూడా అందుకున్నాడు.

గిరి పుత్రుడు.. ఆర్చరీలో మొనగాడు!

భారత ఆర్చరీ అనగానే గుర్తొచ్చేది దీపిక కుమారి. జార్ఖండ్ లాంటి చిన్న రాష్ట్రంలో.. ఓ ఆటో డ్రైవర్ కుటుంబంలో పుట్టి ప్రపంచ నెంబర్‌వన్ ర్యాంక్ అందుకున్నది. తన ఆటతో ఎందరికో స్ఫూర్తిగా నిలిచింది. చాలా ఏళ్లుగా దేశ ఆర్చరీకి ముఖచిత్రంగా నిలుస్తోంది. ఇప్పుడు అదే రాష్ట్రానికి చెందిన ఓ యువ ఆర్చర్.. దీపిక బాటలో నడుస్తున్నాడు. అతి పేద గిరిజన కుటుంబంలో పుట్టినా.. స్వయం ప్రతిభతో విలువిద్యలో సంచలనాలు నమోదు చేస్తున్నాడు. అతనే పదిహేడేళ్ల గోరా హో..!

● విలువిద్యలో దూసుకెళ్తున్న జార్ఖండ్ టీనేజర్ గోరా హో
● ఆసియా కప్‌లో స్వర్ణం కైవసం

జంషెడ్‌పూర్: జార్ఖండ్ యువ ఆర్చర్ గోరా హో గురించి నిన్నటిదాకా ఎవరికీ తెలియదు. కానీ, ఇప్పుడు భారత ఆర్చరీలో గోరా పేరు మార్మోగిపోతోంది. కారణం బ్యాంకాక్‌లో జరుగుతున్న ఆసియా కప్ స్టేజ్-1 ఆర్చరీ మీట్‌లో గోరా జట్టు స్వర్ణం నెగ్గడమే. ఈ మెగాటోర్నీలో గోరా, ఆకాశ్, గౌరవ్‌తో కూడిన భారత జట్టు పురుషుల రికర్వ్ టీమ్ ఈవెంట్‌లో బంగారు పతకం నెగ్గింది. గురువారం జరిగిన ఫైనల్లో మంగోలియాపై 5-4తో గెలిచి అగ్రస్థానంలో నిలిచింది. పోటీపడ్డ తొలి అంతర్జాతీయ టోర్నీలో గొప్పప్రదర్శన ద్వారా గోరా ఒక్కసారిగా వెలుగులోకి వచ్చాడు.

ఆరేళ్లలో వంద పతకాలు..: ఇలాంటి గొప్ప ప్రదర్శనలను చేయడం 17 ఏళ్ల గోరాకు కొత్తేం కాదు. గత ఆరేళ్లలో అతను వందకు పైగా పతకాలు సాధించాడు. జార్ఖండ్‌లో అతను 'బంగారు బాలుడి'గా సుపరిచితుడు. గోరాకు చిన్నప్పటి నుంచే ఆర్చరీ అంటే ఇష్టం. సహజ ప్రతిభతో లక్ష్యాన్ని గురిచూసి కొట్టేవాడు. ఆరేళ్ల కిందట.. ఖర్‌స్వాన్‌లో అర్జున అకాడమీకి వెళ్లడం అతని జీవితాన్ని మలుపు తిప్పింది. అక్కడ శ్రీనివాసరావు అనే కోచ్ గోరాలో ప్రతిభను గుర్తించి.. దుగ్ని ఆర్చరీ అకాడమీకి తీసుకెళ్లి అతణ్ణి మరింతగా సానబట్టాడు. కోచ్‌ల ప్రోత్సాహంతో విలువిద్యను సీరియస్ తీసుకున్న గోరా విశేష ప్రతిభ చూపాడు. 2014 రాంచీలో జరిగిన జాతీయ స్కూల్ గేమ్స్‌లో 3స్వర్ణాలు సాధించిన అతను.. ఏడాది తర్వాత జార్ఖండ్ ఆర్చరీ చాంపియన్‌షిప్స్‌లో ఏకంగా 10 పతకాలు సాధించాడు. దాంతో, రాష్ట్రం మొత్తం హో పేరు మార్మోగిపోయింది. అదే ఏడు రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ చేతుల మీదుగా 'నేషనల్ చైల్డ్ అవార్డు' అందుకున్నాడు. ఈ ఘనతలను చూసి జార్ఖండ్ ప్రభుత్వం గోరాకు గతేడాది రూ. 2.70 లక్షలు విలువైన విల్లును బహుమతిగా ఇచ్చింది.

తల్లి లేదు.. తండ్రికి పక్షవాతం..: ఆటలో విశేషంగా రాణిస్తున్నా.. వ్యక్తిగతంగా గోరా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడు. ఆర్చరీనే నమ్ముకున్న అతను.. అతని కుటుంబం పేదరికంలో మగ్గుతోంది. కష్టాలతో సహవాసం చేస్తోంది. నిరుపేద రైతు కుటుంబానికి చెందిన గోరా నలుగురు అన్నదమ్ముల్లో చిన్నవాడు. 50ఏళ్ల అతని తండ్రి ఖైరు హో రెండేళ్లుగా పక్షవాతంతో మంచానికి పరిమితం అయ్యాడు. రెండేళ్ల కిందటే తల్లి చనిపోయింది. ముగ్గురు అన్నలు.. ఇప్పుడు గోరాను చూసుకుంటున్నారు.

ఇంతటి క్లిష్ట పరిస్థితుల్లోనూ చెక్కు చెదరని ఆత్మవిశ్వాసంతో గోరా బ్యాంకాక్‌లో స్వర్ణ బాణాన్ని విసరడం గర్వించదగ్గ విషయం. ఈ విజయం ఇచ్చిన ఉత్సాహంతో ఏప్రిల్‌లోజరిగే వరల్డ్‌కప్ చాంపియన్‌షిప్ ట్రయల్స్‌కు సన్నద్ధమవుతున్నాడతను. 2020 టోక్యో ఒలింపిక్స్‌లో భారత్‌కు ప్రాతినిథ్యం వహించడమే తన లక్ష్యం అంటున్నాడు గోరా.





ముష్ఫికర్ రహీమ్ (35 బంతుల్లో 72 నాటౌట్)

బంగ్లా.. బెబ్బులిలా!

లక్ష్యం 215 పరుగులు.. గత జనవరి నుంచి ఏ ఫార్మాట్‌లోనూ విజయమనేదే లేని బంగ్లాదేశ్‌పై ఎవరికీ అంచనాలు లేవు.. కానీ బంగ్లా టైగర్స్ మాత్రం కసితో చెలరేగారు. క్రీజులోకి వచ్చిన ప్రతీ బ్యాట్స్‌మెన్ లంక బౌలర్లను చీల్చి చెండాడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. దీంతో భారీ లక్ష్యాన్ని కూడా బంగ్లా ఒత్తిడి లేకుండా ఛేదించగలిగింది.. ఆరంభంలో లిటన్ దాస్ అందించిన శుభారంభాన్ని చివర్లో ముష్ఫికర్ కొనసాగించడంతో తమ టీ20 కెరీర్‌లో రికార్డు ఛేదనను సగర్వంగా పూర్తి చేసింది.

● శ్రీలంకపై రికార్డు విజయం
● ముష్ఫికర్ వీరోచిత ఇన్నింగ్స్

కొలంబో: ఆఖరి బంతి వరకు పట్టు వదలని ఆటతీరుతో అదరగొట్టిన బంగ్లాదేశ్ ముక్కోణపు సిరీస్‌లో తొలి విజయాన్ని అందుకుంది. ముష్ఫికర్ రహీమ్ (35 బంతుల్లో 5 ఫోర్లు, 4 సిక్సర్లతో 72 నాటౌట్) తుఫాన్ ఇన్నింగ్స్ కారణంగా శనివారం శ్రీలంకతో జరిగిన మ్యాచ్‌లో బంగ్లా 5 వికెట్ల తేడాతో నెగ్గింది. అంతకుముందు టాస్ ఓడి శ్రీలంక 20 ఓవర్లలో 6 వికెట్లకు 214 పరుగుల భారీ స్కోరు చేసింది. కుశాల్ పెరీరా (48 బంతుల్లో 8 ఫోర్లు, 2 సిక్సర్లతో 74), కుశాల్ మెండిస్ (30 బంతుల్లో 2 ఫోర్లు, 5 సిక్సర్లతో 57) తమ ఫామ్‌ను కొనసాగించారు. ముస్తాఫిజుర్‌కు మూడు వికెట్లు దక్కాయి. భారీ లక్ష్యం కోసం బరిలోకి దిగిన బంగ్లాదేశ్ 19.4 ఓవర్లలో 5 వికెట్లకు 215 పరుగులు చేసి నెగ్గింది. లిటన్ దాస్ (19 బతుల్లో 2 ఫోర్లు, 5 సిక్సర్లతో 43), తమీమ్ ఇక్బాల్ (29 బంతుల్లో 6 ఫోర్లు, 1 సిక్స్‌తో 47) ఆరంభంలో మెరుపు వేగాన్ని ప్రదర్శించి విజయంతో కీలక పాత్ర పోషించారు. మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్‌గా ముష్ఫికర్ రహీమ్ నిలిచాడు.

సమష్టిగా ఎదురొడ్డి...: భారీ ఛేదన ఎదురుగా ఉన్నా బంగ్లా ఇన్నింగ్స్‌ను ధాటిగా ఆరంభించింది. ఓపెనర్లు లిటన్ దాస్, తమీమ్ ఎదురుదాడే లక్ష్యంగా బౌలర్లపై పైచేయి సాధించారు. రెండో ఓవర్‌లో లిటన్ సిక్స్, ఫోర్ కొట్టగా నాలుగో ఓవర్‌లో తమీమ్ వరుసగా రెండు బౌండరీలతో చెలరేగాడు. ఫెర్నాండో వేసిన ఇన్నింగ్స్ ఆరో ఓవర్‌లో లిటన్ సిక్స్ బాదినా ఆ తర్వాత బంతికే ఎల్బీగా వెనుదిరిగాడు. దీంతో తొలి వికెట్‌కు 74 పరుగుల భాగస్వామ్యం ముగిసింది. పవర్‌ప్లేలో ఇదే బంగ్లాకు అత్యధిక స్కోరు. కొద్దిసేపటికే తమీమ్‌ను పెరీరా అవుట్ చేశాడు. ఆ తర్వాత ముష్ఫికర్, సౌమ్య సర్కార్(22 బంతుల్లో 2 ఫోర్లు, 1 సిక్స్‌తో 24) వేగంగా ఆడుతూ రన్‌రేట్ తగ్గకుండా చూశారు. 15వ ఓవర్‌లో సర్కార్‌ను ఫెర్నాండో వెనక్కి పంపాడు. మహ్మదుల్లా (20) ఉన్నంత సేపు వేగంగా ఆడాడు. 24 బంతుల్లో ముష్ఫికర్ అర్ధ సెంచరీ పూర్తి చేశాడు. చివరి ఓవర్‌లో 9 రన్స్ కావాల్సి ఉండగా మరో రెండు బంతులుండగానే గెలిచింది.

కుశాల్ ద్వయం దూకుడు: లంక ఇన్నింగ్స్‌లో ఓపెనర్ కుశాల్ మెండిస్, వన్‌డౌన్ బ్యాట్స్‌మన్ కుశాల్ పెరీరా స్వేచ్ఛగా బ్యాట్లు ఝుళిపించారు. తొలి ఓవర్‌లోనే మెండిస్ 4,6తో రాణించి 13 రన్స్ రాబట్టాడు. నాలుగో ఓవర్‌లో మెండిస్‌తో పాటు మరో ఓపెనర్ గుణతిలక చెరో సిక్స్ బాదగా 22 రన్స్ వచ్చాయి. ఇదే ఓవర్‌లో లంక 23 బంతుల్లోనే 50 రన్స్ పూర్తి చేసింది. టీ20ల్లో ఈ జట్టుకిదే అత్యంత వేగవంతమైన హాఫ్ సెంచరీ. ఆ మరుసటి ఓవర్‌లో గుణతిలక (26) అవుటైనా మెండిస్, పెరీరా పరుగుల వర్షంతో మైదానం హోరెత్తింది. ఇదే ఊపులో 26 బంతుల్లో మెండిస్ తన మూడో అర్ధ సెంచరీ పూర్తి చేశాడు. అయితే ఈ దూకుడుకు 14వ ఓవర్‌లో మహ్మదుల్లా అడ్డుకట్ట వేస్తూ నాలుగు బంతుల వ్యవధిలో మెండిస్, షనకను పెవిలియన్‌కు చేర్చాడు. ఆ తర్వాత ఓవర్‌లో కుశాల్ పెరీరా 34 బంతుల్లో అర్ధ సెంచరీ చేయగా చాందిమల్ (2) అవుటయ్యాడు. ఆఖరి మూడు ఓవర్లలో పెరీరా, తరంగ విజృంభణకు జట్టు స్కోరు 200 రన్స్ దాటింది. చివరి ఓవర్‌లో పెరీరా అవుటయ్యాడు.

శ్రీలంక: గుణతిలక (బి) ముస్తాఫిజుర్ 26; కుశాల్ మెండిస్ (సి) సబ్బీర్ (బి) మహ్మదుల్లా 57; కుశాల్ పెరీరా (సి) ముష్ఫికర్ (బి) ముస్తాఫిజుర్ 74; షనక (సి) సబ్బీర్ (బి) మహ్మదుల్లా 0; చాందిమల్ (సి) సబ్బీర్ (బి) టస్కిన్ 2; తరంగ నాటౌట్ 32; నువాన్ పెరీరా (సి) నజ్ముల్ (బి) ముస్తాఫిజుర్ 0; జీవన్ మెండిస్ నాటౌట్ 6; **ఎక్స్‌ట్రాలు: 17; మొత్తం: 20 ఓవర్లలో 6 వికెట్లకు 214. వికెట్లపతనం:** 1-56, 2-141, 3-142, 4-150, 5-205, 6-206. **బౌలింగ్:** టస్కిన్ 3-0-40-1; ముస్తాఫిజుర్ 4-0-48-3; రుబెల్ 4-0-45-0; మెహదీ హసన్ 4-0-31-0; నజ్ముల్ 2-0-20-0; సౌమ్య సర్కార్ 1-0-11-0; మహ్మదుల్లా 2-0-15-2.

బంగ్లాదేశ్: తమీమ్ (సి అండ్ బి) పెరీరా 47; లిటన్ (ఎల్బీ) ఫెర్నాండో 43; సౌమ్య సర్కార్ (సి అండ్ బి) ఫెర్నాండో 24; ముష్ఫికర్ నాటౌట్ 72; మహ్మదుల్లా (సి) మెండిస్ (బి) చమీర 20; సబ్బీర్ (రనౌట్) 0; మెహదీ హసన్ నాటౌట్ 0; **ఎక్స్‌ట్రాలు: 9; మొత్తం: 19.4 ఓవర్లలో 5 వికెట్లకు 215. వికెట్ల పతనం:** 1-74, 2-100, 3-151, 4-193, 5-197. **బౌలింగ్:** చమీర 4-0-44-1; దనంజయ 3-0-36-0; ఫెర్నాండో 4-0-37-2; గుణతిలక 2-0-22-0; పెరీరా 3.4-0-36-1; జీవన్ మెండిస్ 2-0-25-0; షనక 1-0-12-0.

ఐదో స్థానంతో సరి..

ఐర్లాండ్‌పై భారత్ విజయం ● అజ్లాన్ షా కప్ హాకీ

ఇపో (మలేసియా): భారత పురుషుల హాకీ జట్టు అజ్లాన్ షా కప్ టోర్నమెంట్‌లో ఐదోస్థానంతో సరిపెట్టుకుంది. శనివారం జరిగిన వర్గీకరణ పోరులో భారత్ 4-1 గోల్స్ తేడాతో ఐర్లాండ్‌పై విజయం సాధించింది. రౌండ్‌రాబిన్ లీగ్ చివరి మ్యాచ్‌లో భాగంగా శుక్రవారం ఇదే జట్టుతో జరిగిన పోరులో భారత్ 2-3తో ఓడిన సంగతి తెలిసిందే. కానీ, ఈసారి మాత్రం గత మ్యాచ్‌లోని పొరపాట్లకు తావివ్వకుండా భారత్ సమష్టిగా పోరాడి పైచేయి సాధించింది. భారత్ తరపున వరుణ్ (5వ నిమిషం, 32వ) రెండు గోల్స్.. శిలానంద్ లక్రా (28వ), గుర్జంత్ సింగ్ (37వ)లు చెరో గోల్ చేశారు.

సౌతాఫ్రికాకు ఆధిక్యం

● ఆస్ట్రేలియాతో రెండో టెస్టు

పోర్ట్ ఎలిజబెత్: ఆస్ట్రేలియాతో తొలి టెస్టులో చిత్తుగా ఓడిన దక్షిణాఫ్రికా రెండో మ్యాచ్‌లో మెరుగైన ప్రదర్శన చేస్తోంది. పదునైన బౌలింగ్‌తో తొలి ఇన్నింగ్స్‌లో ప్రత్యర్థిని తక్కువ స్కోరుకే కట్టడి చేసిన సఫారీలు.. బ్యాట్‌తోనూ మెప్పించి ఆధిక్యం దక్కించుకున్నారు. డివిల్లీర్స్ (74 బ్యాటింగ్), ఎల్గర్ (57), ఆమ్లా (56) అర్ధ సెంచరీలతో సత్తా చాటడంతో రెండో రోజైన శనివారం ఆట చివరకు ఆతిథ్య సౌతాఫ్రికా తొలి ఇన్నింగ్స్‌లో ఏడు వికెట్లకు 263 పరుగులు చేసింది. మరో మూడు రోజుల ఆట మిగిలున్న మ్యాచ్‌లో 20 పరుగుల ఆధిక్యంలో నిలిచింది. ప్రస్తుతం డివిల్లీర్స్‌తో పాటు ఫిలాండర్ (14) క్రీజులో ఉన్నారు. అంతకుముందు ఆసీస్ తొలి ఇన్నింగ్స్‌లో 243 పరుగులు చేసిన సంగతి తెలిసిందే.

మైదానంలో రబాడ రగడ



దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా మధ్య జరుగుతున్న టెస్టు సిరీస్ చిన్నపాటి యుద్ధంలాగానే సాగుతోంది. తొలి టెస్టులో వార్నర్, డికాక్ మధ్య జగడం ఇంకా తాజాగా ఉండగానే రెండో టెస్టులో ప్రొటీస్ పేసర్ కగిసో రబాడ మరో వివాదానికి తెర లేపాడు. ఆసీస్ కెప్టెన్ స్టీవ్ స్మిత్‌తో అనుచిత ప్రవర్తన కారణంగా ఈ నెంబర్‌వన్ బౌలర్ రెండు టెస్టుల నిషేధాన్ని ఎదుర్కొనే అవకాశాలున్నాయి. అదే జరిగితే ఈ సిరీస్‌కు దూరం కావాల్సి ఉంటుంది. శుక్రవారం తొలిరోజు ఆసీస్ ఇన్నింగ్స్ 52వ ఓవర్‌లో స్మిత్‌ను రబాడ ఎల్బీగా అవుట్ చేశాడు. ఈ సమయంలో రబాడ కాస్త అతి చేస్తూ స్మిత్ వైపు దూసుకువచ్చి కావాలనే అతడి భుజాలను తాకుతూ ముందుకెళ్లాడు. దీనిపై అంపైర్లు రెఫరీకి ఫిర్యాదు చేశారు. ఐసీసీ లెవెల్-2 నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తించడంతో రబాడపై మూడు డీమెరిట్ పాయింట్లు పడే అవకాశం ఉంది. గతంలో ఇలాంటి ప్రవర్తన కారణంగానే తన ఖాతాలో ఇప్పటికే ఐదు పాయింట్లు ఉన్నాయి. ఓ ఆటగాడు తన దురుసు ప్రవర్తన కారణంగా 8డీమెరిట్ పాయింట్లు సాధిస్తే అతడు 2టెస్టుల నిషేధాన్ని ఎదుర్కోవాల్సి ఉంటుంది.

రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీలు షురూ



కడప స్పోర్ట్స్: 38వ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ బాలబాలికల తైక్వాండో పోటీలు శనివారం ప్రారంభమయ్యాయి. కడప జిల్లా తైక్వాండో కార్యదర్శి, టోర్నీ ఆర్గనైజింగ్ కార్యదర్శి నాయబ్ రసూల్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ కార్యక్రమానికి జిల్లా ఒలింపిక్ అడహక్ కమిటీ ఛైర్మన్ తోటక్రిష్ణ, కన్వీనర్ ఒంటేరు శ్రీనివాసులరెడ్డి, రాష్ట్ర తైక్వాండో కోశాధికారి జగన్‌మోహన్ ముఖ్యఅతిథులుగా విచ్చేశారు. ఈ టోర్నీలో 13 జిల్లాల నుంచి 350 మంది చిన్నారులు పోటీ పడుతున్నారు.

సిరీస్ ఇంగ్లండ్ కైవసం


క్రైస్ట్‌చర్చ్: బౌలర్ల సమష్టి ప్రదర్శనకు తోడు జానీ బెయిర్‌స్టో (60 బంతుల్లో 9 ఫోర్లు, 6 సిక్సర్లతో 104) మెరుపు సెంచరీతో చెలరేగడంతో న్యూజిలాండ్‌తో ఐదు వన్డేల సిరీస్‌ను పర్యాటక ఇంగ్లండ్ 3-2తో కైవసం చేసుకుంది. సిరీస్ నిర్ణాయక ఐదో వన్డేలో ఇంగ్లండ్ ఏడు వికెట్లతో కివీస్‌ను ఓడించింది. తొలుత కివీస్ 49.5 ఓవర్లలో 223 పరుగులకే ఆలౌటైంది. శాంట్నర్ (67), నికోల్స్ (55), గప్టిల్ (47) మాత్రమే రాణించారు. అనంతరం..బెయిర్‌స్టో, హేల్స్ (61) విజృంభణతో ఇంగ్లండ్ 32.4 ఓవర్లలో 3వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని సులువుగా ఛేదించింది.



షమి పైశాచికత్వం!

సోదరుడితో పడక పంచుకోవాలన్నాడు
● పేసర్ భార్య మరో సంచలన ఆరోపణ ● కేసులపై పోలీసు విచారణ షురూ
● త్వరలో అరెస్ట్ అయ్యే చాన్స్ ● షమీకి ఢిల్లీ డేర్‌డెవిల్స్ గుడ్‌బై ?

కోల్‌కతా: భారత పేస్‌బౌలర్ మహ్మద్ షమి చుట్టూ ఉచ్చుబిగుస్తోంది. అతని భార్య హసీన్ జహా రోజుకోరకమైన ఆరోపణలు, సాక్ష్యాలతో షమిని ఉక్కిరిబిక్కిరి చేసేస్తోంది. ఇప్పటిదాకా చేసిన ఆరోపణలు ఓ ఎత్తయితే, శనివారం ఆమె చేసిన సంచలన వ్యాఖ్యలు షమి వ్యక్తిత్వాన్ని దారుణంగా దెబ్బతీసేవే. అతని సోదరుడున్న గదిలోకి తనను పంపి షమి బయట తాళం వేశాడంటూ.... గత డిసెంబరులో యూపీలోని అమ్రోహాలో జరిగిన ఘటనను హసీన్ వివరించింది. గదిలో తన పెద్ద సోదరుడు హసీబ్ ఉన్నాడని, అతడితో పడక పంచుకోవాలని తనను కోరాడని చెప్పింది. 'నువ్వు మోడల్ అయినందున ఇలాంటివి మామూలే' అని తనను ఒక్కసారిగా గదిలోకి నెట్టి తాళం వేశాడంది. 'గదిలో హసీబ్ నాపట్ల అసభ్యంగా ప్రవర్తించాడు. దాంతో నేను పెద్దగా కేకలు వేయడంతో షమి గది తలుపు తీశాడు' అని బోరుమంది. షమి అంతగా బాధలు పెడుతున్నా అతడి కుటుంబ సభ్యులు, బంధువులు కలుగజేసుకోలేదా అన్న ప్రశ్నకు 'వారెవరూ జోక్యం చేసుకోలేదు. పైగా..అతడు మగవాడు భార్యపట్ల ఏవిధంగానైనా ప్రవర్తించే హక్కుఉన్నవాడు అని అనేవారు. ఆఖరికి అతడి తల్లి, సోదరుడు నన్ను చంపాలని చూశారు' అని చెప్పింది. కూతురు ఐరా భవిష్యత్ దృష్ట్యా షమితో సర్దుకుపోయేందుకు తాను ఎంతగానో ప్రయత్నించానని, కానీ అతడు తన ప్రవర్తన మార్చుకోలేదని తెలిపింది. 'అతడితో మంచిగా ఉండేందుకు యత్నించా. కానీ నన్ను, ఐరాను పట్టించుకోలేదు. పైపెచ్చు 'రెండో పెళ్లిదాన్ని చేసుకున్నా' అని అంటుండేవాడు' అని 26 ఏళ్ల హసీన్ వెల్లడించింది. మొదటి భర్తతో హసీన్‌కు ఇద్దరు పిల్లలున్నారు. 27 ఏళ్ల షమి ఉత్తరప్రదేశ్‌కు చెందిన వాడైనా దేశవాళీ క్రికెట్‌లో బెంగాల్‌కు ఆడుతున్నాడు.



భార్య, కూతురుతో షమి

కెరీర్ ముగిసినట్టేనా ?

దక్షిణాఫ్రికాతో మూడో టెస్ట్‌లో భారత్ సాధించిన చారిత్రక విజయంలో ఐదు వికెట్లతో హీరోగా నిలిచిన మహ్మద్ షమి కెరీర్ ఇక ముగిసినట్టే నన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. భార్య హసీన్ జహా..షమి ఘనకార్యాలను సాక్ష్యాలతో బయటపెట్టిన నేపథ్యంలో తన కాంట్రాక్టునుంచి అతడిని బీసీసీఐ ఇప్పటికే పక్కనబెట్టింది. అయితే అతడిపై ఆరోపణల తీవ్రత రోజురోజుకూ పెరుగుతుండడంతో షమిని కాంట్రాక్టునుంచి బోర్డు తప్పించనున్నట్టు సమాచారం. ఐపీఎల్ ఫ్రాంచైజీ ఢిల్లీ కూడా తమ జట్టునుంచి షమికి ఉద్వాసన పలకడం ఖాయంగా కనిపిస్తోంది. ఈమేరకు ఒకటి రెండు రోజుల్లో బోర్డు అధికారులు, ఢిల్లీ జట్టు యాజమాన్యం సంయుక్తంగా చర్చించుకొని ఓ నిర్ణయం తీసుకోనున్నాయని సమాచారం. ఐపీఎల్ వేలంలో తొలుత..సన్ రైజర్స్ హైదరాబాద్ షమిని బిడ్ ద్వారా కొనుగోలు చేసింది. కానీ రైట్ టు మ్యాచ్ ద్వారా రూ. మూడు కోట్లకు ఢిల్లీ అతడిని చేజిక్కించుకుంది. మరోవైపు కోల్‌కతా పోలీసులు అతడిని ఏక్షణమైనా అరెస్ట్ చేయనుండడంతో ఇక షమి కెరీర్ ముగిసినట్టేనన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

ఎవరి మానసిక పరిస్థితి బాలేదో తేల్చండి?

ఇక శనివారం విలేకరులతో మాట్లాడిన హసీన్..భర్త షమితో తాను జరిపిన సెల్‌ఫోన్ సంభాషణలు మరికొన్నింటిని వెల్లడించింది. తాను తప్పుచేసిన విషయాన్ని ఆ సంభాషణ సందర్భంగా షమి అంగీకరించడం గమనార్హం. 'నా మానసిక పరిస్థితి సరిగా లేదని అతడు ఆరోపించాడు. కానీ ఇప్పటివరకూ నేను ఒక్కటైనా పరస్పర విరుద్ధ ప్రకటన చేశానా? నాతో అతడు మాట్లాడిన మాటలను మీరు కూడా విన్నారు కదా. అతడు తన వివాహేతర సంబంధాలను అంగీకరించాడు. మీరే చెప్పండి..ఎవరి మానసిక స్థితి సరిగా లేదో' అని జహా విలేకరులను అడిగింది. 'ఎంతో కాలం అతడి హింసను భరించాను. కానీ ఎవరూ నాకు మద్దతుగా నిలవలేదు. గత్యంతరం లేకే అతడి వ్యవహారాలను ఫేస్‌బుక్ ద్వారా లోకానికి వెల్లడించాను. అంతేతప్ప ఫేస్‌బుక్ ద్వారా అతడిపై బురదజల్లడానికో లేదా ప్రజలకు వినోదం పంచడానికో చేయలేదు' అని హసీన్ వివరించింది. 'అంగీకార యోగ్యంకాని చర్యలపై నా పోరాటం' అని పేర్కొంది. ఇక..తన అనుమతి లేకుండా తాను చేసిన పోస్టింగ్‌లను ఫేస్‌బుక్ నిర్వాహకులు తొలగించడంపై జహా మండిపడింది. 'చాలామంది బాలికలను రక్షించేందుకే నేను ఆ పోస్టింగ్‌లు పెట్టాను. బాలురు కూడా షమి దారిలో నడవకూడదని తలచాను. కానీ నన్ను అడగకుండా ఫేస్‌బుక్ నుంచి ఆ పోస్టింగ్‌లను ఎందుకు తొలగించారు' అని నిలదీసింది. 'నా భవిష్యత్ నాశనమైంది. నేను పూర్తిగా అలిసిపోయాను. నా బిడ్డ భవిత మాత్రం అలా కాకూడదు' అని వేదన చెందింది.

ఇప్పటికీ ఆశ..: భర్తపై లెక్కకుమిక్కిలి ఆరోపణలు చేసిన హసీన్..షమి ఇప్పటికీ మారతాడన్న ఆశాభావంతో ఉంది. ఈ విషయాన్ని జహా లాయర్ జాకీర్ హుస్సేన్ చెప్పారు. అందుకే అతడిపై ఆమె చట్టపరంగా పోరాడేందుకు వేచి చూస్తోందన్నారు.

దేశ సేవలో మేము సైతం..!

- సైనికాధికారులుగా అమర జవాన్ల సతీమణులు
- ఇద్దరు మహిళా క్యాడెట్లకు అత్యున్నత గౌరవం

చెన్నై, మార్చి 10 (ఆంధ్రజ్యోతి): "ఈరోజు కోసం ఎంతో కాలంగా ఎదురుచూస్తున్నా. ఒక సైనికుడి భార్యనని చెప్పుకునేందుకు గర్వపడతాను. దురదృష్టవశాత్తూ ఆయన ఇప్పుడు లేరు. కానీ, సైన్యంలో చేరి ఆయన కలను సాకారం చేయడమే నా లక్ష్యం".. చెన్నైలోని ఆఫీసర్స్ ట్రైనింగ్స్ అకాడమీ(ఓటీఏ)లో శనివారం నిర్వహించిన సైనిక పెరేడ్‌లో ఓ వీరజవాను సతీమణి మనోగతం ఇది. దేశసేవలో మేము సైతం అంటూ నారీమణులు ఉరకలెత్తే ఉత్సాహంతో కదన రంగంలోకి దూకుతున్నారు. దేశ రక్షణలో అసువులు బాసిన భర్తల్ని తలుచుకుని కుమిలిపోకుండా, వారి కలలను సాకారం చేసే దిశలో అడుగులేస్తున్నారు. అమరుడైన మేజర్ నీరజ్‌కుమార్ పాండే సతీమణి సుస్మిత పాండే, జమ్మూ కశ్మీర్‌లో తీవ్రవాదులతో పోరాడుతూ మరణించిన మేజర్ అమిత్ దేశ్వాల్ భార్య నీతా దేశ్వాల్ ఓటీఏలో అత్యంత కఠినమైన శిక్షణ పూర్తి చేసుకుని సైనికాధికారులుగా నియమితులయ్యారు. వీరితో పాటు ఓటీఏ 55ఏళ్ల చరిత్రలో తొలిసారిగా ఇద్దరు మహిళా క్యాడెట్లు అత్యున్నత గౌరవం పొందారు. హరియాణాలోని పానిపట్‌కి చెందిన ప్రీతి చౌదరి 'గౌరవ ఖడ్గం' దక్కించుకోగా, అదే రాష్ట్రానికి చెందిన ప్రీతి 'వెండి పతకం' గెల్చుకున్నారు. 200మందికి పైగా పురుష అభ్యర్థులను వెనక్కినెట్టి వీరిద్దరూ ఈ గౌరవాన్ని దక్కించుకున్నారు.

ప్రీతి రిటైర్డ్ ఆర్మీ కెప్టెన్ ఇందర్‌సింగ్ కుమార్తె. ప్రీతి జపాన్‌లో డిజైన్ ఇంజినీర్‌గా ఉన్నతస్థాయి ఉద్యోగాన్ని వదులుకుని మరీ సైన్యంలో చేరారు. ఓటీఏ 105బ్యాచ్‌లో శిక్షణ పూర్తి చేసుకున్న 257మంది శనివారం పాసింగ్ అవుట్ పరేడ్‌లో పాల్గొన్నారు. వీరిలో 37మంది మహిళలతో పాటు అఫ్ఘానిస్థాన్, భూటాన్, తజకిస్థాన్‌కు చెందిన 22మంది ఉన్నారు. సదరన్ కమాండ్ జనరల్ ఆఫీసర్ కమాండింగ్ ఇన్ చీఫ్ లెఫ్టినెంట్ జనరల్ దేవన్ రవీంద్రనాథ్ సోని సైనిక వందనం అందుకున్నారు.


ప్రీతి చౌదరికి గౌరవ ఖడ్గాన్ని ప్రదానం చేస్తున్న లెఫ్టినెంట్ జనరల్ దేవన్ రవీంద్రనాథ్ సోని

భారత సైన్యంలో బలవన్మరణాలు!

నాలుగు రోజుల్లో ముగ్గురు జవాన్ల ఆత్మహత్య



శ్రీనగర్, మార్చి 10: భారత సైన్యంలో బలవన్మరణాల పరంపర కొనసాగుతోంది. నాలుగు రోజుల్లో జమ్మూకశ్మీర్‌లో ముగ్గురు సైనికులు ప్రాణాలు తీసుకోవడంతో సైన్యంలో కలవరం రేగుతోంది. 79వ బెటాలియన్‌కు చెందిన సీఆర్పీఎఫ్ కానిస్టేబుల్ సుఖ్‌దేవ్ శనివారం శ్రీనగర్‌లో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. తన సర్వీస్ రైఫిల్‌తో కాల్చుకుని సుఖ్‌దేవ్ ప్రాణాలు తీసుకున్నట్లు పోలీసు అధికారులు వెల్లడించారు. కాగా ఈ నెల 8న జమ్ముకశ్మీర్‌లోని కుప్వారా జిల్లా వార్పవ్ ప్రాంతంలో 18వ రాష్ట్రీయ రైఫిల్స్‌కు చెందిన జవాను సర్వీస్ రైఫిల్‌తో కాల్చుకుని బలవన్మరణానికి పాల్పడ్డాడు. మృతుడ్ని రాజస్థాన్‌కు చెందిన శంకర్‌సింగ్‌గా గుర్తించారు. ఈ నెల 7న కుప్వారా జిల్లాలోని లంగేటా ప్రాంతంలో 30వ రాష్ట్రీయ రైఫిల్స్‌కు చెందిన బీరేందర్ సిన్హా ఆత్మహత్యకు పాల్పడ్డాడు. వివిధ కారణాలతో 2017లో 92మంది సైనికులు బలవన్మరణాలకు పాల్పడ్డట్లు ఇటీవల రక్షణశాఖ పార్లమెంటులో వెల్లడించింది. 2016లో వంద, 2015లో 77, 2014లో 82మంది సైనికులు ఆత్మహత్యలు చేసుకున్నారని పేర్కొంది.


నాగ్‌పూర్‌లో జరిగిన అఖిల భారతీయ ప్రతినిధిసభకు హాజరైన ప్రతినిధులు

భయ్యాజీకి నాలుగోసారి!

- సంఘ్ ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవ ఎన్నిక
- 2021 వరకు ఆయనే... హోసాబేల్ చాన్స్ మిస్

నాగ్‌పూర్, మార్చి 10: రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ప్రధాన కార్యదర్శిగా (సర్ కార్యవాహ్) భయ్యాజీ జోషి నాలుగోసారి ఎన్నికయ్యారు. ఆయన మరో మూడేళ్ల పాటు(2018-21) ఈ పదవిలో ఉంటారు. ఆర్‌ఎస్‌ఎస్ అత్యున్నత విధాన నిర్ణాయక మండలి అయిన అఖిల భారతీయ ప్రతినిధి సభ సమావేశాలు నాగ్‌పూర్‌లో జరుగుతున్నాయి. మూడు రోజుల పాటు జరిగే సమావేశాల్లో శనివారం రెండో రోజు 1500 మంది ఎన్నికైన ప్రతినిధులు భయ్యాజీ జోషిని సర్ కార్యవాహ్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సమావేశం అనంతరం కమ్యూనికేషన్ల విభాగం ఇన్‌చార్జి మన్మోహన్ వైద్య విలేకరులకు ఈ విషయాన్ని తెలిపారు. ఇప్పటివరకు దివంగత నేత హెచ్.వి.శేషాద్రి ఒక్కరే సుదీర్ఘకాలం(1987-2000) సర్ కార్యవాహ్ పదవిలో ఉన్నారు. ఆయన తర్వాతి స్థానం భయ్యాజీ జోషిదే(2009-2021). సహ సర్ కార్యవాహ దత్తాత్రేయ హోసాబేల్‌కు సర్ కార్యవాహ్‌గా పదోన్నతి లభిస్తుందని పెద్ద ఎత్తున ప్రచారం జరిగినా అది కార్యరూపం దాల్చలేదు. సంఘ్ అధినేత మోహన్ భాగవత్‌కు అత్యంత సన్నిహితుడైన భయ్యాజీ జోషి కొనసాగుతుండటంతో ఆయన కార్యవర్గం కూడా యథాతథంగా ఉంటుందని భావిస్తున్నారు. సంఘ్‌లో 75 ఏళ్ల తర్వాత క్రియాశీల పదవుల్లో ఉండరు. 2021 నాటికి భయ్యాజీ జోషికి 74 ఏళ్లు వస్తాయి. ఆ లెక్కన వచ్చేసారి ఈ బాధ్యతలు మరో నేతకు వెళతాయి.

భారతీయ భాషల్ని కాపాడుకోవాలి

సంస్కృతికి గుర్తింపునిచ్చే అంశాల్లో భాష ప్రధానమైనదని సంఘ్ అభిప్రాయపడింది. భాషలు, యాసలను కాపాడుకోవడం సంస్కృతిని కాపాడుకోవడంలో భాగమేనని శనివారం ఒక తీర్మానంలో పేర్కొంది. రచనా సాహిత్యం కన్నా పాటలు, ఇతర మౌఖిక సాహిత్యమే అనేకరెట్లు ఎక్కువ ఉందని, దాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చింది. భారతీయ భాషలు, పదాలు అంతర్థానమై ఆ స్థానాన్ని విదేశీ భాషలు ఆక్రమించుకోవడంపై సంఘ్ ఆందోళన వ్యక్తం చేసింది. ప్రాథమిక విద్యాభ్యాసం మాతభాషలోనే సాగాలని, ఇందుకు మొదట తల్లిదండ్రులు, తర్వాత ప్రభుత్వాలు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చింది. దేశవ్యాప్తంగా ఆంగ్లభాషలో ఉన్న సాంకేతిక, అభ్యసన సమాచారమంతా భారతీయ భాషల్లోకి మార్చాలని విజ్ఞప్తి చేసింది. ప్రభుత్వ వ్యవహారాల్లో, కోర్టుల్లో భారతీయ భాషలను ఉపయోగించాలని, స్వయంసేవకులే కాకుండా ప్రజలంతా కుటుంబంతో మాతృభాషలోనే సంభాషించాలని పిలుపునిచ్చింది. దేశంలోని వివిధ జాతుల్ని భారత్‌లో సమ్మిళితం చేసేందుకు ప్రాంతీయ భాషలను వేదికగా చేసుకోవాలని సూచించింది. విభిన్న ప్రాంతాల నుంచి జ్ఞాన సముపార్జనకు మాత్రమే విదేశీ భాషలను నేర్చుకోవాలని, అవే ప్రధాన భాషలుగా మార్చుకోరాదని చెప్పింది.


ఆర్‌ఎస్‌ఎస్ పుస్తకాలను విడుదల చేస్తున్న భగవత్, భయ్యాజీ

తెలంగాణలో దూకుడుగా

ఆర్‌ఎస్‌ఎస్ దేశవ్యాప్తంగా 58,976 శాఖలను ఏర్పాటు చేసింది. దేశంలో 95శాతం జనావాసాలకు సంఘ్ శాఖలు అందుబాటులో ఉన్నాయి. తెలంగాణ ఆర్‌ఎస్‌ఎస్ శాఖలు 2000 మాత్రమే ఉన్నా పనితీరులో దేశంలోనే ఐదో స్థానంలో ఉన్నాయని సంఘ్ వర్గాలు తెలిపాయి.

రక్షణ మరింత భద్రం

సైనిక స్థావరాల పరస్పర వినియోగం.. నౌకా స్థావరాలకు యుద్ధ నౌకల రాక

- భారత్, ఫ్రాన్స్ మధ్య 14 ఒప్పందాలు
- ఏడాదికోసారి మంత్రుల స్థాయిలో 'రక్షణ' చర్చలు
- రక్షణ సహకారం మరింత బలీయం: మోదీ
- వాణిజ్య యుద్ధాలొద్దు.. సహకరించుకుందాం
- భారత్‌లో జలాంతర్గాముల నిర్మాణం: మక్రాన్

న్యూఢిల్లీ, మార్చి 10: భారత సైనిక, నౌకా స్థావరాలను ఫ్రాన్స్.. దాని స్థావరాలను భారత్ ఉపయోగించుకోవచ్చు! ఈ మేరకు ఇరు దేశాలు ఒప్పందం కుదుర్చుకున్నాయి. దక్షిణ చైనా సముద్రంపై చైనా ఆధిపత్యం, హిందూ మహాసముద్రంలోకి చొచ్చుకు వస్తున్న నేపథ్యంలో ఈ ఒప్పందానికి ప్రాధాన్యం ఏర్పడింది. రక్షణ, భద్రత, అణు విద్యుత్తు, ఇండో-పసిఫిక్ ప్రాంతంలో సహకారాన్ని మరింత విస్తృతం చేయడం సహా కీలక రంగాల్లో 14 ఒప్పందాలు చేసుకున్నాయి. ఉగ్రవాదం నిరోధానికి ఉమ్మడిగా అడుగులు వేయాలని నిర్ణయించాయి. నాలుగు రోజుల పర్యటనలో భాగంగా ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ శనివారం ఉదయం ప్రధాని మోదీతో విస్తృతంగా చర్చలు జరిపారు. ఆధిపత్య వాదానికి సముద్ర మార్గాలు నిలయాలు కారాదని పరోక్షంగా చైనానుటంకిస్తూ మాక్రాన్ వ్యాఖ్యానించారు. అనంతరం, ఇరు దేశాలూ 14 ఒప్పందాలపై సంతకాలు చేశాయి. వ్యూహాత్మక సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవడానికి మంత్రుల స్థాయిలో ఏడాదికోసారి చర్చలు జరపాలని నిర్ణయించారు. అనంతరం, మోదీ, మాక్రాన్ సంయుక్తంగా విలేకరులతో మాట్లాడారు. ఫ్రాన్స్‌తో తమ రక్షణ సహకారం అత్యంత బలీయమైనదని, భారత్‌కు అత్యంత విశ్వసనీయ రక్షణ భాగస్వాముల్లో ఆ దేశం ఒకటని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. రక్షణ బంధానికి సంబంధించి, పరస్పర లాజిస్టిక్ మద్దతు ఒప్పందం కీలక ముందడుగుగా అభివర్ణించారు. రెండు దేశాల రక్షణ సహకారానికి 'కొత్త గుర్తింపు' వచ్చిందన్నారు. కాగా, వాణిజ్య యుద్ధాలు భారత్, ఫ్రాన్స్ ఆర్థిక వ్యవస్థలను దెబ్బ తీస్తున్నాయని, అంతర్జాతీయ వాణిజ్యంలో ఎగుమతి, దిగుమతుల మధ్య తేడాలను సరిచేయాలని ఫ్రాన్స్ అధ్యక్షుడు మక్రాన్ సూచించారు. ఇరు దేశాలూ వాణిజ్య సహకారం పెంచుకోవాల్సి ఉందన్నారు. మిలటరీ, అంతరిక్ష రంగాల్లో భారత్ సహకారం కోరుతున్నామన్నారు. మేకిన్ ఇండియా కార్యక్రమాన్ని కొనియాడిన మక్రాన్.. దాని కింద భారత్‌లో జలాంతర్గాముల నిర్మాణం చేపట్టాలని భావిస్తున్నట్లు చెప్పారు. ఫ్రాన్స్‌లో భారతీయ విద్యార్థులు అందుకున్న డిగ్రీలకు ప్రపంచంలో ఎక్కడైనా గుర్తింపు వచ్చేలా విద్యా విధానంలో మార్పు తీసుకొస్తున్నామన్నారు. రాఫెల్ ఒప్పందానికి సంబంధించి భారత్ సార్వభౌమ నిర్ణయం తీసుకుందని, ఇది పరస్పరం ప్రయోజనం కలిగించే దీర్ఘకాలిక ప్రాజెక్టని, దీనిని కొనసాగించడానికే తాము సుముఖంగా ఉన్నామని మక్రాన్ తెలిపారు.


ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్‌తో ప్రధాని మోదీ కరచాలనం

ఒప్పందాల్లో కొన్ని..

- రహస్య, గోప్య సమాచారాన్ని ఇరు దేశాలూ పరస్పరం పంచుకోవడానికి ఒప్పందం జరిగింది.
- రెండు దేశాల సైనిక బలగాల మధ్య పరస్పరం లాజిస్టిక్ సహకారానికి ఒప్పందం.
- హైస్పీడ్ రైళ్లకు సంబంధించిన సహకారం, స్టేషన్ల ఆధునికీకరణ, డ్రైవర్లకు శిక్షణ, ట్రైన్ నెట్‌వర్కుల రక్షణ, భద్రతపై రెండు ఒప్పందాలు.
- వైమానిక రంగంలోనే అతి పెద్ద ఒప్పందాన్ని స్పైస్ జెట్ ఫ్రాన్స్‌కు చెందిన శాఫ్రాన్ గ్రూప్‌తో కుదుర్చుకుంది. దీని విలువ రూ. 81 వేల కోట్లపైమాటే.
- అంతరిక్ష సాంకేతికతలో పరస్పరం సహకరించుకోవాలని, నావికా రంగంలో దీనిని ఉపయోగించాలని భారత్, ఫ్రాన్స్ నిర్ణయించాయి.

మరో 36 రాఫెల్‌లు తీసుకోండి: ఫ్రాన్స్ రక్షణ మంత్రి

రాఫెల్ ఒప్పందం ఇప్పటికే వివాదాస్పదమైంది. తాము కుదుర్చుకున్న ఒప్పందంతో పోలిస్తే మూడు రెట్లు అధికంగా మోదీ సర్కారు కట్టబెట్టిందని కాంగ్రెస్ ఆరోపిస్తోంది. ఫ్రాన్స్ దానిని పట్టించుకోవట్లేదు. మరో 36 రాఫెల్ యుద్ధ విమానాలు కొనుక్కోండని గత నెలలో భారత రక్షణ మంత్రి నిర్మలా సీతారామన్‌కు లేఖ రాశారు. ప్రస్తుత పర్యటనలోనూ దీనిపై చర్చలు జరుపుదామని ప్రతిపాదించారు. భారత నౌకాదళంలో స్కార్పెన్ జలాంతర్గాములను ప్రవేశపెట్టడంపైనా చర్చించారు. కాగా, మక్రాన్, మోదీలు వారణాసిలో పర్యటించనున్నారు.

అవినీతి ఎక్కడుంది?: గడ్కరీ

ముంబై/న్యూఢిల్లీ, మార్చి 10: రాఫెల్ ఒప్పందంపై కేంద్రం ఎందుకు పెదవి విప్పడం లేదనే కాంగ్రెస్ ప్రశ్నకు.. కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ స్పందించారు. శనివారం ఇండియా టుడే కాన్‌క్లేవ్‌లో కాంగ్రెస్‌పై మండిపడ్డారు. "రాఫెల్ వంటి యుద్ధ విమానాలు దేశానికి అవసరం లేదా? అవినీతికి భయపడి వాటి సేకరణను ఐదారేళ్లు వాయిదా వేయాలా" అని గత కాంగ్రెస్ ప్రభుత్వ తీరును ప్రశ్నించారు.

'థర్డ్‌పార్టీ' వాహన బీమా తగ్గింపు



కొయంబత్తూరు, మార్చి 10: వాహనదారులకు శుభవార్త. రెండేళ్లుగా పెరుగుతూ వస్తున్న థర్డ్‌పార్టీ వాహన బీమా ప్రీమియం ధరలను ఇన్సురెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ(ఐఆర్డీఏఐ) తగ్గించింది. ప్రతి ఏడాది నమోదైన బీమాల సంఖ్య, బీమాదారుల నష్టాన్ని పరిగణనలోకి తీసుకొని ఐఆర్డీఏఐ వాహన బీమా ప్రీమియం ధరలను సవరిస్తుంటుంది. ఈ ఏడాది కొన్ని ప్రీమియం ధరలను తగ్గించగా.. మరికొన్నింటిలో ఎలాంటి మార్పులు చేయలేదు. 1000సీసీ లోపు కార్ల ప్రీమియం గత ఏడాది రూ.2055 ఉండగా.. దాన్ని రూ.1,850కు తగ్గించింది. 75సీసీ లోపు ద్విచక్రవాహనాల ప్రీమియాన్ని రూ.569 నుంచి రూ.427కు తగ్గించింది. మిగతా వాహనాల ప్రీమియంలో మార్పులు చేయలేదు.

రైలు టికెట్లను బదిలీ చేసుకోవచ్చు



న్యూఢిల్లీ, మార్చి 10: రైల్వే ప్రయాణికులకు శుభవార్త. ఇకపై ప్రయాణికులు కన్ఫర్మ్ అయిన తమ టికెట్లను వేరొకరికి బదిలీ చేసుకోవచ్చని రైలేశాఖ ప్రకటించింది. ప్రయాణం చేయడం కుదరనపుడు ఈ వెసులుబాటు కల్పించింది. టికెట్లను ఎలా బదిలీ చేయాలో రైల్వే శాఖ మార్గదర్శకాలు విడుదల చేసింది. ప్రయాణికుడి సీటు లేదా బెర్తును మరొకరి పేరుపై బదిలీ చేయడానికి ముఖ్యమైన రైల్వేస్టేషన్ల ప్రధాన రిజర్వేషన్ పర్యవేక్షకుడికి ఈ అధికారం ఉంటుంది. కుటుంబ సభ్యులోని తల్లి, తండ్రి, తోబుట్టువు, పిల్లలు, భార్య లేదా భర్త ఎవరికైనా టికెట్లు బదిలీ చేసుకోవచ్చు. అయితే టికెట్‌ను బదిలీ చేయదలచుకొన్న వ్యక్తి తన ప్రయాణానికి 24 గంటల ముందు రాతపూర్వకంగా విజ్ఞప్తి చేయాలి. ప్రయాణికుడు పెళ్లి బృందానికి చెంది ఉంటే, అతని టికెట్‌ను సదరు పెళ్లి బృందం నాయకుడు రాతపూర్వకంగా తెలియజేయాలి. గుర్తింపు పొందిన విద్యా సంస్థకు చెందిన విద్యార్థి తన టికెట్‌ను బదిలీ చేయాలనుకుంటే.. సదరు విద్యా సంస్థ అధినేత అనుమతిని ఆ విద్యార్థి పొందాల్సి ఉంటుంది. ఎన్‌సీసీ (నేషనల్ క్యాడెట్ కార్ప్స్) కి కూడా ఈ వెసులుబాటు ఇచ్చారు.

ట్రాక్‌మెన్ పిల్లలకు వృత్తివిద్యా శిక్షణ

న్యూఢిల్లీ, మార్చి 10: రైల్వేలో పనిచేస్తున్న ట్రాక్‌మెన్లు, గ్యాంగ్‌మెన్ల పిల్లలకు వృత్తివిద్యలో శిక్షణ ఇవ్వనున్నారు. దీనికి సంబంధించిన జాతీయ నైపుణ్యాభివృద్ధి సంస్థ(ఎన్ఎస్‌డీసీ)తో రైల్వేబోర్డు ఒప్పందం చేసుకుంది. ఈ నిర్ణయంతో దేశ వ్యాప్తంగా మూడు లక్షలమంది ఉద్యోగుల పిల్లలకు లబ్ధి చేకూరనుంది. ఎన్ఎస్‌డీసీ కేంద్రాల ఏర్పాటుకు దేశవ్యాప్తంగా 100 ప్రాంతాలను గుర్తించారు. వృత్తివిద్యలో విద్యార్థులకు అత్యుత్తమ శిక్షణ ఇచ్చి వారికి ఉపాధి అవకాశాలను మెరుగుపర్చడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం.


బీజేపీ అగ్రనేత ఎల్‌కే ఆడ్వాణీ నమస్కరిస్తున్నా.. ప్రతి నమస్కారం చేయకుండానే వెళ్లిపోతున్న మోదీ

ఆడ్వాణీకి అవమానం!

- తల తిప్పేసిన ప్రధాని మోదీ
- నమస్కారం చేస్తే ప్రతి నమస్కారమూ లేదు
- విప్లవ్‌దేవ్ ప్రమాణ స్వీకారంలో ఘటన
- సోషల్ మీడియాలో హల్‌చల్
- మోదీ దురహంకారి అంటూ విమర్శలు

న్యూఢిల్లీ, మార్చి 10: ఎల్‌కే ఆడ్వాణీ! భారతీయ జనతా పార్టీ మూలస్తంభాల్లో ఒకరు! పార్టీని ఈస్థాయికి తీసుకు రావడంలో ఆయన పాత్ర అనన్యసామాన్యం. రెండు సీట్ల పార్టీని అధికారంలోకి తీసుకొచ్చింది వాజపేయి, ఆడ్వాణీలే! గుజరాత్ అల్లర్ల తర్వాత నరేంద్ర మోదీ ఆ రాష్ట్ర ముఖ్యమంత్రిగా కొనసాగినా.. ఈరోజు ప్రధాన మంత్రిగా కొనసాగుతున్నా.. కీలక పాత్ర ఆడ్వాణీదే! బీజేపీ కురువృద్ధుడిగా ప్రతిపక్ష నేత సోనియా గాంధీ సహా ప్రతి ఒక్కరూ ఆయనకు గౌరవం ఇస్తారు. కానీ, సాక్షాత్తూ ప్రధాని నరేంద్ర మోదీయే ఆడ్వాణీని అవమానించారు. ఆయన నమస్కారం చేసినా ప్రతి నమస్కారం చేయలేదు. ఆడ్వాణీకి ముందున్న అమిత్ షా, రాజ్‌నాథ్‌సింగ్, తర్వాత ఉన్న మాణిక్ సర్కార్, మురళీ మనోహర్ జోషి తదితరులకు మోదీ నమస్కారం చేశారు. కానీ, ఆడ్వాణీవైపు కన్నెత్తి చూడలేదు. పైగా ఆయన దగ్గరకు వచ్చేసరికి తల తిప్పేశారు. ఆయన పక్కనే ఉన్న సీపీఎం మాజీ ముఖ్యమంత్రి మాణిక్ సర్కార్‌తో నవ్వుతూ మాట్లాడారు. కానీ, ఆడ్వాణీని కనీసం పలకరించలేదు. త్రిపుర ముఖ్యమంత్రిగా విప్లవ్ దేవ్ ప్రమాణ స్వీకారం సందర్భంగా శుక్రవారం అగర్తలలో జరిగింది ఈ ఘటన. ఈ వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తోంది. ఆడ్వాణీ విషయంలో మోదీ వ్యవహరించిన తీరుపై సోషల్ మీడియాలో విమర్శలు వ్యక్తమవుతున్నాయి. "ఆడ్వాణీ వంటి కురువృద్ధుడు లేచి నిలుచుని ముకుళిత హస్తాలతో నమస్కరిస్తే, మోదీ కనీసం ఆయనవైపు చూడలేదు. పలకరించలేదు. ఇది ఆయన దురహంకారానికి నిదర్శనం. మోదీ నుంచి నేను ఇటువంటి ప్రవర్తనను ఊహించలేదు" అని ట్విటర్లో ఒకరు ట్వీట్ చేశారు. ఇక, "చేసిన పాపాలకు దేవుడు శిక్షిస్తాడు అనేందుకు ఇదే నిదర్శనం. ఆడ్వాణీని చూడండి. ఆయన మోదీకి గురువు. ఎవరూ పట్టించుకోకుండా అక్కడ ఆయన నుంచున్నారు. కనీసం ఆయనతో మాట్లాడడానికి కూడా మోదీకి మనస్కరించలేదు. ఆడ్వాణీని ఆయన అత్యంత దారుణంగా అవమానించారు. కానీ, అతి త్వరలోనే మోదీకి కూడా ఇదే గతి పట్టక తప్పదు" అని పద్మారాణి అనే హ్యాష్ ట్యాగ్‌తో ట్విటర్లో వ్యాఖ్యానించారు. మోదీ చెప్పే భారతీయత ఇదేనా? వృద్ధులను ఇలాగే గౌరవించాలా? అని మరొకరు ప్రశ్నించారు. ఆ వీడియోలో ఆడ్వాణీని అలా చూడడానికే తనకు మనస్కరించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. "ఆయన అహంకారం చూడండి. ఆడ్వాణీ ఉనికిని అసలు గుర్తించలేదు. నవ్వలేదు" అని మరొకరు మండిపడ్డారు.

Printed and Published by Koganti Venkata Seshagiri Rao on behalf of Aamoda Publications Pvt. Ltd., Printed and Published at Aamoda Press, Andhra Jyothi Buildings, Survey No: 70/1 & 2, Vedurupavuluru Village, Mustabad Gramapanchayathi, Gannavaram Mandal, Krishna District, PIN : 521 107
Editor : K. Srinivas, R[illegible]470/1960, Managing Director : Vemuri Rad[illegible]a Krishna, Founder : K.L.N. Prasad.